సమావేశము - VI
వాల్యూము - V
సెం. 2

వెల : రూ. 30-00
26 డిసెంబరు, 2016
సోమవారము,
(శక సం. 1938,
పుష్యం - 5)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 1) | ... | 19 |
| 3. | సభాకార్యక్రమము: | ... | 22 |
| | వాయిదా తీర్మానాల అనుమతి గురించి | | |
| 4. | జీరో అవర్ | ... | 22 |
| 5. | ప్రభుత్వ బిల్లులు: | ... | 29 |
| | 1. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు, 2016 | ... | 29 |
| | 2. తెలంగాణ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు, 2016 | ... | 29 |
| | 3. భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతమైన హక్కు (తెలంగాణ సవరణ) బిల్లు, 2016 | ... | 29 |
| | 4. ఖమ్మం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 | ... | 29 |
| | 5. హైదరాబాదు మహానగర పురపాలక సంస్థ (రెండవ సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినవి) | | 30 |
| 6. | లఘుచర్చ: | ... | 30 |
| | " టిఎస్–ఐపాస్ మరియు సులభతర వ్యాపార నిర్వహణ" గురించి | | |


•••

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## సోమవారం, డిసెంబరు 26, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Please resume your seats. Now, Question Hour.

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### హైదరాబాద్ నగర అభివృద్ధి పనులు

*ప్రశ్న నెం. 70(2000)

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట్), డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), సర్వశ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్):- సమాచార, సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు నగర అభివృద్ధి కోసం 100 రోజులలో పూర్తి చేయవలసిన అజెండా పనుల కార్యక్రమంలో హైదరాబాదు మహానగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ని పనులను పూర్తి చేసింది;

ఆ) అజెండాలో ప్రకటించిన పనులను పూర్తి చేయకపోవడానికి గల కారణాలేమిటి;

ఇ. సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**సమాచార, సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):-**

అ) 463 బీటి రోడ్లపనులు పూర్తికాగా, 25 పనులు పురోగతిలో ఉన్నాయి. 317 పూడికతీత పనులు పూర్తయ్యాయి. 50 బస్‌బేలు పూర్తయ్యాయి. 100 పబ్లిక్ టాయిలెట్లు పూర్తయ్యాయి. 21 శ్మశానాల పనులు పూర్తయ్యాయి. మరో 16 పురోగతిలో ఉన్నాయి. 13 మోడల్ మార్కెట్లు పూర్తి కాగా మరో 25 పురోగతిలో ఉన్నాయి. 100 ప్రహరీ గోడలు పూర్తి కాగా మరో 37 పురోగతిలో ఉన్నాయి.

ఆ) టెండర్లను తిరిగి పిలవడం వల్ల బీటి రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయి. టెండర్ ప్రక్రియ కారణంగా శ్మశాన పనులలో జాప్యం ఏర్పడింది. స్పష్టమైన భూమి లభ్యం కానందున మోడల్ మార్కెట్లకు జాప్యం ఏర్పడింది. స్థల వివాదం, కోర్టు కేసులు మొదలైన వాటి వల్ల బహిరంగ స్థలాలకు ప్రహరీ గోడలలో జాప్యం ఏర్పడింది.

ఇ) కోర్టు కేసులు/స్థల వివాదాలు మొదలైన వాటి కారణంగా ఆగిపోని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయడమవుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, బస్ బేస్ కంప్లీట్ చేశామని మంత్రి గారు అన్నారు. బస్ బేస్‌కి సంబంధించి జీ.హెచ్.ఎం.సీ.కి, ఆర్.టీ.సి. మధ్య సమన్వయం లేదు. బస్‌బేలలో బస్సులు ఆగడం లేదు. బస్ బేస్ పూర్తి స్థాయిలో ఉపయోగపడడం లేదు. గ్రేవ్‌యార్డ్స్ పనులను మొక్కుబడిగా చేశారు. ఇది వాస్తవం. మంత్రి గారు దయచేసి అర్థం చేసుకోవాలి. పబ్లిక్ టాయిలెట్స్‌ను రోడ్ల మీద ఏర్పాటు చేశారు. అవి ఎక్కడా సరిగ్గా పనిచేయడం లేదు. నా నియోజకవర్గంలో అవి యూసేజ్‌లో లేవు. పబ్లిక్ టాయిలెట్స్ విషయంలో అధికారులు, మంత్రి గారిని తప్పుదోవ పట్టిస్తున్నారేమో అర్థం కావడం లేదు. మంత్రి గారు స్వయంగా వచ్చి వాటిని చూడాలని మనవి చేస్తున్నాను. హైదరాబాద్ అనేది మన రాష్ట్రరాజధాని. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేశాము. దేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. దుర దృష్టవశాత్తు ఇటీవల అభివృద్ధిలో హైదరాబాద్ కుంటుపడింది. నగరంలోని రోడ్లు నరక కూపాలుగా మారాయి. హైదరాబాద్ రోడ్లకు సంబంధించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో జోక్స్ వస్తున్నాయి.

మీరు కూడా చూశారు. రోడ్లపైన ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. కొన్ని వేల లారీల డెబ్రిస్ రోడ్ల మీద ఉంటోంది. ఈ విషయంలో కఠినమైన చట్టం చేసి రోడ్లపైన డెబ్రిస్ లేకుండా చూడాలి. ఉన్నటువంటి డెబ్రిస్‌ను తీసివెయ్యాలి. నా నియోజకవర్గంలో ఏ ఇంటి ముందు ఎంత డెబ్రిస్ ఉందనే విషయమై నేను స్వయంగా జీ.హెచ్.ఎం.సీ. అధికారులకు లిస్ట్ ఇచ్చాను. డెబ్రిస్‌కి సంబంధించి లారీలు పెడుతున్నారు. వర్షం వస్తే కరెంట్ పోతుంది, ట్రాఫిక్ ఆగిపోతుంది. టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో పరిస్థితులు ఏమైనా మెరుగుపడ్డాయా? కొన్ని పరిస్థితులను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. వర్షాలకు రోడ్లు పాడైతే రూ. 80 కోట్లతో బీటి రోడ్లు వేశారు. వాస్తవానికి టీ.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి రాక ముందు జీ.హెచ్.ఎం.సీ.లో నిధుల కొరత లేదు. జీ.హెచ్.ఎం.సీ.లో డబ్బు ఉండేది, బాండ్స్ ఉండేవి. ఈరోజు జీ.హెచ్.ఎం.సీ. దివాళ తీసింది. నోట్ల రద్దుతో కొంత డబ్బు వచ్చింది. స్టేట్ క్యాపిటల్‌కి నిధులు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. బల్దియా ఖాయా పీయా చల్దియా అని ఒక సామెత ఉంది. ఒకొక్క కమ్యూనిటీ హాల్‌ని నిర్మించడానికి ఆరేడు సంవత్సరాలు చేస్తున్నారు. మీ రూమ్ అంత ఉంటుంది సార్ ఒకొక్క కమ్యూనిటీ హాల్, అటువంటి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆరేడు సంవత్సరాల సమయం తీసుకుంటున్నారు. మేలైన పాలన వస్తుందని ప్రజలు ఎదురు చూశారు కాని పరిస్థితులలో ఏమాత్రం మార్పు రాలేదు. ప్రతి పనికి మూడు సార్లు ఎస్టిమేషన్ వేస్తున్నారు. ఒక కాంట్రాక్టర్ వస్తాడు, ఎస్టిమేషన్ వేస్తాడు, సగంలో ఆగిపోతుంది. ఇంకొక కాంట్రాక్టర్ వస్తాడు, అది కూడా సగంలో ఆగిపోతుంది. తరువాత మూడవ కాంట్రాక్టర్ వస్తాడు. కరెంట్, బోర్లు వేసి కమ్యూనిటీ హాల్స్‌ని నిర్మించాలి. రంజాన్, బతుకమ్మ, బోనాల పండుగలు వచ్చాయి. ఈ పండుగలకు సంబంధించి చేసిన వర్క్స్ అన్నీ పేపర్లకు పరిమితమయ్యాయి. ఫీల్డ్ లెవల్‌లో అవి కనపడలేదు. వర్షపు నీటి కాలువలకు సంబంధించి డీసిల్టింగ్ తీసివెయ్యాలి. హైదరాబాదు మునిగిపోతుంది. అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్‌లలో పూడికతీత సిస్టమ్ లేదు. హైదరాబాద్ నగరంలో కోటి మంది నివాసం ఉంటున్నారు. దాదాపు 675 చ.కి విస్తీర్ణంతో ఉంది. 1400 మురికి వాడలున్నాయని చెబుతున్నారు కాని 2000 మురికి వాడలు ఉంటాయి. కాబట్టి జీ.హెచ్.ఎం.సీ.కి నిధులివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. మున్సిపల్ ఎలక్షన్స్ అప్పుడు హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ లాగ చేస్తామని, లండన్ లాగ చేస్తామని మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. ఆ విధంగా డెవలప్ చెయ్యాలి. హైదరాబాద్‌ను అందరం కలిసి డెవలప్ చేద్దాము. తెలంగాణకు ఫేస్‌గా హైదరాబాద్ ఉండాలని కోరుకుంటున్నాము. ఇన్వెస్ట్‌మెంట్స్ రావాలని కోరుకుంటున్నాము. బెంగుళూరులో ట్రాఫిక్, చెత్త కారణంగా ఇన్వెస్ట్‌మెంట్స్ ఆగిపోయాయి. హైదరాబాద్‌కి సంబంధించి శ్యానిటేషన్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. జీ.హెచ్.ఎం.సీ.కి సంబంధించి మా నియోజకవర్గంలో 2–3 డీ.ఈ.లుండాలి. వర్క్స్‌కి సంబంధించి జీ.హెచ్.ఎం.సీ.కి లేఖలు రాస్తే జవాబులు రావు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి గార్లకు లేఖ రాస్తే జవాబు వస్తుంది. ఎన్నో సార్లు ఉత్తరాలు రాసాము, ఏ పని అవ్వలేదని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**10.10 ఉ.** డా. కె. లక్ష్మణ్:– అధ్యక్షా, రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగర బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. మన మంత్రివర్యులు శ్రీ కె. తారక రామారావు గారు పంచాయతీరాజ్ శాఖ నుంచి పట్టణాభివృద్ధికి వచ్చిన తరువాత we too felt very happy. ఎందుకంటే ఒక యువకుడు పట్టణాభివృద్ధి శాఖామాత్యులుగా వచ్చారు. హైదరాబాదు నగరంలో చాలా సమస్యలున్నాయి.

ఇంతకుముందు కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా వాటన్నింటికి సమాధానం వస్తుంది, ఎందుకంటే చదువుకున్న వ్యక్తి, యువకుడు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారని భావించాం. దురదృష్టవశాత్తూ చాలా సందర్భాలలో మంత్రిగారే తన నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నట్లుగా మనం పత్రికలలో చూస్తున్నాం. అంటే అధికారుల వ్యవహారశైలి పట్ల, కాంట్రాక్టర్ల వ్యవస్థ తీరుపట్ల మంత్రిగారు చెప్పిన వాటికే అమలుకు నోచుకోని పరిస్థితి ఉంటే హైదరాబాదులో సామాన్యుల పరిస్థితి గురించి ఊహించుకోవచ్చు. ఎందుకంటే హైదరాబాదు నగరాన్ని మనం కాపాడుకోలేకపోతే మనం సాధించుకున్న తెలంగాణకు అర్థం లేకుండా పోతుంది. మంత్రిగారు ఈ శాఖ బాధ్యతలు చేపట్టిన మొదట్లోనే అందరు అధికారులతో సమావేశమై వంద రోజుల ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. నిజంగా ఇవన్నీ జరుగుతాయని మేం ఆశించాం. ఈ వంద రోజుల ప్రణాళికకు సంబంధించి మంత్రిగారు మాట్లాడుతూ కొన్ని పనులు పూర్తయ్యాయి, కొన్ని పనులు మధ్యలోనే ఆగిపోయాయని చెప్పారు. హైదరాబాదు నగరాన్ని బిన్ ఫ్రీ సిటీగా మారుస్తామని వారు హామీనిచ్చారు. దాదాపుగా రూ.14 లక్షల పైచిలుకు బిన్స్‌ను వంద శాతం హౌస్‌హోల్డ్స్‌ని కవర్ చేస్తామని చెప్పారు.

స్వచ్ఛ హైదరాబాదు కింద ఆటో టిప్పర్స్ ఇస్తామన్నారు. స్వచ్ఛత కోసం వంద శాతం హౌస్‌హోల్డ్స్‌కి భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. అది

అమలు జరగడం లేదు. చాలాచోట్ల ముందస్తు ప్రణాళిక లేకుండా ఆదరాబాదరాగా ఎన్నికలు వస్తున్నాయనే దృష్టితో కొన్ని ప్రకటనలు చేసి అవి అమలుకు వచ్చేసరికి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలోనే సమయాన్ని వెచ్చిస్తున్నారు. కాలనీలలో తడిచెత్త, పొడి చెత్త కోసం విడివిడిగా కలెక్ట్ చేసుకోవడానికి బ్యాగ్స్ కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ఇక రోడ్ల పరిస్థితి అయితే చాలా దారుణంగా ఉన్నది. సుమారు 569 బి.టి రోడ్లను రూ. 200 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పారు. వాస్తవంగా హైదరాబాదు నగరపాలక సంస్థలో సిబ్బంది కొరత చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. సిబ్బందిని నియమించకుండా అధికారుల మీదనో, ఇంకొక వ్యవస్థ మీదనో మనం విమర్శించడం ఏ మాత్రం భావ్యం కాదు.

టౌన్‌ప్లాన్‌లో 60 శాతం కంటే ఎక్కువ వేకెన్సీలున్నాయి. నా నియోజకవర్గంలోని సర్కిల్ 9ఏలో ఒక ఏసిపి, ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు మాత్రమే ఉన్నారు. ఆరు వార్డులున్నాయి. ఇంత తక్కువ సిబ్బందితో అక్రమ కట్టడాలను ఏ స్థాయిలో వారు పర్యవేక్షించగల్గుతారు? డివిజన్‌కి కనీసం ఒక్కరు కూడా లేరు. అదే రకంగా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటులో కూడా సిబ్బంది కొరత ఉన్నది. కనీసం వార్డుకొక ఇ.ఇ లేరు. ఎమ్మెల్యేగా మేమొక ప్రపోజల్‌నిస్తే దానిని ఇ.ఇ ఎస్టిమేట్ చేయించి దానిని ఎస్.ఇకి ఫార్వర్డ్ చేయగా ఎస్.ఇ దానిని సి.ఇకి ఫార్వర్డ్ చేస్తారు. సి.ఇ దానిని మునిసిపల్ కమీషనర్‌కి ఫార్వర్డ్ చేస్తారు. డెప్యూటీ మునిసిపల్ కమీషనర్ గారు ఎమర్జెన్సీ పరిస్థితులలో కూడా ఒక్క రూపాయి ఖర్చుపెట్టే పరిస్థితి లేదు. కనీసం ఎమర్జెన్సీ పరిస్థితులలో వార్‌ఫుటింగ్‌లో పనిచేయడానికి కూడా వారికి పవర్స్ లేనందున మేమిచ్చిన రెప్రజెంటేషన్‌ను ఫార్వర్డ్ చేస్తామని చెబుతున్నారు. గతంలో కమీషనర్ గారికి దాదాపు రూ. 50 లక్షల డిస్క్రీషనరీ పవర్స్ ఉండేవి. అందరం కలిసి ముఖ్యమంత్రి గారి సమక్షంలో రూ. 2 కోట్ల వరకు వారికి అధికారాలు ఇవ్వాలని కోరాము.

మిస్టర్ స్పీకర్:– ఇది ఆల్‌రెడీ షార్ట్ డిస్కషన్‌లో ఉన్నది.

డా. కె. లక్ష్మణ్:– ఇవ్వాళ రూ.2 కోట్లకు డిస్క్రీషనరీ పవర్స్‌నిస్తే అసెంబ్లీ వైజ్‌గా, సర్కిల్ వైజ్‌గా కమీషనర్ గారు ఎన్ని పనులు ఎంతమందికి మంజూరు చేశారు? దురదృష్టమేమిటంటే నా నియోజకవర్గంలో లంబాడీలు నివసించే వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీంలో వారికి రూఫ్ పోతే రూ.5 లక్షలు కమీషనర్ గారికి సిఫార్సు చేయగా వారు రిజెక్ట్ చేసి పంపించారు. చివరికి నేను క్రెడాయ్ ద్వారా రూ.5 లక్షలతో ఆ రూఫ్‌ను వేయించడం జరిగింది. నెల రోజుల నుంచి వారు రోడ్డు మీద ఉంటున్నారు. అంటే రూ. 5 లక్షలు మంజూరు చేసే పరిస్థితి కూడా కమీషనర్ గారికి లేదా? జోనల్ కమీషనర్‌కి ప్రతిపాదనలు పంపినా వారు ముందుకు ఫార్వర్డ్ చేస్తారు. కాబట్టి ఎక్కడికక్కడ కరెక్టివ్ మెజర్స్ లేకుండా ఉన్నాయి. హైదరాబాదుకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిస్థితి ఏమిటి? ప్రైమరీ హెల్త్ సెంటర్లను కార్పోరేషన్ వెంటనే టేకోవర్ చేయాలి.

లైబ్రరీలకు సంబంధించి సిటీ సెంటర్లో సిటీ సెంట్రల్ లైబ్రరీ ఉన్నది. మునిసిపల్ కార్పోరేషన్ లైబ్రరీ సెస్ కలెక్ట్ చేస్తున్నది. మనం విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు, పేదలకు అందు బాటులో లైబ్రరీలను ఉంచకపోగా నాకు తెలిసి రూ. 300 కోట్లు మునిసిపల్ కార్పోరేషన్ ఈ బకాయిలు లైబ్రరీలకు చెల్లించాల్సి ఉన్నది.

మిస్టర్:– స్పీకర్ః ప్రశ్నకు సంబంధించి ఇంత సుదీర్ఘంగా మాట్లాడితే ఎలాగండీ?

డా. కె. లక్ష్మణ్:– నేను ఇంకొక విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎన్నికల ముందు, రూ.1200 ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించేవారికి రాయితీ కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించి కేవలం రూ. 101 మాత్రమే వసూలు చేస్తామన్నారు. ప్రజలందరూ సంతోషించి జి.హెచ్.ఎం.సి ఎన్నికలలో ఓట్లేసి గెలిపించారు. ఇప్పుడున్న పరిస్థితి ఏమిటంటే రూ. 101 ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే స్లమ్స్‌లో ఉండే వారందరికీ రివైజ్ చేసి గతంలో రూ. 1200 ఉన్న ట్యాక్స్‌ను ఇప్పుడు ఏదో ఒక నెపం చూపించి రూ. 4 వేలు, రూ. 5 వేలు చేయడం జరిగింది. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఒక రకంగా ఉండి ఇప్పుడు ఈ రకంగా వ్యవహరిస్తే ప్రజలు ఏం కావాలండీ? మరీ ముఖ్యంగా ఎవరైతే ప్రజలు నిజాయితీగా పన్నులు కడుతున్నారో అక్కడ పనులు జరగడం లేదు. పన్నులు వసూలు చేసే దాంట్లో ఉన్న శ్రద్ధ పనులు చేయించే దాంట్లో కనబడటం లేదు. కాబట్టి టోటల్‌గా సర్కిల్‌వైజ్‌గా, నియోజకవర్గం వారీగా అభివృద్ధి పనులు ఏం చేశారనేది మీద్వారా సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

నేను మంత్రిగారిని కోరేదేమిటంటే జోనల్ కమీషనర్లకి కొంచెమైనా పవర్స్‌నిచ్చి కొన్ని ఎమర్జెన్సీ పనులు టేకప్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మా ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులనిచ్చినా సంవత్సరం సమయం పట్టింది. ఒకే కాంట్రాక్టరుకు ఇష్టానుసారం పనులు ఇవ్వడం మూలంగా చాలా జాప్యం జరుగుతున్నది. నా నియోజకవర్గంలో ఒక చిన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినప్పటికీ అది మూడు సంవత్సరాలైనా ఇప్పటికీ పూర్తి కాలేదు. కాబట్టి దయచేసి ఈ రకమైన అలసత్వాన్ని రెక్టిఫై చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్:– అధ్యక్షా, మన గౌరవ పురపాలక శాఖా మంత్రిగారు బాధ్యతలు స్వీకరించిన తరువాత జి.హెచ్.ఎం.సిలో 26 పనులకు సంబంధించిన అంశంలో వారు వంద రోజుల ప్రణాళికను రూపొందించారు. అట్లాగే హెచ్.ఎం.డి.ఏకు సంబంధించి 9 అంశాలను అటెండ్ చేస్తామని చెప్పారు. అట్లాగేమెట్రో వాటర్ వర్క్స్ మరియు సీవరేజ్ బోర్డుకు సంబంధించిన విషయంలో 11 అంశాలను ఈ వంద రోజుల ప్రణాళికలో పొందుపర్చారన్న విషయం అందరికీ తెలిసిందే. వారు సమాధానం చెప్పినప్పుడు మాత్రం కేవలం అయిదారు పనులకు సంబంధించిన విషయాలను మాత్రమే చెప్పారు. దీంట్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమేమిటంటే 2000 మందికి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కింద జి.హెచ్.ఎం.సి ముందుకు పోతుందని వంద రోజుల ప్రణాళికలో చెప్పారు. జి.హెచ్.ఎం.సి పరంగా ఎక్కడైనా సరే 2000 మందికి శిక్షణ ప్రారంభించారా? ఒకవేళ ప్రారంభిస్తే పూర్తి చేశారా అనే విషయాన్ని వారు ప్రస్తావిస్తే బాగుంటుంది. అంతే కాకుండా రూ.100 కోట్లు సెల్ఫ్‌హెల్ఫ్ గ్రూపులకు రుణాలు ఇస్తామని చెప్పారు. దీనికి సంబంధించి కూడా వారు సమాధానం చెబితే బాగుంటుంది.

**10.20 ఉ.** వారు గౌరవ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత, జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల తరువాతనే రూపొందించిన ప్రణాళిక, ప్రభుత్వం ఆ విధంగా సీరియస్‌గా మోడల్ మార్కెట్‌లను చేపట్టాలని చెప్పిన తరువాత, నా నియోజకవర్గంలో మహిళా కార్పొరేటర్‌గా ఎన్నికైన గౌరవ సభ్యురాలు ఆన్‌గోయింగ్‌లో ఉన్న మోడల్ మార్కెట్‌ను అడ్డుకున్నారు. ఒక పెద్ద నాయకుడు బెదిరించారు. ఈ విషయం ఒక వార్తాపత్రికలో ఫ్రంట్ పేజీలో కూడా వచ్చింది. ఆ పని ఆగిపోయింది. ఒకవైపున మేము ప్రారంభించాము, పనులు సగం నడిచిన తరువాత గవర్నమెంట్ దానిని 100 రోజుల్లో ఇంప్లిమెంట్ చేయాలని పెట్టిన తరువాత అధికార పార్టీకి సంబంధించిన కార్పొరేటర్ దానిని అడ్డుకొని, పెద్ద నాయకులు బెదిరించి పనిని ఆపు చేయించారు. ఎ.ఎస్.రావు నగర్ డివిజన్‌లో జరిగిన విషయం.

మన ముఖ్యమంత్రి గారే క్రిస్టియన్ భవన్‌కు, బంజారా భవన్‌కు, కేరళ భవన్ మొదలైన వాటికి శంఖుస్థాపన చేశారు. జి.హెచ్.ఎమ్.సి. తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నదా? రెవెన్యూ శాఖ తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నదా? టౌన్ ప్లానింగ్ విభాగం సరైన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల, కెవియట్ వేసి కాపాడుకోక పోవడం వల్ల, ముఖ్యమంత్రి గారి శంఖుస్థాపనలకు కూడా విలువ లేకుండా పోయింది. టౌన్ ప్లానింగ్‌లో విపరీతమైన కరప్షన్ పెరిగింది. ముఖ్యమంత్రి గారు ఒకవైపు ఉరుకులు, పరుగులు తీస్తుంటే, మరోవైపు టౌన్ ప్లానింగ్ పూర్తిగా కరప్షన్‌లో మునిగిపోయింది. మూడు స్లాబ్‌లు కూలిపోవడం జరిగింది. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత లబ్ధిదారుడు వెళ్లి అప్లికేషన్‌ను కోరితే సిసిపి గారు, జిపి గారి అనుమతి కోరుతారు....

మిస్టర్ స్పీకర్:– విషయం గురించి సూటిగా మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :– అధ్యక్షా, ఇవి ఆరోపణలు కావు. 100 రోజుల ప్రణాళిక గురించి మాట్లాడుతున్నాను. సిసిపి గారు జిపి గారి లీగల్ ఒపీనియన్‌కు వ్రాస్తారు. మా సంబంధింత క్రాప్రా సర్కిల్ ఆఫీస్ నుంచి అనుమతి మంజూరు చేస్తారు. ఇదేమి విధానం. ఒకవైపున లీగల్ ఒపీనియన్ అడుగుతుంటే మరొకవైపు అనుమతులు మంజూరు చేస్తారా? ఇంకొకవైపు జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ కోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఇస్తే మన టౌన్ ప్లానింగ్ సంబంధిత అధికారి కట్టుకోమని అనుమతి ఇస్తారు. ఈ విషయాన్ని నేను మంత్రి గారి, కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లిన తరువాత కూడా స్లాబ్ పడటం , భవన నిర్మాణం జరగడం చాలా అవమానకరం..........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఒకే ప్రశ్నకు 25 నిమిషాలకు పైగా సమయం పట్టింది. ఆ అంశంపై లఘు చర్చకు అనుమతించాము. ఆ సమయంలో సమస్య గురించి మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, చాలా మంది సభ్యులు కోరుతున్నందున ఈ అంశాన్ని లఘుచర్చ రూపంలో చర్చించడానికి తమరు అనుమతిస్తే అన్ని అంశాలను కూలకంషంగా వివరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మనవి. 100 రోజుల ప్రణాళికను చేయాలని విపక్షాలు కానీ ప్రజా సంఘాలు కాని మమ్ముల్నెవ్వరు అడగలేదు, ఎవరూ డిమాండ్ చేయనప్పటికి, ప్రజలు మాపై ఇంతటి విశ్వాసాన్ని పెట్టినందుకు, ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఉద్దేశంతో 100 రోజుల కార్యాచరణను మేమే రూపొందించుకున్నాము, దానికి అనుగుణంగా పనులు చేసే ప్రయత్నం చేసింది కూడా మేమే. మంచి ఉద్దేశంతో మేమే ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము.

గౌరవ సభ్యులు చెప్పిన విషయాల్లో చాలా విషయాల గురించి సవివరమైన సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాను.100 రోజుల కార్యక్రమం కింద చాలా కార్యక్రమాలను తీసుకొనప్పటికి కొన్నింటినే ప్రస్తావించారని గౌరవ సభ్యులు మాట్లాడారు. మేము పూర్తి చేసిన వాటి గురించి కూడా చెప్పాల్సిన అవసరం ఉన్నది. మై జి.హెచ్.ఎమ్.సి.

పేరిట ఇంటిగ్రేటెడ్ యాప్‌ని తీసుకొస్తామని చెప్పిన విధంగా తీసుకొచ్చాము. హైదరాబాద్ కన్‌వర్‌జెన్సీ పోర్టల్‌ను తయారు చేస్తామని చెప్పి దానిని కూడా పూర్తి చేశాము. జి.హెచ్.ఎమ్.సి.లో ఈ–ఆఫీస్ ద్వారా పూర్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ ఉండే విధంగా చేస్తామని దానిని పూర్తి చేశాము. ఆన్ లైన్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టమ్ బి.పి.ఎమ్.ఎస్.ను తెస్తామని చెప్పిన విధంగా తీసుకువచ్చాము. జూన్ రెండవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ సిస్టమ్ పని చేస్తోంది. 14,22,000 ఇళ్లకు బిన్‌లను పంపిణీ చేస్తామని చెప్పిన విధంగా పంపిణీ చేయడం జరిగింది.

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భారతదేశం మొత్తంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని రూ. 200 కోట్లతో బిన్‌లను, 2000 స్వచ్ఛ ఆటో టిప్పర్‌లను మంజూరు చేయడం జరిగింది. గార్బేజ్ ట్రీట్‌మెంట్ కూడా పెద్దఎత్తున చేపడుతున్నాము. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విషయంలో వారిచ్చే ప్రతి సూచనను, విమర్శను సద్విమర్శగానే తీసుకొంటాము, వేరే విధంగా తీసుకోము. తెలంగాణకు హైదరాబాద్ ఒక ప్రధాన ఆర్థిక చోదకశక్తి It is the economic engine that drives the State of Telangana, వారు చెప్పిన విషయాలను సానుకూలంగా, సూచనల గానే తీసుకుంటాము. 1100 పై చిలుకు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్‌ను ఒక్కొకటిగా ఎలిమినేట్ చేస్తూ ఇప్పటికే తొలిగించాము, అక్కడ తిరిగి చెత్త వేయకుండా కొత్తరకమైన కార్యక్రమాలను చేపడుతున్నాము.

హైదరాబాద్ మహా నగరంలో 1000 పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలనేది మా యొక్క ఉద్దేశం. నగరంలోని 370 పెట్రోల్ బంకుల్లో కూడా విధిగా టాయిలెట్స్ పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాము, త్వరలోనే అవి అపరేషనలైజేషన్ అవుతాయని తెలియజేస్తున్నాను. గతంలో కూడా పబ్లిక్ టాయిలెట్స్ విషయంలో టెండర్లను పిలిచినప్పుడు రెస్పాన్స్ రాలేదు. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా వారి నియోజకవర్గంలో కూడా సమస్యలున్నాయన్న మాట వాస్తవమే. అయినప్పటికి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నాము. పబ్లిక్ టాయిలెట్స్ విషయంలో 100కు 100 ఏర్పాటు చేశాము. మోడల్ మార్కెట్స్ విషయంలో కొంత స్లో డౌన్ అయిన విషయం వాస్తవమే. మొత్తంగా మేమనుకున్న 40 మోడల్ మార్కెట్లకుగాను 13 పూర్తి చేశాము. 150 జిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పిన విధంగా ప్రారంభించాము. అనుకున్న విధంగా 152 ప్లే గ్రౌండ్స్‌ను కూడా అచీవ్ చేశాము. మోడ్రన్ స్లాటర్ హౌజెస్‌ను కూడా అనుకున్న విధంగా ప్రారంభించుకున్నాము. ఓల్డ్ సిటిలో కూడా ప్రారంభించాము. హైదరాబాద్ నగర ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న 15 సంవత్సరాలకు పైబడిన బండ్లను చాలా వరకు రిప్లేస్ చేశాము. ఏ బస్టాప్‌లో అయితే బసెస్ ఆగుతాయని ఆర్.టి.సి. గుర్తించిందో వాటిలో 50 బస్టాపులను పూర్తి చేశామని తెలియజేస్తున్నాను.

సమ్మర్ కోచింగ్ క్యాంపులు, చిల్డ్రన్ పార్కుల ఆపరేటస్, మేజర్ నాలాలా డీసిల్టేషన్‌ను చేసుకున్నాము. ఇంకా జరగాల్సింది కూడా చాలా ఉంది. గ్రేవ్ యార్డ్‌ల విషయంలో పదింటికి గాను ఒకటే పూర్తయింది. 8 ప్రదేశాల్లో పనులు జరుగుతున్నాయి. శివరాంపేట, పురానాపూల్‌లో సైట్ ప్రాబ్లమ్ వల్ల పని ఆగింది. మోడల్ మార్కెట్ల విషయంలో గౌరవ సభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. గారు చెప్పినట్లు లోకల్ పీపుల్ కూడా ఆబ్జెక్ట్ చేయడం జరిగింది. ఆ సమస్యల వల్ల కొన్ని చోట్ల మోడల్ మార్కెట్స్ పనులు ఆగాయి. జి.హెచ్.ఎమ్.సి 2007–08 వ సంవత్సరంలో ఏర్పడింది. ప్రభుత్వం దగ్గర నిధుల కొరత ఉందని, జి.హెచ్.ఎమ్.సి. రోడ్లకు ప్రభుత్వం డబ్బులివ్వడం లేదని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడం సత్య దూరం, 2007–08లో రోడ్ల మెయింటనెన్స్, రిపేర్స్, కొత్తరోడ్ల కోసం రూ. 255.09 కోట్లు ఖర్చు చేశారు. 2008–09వ సంవత్సరంలో కొద్ది ఎక్కువగా రూ. 490.91 కోట్లు, 2009–10వ సంవత్సరంలో 179.70 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

**10.30 ఉ.**

2009 – 10 లో రూ. 197.70 కోట్లు, 2010 – 11లో రూ.253కోట్లు, 2011–12లో రూ.191కోట్లు, 2012–13లో రూ. 235 కోట్లు, 2013–14లో రూ. 249 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ రకంగా ఒక్క సంవత్సరం తప్ప రూ.250 కోట్ల పైచిలుకు రోడ్ల విషయంలో ఖర్చు పెట్టలేదు. కాని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014–15లో ఒకే సంవత్సరంలో రూ. 451.11 కోట్లు ఖర్చు పెట్టాము. రూ. 451 కోట్లలో కూడా మెయింటెనెన్స్‌కి రూ. 95 కోట్లు మాత్రం ఖర్చు పెట్టామని గౌరవ సభ్యులు గుర్తించాలి. కొత్త రోడ్లకి రూ. 356.28 కోట్లు ఖర్చు పెట్టాము. 2015–16లో రూ. 455.63 లక్షలు ఖర్చు పెట్టాము. అంటే ఈ రెండు సంవత్సరాల్లో చూసినట్లైతే దాదాపు రూ. 910 కోట్లు రోడ్ల విషయంలో ఖర్చు చేశాము. మెయింటెనెన్స్‌కి 2015–16లో రూ. 71.36 లక్షలు, కొత్త రోడ్లకు రూ. 385 కోట్లు ఖర్చు పెట్టాము. రోడ్ల విషయంలో వర్షాలు పడిన తరువాత కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవము. నేను వారితో ఏకీభవిస్తున్నాను. రోడ్లు ఎంత వేసినా నిలవక పోవడానికి కారణం సివరేజ్ వ్యవస్థ బాగుండకపోవడమే. అసెంబ్లీ ముందు, రాజ్‌భవన్ ముందు, ముఖ్యమంత్రి గారి క్యాంప్ ఆఫీసు

ముందు ఎక్కడ చూసినా రోడ్ల మీద నీళ్లు నిల్వ ఉండే పరిస్థితి ఉంది. నాలాలు ఆక్రమణకు గురికావడం కిర్లోస్కర్ కమిటీ చెప్పింది. సివరేజ్ వ్యవస్థను ఆధునికీకరించాలంటే దాదాపు రూ. 11 వేల కోట్లు అవసరమవుతుంది. ఆ విధంగా అవసరమవుతాయని మేమేమీ కూర్చోలేదు. నీళ్లు నిల్వ ఉండే స్థలాలను గుర్తించాము. హైదరాబాదు పట్టణంలో 200 పాయింట్లలో వాటర్ లాగింగ్ ఎక్కడ జరుగుతోందో వాటిని గుర్తించి హైదరాబాదులో ఎక్కడ తిరిగినా రకరకాల టెక్నాలజీని ఉపయోగిస్తున్నాము. నీళ్లు నిల్వ ఉన్న చోట్ల అవసరమైతే నీళ్లు ఇంకిపోవడానికి గాని రోడ్లు దెబ్బ తినకుండా ఉండడానికి గాని 45 చోట్ల కొత్తగా పేవర్ బ్లాక్స్ వేస్తున్నాము. బంజారాహిల్స్ రోడ్డు నెం. 10, కె.సి.పి. జంక్షన్, నాగార్జున సర్కిల్ ప్రాంతాల్లో వైట్ టాపింగ్ రోడ్లు కూడా ప్రారంభించాము. మొత్తం ఐ.టి. కారిడార్‌లో దాదాపు రూ. 200 కోట్లు పైచిలుకు తో వైట్ టాపింగ్ రోడ్లకు టి.ఎస్.ఐ.ఐ.సి. ఆధ్వర్యంలో టెండర్లు కూడా పిలిచాము. రోడ్లు బాగుండాలి, బిటి రోడ్లు దెబ్బ తినకూడదు అంటే డీసిల్టింగ్ చాలా ముఖ్యం. గత సమావేశాల్లో హైదరాబాదు శాసన సభ్యులు సమావేశం ఏర్పరచుకున్నప్పుడు గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు ఒక సూచన చేశారు. వారి సూచనకు అనుగుణంగానే యాన్యువల్ మెయింటెనెన్స్‌కి పిలిచాము. సంవత్సరానికి ఒక్కసారే డీసిల్టింగ్ అని కాకుండా సంవత్సరం పొడుగునా నాలాల డీసిల్టింగ్ జరగాలి, పూడిక తీత జరగాలనే ఉద్దేశంతో టెండర్లు పిలిచాము. అది కూడా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉంది. ఎలక్షన్ల ముందు చాలా చెప్పారు, హైదరాబాదును విశ్వ నగరం చేస్తామన్నారు తరువాత మాట మార్చారన్న ధోరణిలో మాట్లాడారు. విశ్వ నగరాలు కేవలం ఓవర్ నైట్‌లోనే, 5 లేక 6 నెలల్లోనో అయిపోవు. హైదరాబాదు విషయంలో ఏం చేయాలనే ఒక స్పష్టత మాకు కూడా ఉంది. ఇంతకు ముందు బెంగళూరు గురించి ప్రస్తావించారు. బెంగళూరులో ఏమి జరుగుతోందో, హైదరాబాదులో ఏమి జరగకూడదో కేసీఆర్ గారికి, ప్రభుత్వానికి చాలా స్పష్టంగా తెలుసు. అందుకే మేము ఏ పని చేసినా పూర్తి అవగాహనతో, పూర్తి స్థాయిలో వాగ్దానాలు చేశాము. తప్ప ఆషామాషీగా చేయలేదు. మేము అనుకున్న లక్ష్యాలన్నీ నెరవేరాలంటే వేల కోట్ల రూపాయలు సమీకరించాల్సిన అవసరముందని మాకు కూడా తెలుసు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరుతున్నాము. తమరి పలుకుబడిని కూడా ఉపయోగించి అక్కడి నుండి కూడా మాకు కొంత సహాయం చేయించండి. ఈ కార్యక్రమాలన్నీ పూర్తి అవడానికి సహజంగానే రాబోయే 7, 8 సంవత్సరాలు పడుతుంది. గతంలో ముంబయిని షాంఘయ్ చేస్తామని అప్పుడు ఉన్న ప్రభుత్వాలు చెప్పాయి. వెంటనే షాంఘయ్ అయిపోలేదు కదా. దేనికైనా కొంత సమయం పడుతుంది. వారసత్వంగా వచ్చిన సమస్యలు ఎన్నో మాకు ఉన్నాయి. కొంత మంచి కూడా వచ్చింది కాదనడంలేదు. వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూనే, భవిష్యత్ ప్రణాళికలను చేస్తూ ముందుకు పోతున్నాము. అందులో డిఫరెంట్ కాన్సెప్ట్ కూడా ప్రయత్నం చేస్తున్నాము. ప్లాస్టిక్ రోడ్లను 10 చోట్ల వేస్తున్నాము. కొత్త టెక్నాలజీని ఉపయోగించి ప్లాస్టిక్ నుండి వచ్చిన వ్యర్థాలను ఉపయోగించుకుంటున్నాము.

రిక్రూట్‌మెంట్ గురించి అడిగారు. వాస్తవంగా ఇంతకు ముందు జి.హెచ్.ఎం.సి. నుండి వేరొక చోటుకి ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉండేది కాదు. కానీ, మొన్న మనం శాసన సభలో ఆమోదించిన యూనిఫైడ్ సర్వీసెస్ రూల్స్ ద్వారా హైదరాబాదులో ఉన్న వారిని బయటకి ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు, బయట మున్సిపాలిటీలో ఉన్న వారిని హైదరాబాదుకు కూడా తెచ్చుకోవచ్చు. స్థాన చలనం కల్పించే అవకాశం శాసన సభ తీసుకున్న పెద్ద సంస్కరణ. గతంలో ఏ ప్రభుత్వం సాహసించలేదు. మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని పార్టీల సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. దానివల్ల తప్పకుండా మంచి లాభం ఉంటుందనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. దీనితోబాటు ఇంకా కొన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నాము.

టౌన్ ప్లానింగ్ సిబ్బంది లేరని, బిల్డింగులు పడిపోతున్నాయని, కరప్షన్ ఉందని గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు, ఇతర పెద్దలు ప్రస్తావించారు. బిల్డింగ్ ట్రైబ్యునల్‌కి సంబంధించి ఒక బిల్లును తీసుకురాబోతున్నాము. ఈ సభలోనే ఆ కార్యక్రమాన్ని కూడా చేపడతామని తెలియజేస్తున్నాను. స్కిల్ డెవలప్‌మెంట్ మరియు భవనాల గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన భవనాలకే ఇంకా మోక్షం కలగలేదని మాట్లాడారు. కోర్టు కేసుల్లో చిక్కుకుపోవడం వలన కొన్ని ఆగిపోయాయి. వాటిని కూడా పర్స్యూ చేస్తున్నాము. అవసరమైతే ఆల్టర్‌నేట్ ల్యాండ్ అలాట్ చేసి ముందుకు పోతాము. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రతి మాటను తప్పకుండా పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. చేస్తామని తెలియజేస్తున్నాను.

రిక్రూట్‌మెంటుకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా 210 మంది అసిస్టెంట్ ఇంజనీర్లను రిక్రూట్ చేసి వారందరినీ జి.హెచ్.ఎం.సి.కి అలాట్ చేశాము. తద్వారా గణనీయంగా గుణాత్మకమైన మార్పు జి.హెచ్.ఎం.సి. సేవల్లో వస్తుందని ఆశిస్తున్నాను. తమరు ఇంకొక అరగంట నలబై ఐదు నిమిషాల సమయం ఇచ్చినా చెప్పడానికి కావాల్సినంత సమాచారం ఉంది. లఘు

చర్చకు అనుమతించండి. ఇరుప్రక్కల ఉన్న హైదరాబాదు శాసన సభ్యులందరినీ మాట్లాడించండి. నాకు ఏమీ అభ్యంతరం లేదు. సవివరంగా సానుకూలంగా చెబుతాము. చివరిగా చెప్పేది ఏమంటే హైదరాబాదు బాగుపడాలి, విశ్వ నగరం కావాలని వారికి ఎంత తపన ఉందో, అంతకు రెట్టింపు తపన ఇక్కడ కూర్చున వారికి ఉందని వారు గుర్తించాలని కోరుతున్నాను.

(గౌరవ సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి, జి. కిషన్ రెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ, డా. కె. లక్ష్మణ్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

శ్రీ కడియం శ్రీహరి :– లక్ష్మణ్ గారూ షార్ట్ డిస్కషన్‌కి స్పీకర్ గారు అలో చేశారు. మంత్రి గారు కూడా సిద్ధంగా ఉన్నారు. అప్పుడు అన్ని వివరాలూ సవివరంగా మాట్లాడుకోవచ్చు.

(గౌరవ సభ్యులు జి. కిషన్ రెడ్డి షార్ట్ డిస్కషన్‌కి అలో చేస్తున్నట్లు స్పీకర్ గారిని చెప్పమని అడిగారు.)

మిస్టర్ స్పీకర్ :– ఒకసారి షెడ్యూల్ చూసి షార్ట్ డిస్కషన్‌కి అలవ్ చేస్తాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): اسپیکر صاحب! آپ ذرا ear phone لگالیں تو ہماری بات سن سکتے۔

جناب اسپیکر (Mr.Speaker): اکبر صاحب! آپ تو بول رہے ہیں، میں سن رہا ہوں۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب ایسا ہے there is a practise that منسٹر صاحب جواب دینے کے بعد clarification دیتے ہیں۔ میں آپ سے request کر رہا ہوں اگر آپ نہیں دینا چاہتے ہیں تو ٹھیک ہے، چلا لیجئے جیسا بھی آپ کو چلانا ہے۔ یہ بات غلط ہے۔ First question میں سب political parties کو بولنے کا موقع دے دیتے تو اس میں کیا ہوتا؟ آپ گیارہ بجے کے بعد دوسروں کو موقع مت دیجئے۔ آپ جیسا چاہیں بالکل چلا سکتے ہیں۔ صاحب! آپ short discussion کے بارے میں بول رہے ہیں، کب آئے گا short discussion؟ وہ آئے گا یا؟

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన

*ప్రశ్న నెం. 38 (2040)

సర్వశ్రీ ఒడితెల సతీష్‌కుమార్ (హుజూరాబాద్), బిగాల గణేష్ (నిజామాబాద్ అర్బన్), గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):– ఉప ముఖ్యమంత్రి గారు (విద్యా) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు విద్యను డిజిటల్ విధానంలో నేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఎన్ని పాఠశాలల్లో డిజిటల్ విధానాన్ని అమలు చేయడమవుతుంది, తద్వారా ఎంతమంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు;

ఇ) సదరు ప్రయోజన నిమిత్తం పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయడమయిందా, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ పూర్తయిందా;

ఈ)అయితే, ఎప్పటిలోగా ఈ డిజిటల్ తరగతులను ప్రారభించడమవుతుంది?

**ఉప ముఖ్యమంత్రి (విద్యా) శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):–** అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో 8,68,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ 3472 ఉన్నత పాఠశాలలలో డిజిటల్ విద్యను అమలు చేయడమవుతున్నది.

ఇ) అవునండీ.

ఈ) 2016, నవంబరు 16 నుండి డిజిటల్ తరగతులను ప్రారంభించడమయింది.

**10.40 ఉ.** శ్రీ ఒడితెల సతీష్ కుమార్:– అధ్యక్షా, గౌరవ ముఖ్య మంత్రిగారు, గౌరవ ఉపముఖ్య మంత్రి గారు డిజిటల్ తరగతులకు సంబంధించి తీసుకున్న నిర్ణయం చాలా మంచి విషయం అని తెలియజేస్తున్నాను. గ్లోబల్ స్కూల్స్, ఇంటర్‌నేషనల్ స్కూల్స్ వివిధ పేర్లతో ప్రైవేట్ స్కూళ్లు వివిధ ప్రకటనలు చేసి, ప్రజలను కన్ఫ్యూజన్ చేసే స్టేజ్‌లో ఉంచేవి. ప్రభుత్వం నేడు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో, మోడల్‌స్కూల్స్‌లో డిజిటల్ తరగతులను బోధించడం చాలా గొప్ప విషయం. ఈ తరగతులను దసరాలోపు ప్రారంభిస్తారని ప్రభుత్వం తెలిపింది. నేటి వరకు ఎన్ని స్కూల్స్‌లో ఈ విధానాన్ని ప్రారంభించారు? ఎంత మేరకు పిల్లలు ఈ తరగతులకు హాజరవుతున్నారు? ఈ తరగతుల్లో బోధించే విధానం హాజరైన పిల్లలకు ఎంత వరకు అర్థమవుతోంది? ఈ తరగతులను బోధించే సిబ్బంది మన వద్ద సిద్ధంగా ఉన్నారా? ఈ తరగతులను బోధించేందుకు కావలసిన సంబంధిత పరికరాలు సిద్ధంగా ఉన్నాయా, లేవా? అనే విషయాలను తెలపాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్: అధ్యక్షా, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మించబడుతుందని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారు చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థలు రకరకాల పేర్లు మార్చి ముందుకు వెళుతున్నాయి. ఆ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ తరగతుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే విధంగా ముందుకు తీసుకు వెళుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ నిర్ణయం వల్ల బుక్స్ ఉన్న కాలం నుంచి, లుక్స్ కాలానికి ప్రపంచం అడుగులు వేస్తున్నది. అంటే చూడడం ద్వారా ఎఫెక్టివ్‌గా పని చేస్తారనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ తరగతులను తీసుకు వచ్చిన సందర్భం కనపడుతున్నది. ఈ తరగతులను 1 నుంచి 10 తరగతి వరకు గల స్కూల్స్‌లో వారికి ఇంప్లిమెంట్ చేయడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారో చెప్పాలని, డిజిటల్ క్లాస్ రూమ్‌లకి సంబంధించి బోధించే వారికి ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీటిని బోధిస్తారా? లేక ఈ క్లాస్ రూమ్‌లను బోధించడం కోసం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో టీచర్స్‌ని నియమించి శిక్షణను అందిస్తారా? ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలకేనా, లేక ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, వెల్ఫేర్, కస్తూర్బా స్కూల్స్, మోడల్ స్కూల్స్‌కి మరియు ఇతరత్రా సొసైటీల పేర్లతో నడుస్తున్న మిగతా స్కూల్స్‌కి ఈ తరగతులను మీరు అందించే అవకాశం ఉందా? ఒకవేళ వీరికి డిజిటల్ తరగతులను అందిస్తే అక్కడ పని చేస్తున్న టీచర్లకే బోధించేందుకు అవకాశం ఇస్తారా, లేక ప్రత్యేకంగా టీచర్స్‌ని నియమించుకుంటారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా కొంతమంది ఎన్‌జీఓలు డిజిటల్ తరగతులను ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. కనుక వారి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు వెళ్లే అవకాశం ఉందా? ఆన్‌లైన్ ద్వారా ఒక వెబ్‌సైట్ త్రూ వచ్చే వాటిని టెలికాస్ట్ చేస్తూ బోధిస్తారా, లేక రికార్డ్ చేసిన సిడిలను, స్కూళ్లకు అందించి వాటితో సమయాన్ని బట్టి, స్కూళ్లను వాటిని టెలికాస్ట్ చేసుకోమని చెబుతారా? అనే విషయాలపై మంత్రి గారు స్పష్టత ఇస్తే బాగుంటుందన్న విషయాన్ని మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through you I would like to ask the Hon'ble Minister few specific questions. What exactly is this digital training and digital teaching? How is it beneficial? How is it going to help the students, if the programme is started now in the middle of the academic year 2016-2017? I would like to know as to how many Urdu medium schools will be provided with digital class room project. I would also like to know as to how the Government is going to provide digital class room facility to those schools which do not have power connections.

Sir, I am not criticizing the Government. Please do not take it as a criticism. The State Government is not providing single rupee for the maintenance of schools like sweepers, attenders, etc. I would like to know from the Hon'ble Minister as to how are we going to maintain those digital class rooms? Are we allocating separate funds for maintenance of those digital class rooms?

Lastly, there are thousands of teacher's posts vacant in Government schools. With this background, how the Government will maintain this programme successfully is the question mark.

I would also like to know how we are going to protect the digital equipments, which would be provided in schools, when there are lots of thefts taking place in the Government schools.

I would also like to know as to how much budget is required for the infrastructure to maintain the software and hardware for this digital programme?

I request that proper security be arranged in the schools, as most of the schools do not have proper security. This is very important.

صاحب ! پولیس اسٹیشنوں کے maintenance کیلئے پولیس والوں کو پیسے دے رہے ہیں۔ اسکولس کے maintenance کے لئے بھی کچھ پیسے دے دیجئے صاحب۔ That is very important Sir. پولیس والوں کو پیسے کی کمی نہیں ہے صاحب۔ ان کے لئے کئی سے بھی بہت سے پیسے آتے ہیں۔ اسکولس میں ضرورت ہے۔ اس لئے اسکولس کے لئے کچھ دیجئے، یہی میری گزارش ہے صاحب۔

శ్రీ సండ్ర వెంకట వీరయ్య, (సత్తుపల్లి):– అధ్యక్షా, ఈ డిజిటల్ తరగతులను 3,472 ఉన్నత పాఠశాలల్లో పెట్టారని మంత్రి గారు తెలిపారు. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో పవర్ కనెక్షన్ లేక వీటిని బోధించడానికి కుదరడం లేదు, మా వద్ద కొన్నిచోట్ల పాఠశాలల్లో దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. ఈ డిజిటల్ తరగతులను ఎంపిక చేసిన స్కూల్స్‌కి అటెండర్స్ కూడా లేరు, కరెంటు కనెక్షన్స్ కూడా లేవు, ఏ విధంగా వీటిని నిర్వహిస్తారు? తరగతులకు సంబంధించిన మెటీరియల్‌ను పాఠశాలలకు పంపుతున్నారా, లేదా? ఉదాహరణకి ఖమ్మం జిల్లాలో ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్‌వారు డిజిటల్ తరగతుల కోసం టి.వి.లను అందచేశారు. కనుక వారికి ప్రత్యేక ధన్యవాదములు

తెలియజెప్పాలి. వీరు సబ్జెక్టుల వారిగా బోధించుటకు పెన్ డ్రైవ్‌లను కూడా అందించారు. ఇతర ప్రాంతాలకు ఈ పద్ధతి విస్తరించే విధంగా చేసే ఆలోచన ఉన్నదా తెలియజేయాలని కోరుకుంటున్నాను. మన టి.వి. ప్రోగ్రామ్‌ని, లోకల్ ఛానల్స్‌కి అనుసంధానం చేయకపోవడం వల్ల, డిష్‌ఆంటినాలను కోతులు నాశనం చేస్తున్నాయి. గతంలో మన టి.వి. అనుకున్న ఫలితాలను సాధించలేదు. కనుక మన టి.వి ఛానల్లను క్వాలిటీగా పనిచేసే విధంగా, దీనిని ఇంప్రూవ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సమస్యపై పేరెంట్స్, విద్యార్థుల కమిటీల పాత్ర పెంచే విధంగా చూడాలని కోరుతున్నాను. తరగతి గదుల్లో పిల్లలు బెంచ్‌లు లేక ఇబ్బంది పడుతున్నారు. కనుక బెంచ్‌లను, మంచినీళ్లను, అటెండర్లు, కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు.

**10.50 ఉ.** శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సతీష్‌కుమార్ గారు, కిషోర్‌గారు, అక్బరుద్దీన్ ఓవైసి గారు, సండ్ర వెంకటవీరయ్యగారు, పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూములకు సంబంధించి అనేక విషయాలు అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా డిజిటల్ క్లాసులను ప్రవేశపెట్టాలనే ఆలోచనలో భాగంగా ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం 3472 పాఠశాలల్లో డిజిటల్ క్లాసురూములను ప్రారంభించడం జరిగింది. ఇందులో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ గవర్నమెంట్ హైస్కూళ్లను, మోడల్ స్కూళ్లను, కె.జి.బి.వి.లను అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లలో కూడా మొదటి దశలో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రవేశపెడుతున్నాము. ఆ మేరకు 3472 స్కూళ్లలో ఐదుకోట్ల అర్వైరెండు లక్షల రూపాయలతో ఇప్పటికే ప్రొజెక్టర్, రాడ్స్, రికార్డర్ డిస్కులను సప్లై చేయడం జరిగింది. ఎక్కడైతే మేము డిజిటల్ క్లాసు రూములు మొదలుపెట్టామో పవర్ సప్లై ఉన్న హైస్కూళ్లలో మాత్రమే ప్రస్తుతానికి ప్రారంభించడం జరిగింది. రెండవ దశలో మిగతా హైస్కూళ్లలో ప్రారంభించే ముందు పవర్ సప్లై ఉంటేనే ఆ స్కూళ్లలో డిజిటల్ క్లాసు రూములు మొదలు పెట్టాలని ఆలోచన పెట్టుకున్నాము.

సభ్యులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ, ఎక్విప్‌మెంట్ కానీ, కంటెంట్‌ను మీరు ఏమైన చెక్ చేశారా, రికార్డ్ చేసిన కంటెంట్‌ను మాత్రమే పంపిస్తున్నారా అని అడిగారు. మేము ఎస్.టి.ఆర్.టి. సైట్ ద్వారా ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రధానంగా మాథమ్యాటిక్స్, సైన్స్‌ను ఇంగ్లీషులో మేమే కంటెంట్‌ను డెవలప్ చేసి రికార్డ్ చేసి స్కూళ్లకు పంపించడం జరుగుతున్నది. రికార్డెడ్ కంటెంట్ మాత్రమే కాకుండా మన టీవీ ద్వారా లైవ్ క్లాసులను నిర్వహిస్తున్నాము.

సభ్యులు వెంకటవీరయ్య గారు మాట్లాడుతూ, మన టీవీని మీరు ఉపయోగించుకోవచ్చు. కేబుల్‌నెట్‌వర్క్ ఉంటే బాగుంటుందని చెప్పారు. ఐ.టి. శాఖ మాత్యులు రామారావుగారు కూడా కేబుల్ యజమానులతో వారు ప్రత్యేకంగా మాట్లాడం జరిగింది. కేబుల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకొని అన్ని పాఠశాలల్లో ఆన్ లైన్, ఆఫ్ లైన్ అని రెండు రకాలుగా ఈ డిజిటల్ క్లాస్‌రూములను మొదలు పెట్టాలనే ఆలోచనతో ఉన్నాము. ఈ డిజిటల్ క్లాస్ రూములు మొదలుపెట్టడం వలన ఉపాధ్యాయులకు ఇవి సహాయంగా ఉంటాయి. ఉపాధ్యాయులను తొలగించి డిజిటల్ క్లాస్‌రూములను మనం చేయడం లేదు. వీటి వలన ఏమి ఉపయోగం అని అక్బరుద్దీన్‌గారు అడిగారు. వీటి వలన ఆడియో, వీడియో రెండు రకాలుగా విద్యార్థులు పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఫిజికల్‌గా ఒక ఫోటో చూసి ఆ ఫోటోలో ఉన్న విషయాలన్నీ అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి డిజిటల్ క్లాస్ రూములు పిల్లల యొక్క అర్థం చేసుకునే లెవల్స్‌కానీ, లెర్నింగ్ లెవల్స్‌ను పెంచడానికి ఉపయోగపడుతాయి. అది టీచర్‌కు సప్లిమెంటేషన్ తప్ప టీచర్‌కు రిప్లేస్‌మెంట్ కాదు.

ప్రధానంగా చాలా స్కూళ్లలో కనీస నిర్వహణ లేదు. వాచ్ అండ్ వార్డ్ లేదు. అనేక స్కూల్స్ ఇబ్బంది పడుతున్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. నేను ఈ సంవత్సరమే మన రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలకు కూడా స్కూల్ గ్రాంట్‌లను సర్వశిక్షా అభియాన్ నుంచి ఆర్.ఎం.ఎస్.ఎ. నుంచి రిలీజ్ చేయడం జరిగింది. రూ. 63 కోట్ల రూపాయలు ఇప్పటికే స్కూల్ గ్రాంట్ల రూపంలో పాఠశాలకు విడుదల చేశాము. ప్రైమరీ స్కూళ్లకు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు రూ. 50,000 చొప్పున, 100కుపైన ఎన్‌రోల్‌మెంట్ ఉన్న హైస్కూళ్లలో లక్ష రూపాయల చొప్పున స్కూల్ గ్రాంట్లను రిలీజ్ చేశాము. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను హైస్కూల్‌లో ఇద్దరు వర్కర్లను పెట్టుకోమని చెప్పాము. ఒక వర్కర్ నైట్ వాచ్‌మెన్ డ్యూటీ చేస్తూ , ఉదయం పూటనే టాయిలెట్స్ నిర్వహణ చేయడం, అక్కడ మొక్కలు ఉంటే మొక్కలకు నీటిని పోయడం, మరొక వర్కర్ డే టైమ్‌లో అటెండర్ డ్యూటీలు చేసే విధంగా ప్రతి హైస్కూల్‌కు లక్ష రూపాయలు గ్రాంట్ ఇచ్చాము. ప్రతి అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి ప్రైమరీ స్కూల్‌కు రూ. 50,000లు గ్రాంట్ ఇవ్వడం జరిగింది. నేను గౌరవశాసన సభ్యులందరిని కోరుతున్నాను. హైదరాబాదులో ఉన్న హైస్కూళ్లకు కూడా మేము స్కూల్ గ్రాంట్లు రిలీజ్ చేశాము. మీరు మీ నియోజకవర్గంలో ఉన్న స్కూళ్లకు వచ్చినప్పుడు ఒకసారి చెక్ చేయండి.

మంత్రిగారు సభలో చెప్పారు. లక్షరూపాయలు విడుదల చేశామని, మీకు వచ్చాయా, మీరు ఇద్దరు వర్కర్లను పెట్టుకున్నారా లేదా అని దయచేసి అందరూ అడగండి. ఒక వేళ పెట్టుకోకపోతే ఎందుకు పెట్టుకోలేదు. కారణాలు మీరు తెలుసుకొని నాకు చెప్పినట్లయితే ఎక్కడ ఏమన్నా సమస్య ఉంటే దాన్ని నివారించేందుకు కూడా నేను సిద్ధంగా ఉన్నాను.

వాస్తవంగా అనేక సంవత్సరాలుగా స్కూళ్లలో రెగ్యూలర్ వర్కర్లు లేకపోవడం వలన టాయిలెట్స్ కట్టినా ఉపయోగపడని దుస్థితి వచ్చింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని నేను ఈ విద్యా సంవత్సరం రూ. 63 కోట్లు స్కూల్ గ్రాంట్ల రూపంలో పాఠశాలకు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా ఒకసారి మీ నియోజకవర్గంలో మానిటరింగ్ చేయవలసిందిగా నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఉర్దూ మీడియం స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూములు మొదలు పెడుతారా అని గౌరవసభ్యులు అడిగారు. ఈ ఫేజ్‌లో చేయలేదు. కారణం ఏమంటే ఉర్దూ మీడియంలో కంటెంట్ డెవలప్‌కాలేదు. 2017–2018 సంవత్సరంలో మొత్తం ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం స్కూల్స్ గవర్నమెంట్ సెక్టారులో ఏవైతే ఉన్నాయో వాటన్నింటిలో కూడా డిజిటల్ క్లాస్ రూములు మొదలుపెడుతున్నాము.

అదేవిధంగా చాలా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, అనేక వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మీరు ఏ రకంగా పాఠశాలలను నడిపిస్తున్నారని సభ్యులు అడిగారు. ఈ సంవత్సరం జులై మాసంలోనే దాదాపు 9 వేల మంది విద్యా వాలంటరీలను ఏర్పాటు చేశాము. డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే సమయంలో డిస్ట్రిక్ రీ ఆర్గనైజేషన్ వచ్చింది. డిస్ట్రిక్ రీ ఆర్గనైజేషన్ వచ్చిన తర్వాత మా దగ్గర ఉన్న ఎస్‌జిటి పోస్టులు కానీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, డిస్ట్రిక్ క్యాడర్ పోస్టులు కాబట్టి, పాత జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ ఇస్తే లీగల్ ఇష్యూలు వస్తాయని ఆగాము. ఇప్పుడు డిస్ట్రిక్ రీ ఆర్గనైజేషన్ కూడా పూర్తయింది కాబట్టి త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్ అంటే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా మొత్తం మన రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కె.జి.బి.వి.లు, గవర్నమెంట్ హైస్కూల్స్, జిల్లాపరిషత్ హైస్కూళ్లన్నీ కలుపుకొని 5400 హైస్కూళ్లు ఉన్నాయి. ఈ స్కూల్సలల్లో 2017–2018 విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి అన్నీ స్కూళ్లల్లో డిజిటల్‌క్లాసు రూములు ఏర్పాటు చేస్తాము. ఈ డిజిటల్ క్లాసురూములు రన్ చేయడానికి వీలుగా ఇదివరకే స్కూళ్లలో రెగ్యూలర్ టీచర్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకు ట్రైనింగ్ ప్రోగ్రాములను జిల్లాల వారీగా నిర్వహిస్తున్నామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## వికారాబాద్ నుండి మక్తల్ వరకు రైల్వే లైన్

*ప్రశ్న నెం.71 (1782)

శ్రీ తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పర్గి): – రవాణాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:–

అ) కేంద్ర ప్రభుత్వం వికారాబాదు నుండి పర్గీ మీదుగా మక్తల్ వరకు రైల్వే లైన్లు నిర్మించాలని ప్రతిపాదించి, అవసరమైన ప్రతిపాదనలను పంపవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో సవివర ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్.)ను కేంద్రప్రభుత్వానికి పంపడమయిందా;

ఇ) లేనట్లయితే, సదరు నివేదికను ఎప్పటిలోగా పంపడమవుతుంది?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ పి.మహేందర్ రెడ్డి):–**

అ) కృష్ణ–వికారాబాదు స్టేషన్లు మధ్య కొత్తలైను కోసం ప్రాథమిక ఇంజనీరింగు మరియు ట్రాఫిక్ సర్వేను రైల్వే బోర్డు 24-6-2011 తేదీన ఆమోదించింది.

ఆ) లేదండి, రైల్వేలు సవివరమైన ప్రాజెక్టు నివేదికను సమర్పిస్తాయి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి:– అధ్యక్షా, గత 30 సంవత్సరాల నుంచి తెలంగాణవాది మల్లికార్జున్ గారు కేంద్ర మంత్రివర్యులుగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంతో ప్రయత్నం చేసి వికారాబాద్ నుంచి పర్గీ నియోజకవర్గం ద్వారా నస్కల్, దాదాపూర్, కోస్గీ, నారాయణ్‌పేట్, మక్తల్, నియోజకవర్గాలకు రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని సర్వేలు పూర్తి చేయడం జరిగింది. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2008 సంవత్సరంలో నేను ఒక రెప్రజెంటేషన్‌ను రాష్ట్రప్రభుత్వం ద్వారా కేంద్రప్రభుత్వానికి పంపించాను. ఆ తర్వాత కేంద్ర రైల్వే శాఖా మంత్రి మునియప్ప గారిని నేను స్వయంగా పర్గీ నియోజకవర్గానికి తీసుకు వచ్చిన సందర్భంలో ఆ రైల్వే లైను కోసం 50 శాతం నిధులు మంజూరు చేస్తున్నామన్న మాట వారే స్వయంగా

చెప్పారు. కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు మిగతా 50శాతం ఇస్తామని చెప్పారు.

**11.00 ఉ.** ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వానికి ఒక లెటర్ వచ్చింది. ఆ లెటర్ ప్రకారం 50 శాతం నిధులను, భూమిని రాష్ట్రప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి, ఈ రెండూ కనుక ఇస్తే మేము రైల్వే లైన్ మంజూరు చేస్తామని శ్రీ పంకజ్ త్రివేదీ, చీఫ్ సెక్రటరీ గారికి 2012 మే నెలలో పంపిన లెటర్‌లో పేర్కొనడం జరిగింది. లెటర్ వచ్చిన తరువాత దానికి సంబంధించిన డ్రాఫ్ట్ కూడా తయారైంది. 2014 మార్చిలో ఈ జీ.ఓ. డ్రాఫ్ట్ తయారయిన దాంట్లో Government after careful consideration hereby agree in principle for land free of cost and 50 per cent cost sharing for construction of new Broad-Gauge Railway Line between Krishna and Vikarabad Stations for the 121.7 km. keeping in view the total project cost of Rs.787.70 crores as informed by the Central Government which includes the land cost of Rs.36.83 crores and 50 per cent of the cost of the project. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇన్ ప్రిన్సిపుల్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖకు ఒప్పుకొని తిరిగి లెటర్ వ్రాయగా 2014లో డ్రాఫ్ట్ జీ.ఓ. తయారై ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే, మొన్న 16వ తేదీన అసెంబ్లీలోని ముఖ్యమంత్రి గారి కార్యాలయానికి నేనే స్వయంగా వెళ్లి వారిని కలిసి ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళితే వారు వెంటనే స్పందించి ఈ ఫైల్‌ను వెంటనే శాంక్షన్ నిమిత్తం పుటప్ చేయమని స్మితా సబర్వాల్ గారికి 16వ తేదీన ఆదేశాలు ఇచ్చారు. రైతులు తాము పండించిన పంటను హైదరాబాద్‌కు గాని ఎక్కడకన్నా మార్కెట్‌కు గాని తీసుకు వెళ్లి మార్కెట్ చేయాలంటే రైలు మార్గం ఉంటే బాగుంటుంది. విద్యార్థులు చదువుకోవడానికి పట్టణాలకు వెళ్లాలన్నా, చదువుకొని గ్రామాల్లోకి రావాలన్నా రైలు మార్గం ద్వారా వారు ప్రయాణిస్తే సమయం కలిసొచ్చి మంచి విద్యను అభ్యసిస్తారు, ఉద్యోగాలు వస్తాయనే విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మంత్రి వర్యులు మహేందర్ రెడ్డి గారిని కోరేదేమిటంటే మీరు చొరవ తీసుకొని త్వరలోనే ఆ ఫైల్ మీద సంతకం చేసి ఢిల్లీకి పంపించినట్లైతే మనకు వచ్చే రైల్వే బడ్జెట్‌లో అయినా వికారాబాద్– మక్తల్ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం వస్తుంది.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, (కొడంగల్):– ఇది మొదట నుంచి వికారాబాద్, కృష్ణా రైల్వే లైన్ మీద పెండింగ్‌లో ఉంది. నా కొడంగల్ నియోజక వర్గం నుంచి వెళుతుంది. ఈ ఫైల్ ప్రాసెస్ై ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారు కూడా సంతకం చేశారు. సి.యం. పేషీలో పెండింగ్‌లో ఉంది. దీంట్లో 50 శాతం స్టేట్ కంట్రిబ్యూషన్, 50 శాతం సెంట్రల్ కంట్రిబ్యూషన్. గవర్నర్ గారు ప్రెసిడెంట్ రూల్ ఉన్నప్పుడు అప్రూవల్ ఇచ్చారు. లైటెవర్ గవర్నమెంట్ నిర్ణయం తీసుకొని జి.ఓ. ఇవ్వమని ఫైల్ ప్రాసెస్ చేశారు. ఫైనాన్స్, ఆర్ అండ్ డి వాళ్లు కూడా ఫైల్‌క్లియర్ చేశారు. సి.యం. పేషీలోని ఒ.ఎస్.డి. రాజశేఖర్ రెడ్డి గారి దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉంది, ఆ ఫైల్ నంబరు నేను తీసుకు రాలేదు. నా కొడంగల్ నియోజక వర్గంలో లైమ్ స్టోన్ డిపాజిట్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. 5 మిలియన్ మెట్రిక్ టన్నుల సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టడానికి కూడా అనుమతులు ఇచ్చారు. ఇక్కడ రైల్వే లైన్ తీసుకు రావడం ద్వారా అత్యంత వెనుకబడ్డ కొడంగల్ నియోజక వర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే అక్కడున్న నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ పెరుగుతుంది. కాబట్టి దయచేసి ఇది చాలా అత్యవసరమని, ప్రయారిటీ బేస్ మీద తీసుకొని స్టేట్ గవర్నమెంట్ కనుక రూ.750 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తే రైల్వే లైన్ వస్తుంది, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ఉంది. సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది కాబట్టి దయచేసి రాష్ట్ర ప్రభుత్వం దీన్ని కన్సిడరేషన్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజేశ్వర్ రెడ్డి (నారాయణపేట్):– ఈ రైల్వే లైన్ కోసం దాదాపుగా 25 సంవత్సరాల నుంచి మనం కలలు కంటున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక బార్డర్, కర్నాటక బార్డర్‌లో ఉన్న అన్ని తాలూకాలకు కనెక్టివిటీ అయ్యే లైన్ ఇది. మక్తల్ నియోజక వర్గం గాని, నారాయణపేట నియోజకవర్గం గాని, కొడంగల్ నియోజకవర్గం గాని, వికారాబాద్–తాండూరు గాని ఈ లైన్ ద్వారా ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కల ఈ ప్రభుత్వంలో నెరవేరుతుంది. దాని ప్రాసెస్ త్వరగా పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి:– గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు, రామ్మోహన్ రెడ్డి గారు, రాజేందర్ రెడ్డి గారు అడిగిన దానికి వికారాబాద్ కృష్ణా రైల్ మార్గం మొత్తం 122 కిలో మీటర్లు ఉంది. 2011లో దీని అంచనా రూ. 785 కోట్లు. మొదట్లో ఈ లైను వికారాబాద్, పరిగి, దోమ, కోస్గి, మక్తల్, కృష్ణాలో ఉంది. దీని ఆదాయం అంచనా 7 శాతం వరకు ఉంటుంది. రెండోసారి ఈ లైన్ పరిగి, వికారాబాద్, కొడంగల్, దౌలతాబాద్, కృష్ణాలకు ప్రతిపాదించారు. దీని ఆర్.ఒ.ఆర్. ఆదాయ అంచనా 14 శాతం వరకు ఉంటుంది. ఈ రైలు మార్గం

భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంచనా రూ. 38 కోట్లు వేసింది. పెరిగిన అంచనాలకు రైల్వే లైన్‌కు రూ. 1,000 కోట్లు అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఇది రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది. 55 శాతం నిధులను, ఉచిత భూమిని రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని రైల్వే శాఖ కోరింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే దీని మీద పూర్తి నిర్ణయం తీసుకొని పరిశీలిస్తాము.

## విజయవాడ బస్ స్టేషన్‌లో

*ప్రశ్న నెం. 72 (1972)

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):– రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడ ప్లాట్‌ఫారంలు మరియు ఇతర ప్రధాన బస్సు స్టేషన్లలో అనుమతించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాత్మాగాంధీ బస్సు స్టేషను, ట్రాఫిక్ అధికంగా ఉన్నట్టి ఇతర ప్రదేశాల నుండి బస్సులను నడుపుతున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ పి.మహేందర్ రెడ్డి):–**

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) రాష్ట్రంలోని జిల్లాలతోపాటు హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ బస్సు స్టేషను మరియు ఇతర ప్రదేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ముఖ్యమైన ప్రాంతాలకు టి.ఎస్.ఆర్.టి.సి. కూడా రెగ్యులర్‌గా బస్సులను నడుపుతున్నది. సెలవులు, పండుగల సమయంలో హైదరాబాదులోని ఎం.జి.బి.ఎస్. ఇతర ప్రాంతాల నుండి రెగ్యులర్ సర్వీసులకు అదనంగా ప్రత్యేక బస్సులను కూడా ఆంధ్రప్రదేశ్‌కి నడుపుతున్నది.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– తెలంగాణ ఉద్యమమే ఆత్మ గౌరవ పోరాటం. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు జోడించిన అంశం ఆత్మగౌరవం. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల వారు ఉద్యమం చేశారు. బంద్ చేయాలన్నా, సమ్మె చేయాలన్నా ఆర్.టి.సి. ముందుకు వస్తేనే అది సంపూర్ణం అవుతుంది. ఆర్.టి.సి. బస్సులు బయట తిరుగుతుంటే ఆ బంద్ సంపూర్ణం కాలేదని అర్థం. వీళ్లందరినీ ఏకం చేయాలని మా నాయకుడు కె.సి.ఆర్. గారు అశ్వద్ధామ రెడ్డి అనే కార్మిక నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తే ఆయన తన ఆధ్వర్యంలో అందరు కార్మికులను ఉద్యమంలోకి తీసుకు వచ్చారు. తెలంగాణలో సమ్మెలో పాల్గొని ఈరోజు తెలంగాణ రాష్ట్రం తెచ్చిన ఘనత ఆర్.టి.సి. కార్మికులది.

వరంగల్, నారాయణఖేడ్, మహబూబ్ నగర్ నుంచి, వివిధ ప్రాంతాల నుంచి విశాఖపట్నం వెళ్లే బస్సు రాత్రి 10 గంటలకు ఎక్కితే అక్కడ ఉదయం 3 గంటలకు దిగుతాము. డిపోలో బస్సు ఆపగానే 5 నిమిషాల్లో మీరు వెళ్లిపోవాలంటారు, బస్సును అక్కడ పెట్టుకోనివ్వరు. 20 కిలో మీటర్ల దూరంలో బస్సు ఆపుకొని మళ్లీ 3 గంటల తరువాత బస్సు తీసుకొచ్చి బస్ స్టాండ్‌లో పెట్టుకోవాలి, మన వాళ్లకు త్రాగడానికి మంచి నీళ్లు గాని, రూమ్ గాని ఎలాంటి సౌకర్యాలు ఇవ్వలేదు. గుంటూరుకు దాదాపుగా అన్ని ప్రాంతాల నుంచి బస్సులు వస్తాయి. బస్ పార్కింగ్ కోసం అక్కడ ఒక చెత్త డంపింగ్ యార్డ్‌లో మనకు ప్లేస్ అలాట్ చేశారు. కనీసం ఒక రూమ్ కూడా అలాట్ చేయలేదు. అక్కడవాళ్లు బస్సు టైర్లు, టికెట్ ట్రేలు, బట్టలు, డబ్బులు తీసుకుపోయిన సందర్భాలున్నాయి. అక్కడ పెద్దవాళ్లకు చెప్పి పోలీస్ కేసులు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ ప్రాంతంలో మన ప్రయాణికుల కోసం సౌకర్యాలు ఏమన్నా ఏర్పాటు చేసే ఆలోచన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన బస్సులకు, అధికారులకు గౌలిగూడ బస్ స్టాప్‌లో ఏ.సి. రూమ్‌లు ఇచ్చి అక్కడే పార్కింగ్ కల్పించాము. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆర్.టి.సి. ని కాపాడుకోవడానికి మన ముఖ్య మంత్రి గారు 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. ఆర్.టి.సి.ని ఆదుకోవడానికి రూ. 1,000 కోట్లు నిధులిచ్చి కొత్త బస్సుల కొనుగోలు ఒక వైపు జరుగుతోంది. కొత్త బస్సులను కొనుక్కొని ప్రభుత్వం ముందుకు వెళ్లాలనుకున్నా ఇంకా పాత పద్ధతులే కొనసాగుతున్నాయి. హైదరాబాద్ నుంచి 2000 నుంచి 2,500 బస్సులు ఇతర ప్రాంతాలకు వెళుతున్నాయి. అలా వెళ్లే బస్సులు కాంట్రాక్ట్ సర్వీస్ పర్మిట్ తీసుకున్నాయా, స్టేట్ క్యాడర్ పర్మిట్ తీసుకున్నాయా, స్టేట్ క్యాడర్ పర్మిట్‌ను ఆర్.టి.సి. వారు మాత్రమే ఇస్తారు. కాంట్రాక్ట్ క్యాడర్ బస్సులకు పర్మిట్ తీసుకొని కేవలం పెళ్లిళ్లకు, విహార యాత్రలకు మాత్రమే ఉపయోగిస్తాము. అలాంటి పర్మిట్ తీసుకొని కూడా ఆన్‌లైన్ బుకింగ్‌ల ద్వారా బస్సులను అక్కడక్కడా స్టేజ్‌ల మీద ఆపొచ్చా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇలా చట్ట వ్యతిరేకంగా నడిచే బస్సుల మీద చర్యలు చేపడుతున్నారా, ఒకవేళ చర్యలు చేపడితే ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, ఇవి ఆపడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా అడుగుతున్నాను.

**11.10 ఉ.** మూడవ అంశం ఏమిటంటే, ఈ బస్సులలో ప్రైవేట్ గూడ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల ప్రమాదవశాత్తు ప్రాణాలు పోయాయి. మహబూబ్‌నగర్‌లోని పాలెంలో 30.10.2013లో ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఒక బస్సు కాలిపోయింది. ఆర్టీఐ అధికారులు వాళ్లపైన కేసులు పెట్టడం జరిగింది. పెంట్రుకులు సరఫరా చేయడం వల్ల తొందరగా మంటలు అంటుకొని 45 మంది చనిపోయారు. పర్మిట్ తీసుకున్నది 45 మందికైతే ప్రయాణించిన ప్రయాణీకుల సంఖ్య 52 అధ్యక్షా. దివాకర్ ట్రావెల్స్ బస్సు అని తేలింది. వారిపైన చర్యలు చేపట్టారా? బాధితులకు నష్టపరిహారం ఇప్పించారా? చనిపోయిన కుటుంబాలు చాలా మంది రోడ్డున పడ్డారు. చాలా మంది అంగవైకల్యంతో బాధపడుతున్నారు. ఆ ఇన్సిడెంట్‌కి పాల్పడిన వారి పై చర్యలు తీసుకున్నారా? ట్రాన్స్‌పోర్ట్ శాఖకు సంబంధించి ఎం.వీ.ఐ. అధికారులు, ఒక కానిస్టేబుల్, హోంగార్డు ఉంటున్నారు. వారిపైన దౌర్జన్యం చేస్తున్నారు. రాజకీయ ఒత్తిడి ఉండడంతో అధికారులు భయంతో పనిచేస్తున్నారు. ఎం.వి.ఐ., కానిస్టేబుల్స్, హోంగార్డులను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఆర్.టీ.సి.కి సంబంధించి కొత్త బస్సులను కొనుగోలు చేసే ప్రతిపాదన ఉందా? ఎప్పటిలోగా బస్సులను కొనుగోలు చెస్తారు? అప్పులు మాఫీ చేయడానికి చర్యలు చేపడుతున్నారా? ఆర్.టీ.సి.ని బలోపేతం చేయడానికి ఏ విధమైన చర్యలు చేపడుతున్నారు?

శ్రీ పి. మహేందర్ రెడ్డి :– అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ఎంజీబీఎస్ నుండి సర్వీసులను నడిపే వాళ్లం. విభజన అనంతరం ఎం.జీ.బీ.ఎస్. నుండి కొత్తగా 99 సర్వీసులను ఏపి, ఇతర ప్రాంతాలకు నడుపుతున్నాం. ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి, నిర్వాహణకు ఓ సీనియర్ పే స్కేల్ (DVM) స్థాయి అధికారితోపాటు ఒక సూపర్‌వైజర్, ఇతర సిబ్బంది విజయవాడ బస్ స్టేషన్‌లో నియమించాం. తెలంగాణకు కేటాయించిన ప్లాట్‌ఫామ్ బస్సులను ఉంచి ప్రయాణీకులను తీసుకుంటున్నాం. దసర, సంక్రాంతి తదితర పండుగల సమయంలో ఏపి, ఇతర ప్రాంతాలకు ప్రయాణీకుల కోసం ప్రత్యేక సర్వీసులను ఎం.జీ.బీ.ఎస్. నుండి నడిపిస్తున్నాం. అయితే ఏపి.ఎస్.ఆర్.టీ.సి. మాత్రం ఎల్.బీ.నగర్ నుండి మాత్రమే బస్సులను నడుపుతుంది. రాష్ట్రవిభజన తరువాత విజయవాడ బస్‌స్టేషన్ నందు టీ.ఎస్.ఆర్.టీ.సి బస్సుల పర్యవేక్షణ నిమిత్తం 1 డివిజనల్ మేనేజర్‌ను, 1 అసిస్టెంట్ మేనేజర్‌ను, 4 కంట్రోలర్లను ఒక సంవత్సర కాలంగా నియమించడ మైనది. విశాఖపట్నంలో ఏ విధమైన సమస్య లేదు.

డిసెంబర్ 20 నుండి పెట్టిన కేసులు ఈ విధంగా ఉన్నాయి:

కాంట్రాక్ట్ క్యారేజి స్టేట్ క్యారేజ్‌గా 81 కేసులు,

మర్చంట్ లగేజ్ తీసుకెళ్తే 65 కేసులు,

ఇతర కేసులు 162. మొత్తం 308 కేసులు బుక్ చేయడం జరిగింది. అదే విధంగా రూ. 350 కోట్లతో కొత్త బస్సులు కొంటున్నాము. లాంగ్ రూట్స్ అయిన విజయవాడ, తిరుపతి పుణ్యస్థలాలకు బస్సులను నడపడం జరుగుతోంది. విశాఖపట్నానికి కూడా బస్సులను నడుపుతున్నాము. అందువల్ల ఎక్కువ డబ్బులు వస్తాయి. కాంట్రాక్ట్ క్యారేజి స్టేట్ క్యారేజ్‌గా తిరగకూడదు. ఆన్‌లైన్ టికెట్లు బుక్ చేయరాదు. ఆ విధంగా చేసినట్లయితే చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :– అధ్యక్షా, విశాఖపట్నంలో కమలాకర్ రెడ్డి అనే డ్రైవర్, డిపో మేనేజర్ మల్లేశం గారికి కూడా కంప్లెయింట్ చేయడం జరిగింది. బస్సు ఆపగానే అయిదు నిమిషాలలో అవమానించి పంపించారు. అక్కడ ప్రతిరోజు పది నిమిషాల కంటే ఎక్కువ సేపు ఆపనివ్వరు. ఒక్క బస్సు ఆపితే, రెండు బస్సులను పక్కన పెడతారు. ఇందులో నుండి పాసెంజర్లను దిగమని అందులో కూర్చోమని పంపిస్తున్నారు. విజయవాడ, గుంటూరులో పోలీసు కేసులు పెట్టడం జరిగింది. కార్మికసంఘాలతో మీటింగ్స్ పెట్టే విధంగా ఆ ప్రభుత్వంతో మాట్లాడి చెయ్యాలి. ఇంటర్‌స్టేట్ అగ్రిమెంట్ ప్రకారం ఆంధ్రా నుండి ఎన్ని బస్సులు వస్తాయో తెలంగాణ నుండి అన్ని బస్సులు అక్కడికి పెళ్లాలి. 2800 బస్సులు అక్కడ నుండి వస్తే, 200 బస్సులు ఇక్కడ నుండి పెళ్తున్నాయి. ఇంటర్‌స్టేట్ అగ్రిమెంట్ తొందరగా చేస్తే మనకు లాభాలు వస్తాయి. వెంటనే దీని మీద చర్యలు తీసుకోవాలి. 2800 బస్సులకు కాంట్రాక్ట్ క్యారేజ్ పర్మిట్ తీసుకొని స్టేజ్ క్యారేజ్‌గా నడుస్తున్నాయి. కేవలం 3040 కేసులు ఎట్లా సరిపోతాయి? ప్రతిరోజు 2800 కేసులు పెడితే ఖచ్చితంగా వారిపైన నియంత్రణ ఉంటుంది. ఆర్.టీ సి. బస్సులలో ప్రయాణించే ప్రయాణీకులకు ఇబ్బంది ఉండదు. పాలమూరులో చనిపోయిన వారి గురించి అడగడానికి ఒక్కరు లేరు. కేసును మూల పడేశారు. కేసును బయటకి తీసి, దోషులను శిక్షించి, చనిపోయిన కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నాను. ఖచ్చితంగా టాస్క్‌ఫోర్స్‌ను నియమించాలని, కానిస్టేబుల్స్, హోంగార్డుల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను. ఆర్.టీ.సి.ని లాభాల బాటకి తీసుకురావాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

శ్రీ పి. మహేందర్‌రెడ్డి:– అధ్యక్షా, రానున్న రోజులలో అదనంగా 306 బస్సులు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలకు నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేయబడినవి. ఇంటర్ స్టేట్ ఒప్పందం కొరకై రెండు దఫాలు ఇరు రాష్ట్రాల ఆర్.టీ.సి. అధికారులతో హైలెవల్ కమిటీ సమావేశాలు జరిగాయి. అంతర్‌రాష్ట్ర అగ్రిమెంట్‌ను త్వరలో చేస్తాము. విశాఖపట్నం సంఘటన మా దృష్టికి రాలేదు. అది నిజమైతే వెంటనే చర్యలు తీసుకుంటాము. కానిస్టేబుల్స్‌ను, హోంగార్డులను పెంచాలని అన్నారు. గౌరవ సభ్యులు చెప్పి న విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– ఆర్.టీ.సి. ఇంటర్ స్టేట్ అగ్రిమెంట్‌తో బాటు ప్రైవేట్ లారీల యాజమాన్యం అగ్రిమెంట్ కూడా ఉంది. ముఖ్యమంత్రి గారి అనుమతితో విజయవాడ వెళ్లి చంద్రబాబు నాయుడి గారితో మాట్లాడి వచ్చాము. డిసెంబర్ 7వ తేదీకి పరిష్కరిస్తామన్నారు. జనవరి 7వ తేదికి ఆర్.టీ.సి., లారీ యాజమాన్యాల అగ్రిమెంట్‌కు సంబంధించి, అదే విధంగా ఇతర సమస్యలపై డేట్, టైం చెప్పి విజయవాడ వెళ్లి పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళనను అర్థం చేసుకున్నాను. చంద్రబాబు నాయుడి గారినుండి టైం తీసుకొని మాట్లాడతాము. ఈ సెషన్ తరువాత తప్పకుండా టైం తీసుకొని తొందరలోనే మీటింగ్ పెట్టి సమస్యను పరిష్కరిస్తాము.

11.20 ఉ. MR. SPEAKER: Question No. 1932 Minister for Information Technology.

## ఫార్మాసిటీ కోసం బృహత్తర ప్రణాళిక

*ప్రశ్న నెం. 73(1932)

సర్వశ్రీ కె.పి.వివేకానంద (కుత్బుల్లాపూర్), మలిపెద్ది సుధీర్ రెడ్డి (మేడ్చల్), ఎస్.రాజేందర్ రెడ్డి (నారాయణపేట్), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), తమ్మన్న గారి రామోహన్‌రెడ్డి (పర్గి), డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అలంపూర్):– సమాచార సాంకేతిక, విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఫార్మాసిటీ కోసం బృహత్తర ప్రణాళికను రూపొందించడమయిందా;

ఆ) అయితే, సదరు ప్రయోజనం కోసం ఇప్పటివరకు సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత;

ఇ) పెట్టుబడి పెట్టాలని ఉద్దేశించిన మొత్తం ఎంత? ఫార్మా సిటీలో కల్పించబడే ఉపాధి అవకాశాలెన్ని?

**సమాచార సాంకేతిక, విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. తారకరామారావు):–**

అ ) అవునండీ ముసాయిదా బృహత్తర ప్రణాళిక రూపకల్పనలో ఉంది.

ఆ ) ఈ తేదీనాటికి 5646 ఎకరాల 32 గుంటల (1వ దశ ) విస్తీర్ణం టి.ఎస్.ఐ.ఐ.సి. స్వాధీనంలో ఉంది.

ఇ ) పెట్టుబడి దాదాపు రూ.75,000 కోట్లు

ఉపాధి నేడు 1,00,000

ఆస్కారం పరోక్షం: 2,00,000

శ్రీ కె. పి. వివేకానంద:– అధ్యక్షా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హైదరాబాదు ఫార్మాసిటీని రూపొందించాలని మన రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినందుకు స్వాగతం తెలియజేస్తూ దానికి ముఖ్యమంత్రివర్యులను మరియు మంత్రివర్యులను అభినందిస్తూ దీనిని పూర్తిగా కాలుష్యరహితంగా తీర్చడానికి అవసరమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరమున్నది.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా స్టేటస్ వచ్చినందుకు అత్యధికంగా ఫార్మాస్యూటికల్ కంపెనీలు వస్తాయని ఆశిస్తూ దీనిని ఏ టైంఫ్రేం లోపల పూర్తి చేయాలనేది రూపొందిస్తున్నారా? దాంతోబాటు ఇంతకు ముందు మంత్రిగారు చెప్పినట్లుగా డీ.పీ.ఆర్. డ్రాఫ్ట్ ప్లాన్‌లు తయారవుతున్నాయని చెబుతున్నారు.ఎప్పటివరకు ఈ డ్రాఫ్ట్ ప్లాన్‌లు బయటికొచ్చే అవకాశమున్నది? ఇప్పటివరకు 5వేల ఎకరాల పైచిలుకు భూసేకరణ చేయడం జరిగిందని, ఇందులో రూ.70 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, ఇందులో ఉపాధి 3 లక్షల మందికి లభిస్తుందని మంత్రిగారు చెప్పారు కాబట్టి మొదటి దశలో ఎగుమతులకు సంబంధించి లక్ష్యం ఎంతవరకు పెట్టుకున్నాం? పెద్దఎత్తున ఫార్మాస్యూటికల్ కంపెనీలను ఏర్పాటు చేస్తున్నాం, ఇందులో మౌలికసదుపాయాల కల్పన చాలా ముఖ్యమైనది కాబట్టి పర్యావరణ గురించి ఎంతవెచ్చించబోతున్నాం? అదే విధంగా అంతర్గత మౌలిక వసతులు, రహదారుల అనుసంధానానికి ఏ రకంగా వెచ్చించబోతున్నాం? నాగార్జునసాగర్ హైవే కనెక్టివిటీకి ఏమైనా ప్లాన్ చేస్తున్నామా? అదే విధంగా హైదరాబాదు నుంచి బెంగళూరు రైల్వే సౌకర్యం ఉన్నందున ఈ ఫార్మాసిటీకి ఏమైనా ప్లాన్ చేస్తున్నారా? అలాగే,

నీటి సరఫరా గురించి కూడా పెద్దఎత్తున నిధులు అవసర మౌతున్నందున ఇప్పటికే మన మంత్రిగారు కేంద్ర మంత్రి గారిని కలిసినట్లుగా పత్రికలలో వచ్చింది. అయితేవారి స్పందన ఎలా ఉన్నది, ఎప్పటివరకు కేంద్రప్రభుత్వం నుంచి మనకు సహాయం అందే అవకాశమున్నది?

ఫార్మాసిటీలో ఏర్పాటుచేసే పరిశ్రమలలో స్థానికులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఫార్మాస్యూటికల్ కంపెనీ నుంచి ప్రభుత్వమేమైనా ఒప్పందం చేసుకోబోతున్నదా? పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమల కారణంగా కాలుష్యం ఏర్పడకుండా ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోబోతున్నది? అమెరికా మరియు యూరోపియా దేశాలలో ఇంటిగ్రేటెడ్ ప్లాంటును ఏర్పాటు చేసుకునేందుకు ఏమైనా ప్లాన్ చేస్తున్నామా? మన దేశంలోనే ఫార్మా క్యాపిటల్ ఆఫ్ ఇండియా అనే పేరు వచ్చింది. ఈ పరిశ్రమలు పెద్దఎత్తున మన రాష్ట్రానికి వస్తున్నందున ప్రభుత్వాసుపత్రులు కానివ్వండి, ఇక్కడి ప్రజానీకం కానివ్వండి మందులు మనకేమైనా తక్కువ ధరకు లభించే విధంగా ఆలోచన చేస్తున్నామా? గౌరవ మంత్రివర్యులు అక్టోబర్, 2016లో అడోమెట్ అనే సదస్సుకు అమెరికాలో పార్టిసిపేట్ చేశారు. అక్కడి నుంచి ఏమైనా పెట్టుబడులు వచ్చే అవకాశమున్నదా? గతంలో అయితే ఈ ఫార్మా కంపెనీలు విశాఖపట్టణానికి తరలిస్తారనే వార్తలొచ్చాయి. మనకున్న మంచి వాతావరణంలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేసుకోగలిగితే పెద్దఎత్తున ప్రపంచస్థాయి పరిశ్రమలు వస్తాయి కాబట్టి ఆ రకంగా తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.సుధీర్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు, సంబంధిత మంత్రి కేటీఆర్ గారు ఫార్మాసిటీ కంపెనీలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినందుకు వారిని అభినందిస్తూ ప్రధానంగా ఈ ఫార్మాసిటీ ఏ జిల్లా పరిధిలోకి వస్తుంది, అదే విధంగా ఫార్మాసిటీ కోసం 5వేల ఎకరాల పైచిలుకు భూమిని సేకరించామన్నారు. అసలు ఫార్మాస్యూటికల్ కంపెనీల ఏర్పాటు కోసం ఎన్ని ఎకరాల భూమి అవసరముంటుంది? ఆ భూమి ప్రభుత్వ భూమా లేదంటే ప్రైవేట్ భూమా? ఒకవేళ ప్రైవేట్ భూమిని తీసుకుంటే వారికి నష్టపరిహారం ఏ విధంగా చెల్లిస్తారు? తెలంగాణ రాష్ట్రంలో 2వేల మంది మెడిసిన్ విద్యార్థులకు పైచిలుకు ఉన్నందున వారికి ఏ రకంగా ఫార్మాసిటీ ద్వారా ఉపాధి కల్పిస్తారు? మెడిసిన్ చదువుకున్న విద్యార్థులేమో అమెరికా దేశం వెడుతున్నారు, ఫార్మా చదువుకున్న విద్యార్థులేమో ఇక్కడే ఉంటున్నారు. ఫార్మాసిటీ వస్తే వారికి ఏ విధమైన లాభం జరుగుతుందో సవివరంగా మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోని మన హైదరాబాదు నగర క్లైమేట్ కండీషన్‌లను బట్టి హైదరాబాదు ఒక ఫార్మాస్యూటికల్ నేషనల్ క్యాపిటల్‌గా, హబ్‌గా ముందునుంచే ఉన్నది. కాకపోతే దానిని కూడా విశాఖపట్టణం, విజయవాడలకు తరలించాలని ఆంధ్రపాలకులు ప్రయత్నం చేశారు. అక్కడి వాతావరణం సహకరించ నందున ఫార్మాస్యూటికల్ యూనిట్ల వారందరూ లాస్‌లో పోయిన విషయం అందరికీ తెలిసిందే. మన ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే మన గౌరవ ముఖ్యమంత్రి గారు 2014లోనే ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రియల్ ఓనర్లందరినీ తీసుకొని ఏరియల్ సర్వేచేసి 2014లోనే వారికొక విశ్వాసం కలిగించి ఫార్మా క్యాపిటల్‌ను ఒక హబ్‌గా తీర్చిదిద్దుతాం, ఇండియాలో ఉన్న ఫార్మాస్యూటికల్ యూనిట్లన్నీ ఇక్కడికి తీసుకురావానే లక్ష్యంతో ముందుకు వెడుతున్నారు. చైనాలోని సూపైనగరంలో ఏ విధంగా ఫార్మాహబ్ పెట్టారో సెంట్రలైజ్డ్ రీసర్చ్ ఆర్గనైజేషన్‌లు, సెంట్రలైజ్డ్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీల కోసం ఒక యూనివర్సిటీ, అక్కడ ఉండేవారికి మౌలిక వసతులు, సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు పెద్దఎత్తున పెట్టాలని వారొక ప్రణాళికను తయారుచేసి దాదాపు 15 వేల ఎకరాలలో ఫార్మాసిటీ పెట్టాలని మన రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేసినందుకు దానికి మనందరం కృతజ్ఞతలు తెలియజేయాలి. ప్రత్యేకంగా అది మన రంగారెడ్డి జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాల మధ్యన ఉన్న ముచ్చెర్ల ప్రాంతంలో వస్తున్నది. ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ 5,600 పైచిలుకు ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించామని చెప్పారు. ఇందులో మౌలిక వసతులైన రోడ్లు, సెంట్రలైజ్డ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పెట్టే కండీషన్‌లకు ఒక సీవరేజ్ ప్లాంటు గానీ, సెంట్రలైజ్డ్ రీసర్చ్ యూనిట్ గానీ లేదంటే అందరికీ ఉద్యోగాలకు పనికొచ్చే ఒక టెక్నికల్ మ్యాన్‌పవర్ కోసం ఒక యూనివర్సిటీ గానీ ఇండ్ల వంటివన్నీ కల్పించాలనే ఉద్దేశంతో తయారుచేసిన సమగ్ర ప్రణాళిక. ఇన్వెస్ట్‌మెంట్ల కోసం దాదాపు రూ.64 వేల కోట్లు మన తెలంగాణ రాష్ట్రానికి వస్తుందని చెప్పారు. దీనివల్ల మూడు లక్ష మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని మంత్రిగారు చెప్పారు.

అంతే కాకుండా ముచ్చెర్లలో ఏర్పాటు చేస్తున్న ఫార్మాస్యూటికల్ కంపెనీల ద్వారా 75వేల కోట్ల రూపాయల ఎక్స్‌పోర్టుకు కూడా మనకు అవకాశముంటుందని, 300 ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీలను ఇక్కడ పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేశారని ఉన్న నోట్స్‌ను మేం చదివాము. మన మంత్రిగారు ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా కూడా కేంద్ర ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేసిందేమిటంటే మా రాష్ట్రంలో ఫార్మాస్యూటికల్ కంపెనీ

పెడుతున్నాం కాబట్టి మాకు సహకరించి ఫైనాన్స్ అందించమని కోరుతున్నారు. వారు ఏం చేస్తున్నారంటే యూనివర్సిటీ ఇస్తాం లేదంటే నేషనల్ డ్రగ్ కంట్రోల్ అకాడమీని మంజూరు చేస్తాం అంటున్నారు గానీ రెండు సంవత్సరాల నుంచి కూడా రిక్వెస్ట్ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క పైసా రిలీజ్ చేయలేదు. కాబట్టి మన మంత్రిగారితోబాటు ఈ సభలో ఉన్న బి.జె.పి సహచర సభ్యులు కూడా వారి ఇన్‌ఫ్లూయెన్స్‌ని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని ఫండ్స్ తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే రూ.3,800 కోట్లు కావాలి కాబట్టి అందుకోసం దయచేసి గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**11.30 ఉ.** శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి:– అధ్యక్షా, ఫార్మాసిటికి సంబంధించి నా నియోజకవర్గం కల్వకుర్తిలోని ముద్వేల్–ఎక్వాయిపల్లి–కర్కల్‌పహాడ్– గోవిందాయి పల్లి–కర్తాల్, హనుమాన్‌పల్లితో పాటు 11 తండాలకు సంబంధించి 930 ఎకరాల అసైన్డ్ ల్యాండ్, 3150 ఎకరాల పట్టా భూమి మొత్తంగా 4080 ఎకరాల భూమి నా నియోజకవర్గం నుంచి సేకరించే ప్రయత్నం జరుగుతోంది. పర్యావరణానికి సంబంధించిన అంశం, భూసేకరణ అంశాలను ప్రధానంగా పరిశీలించాల్సి ఉంది. మా ప్రాంతంలోని పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రజలందరూ తీవ్ర భయాందోళనలో ఉన్నారు. ఉదాహరణకు ఎల్‌బినగర్‌లో సిరిస్ ఇండస్ట్రీ ఒకటే ఉన్నప్పటికి అక్కడి నీరు, గాలి ఇప్పటికి కూడా మొత్తం కాలుష్యంగా మారిపోయింది. పటాన్‌చెరువు ఉదాహరణ ప్రపంచమంతటికి తెలుసు. Hell on earth అనే విధంగా అక్కడ కాలుష్యం ఉంది.

ఈ భయాందోళనలు పోయేవిధంగా చర్యలేమి తీసుకుంటున్నారు? ఫార్మాసిటి రావడం వల్ల పర్యావరణానికి కానీ, అక్కడ ఉన్న ప్రజలకు కానీ ఏమాత్రం హాని జరగదనే హామి ఇవ్వాలని కోరుతున్నాను. 4080 ఎకరాల భూ సేకరణకు సంబంధించి అక్కడి ప్రజలను భయాందోళనలకు గురి చేసి బలవంతంగా భూమిని సేకరించేందుకు అధికారులు గ్రామాల్లోకి వస్తున్నారు. ఏ చట్టం ప్రకారం భూసేకరణ జరుపుతున్నారని అధికారులను ప్రశ్నించగా జి.ఓ.నెం .45 ప్రకారం సేకరిస్తున్నామని నాకు సమాధానం చెప్పడం. జి.ఓ.నెం. 45 పై హైకోర్టు స్టే ఇచ్చిందని చెబితే, జి.ఓ.నెం.123 అని చెప్పడం జరిగింది. జి.ఓ.నెం.123ని అన్ కాన్‌స్టిట్యూషనల్ అని చెబుతూ, ప్రజల దగ్గర భూమిని కొనడానికి ప్రభుత్వం ఏమైనా రియల్ ఎస్టేట్ బ్రోకరా అని ఘాటుగా స్పందిస్తు జస్టిస్ సురేష్‌కుమార్ గారు ఈ జి.ఓ.నెం. 123ని కూడా కొట్టివేయడం జరిగింది. పట్టాభూమైన, అసైన్డ్ ల్యాండ్ అయినా కూడా కంపెన్సేషన్ ఈక్వల్‌గా ఇవ్వాలని జి.ఓ.నెం. 610 స్పష్టంగా చెబుతోంది. 2013 చట్టం కూడా పట్టా ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్‌లను సేమ్ ప్రొసీజర్‌లో అక్వైర్ చేయాలని, కంపెన్సేషన్, రీహాబిలిటేషన్ కూడా సేమ్‌గా ఉండాలని చెబుతున్నప్పటికీ, కందుకూరులో పట్టా భూమికి ఎకరాకు రూ. 12 లక్షలు ఇస్తూ, అసైన్డ్ ల్యాండ్ ఎకరాకు రూ.8 లక్షలు మాత్రమే చెలిస్తున్నారు. జి.ఓ.నెం. 610, చట్టం 2013 చట్టానికి విరుద్ధంగా చెల్లింపులు చేస్తున్నారు. పేద వాడి భూమిని లాక్కునే హక్కు ప్రభుత్వానికి లేదని 2013– ల్యాండ్ అక్విజిషన్ చట్టం స్పష్టంగా చెబుతోంది...........

(మైక్ కట్ చేయడం జరిగింది)

మిస్టర్ స్పీకర్: అంశాలు రిపీట్ అవుతున్నాయి.

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి: అధ్యక్షా, ఎవరైతే భూములు కోల్పోతారో వారికి అండగా ఉండే విధంగా 2013 చట్టం ఉండగా, పేద వాడి భూ రక్షకుడిగా ఉండాల్సిన ప్రభుత్వం భూభక్షకుడిగా అడ్డమైన జి.ఓలు ఇచ్చి, హైకోర్టు మొట్టికాయలు విధించినా..........

(మైక్ కట్ చేయడం జరిగింది)

( అధికార సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ టి. కృష్ణారెడ్డి, (మహేశ్వరం):– అధ్యక్షా, కందుకూరులో ఫార్మాసిటి కోసం ఈ ప్రభుత్వం ఇంచుమించుగా 1500 ఎకరాలను ఏరియల్ సర్వే చేసినప్పుడు ముఖ్యమంత్రి గారితో నేను కూడా ఉన్నాను. రైతులెవ్వరూ ఇబ్బంది పడటం లేదు, వారి డబ్బులు బ్యాంకుల్లోనే ఉన్నాయి, ఇప్పటివరకు 135 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. పట్టా భూములకు రూ. 44 కోట్లు, అసైన్డ్ భూములకు రూ. 91 కోట్లను రైతులకు ఇచ్చారు. ఇంకా 100 మంది రైతులకు పరిహారం రాలేదు. కావున తప్పకుండా వారికి కూడా పరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:– అధ్యక్షా, ఫార్మా సిటి తెలంగాణ రాష్ట్రంలో రావడానికి ప్రయత్నం చేయడం చాలా సంతోషకరం. గత సంవత్సరం డిసెంబర్ నెలలోనే ముఖ్యమంత్రివర్యులు ఇండస్ట్రియల్ ఎక్స్‌పర్ట్స్‌తో కందుకూరు మరియు మీర్‌ఖాన్‌పేట ఏరియాలో ఏరియల్ సర్వే చేసి ముందుకు పోవడానికి ప్రయత్నం చేశారు. ఇప్పటికే ఒక సంవత్సరం గడిచింది. నాకున్న అధికారిక సమాచారం మేరకు దాదాపు 10,000 ఎకరాలను సేకరించినట్లుగా తెలుస్తోంది. అటవీ శాఖ మరియు ప్రత్యామ్నాయ భూములు చూపలేకపోవడం వల్ల దానిని

5,000 ఎకరాలకు కుదించి మరో ప్రయత్నంగా కల్వకుర్తి నియోజకవర్గం కందుకూరులో 4,000 ఎకరాలను తీసుకొని ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ల్యాండ్ అక్వైర్ చేసే సమయంలో కంపెన్సేషన్‌లో డిస్క్రిమినేషన్ లేదా ల్యాండ్ అక్విజిషన్‌లో తీసుకోవాల్సిన పెరామీటర్స్‌ను గైడ్‌లైన్స్, ప్రొసీజర్స్‌ను పాటించడం లేదనేది సుస్పష్టం. ఫార్మా సిటి రెడ్ క్యాటగిరికి సంబంధించిన పరిశ్రమ. Whenever you go for red and orange category industry then you should have to take the decision from the Grama Sabha. ఎక్కడ కూడా గ్రామ సభ పెట్టకుండా వేలాది ఎకరాలను అక్వైర్ చేసుకోవడం వల్ల దాదాపు లక్షకు పైగా కుటుంబాలు నిరాశ్రయులుగా మారే అవకాశం ఉన్నది. ఏరియల్ సర్వే నిర్వహించిన సందర్భంలో సి.ఎమ్. గారు ఎక్స్‌పర్ట్స్‌గా తీసుకువెళ్లిన వారి పేర్లను చెప్పడానికి నాకు ఇష్టం లేదు. వారే గజ్వేల్‌లో ఇటువంటి ఫార్మాకంపెనీని పెట్టడానికి పోతే వాళ్ల ఆలోచనను, అడుగును ముందుకు పడనీయకుండా వారిని అక్కడి నుండి వెళ్లగొడితే వారు అక్కడనుంచి వచ్చారు. అదే ఇండస్ట్రియలిస్టులు ముఖ్యమంత్రి గారితో ఏరియల్ సర్వే చేసి ఈ ప్రాంతంలో పెడుతున్నారు. గజ్వేల్‌లో పెట్టకుండా ఈ ప్రాంతంలో పెట్టడానికి ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమనే విషయాన్ని క్లారిఫై చేయాలి. నేను సబ్జెక్టును డీవియేట్ కావడం లేదు.

(అంతరాయం)

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వ్యతిరేకులకు పెద్ద ఎత్తున ఫండింగ్ చేసినటువంటి ఇండస్ట్రియలిస్టులను ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వేకు తీసుకువెళ్లి, గజ్వేల్‌లో .....

( ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి: అధ్యక్షా, మన టి.ఆర్.ఎస్. ప్రభుత్వం, కెటిఆర్ గారు ఫార్మా సిటిని ఒక ప్రెస్టేజీగా తీసుకున్నారు. నా నియోజకవర్గంలో దాదాపు 10,000 ఎకరాల భూములు ఈ ఫార్మాసిటి కిందికి వెళ్తున్నాయి. ఆరు గ్రామాలకు సంబంధించి నటువంటి ప్రభుత్వ, అసైన్డ్ ల్యాండ్, ప్రైవేట్ ల్యాండ్‌ను తీసుకోవడం జరిగింది. మా నియోజకవర్గంలో ప్రజలు ఇష్టపూర్వకంగానే తమ భూములను ఇస్తున్నారు. మూడు జిల్లాలకు సంబంధించిన రిమోట్ ఏరియా పరిధిలో 30,000 ఎకరాలను సేకరించాలని ఆలోచన పెట్టుకున్న సందర్భం. ప్రపంచంలోనే ప్రెస్టేజియస్‌గా పెద్ద ఎత్తున తీసుకున్నామని మొన్న యూ.ఎస్.ఎకు వెళ్లినప్పుడు చెప్పడం జరిగింది. జాన్సన్ కంపెనీ, మార్క్ కంపెనీ మొదలైన కంపెనీలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఫార్మా సిటీలో రూ.50 కోట్ల నుండి 100 కోట్ల విలువైన కంపెనీలు పెట్టడానికి విదేశాల నుంచి కంపెనీలు వస్తున్నాయి. ల్యాండ్ తీసుకున్న వాళ్లకు గవర్నమెంట్ పద్ధతిలో ఉన్నప్పటికి అధికారులు కొంత మేరకు నష్టం చేశారని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఐదెకరాల అసైన్డ్ ల్యాండ్ ఉంటే రెండు, మూడెకరాలకు పరిమితం చేశారు. రీసర్వే చేసి నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్టుల్లో హైదరాబాద్ ఫార్మా సిటి ఒకటి. భారతదేశం మొత్తంలో హైదరాబాద్ నుంచే35 శాతం బల్క్‌డ్రగ్స్, ఫార్మా వ్యాక్సిన్, లైఫ్ సైన్స్ రంగానికి చెందిన బయోటెక్స్ ఇక్కడే ఉత్పత్తి జరుగుతోంది. దీనిని ముందుకు తీసుకెళ్లాలి, మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలి, రాష్ట్రం పారిశ్రామికంగా పురోగతి సాగించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము.

**11.40 ఉ.** ఇంతకు ముందు నేను సభకు నివేదించినట్టు ఈ ప్రాజెక్టు ద్వారా 3లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలన్నది రాష్ట్రప్రభుత్వం యొక్క, గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క అభిమతమని తెలియజేస్తున్నాను. ఫార్మాసిటీకి సంబంధించి ఇప్పటి వరకు స్థల సేకరణ దశలోనే ఉన్నప్పటికీ 8,500 ఎకరాలకు డిమాండ్ ఉంది. ఇందులో బల్క్ డ్రగ్స్ అసోసియేషన్ వారు 4,500 ఎకరాలు అడుగుతున్నారు. ఫార్మా అసోసియేషన్ వారు 2,000 ఎకరాలు అడుగుతున్నారు. వీటితోబాటు, 2500 ఎకరాలకు ఇన్డివిడ్యువల్ దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 8,500 ఎకరాల పైచిలుకు స్థలానికి ఇప్పటికే డిమాండ్ ఉంది. ఎప్పటిలోపు మొదటి దశ మొదలవుతుందని గౌరవ సభ్యులు వివేక్ గారు అడిగారు. 2018 సంవత్సరం చివరికల్లా ఫార్మాసిటీ మొదటి దశను ఫేజ్ వన్ ఆపరేషనలైజ్ చేయాలన్నది రాష్ట్రప్రభుత్వం యొక్క ఆలోచన.

తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి (టి.ఎస్.ఐ.ఐ.సి.) స్థల సేకరణ నిమిత్తం హడ్కో నుండి రూ.740 కోట్ల ఋణం తీసుకున్నాము. అందులో రూ. 350 కోట్లు ఇప్పటికే వచ్చింది. కేవలం ఫార్మాసిటీకే కాకుండా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు కూడా ఈ నిధులతో స్థల సేకరణ చేస్తున్నాము. ఏషియన్ ఇన్ఫ్రా బెంగళూరు వారికి కూడా రూ.3150కోట్ల ఋణం అడిగాము. అది కూడా వస్తుందనే ఆశాభావంతో ఉన్నాము. తద్వారా ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనే ఆలోచన ఉంది. 5646 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించాము. అందులో కొంత ప్రభుత్వ భూమి.

కొంత ప్రైవేటు భూమి ఉంది. మొత్తంగా రూ. 231.29 కోట్ల ఇప్పటికే చెల్లించాము. భూమి విలువల గురించి, అస్పైన్డ్ ల్యాండ్ గురించి మాట్లాడారు. ఇవన్నీ ప్రభుత్వం చట్టబద్ధంగా ఇచ్చిన జీఓల ఆధారంగానే జరుగుతున్నాయి. ఎక్కడా వ్యత్యాసం లేకుండా పూర్తి స్థాయి పారదర్శకతతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పబ్లిక్ హియరింగ్ ఎప్పుడూ ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ జరిగిన తరువాత పబ్లిక్ హియరింగ్ తప్పకుండా ఉంటుంది. ఎఫెక్టెడ్ ఏరియాస్ ఉన్నచోట కూడా ఉంటుంది.

సోదరుడు వంశీచంద్ రెడ్డి గారు మాట్లాడుతూ రెండు విషయాలు చెప్పారు. ఒకటి అడ్డమైన జీఓలని అన్నారు. మొట్ట మొదటి సారి శాసన సభకు వచ్చారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి గాని, ఒక మంచి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు వారు ఆ రకమైన భాషా ప్రయోగం చేయకపోతే మంచిదని సోదరుడిగా మాత్రమే వారికి సూచిస్తున్నాను. అది వారి విచక్షణకు సంబంధించిన అంశం. ప్రభుత్వం ఏ పని చేసినా పారదర్శకంగా, చట్టబద్ధంగానే చేస్తుంది తప్ప వేరే రకంగా చేయడంలేదు. కన్సెంట్ అవార్డ్ వస్తున్న చోట కన్సెంట్ ప్రకారం పోతున్నాము. ఎక్కడ పబ్లిక్ ప్రిఫర్ చేస్తున్నారో అక్కడ ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 2013 ప్రకారం పోతున్నాము. ఆ ప్రకారంగా భూ సేకరణ విషయంలో ప్రభుత్వ భూమి కాని, పట్టా భూమి కాని, అస్పైన్డ్ భూమి కాని ఒక పద్ధతి ప్రకారం పనులు చేస్తున్నాము.

పర్యావరణం విషయంలో పటాన్‌చెరుకి సంబంధించి హెల్ ఆన్ ఎర్త్ అని అన్నారు. మాటలు మాట్లాడేటప్పుడు ఎవరు చేశారు, ఎక్కడ ఉన్నాము, ఏం మాట్లాడుతున్నామనే విషయం సోదరుడు ఒకసారి ఆలోచించుకుని మాట్లాడితే వారికే మంచిది. ఆ ప్రాంతాన్ని కాపాడలేకపోయింది, హెల్ ఆన్ ఎర్త్ చేసింది కూడా గత ప్రభుత్వాలు, గత ప్రభుత్వాల్లో సింహ భాగంలో ఉన్నది తమరే కాబట్టి, అన్ని ఆలోచించుకుని మాట్లాడితే మీకే మంచిదని గుర్తు చేస్తున్నాను. కానీ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాదు ఫార్మాసిటికి సంబంధించి చాలా ముఖ్యమైన రెండు కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. అందులో సోదరులు రాజేందర్ రెడ్డి గారు చెప్పినట్టు "చైనాలో సుచౌ ఇండస్ట్రియల్ పార్క్" ఒకటి ఉంది. ఆ పార్కును గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా విజిట్ చేసిన తరువాత ఆశ్చర్యంతో అది ఒక ఫార్మా పార్క్ అంటే నమ్మశక్యంగా లేదని, కనీసం వాసన కాదు కదా కాలుష్య ఛాయలు కూడా లేవని, ఆ ప్రదేశాన్ని మీరందరూ కూడా పరిశీలించాలని అని చెప్పినప్పుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిని, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులను అక్కడికి పంపించి అధ్యయనం చేయించాము. తదనంతరం నేను కూడా ఒక బృందాన్ని తీసుకుని సింగపూరులోని "టువాస్ ఇండస్ట్రియల్ సిటీకి" వెళ్లి పరిశీలించాము. అక్కడ జీరో లిక్విడ్ డిస్చార్జ్ ఫెసిలిటి కట్టాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం. దాదాపు 250 ఎమ్.ఎల్.డి. లిక్విడ్ డిస్చార్జ్ ఉంటుందని మన ఆలోచన. దానిని పూర్తి స్థాయిలో జీరో లిక్విడ్ డిస్చార్జ్‌గా ఫెసిలిటీగా మార్చడానికి కంకణబద్ధులై ఉన్నాము. హైదరాబాదు ఫార్మాసిటి ద్వారా పర్యావరణానికి కాలుష్య సమస్యలు లేకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అది ఏ రకంగా చేస్తారని మీరు అడగొచ్చు. కామన్ ఎఫ్లుయెంట్ ప్లాంట్ల విషయంలో ఇప్పటికే ప్రాథమికంగా సమావేశాలు జరిగాయి. 250 ఎమ్.ఎల్.డి. కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను వివిధ ఫేజెస్‌లో పెడతాము. వాటి ఆధారంగా జీరో లిక్విడ్ డిస్చార్జ్ చేయడమే కాకుండా సాలిడ్ వేస్ట్ డిస్చార్జ్ విషయంలో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడం ప్రభుత్వం యొక్క బాధ్యత. ఈ కార్యక్రమం ప్రగతిశీల, పురోగమనశీల ఆలోచన కాబట్టి స్థానిక శాసన సభ్యులు ముందుండి, సహకరించాలి. ఒకవేళ స్థానిక రైతాంగానికి భూసేకరణ విషయంలో న్యాయం జరగడంలేదని అంటే ముందుండి ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించే ప్రయత్నం చేయాలి. కాని, ఈ రకమైన అసంబద్ధమైన వాదనలు చేసి మంచి కార్యక్రమానికి విఘాతం కలిగించే కార్యక్రమం ఎవరు చేసినా వాంఛనీయం కాదు. కొంత మందికి అన్యాయం జరుగుతుందని మంచిరెడ్డి కిషన్ రెడ్డిగారు చెప్పారు. ఆ విషయంలో అవసరమైతే తప్పకుండా పునః సమీక్ష చేయడానికి కూడా ప్రభుత్వం వెనకాడబోదని వారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు వంశీచంద్ రెడ్డి గారి నియోజక వర్గంలో 4 వేల ఎకరాల పైచిలుకు పోతుందని అన్నారు. అక్కడ భూసేకరణలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా అవసరమైతే మరొకసారి సమావేశం ఏర్పాటు చేసి ఆ సమస్యను కూడా పరిష్కరిస్తాము. గౌరవ సభ్యులు కృష్ణా రెడ్డి గారి నియోజక వర్గంలో కూడా సమస్య ఉందని చెప్పారు. ఏ నియోజక వర్గంలో ఫార్మాసిటి రాబోతోందో ఇంత పెద్ద ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సహజంగానే కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కొంత మంది నిర్వాసితులు ఉంటారు, దాని వలన ఉత్పన్నమయ్యే సమస్యలు ఉంటాయి, నిర్వాసితులవుతున్న గ్రామాల్లోని వారికే ఉపాధి అవకాశాలు సింహ భాగంలో వారికే వచ్చే విధంగా చేయడం ప్రభుత్వ విధి. తప్పకుండా చేస్తామని తెలియజేస్తూ, ధన్యవాదాలు.

MR. SPEAKER : The remaining questions are postponed.

## నక్షత్రపు గురులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 1)

### TWO BEDROOM HOUSES IN PARIGI CONSTITUENCY

**1--**

**1776-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy:- Will the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that tender process with regard to construction of two bedroom houses taken up in Parigi Constituency has not been completed due to lower rates ;

(b) if so, the steps being taken in this regad ?

**1--**

**1776-A.-** (a) No Sir. Tendering of 2 BHK in Parigi Constituency is in Progress.

(b) Tendering is in Progress. Hence, further steps will be taken up accordingly.

### FINANCIAL ASSISTANCE THROUGH B.C. CORPORATION

**2--**

**1810-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) the number of beneficiaries to whom financial assistance has been provided through B.C. Corporation during 2015-16 and 2016-17 in the State ;

(b) if so, the district-wise details thereof ?

**2--**

**1810-A.-** (a) Financial assistance was provided to 7287 beneficiaries with subsidy amount of Rs. 53.64 Crores in the State during the year 2015-16 and 2016-17 up to November 2016.

(b) The details of the district-wise beneficiaries are annexed.

### ANNEXURE

### DISTRICT-WISE DETAILS OF FINANCIAL ASSISTANCE PROVIDED DURING THE YEAR 2015-16 & 2016-17 (Up to November, 2016)

***(Rs. In lakhs)***

| Sl. No. | Name of the District | Margin Money , | | RAY | | Total | |
|---|---|---|---|---|---|---|---|
| | | No. Of benf. | Subsidy* Released Rs. | No. of benf. | Subsidy* Released Rs. | No. of benf. | Subsidy* Released Rs. |
| 1. | Adilabad | 260 | 206.60 | 190 | 151.40 | 450 | 357.20 |
| 2. | Nizamabad | 443 | 345.29 | 216 | 176.30 | 659 | 521.59 |
| 3. | Karimnagar | 558 | 404.45 | 316 | 239.85 | 874 | 644.30 |
| 4. | Warangal | 603 | 461.68 | 324 | 259.20 | 927 | 720.88 |
| 5. | Khammam | 319 | 171.45 | 184 | 113.53 | 503 | 284.98 |
| 6. | Nalgonda | 445 | 311.30 | 184 | 132.85 | 629 | 444.15 |
| 7. | Medak | 467 | 364.21 | 204 | 161.53 | 671 | 525.74 |
| 8. | Mahabubnagar | 714 | 447.87 | 357 | 255.23 | 1071 | 703.10 |
| 9. | Ranga Reddy | 816 | 557.23 | 206 | 176.67 | 1022 | 733.90 |
| 10. | Hyderabad | 30 | 21.84 | 451 | 406.74 | 481 | 428.58 |
| | ***Total :*** | **4655** | **3291.92** | **2632** | **2073.29** | **7287** | **5364.41** |

** Subsidy released from 2016-17 Budget for the beneficiaries selected during 2015-16.*

## VOCATIONAL AGRICULTURAL COURSES

**3--**

**1841-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to recruit the candidates who completed vocational agricultural courses as Agricultural Extension Officers;

(b) if so, the action taken in the matter?

**3--**

**1841-A.-** (a) No, Sir.

(b) Does not arise.

## B.T. ROADS TO VILLAGES

**4--**

**1870-Q.-** Sarvasri Challa Vamshichand Reddy, Tammannagari Ram Mohan Reddy, S.A. Sampathkumar and Dr. G. Chinna Reddy:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) the number of B.T. Roads sanctioned to villages in the State during the last two years; and

(b) the quantum of budget allocated during the year 2016-17 for laying new B.T. Roads in Kalwakurthy Assembly Constitutency, Mahabubnagar District?

**4--**

**1870-A.-** (a) Sir, during the last two years 1798 B.T. Roads were sanctioned in the State.

(b) Sir, Four (4) works were sanctioned under CRR grant with an estimated cost of Rs. 493.00 lakhs in Kalwakurthy Assembly Constituency during the year 2016-17.

## OCCURRANCE OF FIRE ACCIDENTS

**5--**

**1874-Q.-** Sri Tammannagari Ram Mohan Reddy and Dr. G. Chinna Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that several fire accidents are taking palce in the City for the last several years;

(b) whether it is a fact that on 17th April, 2016 fire accident has occurred in a flat at Sitarambagh which is completely residential area, where plastic godown was running illegally;

(c) whether it is also a fact that several crackers shops are being run in the Sri Sai Krupa Agricultural Market, Malakpet, Hyderabad, where several agricultural produce like onions, chilly etc., are being sold;

(d) whether it is a fact that the Hon'ble High Court has given directions to establish the crackers shops at the city outskirts;

(e) if so, the measures taken in this regard?

**5--**

**1874-A.-** (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir.

(d) No, Sir.

(e) In exercise of powers conferred under section 14 and 15 of Telangana Fire Services Act, 1999, Government have issued orders in G.O.Ms.No.47, Home (Ser.IV) Dept., dt. 27-4-2016 declaring that "no place within State of Telangana shall be used either in Temporary/Permanent Building/structures for the sale/store of Fire Crackers, which constitute a high risk, except in accordance with the terms and conditions of a licence to be issued by an authorized officer to ensure life and fire safety of the citizens of Telangana". Accordingly, Fire Licenses are being issued as per rules duly ensuring the fire safety.

## DROUGHT CONDITIONS IN THE STATE

**6--**

**1897-Q.-** Sri Jeevan Reddy Thatiparthi, Smt. Aruna D.K., Dr. G. Chinna Reddy, Sarvasri A. Revanth Reddy and S. Venkata Veeraiah:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that 2015-16 year has been very badly affected by the severe drought in the State;

(b) whether it is a fact that the Government has failed in protecting the farmers and also failed in providing compensation and other relief and rehabilitation to the farmers;

(c) whether it is also a fact that several farmers have committed suicides due to this reason;

(d) if so, the action taken in this regard?

**6--**

**1897-A.-** (a) Yes Sir.

The State Government have declared 231 Mandals in 7 Districts i.e., Mahabubnagar (64), Medak (46), Nizamabad (36), Rangareddy (33), Nalgonda (22), Karimnagar (19) and Warangal (11) as drought affected Mandals in the Kharif, 2015-16.

(b) No Sir. The State Government have released an amount of Rs. 702.71 Crores and it is under process for distribution to the affected farmers through transfer to bank account by way of cheques through Agriculture Department.

(c) No, Sir.

(d) Does not arise.

## BUDGET FOR DRIPS AND SPRINKLERS

**7--**

**1910-Q.-** Sri Challa Vamshichand Reddy:- Will the Minister for Agriculture be pleased to state:

(a) the quantum of budget allocated to the drips/ sprinklers as part of micro irrigation during the years 2014-15, 2015-16 and 2016-17;

(b) the quantum of amount spent therein;

(c) whether it is a fact that the Government is not providing subsidy regularly for the said purpose;

(d) if so, the measures taken in this regard?

**7--**

**1910-A.-** (a)

| Sl. | Year | Amount (Rs. in crores) |
|---|---|---|
| 1. | 2014-15 | 401.29 |
| 2. | 2015-16 | 308.00 |
| 3. | 2016-17 | 302.50 |

(b)

| Sl. | Year | Amount (Rs. in crores) |
|---|---|---|
| 1. | 2014-15 | 191.63 |
| 2. | 2015-16 | 240.33 |
| 3. | 2016-17 | 103.65 |

(c) No Sir.

(d) Does not arise.

## PROMOTIONS TO POLICE OFFICERS

**8-**

**1977-Q.-** Sri Srinivas Goud, V.:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the seniority list of Police Officers is being prepared in accordance with the G.O.Ms.No.361/54/108, Home (Ser.I) Department;

(b) if so, the number of Telangana Native Officers are available in the list in the cadre of Deputy Superintendent of Police, Addl., Superintendent of Police (NC); and

(c) the cadre wise details of Telangana Native Officers to be promoted?

**8--**

**1977-A.-** (a) No.

(b) Does not arise.

(c) Does not arise.

## PROMOTIONS TO M.E.Os, Dy.D.E.Os AND JUNIOR LECTURERS

**9--**

**2075-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) whether there is any proposal with the Government to frame service rules and effect promotion to Mandal Educational Officers and Deputy District Educational Officers and Junior Lecturers;

(b) if so, the details thereof?

**9--**

**2075-A.-** (a) & (b) Pursuant to the Orders of the Supreme Court, dated 30-9-2015 in Unified Service Rules Civil Appeal Nos.4878-4886/2009, proposals were submitted to the Government of India seeking certain amendments to the Presidential Order vide Govt. Letter No. 6245/SPF-MC/2016-1, dated 16-5-2016. On receipt of the orders from the Government of India, necessary action will be taken in the matter accordingly.

## Wi-Fi SERVICES

**10--**

**2110-Q.-** Sri N.V.S.S. Prabhakar:- Will the Minister for Information Technology, Municipal

Administration and Urban Development be pleased to state:

(a) the number of areas in which Wi-Fi services provided at present in the purview of Greater Hyderabad Municipal Corporation; and

(b) the time by which expansion of Wi-Fi services all over the city will be completed?

**10--**

**2110-A-** (a) There are 250 locations in GHMC area having Wi-Fi services.

(b) Approximately 3000 public locations have been identified in the city where public Wi-Fi facility is to be deployed of which 250 locations have been covered. The remaining will be covered in the next few months.

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ కె. జానారెడ్డి గారు (నాగార్జునసాగర్):– మరియు ఇతరులు రాష్ట్రంలోని వివిధ శాఖల్లోని ఖాళీ ఉద్యోగాల భర్తీ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు చేనేత కార్మికుల సమస్యల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ ఆర్. కృష్ణయ్య గారు (ఎల్.బి.నగర్) మరియు ఇతరులు జోనల్ వ్యవస్థ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు (భద్రాచలం) VOAIKP ల వేతన బకాయిల గురించి ఇచ్చినవాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

### జీరో అవర్

శ్రీ టి. ప్రకాష్‌గౌడ్, (రాజేంద్రనగర్):– అధ్యక్షా, మా కాటేదాన్‌లో 200 వరకు ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటిలో ఒక్క ఫ్యాక్టరీకి కూడా పర్మిషన్ లేదు. ఈ ఫ్యాక్టరీల వల్ల రాత్రి పూట కూడా ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఆ ఫ్యాక్టరీలను తీసేయాలని జీఓ కూడా ఉంది. నేను 5 సంవత్సరాలుగా అడుగుతున్నాను. మన ప్రభుత్వం వచ్చిన తరువాత తీసేస్తారనే నమ్మకం ఉంది. తీసేయాలని కోరుతున్నాను. పోయిన సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా నీళ్ల కోసమే కొట్లాడాను. మా వద్ద గండి పేట, హిమాయత్ సాగర్ రెండు చెరువులు ఉన్నాయి. మాకు గోదావరి, కృష్ణ నీళ్లు అవసరం లేదు. ఈ రెండు చెరువుల నీళ్లు ఇస్తే మా నియోజకవర్గం మొత్తానికి సరిపోతాయి. ఈ విషయంపై దృష్టిపెట్టి ఎప్పటి లోపు నీళ్లు ఇస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రకాష్ గౌడ్‌గారు కాలుష్య కారక పరిశ్రమల గురించి అదే విధంగా జీ.ఓ.111 గురించి అడిగారు. వారు చెప్పింది నోట్‌చేసుకున్నాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి, (జగిత్యాల్):– అధ్యక్షా, గౌరవ హోం శాఖ మంత్రులకు సంబంధించిన అంశం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అటు విద్యార్థి లోకం, ఉద్యోగ, నిరుద్యోగ యువతతోబాటు సాంస్కృతిక కళా బృందాలు కూడా ప్రధాన పాత్ర పోషించాయని చెప్పక తప్పదు. అటువంటి సాంస్కృతిక కళా బృందాల్లో "అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య" అధ్యక్షురాలైన విమలక్క గారు దశాబ్ద కాలం తెలంగాణ సమాజాన్ని చైతన్య పరచడంలో నిరంతరం కృషి చేసిన విషయం మనందరికీ తెలిసిన విషయం. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు కూడా విమలక్క గొంతును గాని, ఆమె పాటలను గాని అద్భుతమని అభినందించడం జరిగింది.

**11.50 ఉ.** అధ్యక్షా, విమలక్క ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న అరుణోదయ సంస్థ సమాఖ్య భవనాన్ని డిసెంబర్ 2నాడు, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ శాఖవారు రెయిడ్ చేసి ఏ విధమైన నిషేధింపబడిన సాహిత్యం వారివద్ద లేనప్పటికీ, కేవలం చట్టబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా పౌరహక్కులను కాపాడే విధంగా, సమాజాన్ని చైతన్య పరచే విధంగా, ఉండే సాహిత్యం మాత్రమే లభిస్తే జప్తుకి సంబంధించి ఉత్తర్వులు లేనప్పటికీ ఆఫీసును సీజ్‌చేయడం జరిగింది. స్వయంగా విమలక్క గారు డి.జి.పి గారిని, హోం మంత్రిగారిని కలిసినప్పుడు ఈ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఏ విధమైన నిర్ణయం తీసుకోనందున, వారి కార్యకలాపాలను ఆటంక పరిచినట్లవుతుందని అభిప్రాయ పడుతున్నాను. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా నవంబర్ మాసాంతం అమరులను స్మరించుకుందామని చెప్పినట్టి సాహిత్యం అది అధ్యక్షా. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేయడం, రాష్ట్ర ఏర్పాటుకు భాగస్వామి అయిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యాలయాన్ని సీజ్‌చేసిన భవనాన్ని తెరిపిస్తే, వారి పౌర హక్కులను కాపాడిన వారమౌతామనే భావనను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:– గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకున్నాను, హోం శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళతామని తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں جو مسئلہ اٹھا رہا ہوں، یہ منسٹر بلدیہ کے تحت آتا ہے اور کافی عرصہ دراز سے یہ مسئلہ ایسے ہی پڑا ہوا ہے اور کچھ نہیں ہوا ہے۔ یہ مسئلہ ہے Charminar Pedestrianization Project کے بارے میں۔ مسلسل 15 برس ہو چکے ہیں صاحب۔ اس پراجیکٹ کو تکمیل کرنے کا ہر حکومت نے وعدہ کیا، لیکن آج تک بھی یہ پراجیکٹ مکمل نہیں ہوا جس کی وجہ سے چارمینار جو حیدرآباد کی پہچان ہے اور ہر کوئی حیدرآباد کو چارمینار سے جانتا ہے، وہ چارمینار، اتنا بڑا monument آج pollution کی وجہ سے اور ٹرافک کی وجہ سے اور کئی وجوہات کی بنا پر کمزور ہو رہا ہے۔ اور اس پراجیکٹ کو مکمل کرنے کیلئے میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہوں گا کہ آپ ایک علحدہ میٹنگ پرانے شہر کے اراکین اسمبلی کی اگر طلب کریں گے، بلائیں گے تو ہم سارے مسائل کو آپ کے سامنے رکھ سکتے ہیں، اور میں یہ بھی کہوں گا کہ سی ایم صاحب نے کہا تھا کہ چارمینار کو اور پرانے شہر کی چھتری گی کے اس stretch کو ہم استنبول کی طرح بنائیں گے۔ تو ہم کو امید ہے کہ حکومت اس مسئلہ پر سنجیدہ ہے اور اس پر seriously غور کرے گی۔ I would also like to remind the Government and say that کہ امرتسر میں ہم نے گردوارہ کے پاس دیکھا کہ صرف 320 دن میں کس طریقہ سے انہوں نے اس پراجیکٹ کو مکمل کیا اور اتنا اچھا کیا۔ میں چاہوں گا کہ آپ ہمارے ساتھ میٹنگ کرنے کے بعد اس میں جو بھی changes لانا ہے لائیے، کیونکہ چھتری پر گرد و غبار بیٹھ رہی کیا گیا، کمانوں کو chemicals کے ساتھ صاف کیا گیا اور جو بورڈس لگے ہیں، ان کے لئے چھوٹے بورڈس لگائے گئے لیکن آج آپ دیکھئے کہ بڑے بڑے بورڈس لگا دئے گئے، اور میں یہ کہوں گا کہ جب ہم اس پراجیکٹ کو implement کرنا چاہتے ہیں تو ہمیں اس چیز پر بھی غور کرنا ہے کہ وہاں پرانے شہر کے لوگوں کا economic zone بھی ہے، تو ہم کو کچھ ایسا کرنا ہے جس سے livelihood بھی متاثر نہ ہوں اور چارمینار بھی متاثر نہ ہو اور یہ پراجیکٹ successfully complete ہو جائے۔ اس کے لئے ہم نے کئی proposals دئے۔ سالار جنگ میوزیم کے پاس دو bridges لائے، آپ hawkers کو وہاں پر accommodate کیجئے، پارکنگ لاٹ بنائے۔ یہ ساری چیزیں ہونے کے بعد بھی نہیں ہوا تو میں حکومت سے درخواست کروں گا کہ آپ ایک میٹنگ بلائیے اور پانچ آفیسرس کو depute کیجئے تو اس پراجیکٹ کے اوپر جی ایم ایچ ایم سی کے ساتھ کام کریں گے، اس کمیٹی میں ہمیں بھی ڈالئے، ایک ایم ایل اے بھی اس کو monitor کرے گا، اس سے اس پراجیکٹ کو مکمل کرنے میں آسانی ہوگی۔ میں امید کرتا ہوں کہ اگر ہم اس کو سنجیدگی سے لیں گے تو 6-8 مہینے میں ہم اس پراجیکٹ کو مکمل کر سکتے ہیں اور پرانے شہر کو خوبصورت بنا سکتے ہیں کیونکہ آپ کے ساتھ ہی ساتھ لوگ ہم سے بھی سوال کر رہے ہیں کہ یہ کب مکمل ہوگا؟

جناب کے تارک راما راؤ (Janab K.Taraka Rama Rao): جناب اویسی صاحب نے Charminar Pedestrianization Project کے بارے میں جو مسئلہ اٹھایا، آج دوپہر میں اس کی میٹنگ ہے۔ We will note all his concerns and will address all of them.

వర్గం డివిజినల్ హెడ్ క్వార్టరైనా కూడా ఇంత వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు. స్వర్గీయ నర్సిరెడ్డి గారు 1984లో సూర్య లక్ష్మీ డిగ్రీ కళాశాలను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం 1992వ సంవత్సరంలో బి.ఏ., బి.కామ్., కోర్సులను అందించే విధంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా మార్చడం జరిగింది. బి.ఎస్.సి కోర్సును మాత్రం 1997లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరిగింది. 2004లో, జీ.ఓ.నెం.3ను డిగ్రీ కాలేజీని కేంద్ర ప్రభుత్వం టేకోవర్ చేయాలని ప్రతిపాదన వచ్చింది. 2009లో జీ.ఓ.143ను ప్రభుత్వం ఇచ్చినందున ఆ కాలేజీ పేరును స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్‌అని పెట్టడం జరిగింది. 2010లో బి.ఎస్.సిని కూడా ఎయిడెడ్ కాలేజీగా చేయడం జరిగింది. ప్రభుత్వం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, క్యాడర్ స్ట్రెంత్ ఫిక్స్ చేసి ప్రభుత్వం ఆర్డర్ ఇవ్వాలని ప్రపోజల్ పెట్టినప్పుడు, ఆర్థిక శాఖామంత్రి, న్యాయ శాఖ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు సమ్మతించారు. ఫైనల్ జీ.ఓ. ఇష్యూ చేయడానికి ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో ఉంది. కనుక ఈ ఫైలును స్పీడప్ చేసి జీ.ఓ. ఇప్పిస్తే, నారాయణపేటలో ఒక శాశ్వత ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ప్రపోజల్ గవర్నమెంట్ చెకింగ్ గురించి ఉందా? లేక క్యాడర్ స్ట్రెంగ్త్ గురించి ఉందా. గౌరవ సభ్యుడు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్:- అధ్యక్షా, సాధారణ పాఠశాలల్లో దివ్యాంగులను చదివించేటటువంటి ఒక ప్రత్యేక కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో జరుపబడుతున్నది. ఈ విషయమై ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు మనరాష్ట్రంలో 50,496 మంది విద్యార్థులున్నారు. ఈ సంవత్సరం 9 నుంచి 10 తరగతి వరకు 6,609మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ టీచింగ్ విషయానికి సంబంధించి కాంట్రాక్టు పద్ధతిలో టీచర్లను నియమించుకుని విద్యార్థులకు విద్యాబోధనను చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వంద శాతం గ్రాంట్‌తో స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ క్రింద స్పెషల్ టీచర్లను నియమించుకోమని ప్రభుత్వానికి అవకాశం కల్పించినా కూడా మన ప్రభుత్వం ఆ ప్రకారంగా, కేంద్రానికి సిఫార్సు చేయకపోవడం వల్ల ఆ నియామకాలు జరగడం లేదు. కనుక అక్కడ టీచింగ్ చేస్తున్న వారు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నారు. ఇదే పథకం క్రింద పక్క రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏటా 65 కోట్ల రూపాయలకు పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి డ్రా చేసుకుంటునట్టు, 1500 మంది సెలెక్టెడ్ టీచర్స్‌ని నియమించుకుని ముందుకు వెళుతోంది. కనుక తక్షణమే ఈ విషయాన్ని కేంద్రానికి సిఫార్సు చేయాలని తెలియజేస్తున్నాను. 1998, 2002, 2008, 2012 సంవత్సరాల్లో డి.ఎస్.సి వ్రాత పరీక్ష వ్రాసి కౌన్సిలింగ్‌కి వెళ్ళి ఇంటర్వ్యూని కూడా పూర్తి చేసుకున్నారు. కాని పోస్టింగ్‌లకు నోచుకోకుండా 4 వేల మంది విద్యార్థుల జీవితాలు అంధకారమయ్యాయి. ఉద్యమ సాధన సమయంలో తెలంగాణ రాష్ట్రం గురించి పోరాటం చేశారు. ముఖ్య మంత్రి గారు గంటన్నర సేపు మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని

వీరికి తెలిపారు. కనుక మీ ద్వారా గౌరవ మంత్రి గారు ఈ విషయాలను పరిశీలించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ సభ్యుడు తెలిపిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

**12.00 మ.** డా. టి. రాజయ్య:- అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ గారికి సంబంధించినది. చిన్న రాష్ట్రాల అభివృద్ధి ప్రధాత డా.భీమ్‌రావ్ అంబేద్కర్‌గారి ఆలోచనలో భాగంగా చిన్న రాష్ట్రాల అభివృద్ధికి సోపానాలు అన్న నానుడిని బలపరచడానికి ఆర్టికల్3ని పొందుపరచి ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. అదేవిధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలోనే అనేక సందర్భాలల్లో హామీలు ఇవ్వడమే కాకుండా మేనిఫేస్టోలో కూడా పెట్టారు. చిన్న జిల్లాలు, చిన్న రెవెన్యూలు, చిన్న మండలాలు చేసి ప్రజల సౌలభ్యత కోసం అధికారులు అందుబాటులో ఉండటానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో అక్టోబర్ 11తారీకు నాడు చిన్న జిల్లాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. దాదాపు ఒక సంవత్సరం పాటు ముఖ్యమంత్రిగారు మేధావులతో, అనేకరాజకీయపార్టీలతో చర్చలు జరిపి ఒకనిర్ణయానికి వచ్చిన తర్వాత కలెక్టర్ల నివేదికను దృష్టిలో పెట్టుకొని క్యాబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, అఖిలపక్షాన్ని పిలిచి నిర్ణయించిన తర్వాత నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఒకనెల రోజులు ప్రజాఅభిప్రాయం కోసం పంపడం జరిగింది. ఆ రకంగా ప్రజాభిప్రాయాలను, ఇంటెలిజెన్స్ రిపోర్టును బట్టి 27జిల్లాలకు అదనంగా 4కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 31 జిల్లాలల్లో అక్కడక్కడ కొన్ని గ్రామాలల్లో, జిల్లాలలోమేము ఫలాన మండలంలో ఉంటాము, ఫలాన జిల్లాలో ఉంటామని ఆందోళన చేస్తున్నారు. ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ జిల్లాలను ఏర్పాటు చేసి మూడు నెలలు కావస్తోంది. ఆ జిల్లాలల్లో ప్రభుత్వాధికారులు, పోలీసులు, సిబ్బంది లేదు. గెజిట్‌లు అక్కడ లేనందువలన ప్రజలను కొంతమంది తప్పుదోవ పట్టిస్తున్నారు.

నా నియోజకవర్గంలో జనగాం జిల్లాలో 5 మండలాలను చేర్చడం జరిగింది. అందులోని మూడు మండలాలల్లో ఈ రోజు ఆందోళన జరుగుతున్నది. ఈ విషయాలను ఇప్పటికే హైపవర్ కమిటీకి, జిల్లామంత్రి కడియం శ్రీహరిగారి దృష్టికి తీసుకొనిపోవడం జరిగింది. దయచేసి వెంటనే ప్రభుత్వం దీని మీద దృష్టిపెట్టి గెజిట్‌లను ఏర్పాటు చేసి ఏలాంటి ఆందోళనలు జరగకుండా చూడాలి.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజయ్యగారు చెప్పిన మాటను నోట్ చేశాను. సమాధానం పంపిస్తాము.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, ఇది 15 లక్షలమంది రజకులకు సంబంధించిన సమస్య. ఉన్న 15 లక్షలల్లో 90 శాతం రజకులు కుల వృత్తుల మీదనే ఆధారుపడి ఉన్నారు. వీళ్లను 18 రాష్ట్రాల్లో ఎస్.సి.లుగా గుర్తించారు. మన రాష్ట్రంలో వాళ్లను బిసి క్యాటగిరిలో పెట్టారు. వాళ్లను తక్షణమే ఎస్.సి. క్యాటగిరికి మార్చాల్సిన అవసరం ఉన్నది. శాసనసభ, రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు దీనికి సంబంధించిన నిర్ణయం తీసుకోవాలి. అదే విధంగా వాళ్లకు సంబంధించిన రోజూవారి వచ్చే సమస్యల్లోనేను ప్రభుత్వం దృష్టికి కొన్ని అంశాలను తీసుకొని వచ్చాను. దోబీఘాట్లకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలి. దోభీఘాట్‌స్థలాన్ని రెవెన్యూ రికార్డు పహాణీలలో దోబీఘాట్లుగానే నమోదు చేయాలి. రజకులకు వృత్తిపరంగా ఇనాంభూములు ఇచ్చారు. అట్టి భూములను వారి పేర్లపై పట్టాపాసుపుస్తకాలను పహాణీలలో పొందుపరచాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో దోభీ పోస్టులు ఏవైతే ఉన్నాయో వాటిని రజకులచేతనే నియామకాలు జరపాలి. దేవాలయాలల్లో పని చేస్తున్న రజకులకు పురోహితులకు ఇస్తున్నట్లుగా జీతాలు ఇవ్వాలి. వాళ్లను ఫోర్త్‌గ్రేడ్ ఉద్యోగులుగా గుర్తించాలి. ఇదేకాకుండా గీత,బీడీకార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ఏ విధంగా పెన్షన్ ఇస్తున్నారో రజకులకు కూడా 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు రేవంత్‌గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి:- అధ్యక్షా, పోలీసు బాధితుడైన సర్పంచు గురించి చెబుతున్నాను. నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేటి సర్పంచ్ మల్లయ్యగౌడ్ ఇటీవలే హార్ట్ ప్రాబ్లమ్‌తో ఓపెన్ హార్ట్ సర్జరీ అయి 15 రోజుల నుంచి ఇంటిలోనే వెంటిలేటర్స్‌తో ఉన్నాడు. ఆ సర్పంచ్ మీద కేసు ఉందని సంబంధిత జిల్లా ఎస్.పి. స్వయంగా ఇంటి మీదరెయిడ్‌చేసి, అర్ధరాత్రి ఇతనిని తీసుకొని పోయి వెంటిలేషన్‌ను తొలగించి వాహనంలో తీసుకొని పోయారు. అతను ఇప్పుడు చావుబ్రతుకుల మధ్యలో ఉన్నాడు. ముఖ్యమంత్రిగారు ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పారు. మీ ద్వారా నేను పోలీసు, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే నల్గొండ జిల్లా ఎస్.పి.కి ఆదేశాలు ఇచ్చి కనీస మానవత్వం ప్రదర్శిస్తూ, వెంటిలేషన్ మీద ఉన్న

సర్పంచ్‌ను వెంటనే విడుదల చేసి, అతనికి కార్పోరేట్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పించి, కేసుకు సంబంధించిన అంశాన్ని తర్వాత చూసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.మహేందర్ రెడ్డి:- గౌరవ సభ్యులు రామలింగారెడ్డి చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొని సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గాన్ని 2014 సంవత్సరం రాష్ట్ర పునర్విభజన భద్రాచలం పట్నం ఆనుకొని ఉన్నటువంటి మండలంలో ఉన్నటువంటి 5 గ్రామపంచాయితీలను ఆంధ్రలో కలిపారు. ఆ ప్రజలు ఈరోజు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఏటిపాక, తన్నాయిగూడెం, పుర్‌షత్‌పట్నం, పిచుకలపాడు, గుండాల పంచాయితీ ఈ ప్రాంతాలల్లో పిల్లలు చదువులకు, ఉద్యోగాలకు, మంచినీళ్లకు, కరెంటు కొరకు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఈ 5 గ్రామపంచాయితీలను తెలంగాణలోనే కలపాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:- గౌరవసభ్యులు సున్నం రాజయ్యగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్:- అధ్యక్షా, మాది మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లందుకుంట మండలము. అటు సిరిసిల్ల ఇటు సిద్ధిపేటకు, కరీంనగర్‌కి మధ్యలో ఉంటుంది. పూర్తిగా మారుమూల గ్రామాలతో కూడుకొని ఉన్న మండలము. అక్కడ విద్యాపరంగా ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే సుమారుగా 650 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అక్కడ బిజ్జంకిలో కానీ ఇటు ఇల్లందుకుంట మండలంలో గానీ డిగ్రీకళాశాల లేదు కాబట్టి అక్కడున్నటువంటి విద్యార్థులందరు కూడా చాలా మంది ఇంటర్మీడియట్ తర్వాత ముఖ్యంగా ఆడపిల్లలు సిద్ధిపేటకు, కరీంనగర్‌కు పోవడానికి చాలా ఇబ్బందిపడుతున్నారు. చాలా మంది ఇంటర్మీడియట్ తర్వాత విద్యను మానివేస్తున్నారు. ఈ విషయాన్ని గతంలో మంత్రిగారి దగ్గరకు తీసుకొని వెళ్లాము. ఇప్పుడు సభసాక్షిగా మంత్రిగారి ముందు నా కోరికను వెళ్లడిస్తే ఆమోదం లభిస్తుందనే గొప్ప ఆశతో మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

**12.10 మ.** శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం సోనియా గాంధీ గారి నాయకత్వంలో రైట్ టు ఎడ్యుకేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు రెండు జతల స్కూల్ యూనిఫామ్స్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. విద్యా సంవత్సరం జూన్‌లో మొదలై ప్రస్తుతం డిసెంబర్ వరకు వచ్చినా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్స్ మాత్రం సప్లై చేయలేదు. ప్రభుత్వం పేద విద్యార్థులకు యూనిఫామ్స్‌ను ఎందుకు అందించ లేకపోతోందో తెలీదు. ప్రభుత్వ పాఠశాలల్లో గాని, హాస్టల్స్‌లో గాని చదువుకునే విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ ఇస్తారని, అలాగే వారికి కనీస న్యాయం జరుగుతుందనే ఆలోచనతో ఈ విషయాన్ని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. శ్రీహరి:- యూనిఫామ్‌ల పంపిణీ జరుగుతోంది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

డా.కె. లక్ష్మణ్:- ఇది ఆరోగ్య శాఖా మంత్రి గారికి సంబంధించిన అంశం. తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది రిటైల్ మందుల షాపులు నడుపుతున్న వారికి సంబంధించిన విషయం. మందుల షాపుల ద్వారా రోజువారి మందులు కొనుక్కొనే లక్షలాది మంది ప్రజలకు సంబంధించింది ఈ సమస్య. ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులు రెన్యువల్ చేసుకుంటే గాని డ్రగ్ లైసెన్స్ ఇవ్వరు, లైసెన్స్ లేకుండా మందుల షాపులను కంటిన్యూ చేసే అవకాశం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ఇప్పటి వరకు ఆంధ్రా ఫార్మసి కౌన్సిల్ ద్వారానే రిజిస్టర్డ్ ఫార్మాసిస్టుల రెన్యువల్ గాని, కొత్త ఫార్మాసిస్ట్‌ల ఎన్‌రోల్‌మెంట్ గాని జరుగుతోంది. మొన్న డిసెంబర్ 20వ తేదీన ఆంధ్రా ఫార్మసీ కౌన్సిల్ గుంటూరుకు తరలించబడింది. మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఫార్మసీ కౌన్సిల్ లేనందున రెన్యువల్ సమస్య కొత్తగా ఉత్పన్నమైంది, కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఫార్మసీ కౌన్సిల్‌ను గాని, కమిటీని గాని, వేయాలి. రెన్యువల్ చేయకపోతే మెడికల్ షాపులు నడవలేవు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ వారి మీద చర్యలు తీసుకునే అవకాశం ఉన్నందున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే దీని మీద చర్య తీసుకుంటే, మెడికల్ షాపుల వారికి, అలాగే ప్రజలకు మీరు ఉపశమనం కలిగించిన వారవుతారు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:- గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

శ్రీ ఆరూరి రమేష్:- ఈ ప్రశ్న పురపాలక శాఖ మంత్రి గారికి సంబంధించినది. నా నియోజక వర్గం వర్ధన్నపేటలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో 42 గ్రామాలు కలవడం జరిగింది. దానివల్ల ఆ గ్రామాల్లో

ఈ.జి.ఎస్. పని చేసే వారు గాని, సాక్షరతా భారత్‌లో కోఆర్డినేటర్లు గాని అందరూ రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చింది. గ్రామాలు విలీనమైతే అయ్యాయి గాని ఇంకా పట్టణ వాతావరణం రాలేదు. రోడ్డున పడ్డ సాక్షరతా భారత్ కోఆర్డినేటర్లకు, బిల్ కలెక్టర్లకు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్లో ఉద్యోగ అవకాశాలను కల్పించాలని, అలాగే ఈ.జి.ఎస్. పనిని ఇంకా కొంత కాలం గ్రామాలలో పొడిగించే విధంగా ముఖ్యమంత్రి గారు గాని, కేంద్ర ప్రభుత్వం గాని అవకాశం ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు:- రమేష్ గారు చెప్పిన విలీన గ్రామాల్లోని సాక్షరతా భారత్ కో ఆర్డినేటర్లు, ఇతర ఉద్యోగులకు సంబంధించిన సమస్యల గురించి నోట్ చేసుకున్నాము, పరిశీలిస్తాము.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): صاحب! میرا سوال شادی مبارک اسکیم کے بارے میں ہے۔ اس اسکیم میں پہلے سال کے اندر حکومت نے 20,454 beneficiaries کو sanction کرکے ان کو payment کیا۔ مگر اب جب دوسرا سال آیا ہے تو اس میں بیس کے چالیس ہوتا تھا مگر پچھلے چھ مہینے سے اس اسکیم کے اندر لوگوں کو پیسہ نہیں آ رہا ہے۔ پہلے Minorities Finance Corporation سے آتا تھا۔ اب یہ کہہ رہے ہیں کہ RDO سے چیک لینا پڑے گا through MLA کے۔ تمام لوگ آ کر ایم ایل اے سے پوچھ رہے ہیں کہ payment کب ملے گا؟ مگر آج تک بھی نہیں ملا۔ میرے علم کے لحاظ سے جاریہ سال ابھی تک چار ہزار سے زیادہ لوگوں کو نہیں ملا۔ ایک اور چیز یہ ہے کہ شادی مبارک اسکیم مسلمانوں کے لئے ہے۔ کچھ RDOs یہ کہہ رہے ہیں کہ مسلمان کا Certificate لے کر آؤ۔ جیسا ابھی کل ہی میرے پاس ایک واقعہ آیا کہ تانڈور میں RDO نے مسلمان ہے بول کر Certificate لانے کے لئے کہا۔ یہ بالکل غلط بات ہے۔ یہ اسکیم صرف مسلمانوں کے لئے ہے۔ مسلمانوں کو فوراً دینا چاہئے۔ ان کا Certificate شادی نامہ ہی ایک بہت بڑا Certificate ہے۔ Thank you so much.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! معزز رکن اسمبلی جعفر حسین نے جو کہا، نوٹ کر لیا گیا۔ شادی مبارک اسکیم میں اس سال نو ہزار لوگوں کو دیا گیا اور باقی کے لوگوں کو بھی بہت جلد دے دیا جائے گا۔

శ్రీమతి అజ్మీరా రేఖ: ఆర్.టి.సి.కి సంబంధించిన విషయం అడుగుతున్నాను. మంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది. ఆర్.ఎమ్.కి చెప్పినా పట్టించుకోవడం లేదు. నా నియోజక వర్గంలోని ఉట్నూరు ఏజన్సీ ప్రాంతం కావడంతో రాత్రి 9 తరువాత ఉట్నూరులో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఉట్నూరు నుంచి ఆదిలాబాద్ హాస్పటల్‌కి వెళ్లే వారు ముఖ్యంగా మహిళలు రాత్రి పూట బస్సు స్టాపుల్లోనే పడుకోవడం జరుగుతోంది. ఏజన్సీ ప్రాంతాల్లో మినీ బస్సులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మా దగ్గర బస్సు డిపో ఉన్నప్పటికీ 1947 నాటి కటారా బస్సులే ఉన్నాయి. కొత్త బస్సులు శాంక్షన్ చేస్తే బాగుంటుంది. ఉట్నూరు నుంచి వయా నిర్మల్‌కు కరమ్ బస్సులు వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. మహేందర్ రెడ్డి:- గౌరవ సభ్యులు రేఖా గారు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిష్కరిస్తాము.

శ్రీ ఆర్. క్రిష్ణయ్య:- ఇది ఉప ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశము. రాష్ట్ర ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న వారికి, అన్ అథరైజ్డ్‌గా ఇళ్లు కట్టుకున్న వారికి 125 గజాల వరకు ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని జి.ఓ.58 ను జారీ చేసింది. ఎల్.బి.నగర్‌లో, పత్తుల గూడాలో 800 మంది దళితులు, బి.సి.లు, మైనారిటీలు ఇళ్లు కట్టుకొని ఉన్నారు. దాని మీద రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో గాని, కోర్టులో గాని ఎలాంటి కేసు లేదు అయినా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వారు ఇంత వరకు రెగ్యులరైజ్ చేయలేదు, వారికి పట్టాలివ్వడానికి , పొసెషన్ సర్టిఫికేట్ ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఇదే విధంగా రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్‌లో అనేక ప్రాంతాలున్నాయి. కోర్ట్‌లో కేసుంటే ఆపడంలో అర్థం ఉంది, కోర్టు కేసులు లేని వాటిని ఆపడం వల్ల బ్రోకర్లు మధ్యలో డబ్బులు తిని ప్రజలను వేధించే అవకాశం ఉంటుంది. కాబట్టి రెవెన్యూ శాఖ మంత్రి గారు ఒకసారి ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి వివాదాస్పదం లేని, లీగల్ కాంప్లికేషన్స్ లేనటువంటి వారందరికి కూడా పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి, గతంలో కూడా మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. ఎంక్వైరీ చేస్తాము.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:- ముఖ్యమంత్రి గారు జనగామ నియోజక వర్గంలో 400 కె.వి. సబ్ స్టేషన్‌ను శాంక్షన్ చేసినందుకు, అలాగే భూమి స్వాధీనం కోసం వెంటనే రూ.7 కోట్లు కూడా విడుదల చేసినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు. సంవత్సర కాలం నుంచి రెవెన్యు డిపార్ట్‌మెంట్ వారు తాత్సారం చేస్తున్నారు. జనగామ జిల్లా కొత్తగా ఏర్పడిన తరువాత అక్కడ కుక్కటేట్లో ఎంత సేపు కొర్రీలు పెట్టడం తప్ప, పిలిచి మాట్లాడి పరిష్కారం చేయకుండా తాత్సారం చేస్తున్నారు. రెండు సంవత్సరాల నుంచి లేట్ అవుతోంది. ఇప్పటి వరకు భూమి స్వాధీనం చేసుకోలేదు, పేద రైతులు వ్యవసాయం చేసుకోలేక పోతున్నారు. ఈ విషయాన్ని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము, తప్పకుండా రిప్లై పంపిస్తాము.

డా.జి. చిన్నా రెడ్డి:- ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి సంబంధించిన విషయం. ప్రభుత్వ నియామకాలకు సంబంధించిన విషయం. నిరుద్యోగ యువకుల అర్హత వయస్సును 34 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాలకు పెంచుతూ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత 2015వ సంవత్సరంలో ఒక జి.ఓ. ఇవ్వడం జరిగింది. 2000 నుంచి 2014వ సంవత్సరం వరకు తెలంగాణ ఉద్యమం జరగడంతో విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని పోటీ పరీక్షల పైన దృష్టి పెట్టలేక పోయారు. కొందరు వయసు అర్హతను కూడా కోల్పోయారు. అలాంటి వారి కోసం ఉద్యోగానికి సంబంధించి వయసు అర్హత పెంచడం చాలా మంచి నిర్ణయం. 2015లో జి.ఓ. ఇచ్చిన తరువాత గ్రూప్-2 నోటిఫికేషన్ మాత్రమే ఇవ్వడం జరిగింది. వచ్చే 2017వ సంవత్సరంలో గ్రూప్-1, గ్రూప్-3, జూనియర్ లెక్చరర్స్, డి.ఎస్.సి.లకు నోటిఫికేషన్ ఇస్తే ఎవరైతే 44 సంవత్సరాల వయసున్నారో వారంతా ఈ సంవత్సరం నోటిఫికేషన్ రాకపోతే అర్హత కోల్పోతారు కాబట్టి ఇంకొక రెండు సంవత్సరాలు అర్హత వయసును పెంచమని నిరుద్యోగ యువకులు కోరుతున్నారు. వచ్చే నోటిఫికేషన్‌కు ఉద్యోగ వయస్సు అర్హతను 44 నుంచి 46 కు చేసి వారు కూడా ఈ పరీక్షల్లో పాల్గొనే విధంగా చూడాలని కోరుతున్నారు. కాబట్టి దయచేసి నిరుద్యోగ యువత బాధను అర్థం చేసుకోవాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**12.20 ప.** శ్రీ కడియం శ్రీహరి : గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పరంగా తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, నేను అడగబోయే అంశం ఇరిగేషన్ శాఖామాత్యులకి సంబంధించినది. కొత్తగా ఏర్పాటైన భద్రాచలం కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లకు సంబంధించినది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ రెండు జిల్లాల రైతాంగానికి అయిదు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యవసాయ భూములకు సంబంధించి రెండు పంటలకు కూడా సాగునీరు అందించాలనే లక్ష్యంతో సీతారాంపురం ప్రాజెక్టు ఇచ్చినందుకు రెండు జిల్లాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సీతాపురం ప్రాజెక్టు అనేది నా నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం నుండి అమ్మగారిపల్లి గ్రామం వరకూ వెళ్తుంది. ఆ ప్రాజెక్టు అశ్వాపురం మండలం మొత్తం కవర్ కావడం లేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి, కాకతీయుల కాలంలో నిర్మించిన తుమ్మల చెరువులోకి ఒక లిఫ్ట్ ఏర్పాటు చెయ్యాలి. ఈ ప్రాజెక్టు ద్వారా అశ్వాపురం, జగ్గారం, మెట్టగూడెం గ్రామ ప్రాంతాలలోని వ్యవసాయ భూమికి సాగునీరు అందించడానికి లిఫ్ట్ ద్వారా ఆలోచన చెయ్యమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రైతులకు మెరుగైన ప్యాకేజ్ కావాలని కోరుతున్నారు. మెరుగైన ప్యాకేజ్ ఇచ్చి రైతులను ఆదుకొని, వారికి న్యాయం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు లేవనెత్తిన అంశాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాను.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం గౌరవ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామాత్యులకి సంబంధించినది. నల్గొండ మున్సిపాలిటీకి సంబంధించి అయిదు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ మొత్తంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్ అండ్ టి సంస్థ ద్వారా పనులు పూర్తి చేయడం జరిగింది. కొన్ని హౌసెస్‌కి డ్రెయిన్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల నుండి ఎస్.టీ.పి. నిర్మాణాలు కాలేదు. ల్యాండ్ అక్విజిషన్ సమస్య కూడా ఏర్పడింది. నిధులు శ్యాంక్షన్ కానందువల్ల ఆలస్యం అయ్యింది. గతంలో రూ.26 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. మిర్యాల గూడ మున్సిపాలిటీలో సమస్య పరిస్థితి కూడా అలాగే ఉంది. అక్కడ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ చేశారు, సిమెంట్ రోడ్లు వేశారు. కొన్ని హౌసెస్‌కు డ్రెయిన్ కనెక్షన్ ఇచ్చారు. సిస్టమ్ సరిగ్గా లేనందువల్ల డ్రెయిన్ అంతా బయటకి వస్తోంది. చాలా దుర్వాసన వస్తోంది. ఆ పరిస్థితులలో టౌన్‌లోకి వెళ్లాలంటేనే ఇబ్బందిగా ఉంది. ఎప్పటికప్పుడు ఎంత క్లీన్ చేసి ఎస్.టి.పి.లు లేక ఇబ్బంది అవుతుంది. ఇది ఒక సీరియస్ క్వశ్చన్. పనులు స్లోగా నడుస్తున్నాయి. నల్గొండ, మిర్యాల గూడ మున్సిపాలిటీకి సంబంధించి మీరు ఒక మీటింగ్ పెట్టండి. మీరు అనుకుంటే అయిదారు నెలల్లో పనులు పూర్తి చేస్తారు. చాలా మందికి రోగాలు వచ్చాయి. ఇళ్లలో నుండి బయటకి రాని పరిస్థితి ఏర్పడింది.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలు నల్గొండ, మిర్యాల గూడలలోని ఎస్.టీ.పి. పనుల జాప్యం గురించి చెప్పారు. తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య : అధ్యక్షా, ఇది కడియం శ్రీహరి గారికి సంబంధించిన ప్రశ్న. రెండు లక్షల యాభై వేల మంది విద్యార్థులకు సంబంధించినది. భట్టి విక్రమార్క గారు కూడా చెప్పారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ప్రతి సంవత్సరం ఇబ్బంది వస్తుంది. చలి కాలం

వచ్చింది. ప్రతి సంవత్సరం నాలుగు జతల దుస్తులు వారికి ఇవ్వాలి. రు.24 కోట్లతో చేనేత సహకార శాఖ ద్వారా మనం దుస్తులను సమీకరించవలసిన అవసరం ఉంది. చలికాలంలో పిల్లలకు చర్మ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. దుస్తులు పంపిణీ చేయని కారణంగా వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం కొలతలు సక్రమంగా తీసుకోక విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడింది. విద్యా సంవత్సరం ముగుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగింది. వాళ్లకు చెక్స్ ఇచ్చారు. డబ్బులు మేరే వాళ్లు డ్రా చేసుకుంటున్నారని చాలా మందికి అనుమానం వచ్చింది. చాలా మంది ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుంటున్నారు. నేను ఆఫీసర్లను అడిగాను. వాళ్లకు చెక్స్ ఇచ్చాము కాని, ప్రభుత్వం డబ్బు ఇవ్వని కారణంగా మేము ఇవ్వలేకపోతున్నామని అధికారులు అంటున్నారు. రెండు సంవత్సరాలయ్యింది. సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి చట్టం వచ్చినప్పుడు ఎస్.సి, బీసి, మైనారిటీ కార్పొరేషన్‌లకు డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఉంది. మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం అయిపోతుంది. నిరుద్యోగ యువకులు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. స్పష్టంగా దీని మీద మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి పద్మావతి గారు కూడా రెండు రోజుల క్రితం ఈ ప్రశ్న అడిగారు. భట్టి విక్రమార్క గారు కూడా అడిగారు, సండ్ర వెంకట వీరయ్య గారు కూడా అడిగారు. ఈ సంవత్సరం దుస్తుల పంపిణీ ఆలస్యమైన మాట వాస్తవమే. ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ జరుగుతోంది. 15 శాతం జిల్లాలకు దుస్తులు చేరాయి. ప్రతి సంవత్సరం ఆలస్యం అవుతుందని ఈ సంవత్సరం ప్రభుత్వ పరంగా ఒక నిర్ణయం తీసుకున్నాము. జనవరిలో ప్రొక్యూర్‌మెంట్ చేస్తాము. ఈ సంవత్సరానికి సంబంధించిన దుస్తులు ఇస్తాము. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన దుస్తులు ఏప్రిల్ మాసంలోనే అన్ని జిల్లాలకు పంపించే ప్రయత్నం జరుగుతుంది. వచ్చే సంవత్సరానికి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.జె.గీత:- అధ్యక్షా, ఇది ఆరోగ్య శాఖామాత్యులకు సంబంధించినది. వారు సభలో ఉన్నందుకు సంతోషం. జహీరాబాద్‌లోని ఏరియా హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రి. గతంలో మా ప్రభుత్వ హయాంలో ఆ ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ దానికి ఇనాగరేషన్ చేశారు. అందులో సిబ్బందికి సంబంధించిన వేకెన్సీలు చాలా ఉన్నాయి. ఓవరాల్ పొజిషన్ అంటే, రైట్ ఫ్రమ్ సివిల్ సర్వెంట్స్ టు కుక్ వరకూ చూస్తే 81 పోస్టులకు గాను 21 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వివిధ రకాల వేకెన్సీలున్నాయి. వాటిని ఏ విధంగా ఫిలప్ చేస్తారు? డాక్టర్లకి వచ్చేసరికి, సివిల్ సర్జన్స్‌కి సంబంధించి నాలుగు పోస్టులు అలాట్ చేస్తే, 2 పోస్టులు ఫిలప్ అయ్యాయి. ఆ పోస్టులలో వచ్చిన ఇద్దరు వ్యక్తులూ డెప్యుటేషన్ పై పటాన్‌చెరువుకి వెళ్లారు. Most of them are getting sanctioned to Zaheerabad and half of them are going away to other places. అలాగే అసిస్టెంట్ సివిల్ సర్జన్స్‌కి సంబంధించి రెండు వేకెన్సీలుంటే అందులో ఒకతను సంగారెడ్డికి వెళ్లిపోవడం జరిగింది. అదే విధంగా ఒక సినోమ్ సెంటర్ ఉంది. దానికి సంబంధించి ఒక పోస్టు ఫిలప్ అయితే అతను కూడా సంగారెడ్డికి వెళ్లిపోవడం జరిగింది. ఈ విధంగా పరిస్థితి అధ్వానంగా ఉంది. చాలా బిజి హాస్పిటల్ అది. ఆ ఆసుపత్రి హైవే సమీపంలో ఉంది. ట్రామా వర్క్స్, యాక్సిడెంట్ కేసులు, డెలివరీ కేసులు వస్తే సమస్య మాకు జటిలంగా ఉంటుందని తెలుపుతున్నాను.

డా.సి.లక్ష్మారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యురాలు జహీరాబాద్ హాస్పిటల్ స్టాఫ్ గురించి చెప్పారు. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ స్టార్ట్ అయ్యింది. తొందరలోనే వాటిని ఫిలప్ చేస్తాము.

(ఈ సందర్భంగా డాక్టర్ జె.గీత తమకు మాట్లాడడానికి తిరిగి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్ మేడమ్. మినిస్టర్ గారు వెరిఫై చేస్తామన్నారు. తొందరలోనే రిక్రూట్‌మెంట్ చేస్తామన్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, గత రెండున్నర సంవత్సరాలుగా జీరో అవర్‌లో గౌరవ శాసనసభ్యులమందరం సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తునే వచ్చాము. మీరు కూడా చాలా సందర్భాలలో చెప్పారు. ఆయా మంత్రులు బాధ్యత తీసుకొని ఆయా హెచ్.ఓ.డీ.ల ద్వారా సంబంధిత విషయాలపై జవాబులు పంపించాలని అన్నారు. ఒక్క దానికి కూడా సమాధానం రావడం లేదు. మీరు రూలింగ్ ఇవ్వాలి. ఆ రకంగా పంపనటువంటి మంత్రులను సభకు రానివ్వకుండా అడ్డుకునే విధంగా మీరు రూలింగ్ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

MR. SPEAKER: I will look into the matter. Now, tea break for fifteen minutes.

(The House then adjourned at 12.29 P.M. for Tea)

1.05
మ.

(The House was reassembled at 01.05 P.M. with the Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER: Please resume your seats. Now introduction of Government Bills.

## ప్రభుత్వ బిల్లులు

## తెలంగాణ విలువ ఆధారిత పన్ను (నాల్గవ సవరణ) బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Chief Minister I beg to move:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ విలువ ఆధారిత పన్ను (ఐదవ సవరణ) బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Chief Minister I beg to move:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతమైన హక్కు (తెలంగాణ సవరణ) బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Deputy Chief Minister (Revenue), I beg to move:

"That leave be granted to introduce the right to fair compensation and transparency in land acquisition, rehabilitation and resettlement (Telangana Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the right to fair compensation and transparency in land acquisition, rehabilitation and resettlement (Telangana Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## ఖమ్మం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Minister for Home, I beg to move:

"That leave be granted to introduce the Khammam (Metropolitan Area) Police Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Khammam (Metropolitan Area) Police Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

హైదరాబాదు మహానగర పురపాలక సంస్థ (రెండవ సవరణ) బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now Short Discussion on TS-iPASS (TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL & SELF CERTIFICATION SYSTEM ON 22.12.2016.

లఘుచర్చ

"టిఎస్–ఐపాస్ మరియు సులభతర వ్యాపార నిర్వహణ" గురించి

Sri K. TARAKARAMA RAO:- The State Government has enacted the Telangana State Industrial Project Approval & Self Certification System (TS-iPASS) Act - 2014 Under this Act, Telangana is the only State in the Country that has accorded a legal right for the investor to get industrial clearance, provided all compliances are in order.

TS-iPASS is implemented through an end-to-end interactive online system. While the approval for MEGA projects (investment of more than Rs. 200 crs. or an employment potential of more than 1000) is accorded within 15 days, the approval for all other projects is granted within 30 days. To make the system accountable there is a provision of levying a penalty of Rs. 1,000 per day on any officer delaying the process and approval is deemed to have been granted after the stipulated period is over. TS-iPASS obviates the need to meet any official and gives all approvals in a time bound manner. Thus it is a graft free industrial approval process.

TS-iPASS has been a revolutionary step in the Ease of Doing Business (EoDB). The number-of documents to be attached to an Industrial Application has been brought down from 100 to just 10, without compromising on the quality of the information. A system of self certification is introduced in Labour, Boilers, Factories. Pollution Control Board and Industries departments which not only cuts time but also instills a greater sense of trust and responsibility on the Industry.

So far, a total of 2929 industries have been accorded approvals involving an investment of Rs. 49,463 crs. including investment of TSGENCO. The total direct employment potential in these industries is estimated to be 1,95,390 and the indirect employment will be another 3 lakhs, thus a total of about 5 lakhs employment potential has been created. So far, 1138 industries have actually commenced commercial production, 405 are in advance stage of completion and balance are under various stages of construction.

**EASE OF DOING BUSINESS**

In addition to the above, as a part of State's initiative to create a Business friendly eco-system, we have made several systemic changes in the manner business is done in the State. For example, under a system of Joint Inspector unit that used to be inspected 30 times in a period of 5 years will not be inspected only once in five years by a Joint Team of all concerned departmental officers. Further, 57 registers that used to be maintained are now consolidated to 2 Registers and 14 Returns are now consolidated to just one Return, HMDA has introduced a "Development Permission Management system" (DPMS) which is also being implemented by DTCP & GHMC, wherein the building permissions are now being given in 14 days which earlier used to take several

months. Likewise, the "PCB license" which used to be valid for 1 year has been made valid for 5 years and "Factory license" is made valid for 10 years, which earlier required renewal every year. Thus, Government of Telangana has created a business friendly environment that would benefit not only the new investors, but also the existing businesses at all stages of their operations and the State thus is truly an investment friendly State.

Department of Industrial Policy and Promotion (DIPP), Ministry of Commerce and Industry (MoC & I). Government of India (GoI) has taken up evaluation of all States one 340-point "Business Reform Action Plan" which aims at increasing the "Ease of Doing Business". As a part of this Act on Plan, to enhance transparency and accountability and ensure graft free administration, we have launched 113 online services across 22 Government Departments. As a result of all these efforts. I would like to inform this August house with a sense of great pride that Telangana, the youngest State of the Country secured 1st Rank in "Ease of Doing Business - 2016" and has been declared by Ministry of Commerce. Government of India as the National Topper with a score of 98.78%.

The State intends to continue the reforms process, aimed now at the cost & quality aspects of doing business, capturing the health of the functional industry with special focus on MSME sector and streamlining the system of claiming incentives through an online process.

1.10 మ.

మిస్టర్ స్పీకర్: సంపత్ కుమార్ గారు మాట్లాడండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి( మైక్ లేకుండా): అధ్యక్షా, మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇంగీష్‌లో చదివినందున సంపత్ కుమార్ గారికి ఏమి అర్థం అయిందో చెప్పమనండి సార్. మంత్రి గారు తెలుగులో చదివితే సభ్యులందరికి సరిగా అర్థం అయ్యేది.

శ్రీ కడియం శ్రీహరి ( మైక్ లేకుండా): రేవంత్ రెడ్డి గారు మీకైమైనా అర్థం అయ్యిందా ?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా): ఏమీ అర్థం కాలేదు సార్. తెలుగులో చదివితే సరిగా అర్థం అయ్యేది.

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రేవంత్ రెడ్డి గారు మీకు ఇంగ్లీష్ వస్తుందనే విషయం అందరికి తెలుసు.

( అంతరాయం)

శ్రీ ఎస్.ఎ. సంపత్‌కుమార్:–అధ్యక్షా, సభ్యుల మధ్యన భాషమీద ఇంత చర్చ జరిగినందున, మీరు, సంబంధిత మంత్రి గారు ఏ భాషలో మాట్లాడాలనే విషయాన్ని చెబితే ఆ భాషలో మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్:– సంపత్ కుమార్ గారు మీకెన్ని భాషలు వస్తాయో తెలియాలని మీరలా అన్నారు. మీకు నచ్చిన భాషలో మాట్లాడండి.

శ్రీ ఎస్.ఎ. సంపత్‌కుమార్:– అధ్యక్షా, నేను అమెరికాకు వెళ్లకున్నప్పటికి దేవుడి దయ వల్ల, గురువుల ఆశీర్వాదం వల్ల తెలంగాణలోనే చక్కటి ఇంగ్లీష్‌ను కూడా నేర్చుకున్నాను.

(అంతరాయం)

నూతన తెలంగాణ రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశ పెట్టాలని అనేక మార్పుల కొరకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా 2014వ సంవత్సరంలో యాక్ట్‌గా, 2015 జులై నుంచి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్– టిఎస్–ఐపాస్ పాలసీని అమలులోకి తీసుకువచ్చినందుకు చాలా సంతోషం.

తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల వెసలుబాట్లు కల్పించాలని, ఎక్కువ సమయం తీసుకోకుండా అన్ని రకాల అనుమతులను, ఎన్.వో.సి.లు ఇవ్వాల్సిన 25 శాఖలన్నంటిని ఒకే ప్లాట్ ఫామ్ మీదకు తీసుకువచ్చి 15 రోజుల నుంచి 30 రోజుల్లోపల ఎలాంటి ఇండస్ట్రీలకైనా పర్మిషన్ ఇవ్వాలని, సింగిల్ విండో విధానం ద్వారా పారిశ్రామికాభివృద్ధికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు సంతోషం. దాదాపు ఒకటిన్నర సంవత్సర కాలంగా తెలంగాణలో ఇంప్లిమెంట్ అవుతున్న పాలసీ నేపథ్యాన్ని పరిశీలిస్తే, ఏ దేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పారిశ్రామిక రంగం ముఖ్యమైనది. దేశంలో కానీ, రాష్ట్రంలో కాని పారిశ్రామికాభివృద్ధి ద్వారానే ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాల కల్పన మరియు ఆ ప్రాంతం స్థితిగతులను మార్చడానికి వీలౌతుంది.

ఆర్థిక స్థితిగతులు మెరుగైనప్పుడే మేలైన విద్య, వైద్య సదుపాయాలు పొందడానికి వీలౌతుంది. మంత్రి గారు నోట్‌లో తెలియజేసిన విషయాలన్నింటిని పరిశీలించిన తరువాత కాంగ్రెస్ పార్టీ

తరఫున ప్రభుత్వానికి మరియు మంత్రి గారికి కొన్ని సలహాలు, సూచనలను చేయదల్చుకున్నాను. గ్లోబలైజ్డ్, లోకల్ విజన్‌లో భాగంగా నూతన పరిశ్రమల కోసం చేస్తున్న ప్రయత్నంతోబాటు పాత పరిశ్రమలు ఖాయిలా పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, పారిశ్రామిక సంస్థలపై ఉంటుందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. 2015 జులై నుంచి అమలులోకి వచ్చిన టిఎస్–ఐపాస్ ద్వారా 2900 పరిశ్రమలు వచ్చాయన్నారు. ఒకవేళ వాటిలోని 1000 పరిశ్రమలు ఖాయిలా పడితే సత్ఫలితాలు రావు. కొత్త పరిశ్రమల మీద ఉన్న ఉత్సుకతను, శ్రద్ధను పాత పరిశ్రమల మీద కూడా పెట్టాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 49,000కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయని మంత్రి గారు నోట్‌లో చెప్పారు. దాంట్లో సగానికి సగం 21,000 కోట్ల రూపాయల మేరకు విద్యుత్ ఇండస్ట్రీల ద్వారా వచ్చాయని తెలిసింది. ఎక్కడైన పారిశ్రామికీకరణలో భాగంగా విద్యుత్ రంగంపై ఎక్కువగా పెట్టుబడులు పెడితే వాటిని లాంగ్ టైమ్ విజనరీ పెట్టుబడిగా అంగీకరించలేమని కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ గారు పార్లమెంట్‌లోనే అధికారికంగా చెప్పారు.

**1.20 మ.** నాకు ఉన్న సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు వీలైనంత వరకు day by day concentration of power on power production should be reduced అనే లేఖ కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. అంటే దాదాపు సగం పైగా అటువంటి ఇండస్ట్రీలు పెట్టడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. 15 నుండి 30 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలని, సింగిల్ విండో అని నానా రకాల కార్యక్రమాలతో, వెసులుబాటుతో ముందుకుపోతున్న సందర్భంలో చిన్న ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను. I will send all the relevant documents to the Hon'ble Minister for Industries. అకియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు దాదాపు ఏడాది కాలం వేచి ఉన్న తరువాత కూడా వారికి పర్మిషన్ రాలేదు. కాంప్లెక్సిటీ కావచ్చు, అప్లై చేయడంలో అనేక రకాల సంక్లిష్టత వలన కావచ్చు ఇంకా పర్మిషన్ కోసం వేచి ఉన్న ఒక కంపెనీని ఉదాహరణగా చెప్పాను. A number of Companies are still waiting for permission throug TS-iPASS. May be, out of 25 Departments, 2 or 3 Departments may deny the approval. Any how మనం చెప్పున్న దానికి వాస్తవానికి తేడా ఉందని ఒక ఉదాహరణ ఇచ్చాను. ఒకవేళ నిర్ణీత కాలపరిమితి లోపల అనుమతులన్నీ ఇచ్చి పరిశ్రమలకు సహకరించని పక్షంలో సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవడమో, చర్యలు తీసుకోవడంతోబాటు ఒక రోజుకు వెయ్యి రూపాయలు జరిమానా విధించి వారికి శ్రద్ధ పెంచడానికి ప్రయత్నం చేస్తామని వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే ఉంది. వేలాది పరిశ్రమలు అన్ని డిపార్ట్‌మెంట్ల నుండి అనుమతుల కోసం వేచి ఉన్నాయి. Still they are waiting for approval from all the Departments. But nobody is punished. నేను తీసుకున్న సమాచారం మేరకు ఇంతవరకు అటువంటి విషయాలు ఆన్ రికార్డ్ ఒక్కటి కూడా లేదు. వేల మంది నిరీక్షిస్తున్న ఈ సమస్యకు ఎవరి మీదైనా చర్యలు తీసుకుని, పకడ్బందీగా అమలు చేయడానికి ప్రయత్నం చేశారా అన్న విషయాన్ని గౌరవ మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను.

నేను పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీలో మెంబర్‌గా ఉన్నాను. ఎపి.ఐ.ఐ.సి. కూడా ఒక అండర్ టేకింగ్ కమిటీ కనుక ఆ కమిటీలో నేను ఒక విషయాన్ని రైజ్ చేయడం జరిగింది. ఎపి.ఐ.ఐ.సి. ద్వారా ప్రభుత్వ భూములను పరిశ్రమకు కేటాయిస్తున్నామంటే దానికి ఒక కమిటీ ఉండి, ఏ కంపెనీకి ఎన్ని ఎకరాలు అవసరమవుతుందనే విషయాలను కమిటీ రివ్యూ చేసిన తరువాత ఏ కంపెనీకి ఎంత భూమి అవసరమో అంతే భూమిని కేటాయించాలి. ఆ భూమి రేటును కూడా ప్రభుత్వానికి వారికి ఉన్న డిస్కషన్‌లో ఒక ఔట్‌కమ్ వస్తే బెస్ట్ ఔట్‌కమ్‌లో ముందుకు పోయే ఆలోచన ఉంటుంది. దానిలో భాగంగా తుక్కుగుడలో ఉన్న ఇండస్ట్రియల్ సెజ్‌లో సెంట్రల్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ అయిన డిఫెన్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అత్యంత కాన్ఫిడెన్షియల్ పార్ట్స్ తయారు చేస్తారు. కాన్ఫిడెన్షియల్ కనుక ఎక్కువ ఎలాబరేట్ చేయొద్దని సంబంధిత అధికారులు అంటే అంత వరకే పరిమితమయ్యాము. నాకు ఉన్న సమాచారం మేరకు దాదాపు రూ.48లక్షల పైచిలుకు డబ్బులు తీసుకుని డిఫెన్స్‌కి స్థలం ఇచ్చారు. Writing లో కూడా documentary evidences and clarifications డిమాండ్ చేశాను. As a Member, it is my legitimate right to demand for any kind of documentary evidence. దేశ భద్రతకు సంబంధించిన డిఫెన్స్‌లో ఏదైనా కార్యక్రమం చేపట్టినప్పుడు భారతీయులందరి బాధ్యత, అన్ని ప్రభుత్వాల బాధ్యత. వీలైనంత ఎక్కువ వెసులుబాటు గాని, వీలైతే ఇంకా ఫ్రీగా ఇచ్చి దేశ రక్షణకు సహకరించాల్సిన అవసరం ఉంటుంది. అటువంటి సందర్భంలో డిఫెన్స్‌కు రూ. 48 లక్షలు తీసుకుని స్థలం ఇచ్చారు. TS-iPASS వచ్చిన తరువాత పెద్ద ఎత్తున ప్రచారం అయితే జరిగింది. మైక్రోమాక్స్ మొబైల్ కంపెనీ, దానితోబాటు మరొక మొబైల్ కంపెనీ డాక్యుమెంటరీ ఎవిడెన్స్ రిక్వెస్ట్

చేశాను ఎందుకో రాలేదు. రెండు కంపెనీలు వచ్చిన సంగతి పేపర్లలో కూడా చూశాము. ఏదో ఫారెన్ కంపెనీలు వచ్చినట్లు సూటు బూటు వేసుకుని ఫోటోలు కూడా పేపర్లలో వచ్చాయి. డిఫెన్స్‌కి ఇచ్చిన దానికంటే డబుల్ రేటుకి ఇచ్చినా తప్పు లేదు. ఎందుకంటే అప్పుడు డిఫెన్స్‌కి ఇచ్చిన రేటుకు ఇప్పటి రేటుకు చాలా వ్యత్యాసం ఉంటుంది. కానీ, ఆ రోజు డిఫెన్స్‌కి ఇచ్చిన రేటు కంటే తక్కువ రేటు మైక్రోమాక్స్ కంపెనీకి కట్టబెట్టడంలోని ఆంతర్యమేమిటి, పారదర్శకత ఏమిటి? టిఎస్–ఐపాస్ పకడ్బందీగా పోతుందని చెబుతున్నారు కాని, ఈ రకమైన అనుమానాలు ఉన్నాయి కాబట్టి, వాటిని నివృత్తి చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

నూతన పరిశ్రమల కొరకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో పర్యటించి వివిధ కంపెనీలను, పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రయత్నం చేశారు. కానీ, అదే వేగము, అదే ఆతృత కంపెనీలు వచ్చిన తరువాత లేదనే అభిప్రాయం ఉంది. పెద్ద ఎత్తున గౌరవ ముఖ్యమంత్రిగారే టిఎస్–ఐపాస్‌ను లాంఛ్ చేశారు. లాంఛ్ చేసినప్పుడు గెజిట్‌లో గాని, రూల్స్ ఫ్రేం చేసినప్పుడు గాని, పారిశ్రామిక వేత్తలకు ఇన్సెంటివ్స్ కల్పిస్తున్నామని చెప్తున్నామో అందులో దాదాపు సగానికి పైగా ఇన్సెంటివ్స్‌కు రూల్స్ ఫ్రేం కావడానికి 8 నెలల సమయం పట్టింది. 8 నెలల కాలంలో ఎన్ని కంపెనీలు వచ్చి ఉంటాయి, ఎన్ని కంపెనీలు ఇన్సెంటివ్స్ లేక ఇబ్బంది పడుతున్నాయో ఆలోచించాలి. గౌరవ ముఖ్య మంత్రి గారు అనౌన్స్ చేసినప్పుడు ఇచ్చిన రూల్స్ ఫ్రేం చేయడంలో గాని, గెజిట్‌లో గాని ఉన్నటువంటి విషయాలే కొన్ని సభ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను. దాదాపు 9 నెలల నుండి ఇన్సెంటీవ్స్ లేక రూ. 456 కోట్ల రూపాయలు చిన్న చిన్న పరిశ్రమలకు ఆగిపోయినా వాస్తవాలకు సంబంధించిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా ఉంది. నేను సంబంధిత మంత్రి గారికి పంపిస్తాను.

పారిశ్రామిక వేత్తలు బ్యాంకుల ద్వారా 12 శాతం ఋణం తీసుకుంటే అందులో 9 శాతం ప్రభుత్వం చెల్లిస్తుంది. మిగిలిన 3శాతం మాత్రమే మీరు చెల్లిస్తే చాలు అనే హామీని నమ్మి ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రంలో నెలకొల్పబడ్డాయి. 9 శాతం రీఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం ఎక్కడా చేయలేదనేది వాస్తవము. దానితోబాటు వినియోగించే విద్యుత్తు బిల్లులలో యూనిట్‌కు 75 పైసలు ప్రభుత్వం భరిస్తుంది అనే హామీని ఇవ్వడం వలన చాలా మంది ఆ విద్యుత్తు బిల్లులు తగ్గుతాయని మంత్లీ ఎక్స్‌పెండిచర్‌ను తీసేసి లెక్కలు వేసుకుని వచ్చి ఉంటారు. వారికి కూడా రీఇంబర్స్‌మెంట్ రాలేదు. రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ డ్యూటీకి సంబంధించి 15 శాతం రిబేట్ ఇస్తామని చెప్పడం జరిగింది. మిషనరీలో 15 శాతం సబ్సిడీ ఇస్తామని అన్నారు. మనం ప్రకటించిన ఇన్సెంటివ్స్ ఎలిజిబిలిటి ఏ కంపెనీకైనా రావాలంటే ఉత్పత్తి ప్రారంభించి, మొదటి వస్తువును అమ్మిన తరువాత నుండి 6నెలల లోపు ఇన్సెంటివ్స్‌కి అప్లై చేస్తారు. 6 నెలల లోపు ఇన్సెంటివ్స్‌కు రూల్స్ ఫ్రేం చేయకపోవడం వలన లేక ఇన్సెంటివ్స్ ఇవ్వకపోవడం వలన సహజంగా ఒక ఏడాదిపాటు వారి మీద బరువు పడడం వలన ఖాయిలా పడే పరిస్థితి ఏర్పడుతుంది లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక్కసారి వెనుకకు తిరిగి చూస్తే ప్రారంభించిన ఎన్నో పరిశ్రమలు మూత పడే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, ఇన్సెంటివ్స్ లేని జాప్యాన్ని నివారించాల్సిందిగా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

ఒక యువకుడిగా బాధతో మాట్లాడుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పెద్ద ఎత్తున ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాల్లో పెను మార్పులు వస్తాయి, తెలంగాణ రాష్ట్రం యావత్ ప్రపంచంలో అగ్రగామిగా పోతుందని ఉద్యమం చేసి మనందరం శాసన సభలో ఉండడానికి కారణమైన యువకులు పెద్ద ఎత్తున ఆలోచించి పెద్ద ఎత్తున నియామకాల్లో ఉంటామనుకునే సందర్భంలో టి.ఎస్.ఐ. పాస్‌లో స్థానిక యువకుల గురించి ఏ మాత్రం ఆలోచించకపోవడం చాలా బాధాకరమైన విషయం. లోకల్ ఎంప్లాయ్‌మెంట్ గురించి ఉన్న కండిషన్స్, ప్రొసీజర్స్, రూల్స్ ప్రకారం లక్షలాది యువకులకు ఉద్యోగాలు వచ్చేవి. వారు కూడా సంతోషపడేవారు. కానీ ఏ రకమైన కండిషన్స్, రూల్స్ లేవు అన్నది వాస్తవం.

1.30 మ. అధ్యక్షా, జనాభా దామాషా ప్రకారం ప్రతి డిపార్ట్‌మెంట్, రిక్రూట్‌మెంట్స్‌లో కాని, ప్రమోషన్స్‌లో కాని, బడ్జెట్ అలోకేషన్స్‌లో కాని, ఎస్.సి., ఎస్.టిలకు, బీద, బిక్కి, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన ఉన్నత విద్యావంతులకు టిఎస్ఐపాస్‌లో వెసులుబాటును కల్పిస్తే, దీనిని ఉపయోగించుకుని వీరు పారిశ్రామిక వేత్తలుగా మారే అవకాశం ఉంటుంది. ఈ విధంగా జరగలేదన్న బాధ ఉంది. నేను మూడు రోజుల క్రితం ఒక పరిశ్రమను సందర్శించడానికి వెళితే బయట ఉన్న వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డ్‌లను గమనిస్తే, ఏంటండీ, ఎప్పుడొచ్చారు? సార్ లేరు కదండీ అంటున్నారు. లోపలికి వెళ్లి క్లర్క్‌ను కలిస్తే భలే వారండీ చెప్పకుండా వచ్చారండీ అన్నారు.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకొని సబ్జెక్టును మాట్లాడండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:– అధ్యక్షా, సబ్జెక్టునే మాట్లాడుతున్నాను. రూల్స్‌ను చాలా చక్కగా ఫ్రేమ్ చేశారు. టి.ఎస్.ఐ.పాస్. ఆన్‌లైన్‌లో సిస్టమ్ కాని, టెక్నాలజీ కాని, పెద్దగా ఉపయోగించుకోలేదని అనడం లేదు. మీరు నెలకొల్పిన వేల ఇండస్ట్రీస్‌లో ప్రమోటర్స్ లిస్ట్‌లో ఎవరైనా తెలంగాణ ప్రాంతం వారు ఉన్నారా అన్న విషయాన్ని గమనించమని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధితోపాటు, మన ప్రాంత ప్రజలు, మన ఎంప్లాయిమెంట్, ఆర్థిక స్థితిగతులు మారాలన్న ఆలోచనలు ఉన్నాయి. I am appreciating the Minister for I.T., మంచి విద్యావంతుడు, యువకుడు, ప్రపంచమంతా తిరిగివచ్చాడు, ఉత్సాహ వంతంగా పని చేస్తున్నాడు. కాదనడం లేదు. కొన్ని ప్రాంతాల్లో చదివినప్పుడు కొద్దిమంది మిత్రులు ఉండవచ్చు. భీమవరం రాజు, గుంటూరు చౌదరిలు మిత్రులు ఉండవచ్చు. నేను ఉండకూడదని అనడం లేదు. కాని ఎక్కడ చూసినా ఆంధ్ర ప్రాంతం వారు కనిపిస్తే ఎలా? ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఒక పరిశ్రమను నెలకొల్పుతున్నారంటే, ఇక్కడి నిరుద్యోగ యువకులు, దానికి సంబంధించిన విద్యార్హతను, శిక్షణను తీసుకునే యువకులు ఉంటారు. కాని ఉద్యోగం రాలేదని బాధపడతారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఫార్మాసిటీకి సంబంధించి మంత్రి గారు ఉదయం ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని కొత్త పరిశ్రమలను నెలకొల్పనివ్వమనండి వద్దనడం లేదు. మేము ప్రతిపక్ష పార్టీగా సహకరిస్తాము ఇబ్బంది లేదని తెలియజేస్తున్నాను. మంత్రి గారిని మరొకసారి అభినందిస్తున్నాను. మంత్రి గారికి నాకు వయసులో ఆరు నెలల తేడా ఉంటుంది. కనుక 2019 సం,లో నేను ఎన్నికల్లో గెలిచి అధికార పార్టీలోకి వస్తే కెటిఆర్ గారి పని చేసే విధానాన్ని బేరీజు వేసుకుంటున్నాను. Being a young entrepreneur గా అన్ని విషయాలను తెలుసుకోవాలనుకుంటున్నాను. ఒకటిన్నర సంవత్సరంగా అన్ని విషయాలను పరిశీలిస్తున్నా కూడా అనుకున్న ఫలితాలు రాలేదు, కనుక బాధ్యత గల శాసన సభ్యునిగా సలహాలనిస్తున్నాను. కనుక వీటిపై ఇబ్బంది పడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ITIR(information Technology, Investment Region) అనేది భారతదేశంలోనే అతి పెద్ద ఇన్వెస్ట్‌మెంట్ సెంటర్‌గా 2013 సంవత్సరంలో మొదలైంది. ITIR is very Important. Crores of rupees investments are coming to the State. That is why I am bringing this to the notice of House. 50 వేల ఎకరాల్లో మూడు ఫేజ్‌లుగా జరగవలసి ఉండినవని తెలియజేస్తున్నాను. దాదాపు కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై అనుమతులు ఇచ్చింది. 17 సెంట్రల్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ల ద్వారా ప్లానింగ్ కమీషన్‌ల నుంచి అనుమతులు వచ్చాయి. ఢిల్లీలో, రాష్ట్రం ప్రభుత్వం ఈ విషయమై ప్రయత్నించి ఉంటే, రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చి, ఎంప్లాయిమెంట్ డైరెక్ట్‌గా 15లక్షల మందికి, ఇన్‌డైరెక్ట్‌గా 55 లక్షల మందికి లభించేవని తెలియజేస్తున్నాను. అంత పెద్ద ఇండస్ట్రియల్ హబ్ ఇది. ఈ విషయమై ప్రయత్నాలు జరుగలేదు. ప్రయత్నాలు చేయండి మహాప్రభో అని నిరుద్యోగుల పక్షాన, తెలంగాణ ప్రజల పక్షాన అడుగుతున్నాను.

Animation gaming and multi media ఇదొక బ్రహ్మ పదార్థం. దీనిపై చర్చోపచర్చలు, కాని ఇప్పుడు దీని ఊసే లేదు. ఇది వస్తే ఎమ్ప్లాయిమెంట్ వస్తుందని భావించిన యువకుల పరిస్థితి ఏమిటి? దీనిపై డిపెండై డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా డిపెండైన ఎన్నో సెక్షన్స్ పరిస్థితి ఏమిటని తెలంగాణ సమాజం ప్రశ్నిస్తోంది? రాజకీయ ఉత్థాన పతనాలకు కారణమైంది ఇది. ముఖ్య మంత్రి గారి పూర్వ జిల్లా అయిన మెదక్ జిల్లాలో నిమ్జ్ వస్తే, ఆ ప్రాంత యువకులు, ప్రజలు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన విషయం ఏమైందో తెలియదు, ఈ విషయాలపై ప్రభుత్వ దృష్టి వెళ్లలేదు. ఈ విషయం ప్రశ్నార్థకంగానే ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజల ప్రభుత్వ సొమ్మును కోట్లాది రూపాయలను వెచ్చించి స్పెషల్ ఫ్లైట్‌లలో చైనా, మలేషియా, సింగపూర్ వంటి దేశాలు తిరిగారు, ఏ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది? టిఎస్ఐపాస్ వల్ల ఏమి వచ్చింది? ఏమి ఫలితాలు సాధించారన్న విషయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీకు సమయం కేటాయించి 20 నిమిషాలు అవుతోంది. కంక్లూడ్ చేయండి. చివరి ఒక నిమిషం మాట్లాడండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:– అధ్యక్షా, Ease of doing business ఇదొక బ్రహ్మ పదార్థం. ఈ పదాన్ని ఎవరు వినలేదు. ఎవరు చూడలేదు. ఇప్పుడే భూమి పుట్టినట్టు, ఇప్పుడే నీరు వచ్చినట్టు, ఇప్పుడు ఈ విషయం వచ్చింది. Ease of doing business లో తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలో నెంబర్‌వన్‌లో ఉంది. Once again, I am appreciating my friend and Hon'ble minister K.T.R Garu. ప్రపంచంలో తెలంగాణకు అత్యుత్తమ స్థానం రావాలని కోరుకుంటున్నాను. 2015 సం,లోని ఇన్‌డెక్స్‌ను గమనిస్తే, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు

ఉన్నప్పుడు 13వ ర్యాంకులో ఉంది. ఆరునెలల తరువాత ఫైనాన్షియల్ సంవత్సరం వచ్చేటప్పటికే మొదటి స్థానానికి వచ్చింది.

**1.40 ప.** 2007 లో డూయింగ్ బిజినెస్ ఇన్ సౌత్ ఏసియాలో హైదరాబాద్ టాప్‌లో ఉన్నది. ఈ విషయం అఫీషియల్ డాక్యుమెంట్‌లో ఉన్నది. ఇది నా సొంత కవిత్వం కాదు. మళ్లీ మా పక్షాన ఆశీర్వదిస్తున్నాము.సహకరిస్తాము.సంతోషిస్తాము. మంత్రిగారికి తెలియదు. 2007లో మంత్రిగారు ఇక్కడ లేరు. అమెరికాలో ఉన్నారు. వారిని నేను తప్పుపట్టడం లేదు. కానీ, మంత్రిగారు ఈ డాక్యుమెంట్ వివరాలను తెలుసుకోవలసి ఉన్నది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించి ఈ ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేయదలచుకున్నాను. ఈ రోజు కొత్త జిల్లాలు వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం కోసం అనుకోండి. ఏ రకంగా అయినా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారు. ఇంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ అనే ఒక ఏరియా ఉన్నది. అక్కడ ఇండస్ట్రీలు వస్తాయి. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి వాళ్లు ఆ ఇండస్ట్రీకి సంబంధించినటువంటి ఎక్స్‌పర్టైజ్ అయి ఉద్యోగాలకు పోయే ఆనవాయితీ ఉన్నది. ఇప్పుడు కొత్త జిల్లాలు అయ్యాయి కనుక 31 కొత్త జిల్లా కేంద్రాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లను గుర్తించి స్థానికంగా ఉన్నటువంటి వనరులు ఏవైతో దొరుకుతాయో వాటిని ఆధారంగా చేసుకొని ఏ పరిశ్రమలైతే పెట్టగలుగుతామో ఆ పరిశ్రమలను పెట్టవలసినదిగా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

లోకల్ రిక్రూట్‌మెంట్ కానీ, అంతకుముందు చెప్పినట్లు ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్ వెసులుబాటు ఏ రకంగా కల్పిస్తే ఆ రకంగా కల్పించాలి. మీరు చెప్పినటువంటి 2900 చిల్లర కంపెనీలలో 880 పైచిలుకు పత్తా లేవని ఆన్‌రికార్డ్ చెబుతున్నాను. దానితోపాటు సుమారు 1000,1300 దాక కంపెనీలు తూ.తూ మంత్రగా వాళ్లకు ఇచ్చినటువంటి స్థలంలో పెట్టి కంచె వేసుకొని పోయారు. ఇంతవరకు దానికి సంబంధించి ఎటువంటి పురోగతి లేదు కనుక వీలైనంత త్వరగా ఆ ప్లాట్లు రద్దు చేసి వేరే వారికి ఇస్తే వచ్చే పారిశ్రామిక వేత్తలకు వెసులుబాటు కలుగుతుంది. దానితోపాటు నేను చెప్పినటువంటి మాల్‌ప్రాక్టీస్ ఏమైతే ఉన్నాయో వాటి మీద ప్రత్యేక దృష్టిపెట్టి మాల్‌ప్రాక్టీస్‌లు లేకుండా స్వచ్ఛమైన పారదర్శకమైన పాలసీగా దీన్ని ముందుకుతీసుకొని పోవలసినదిగా కోరుతున్నాను. ఒక్కరికి డిలే జరుగుతుందంటే ఇంకొకరు కూడా ఇండస్ట్రీ పెట్టడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదు. ఎవ్వరూ కూడా అటువంటి ఆలోచన చేయకూడదు. నేను ఒక యువ పారిశ్రామికవేత్తగా చెప్పేదేమనగా, ఆ రోజు విమానంలో దిగంగానే ప్లకార్డులు పట్టుకుంటారు. కారులో కూర్చుంటారు. తీసుకొనిపోతారు. మొత్తం పర్మిషన్లు ఇస్తారు. ఆ విధంగా జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. దయచేసి గౌరవ మంత్రిగారు, యావత్ తెలంగాణ సమాజం చూస్తుంది కనుక ఎన్నో ప్రశ్నలు సంధించినారు. మళ్లీ ఈ రోజు ఆ సందర్భం వచ్చింది కనుక ఏ ఏ మంత్రులు ఏ ముఖ్యమంత్రి తోపాటు వెళ్లిన వాళ్లు ఏఏ దేశాలు తిరిగి ఏ కంపెనీలను ఏర్పాటు చేస్తే ఎంత ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది, ఎంత ఎంప్లాయిమెంట్ కలిగింది, ఎంత మంది యువకుల మనస్సుల్లో ఉపసమనం కలిగించామనే వాస్తవాలను మంత్రిగారు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

దానితోపాటు ఇండస్ట్రియల్ కారిడార్లను ప్రకటించడం. గౌరవముఖ్యమంత్రిగారు ఇదే శాసనసభలో ఆన్‌రికార్డ్ చెప్పారు. హైదరాబాద్ నుంచి వరంగల్, హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ , హైదరాబాద్ నుంచి బెంగళూరులో ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నాకు తెలిసి నేను కూడా బెంగళూరు హైవే మీద నా నియోజకవర్గానికి పోతుంటాను. ఒక్క అడుగు ముందుకుపోలేదు, ఒక్క ఎకరం కూడా తీసుకోలేదు. ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదు. కానీ, ఆ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుంది. మాకు ఎంప్లాయిమెంట్ దొరుకుతుంది ఆర్థికంగా మా జీవితాల్లో పెనుమార్పులు రాబోతున్నాయని ఒక ఆలోచనతో ఆశతో ఉన్నారు కనుక అటువంటి పరిస్థితి రాకుండా వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. (మైక్ కట్ చేయబడింది.)

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب میں سب سے پہلے مبارکباد
دیتا ہوں ہمارے منسٹر صاحب کو اور سب سے پہلے ہندوستان میں TS ipass کو 2014 میں لائے ۔ اسمبلی میں یہاں سن رہا تھا کہ
منسٹر صاحب جب انگریزی میں جواب دے رہے تھے تو ممبر سے کئی ساتھی ممبرس تلگو میں اور کئی ممبرس اردو میں کہنے کے لئے بول رہے تھے ۔ میں
آپ کے ذریعہ تلگو میں بتانا چاہتا ہوں ۔۔۔۔

టి.ఎస్. – ఐపాస్ ద్వారా చిన్న, మధ్య, భారీ మరియు మల్టీనేషనల్ కంపెనీలకు అప్రూవల్స్ ఎన్ని లభించాయి. సభకు సమర్పించిన సమాచారం ప్రకారం 2929 పరిశ్రమలకు పర్మిషన్స్ లభించినట్లు తెలిపారు. వాస్తవమా? ఐ.టి., ఫార్మా, టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ మరియు ఇతర పరిశ్రమలను టి.ఎస్. ఐపాస్ ద్వారా ఎన్ని ఏర్పాటు చేశారో దయచేసి తెలుపగలరు. టి.ఎస్. – ఐపాస్ ద్వారా

అప్రూవ్‌కాబడిన కంపెనీలకు ఏ ఏ రాయతీలు అందజేశారు. సభకు సమర్పించిన సమాచారం ప్రకారం 1,95,390 ప్రత్యక్షంగా ఉద్యోగాలు ఇచ్చినట్లు మరియు మూడు లక్షల ఉద్యో గాలు పరోక్షంగా ఇచ్చినట్లు తెలిపారు.ఆ ఉద్యోగాల్లో తెలంగాణా వారికి ఎన్ని ఉద్యోగాలు లభించాయో దయచేసి తెలుపగలరు. 2014 టి.ఎస్. – ఐపాస్ యాక్ట్ ద్వారా లభించే ఉద్యోగాల్లో తెలంగాణ స్థానికులకు రిజర్వేషన్ సౌకర్యం ఏమైనా ఉందా? తెలంగాణ రాష్ట్రంలో ఐ.టి. మరియు ఫార్మా పరిశ్రమలకు సంబంధించి పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పన్నుల రూపంలో ఈ పరిశ్రమల ద్వారా ఎంత ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ పరిశ్రమల వల్ల ఆన్యువల్ టోర్నోవర్ ఎంత లభిస్తుంది. దయచేసి తెలియజేయండి.

ప్రభుత్వము కొత్తగా వచ్చే పరిశ్రమల గురించి ఆలోచిస్తున్నది ఆల్‌రడీ ఇక్కడ ఉన్న పరిశ్రమలు ఇప్పటికే చాలా సమస్యలతో కొట్లుమిట్టాడుతున్నాయి. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. మూత పడుతున్నాయి. దీని వలన వందల కొద్ది శ్రామికులు రోడ్డున పడుతున్నారు.

ప్రభుత్వంతో నా మనవి ఏమనగా! అయ్యా మీరు ఉన్న పరిశ్రమలను పునరుద్ధరించండి, వాటికి కావలసిన ఆర్థిక సహాయము మరియు I-Pass లో కల్పించిన సదుపాయాలను వీరికి కూడా వర్తించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేయండి. నా మనవి ముఖ్యంగా చిన్న పరిశ్రమల గురించి (SSI) ఆలోచించండి. ఇప్పటి వరకు వేలకొలది SSI Units are closed. మూత పడిన వేలాది SSI యూనిట్లను తిరిగి రీ ఓపెన్ చేయడానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. I-Pass కొరకు ఎన్ని ఎకరాల భూమి కావాలి? ఇప్పటి వరకు ఎన్ని వందల ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది? ఇంకా ఎన్ని ఎకరాలు కావాలి?

నా మవవి ఏమనగా!

I-Pass లో Minorities - share ఎంత? ప్రభుత్వం ఎమైన అల్ప సంఖ్యాకులకు దీనిలో ప్రాధాన్యత ఇస్తుందా? లేదా? I-Pass ఉద్యోగాలలో కుడా Local Minorities కు కొంత భాగం ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. ప్రభుత్వం Minorities కు పరిశ్రమలు నెలకొల్పడానికి కొంత ఆర్థిక సహాయము Minorities Corporation ద్వారా చేయవలసినదిగా కోరుచున్నాను. ఎం.ఐ.ఎం. పార్టీ డిమాండ్లు ఏమంటే పరిశ్రమల పేరుతో ఇప్పటికి వేల కొలది వక్ఫ్ భూములను పరిశ్రమలకు కేటాయించింది. వెంటనే ప్రభుత్వం ఈ భూములను వక్ఫ్‌బోర్డుకు స్వాధీనం చేసి, నెలకొల్పిన పరిశ్రమలు నెలనెల కొంత రెంట్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. కొన్ని పత్రికలలో వచ్చాయి, రాష్ట్రంలో చిన్న సహకార పరిశ్రమలు మొత్తం బ్యాంకుల నుంచి యాభైలక్షలు రుణం తీసుకున్నాయి. కొన్ని పరిశ్రమలకు స్థానికంగా, యాభైవేల వరకు తీసుకున్నారు. ప్రస్తుతం ఎనభైనాలుగువేలు మాత్రమే ఉన్నాయి. ఒకటో తేదీ నుంచి బ్యాంకు కిస్తు కావాలని నెలకు రెండులక్షలు తీసుకోవలసి ఉండెను. నోట్ల రద్దుబాటు గురించి చిన్నపరిశ్రమల వాళ్లు బాధపడుతున్న మాట వాస్తవమా, కాదా, మా వక్ఫ్ భూములు ఐపాస్ ద్వారా ఎన్ని ఎకరాలు తీసుకున్నారో తెలియజేయవలసినదిగా కోరుతూ, అదే మాదిరిగా నెలకు ఆ భూమి ప్రకారం రెంట్‌ను ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

**1.50 మ.** శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ :– అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్న షార్ట్ డిస్కషన్‌లో టి.ఎస్. ఐ.పాస్ మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనరేట్ బిల్లును కూడా ఈ సమావేశంలోనే ప్రవేశ పెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఇండస్ట్రీస్ మరియు ఐ.టి. శాఖా మాత్యులు గౌరవ కె.టి.ఆర్ గారు ఖమ్మం జిల్లాలో టి.హబ్ అంకుర సంస్థలను శాంక్షన్ చేసినందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ లఘు చర్చలో పాలు పంచుకుంటున్నాను.

తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ పాలసీ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేట్ సిస్టమ్ (టి.ఎస్.ఐ.పాస్.) తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డానికి ముందు కల్పించిన భయాలు, అనుమానాలను పార్రద్రోలాలనే ఒక సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే తెలంగాణ రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ వేరే రాష్ట్రాలకు తరలి పోతాయని, తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఉండదని, చీకట్లు అలుముకుంటాయి, కొత్త పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడులు రావని ఆ రోజు తెలంగాణ రాష్ట్రం రాకుండా అడ్డుకున్న సమైక్య వాదులకు ధీటుగా సమాధానం చెప్పే విధంగా ఎవరైతే తెలంగాణ వస్తే రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయన్నారో వారి జీవితాలే చీకట్లలో కలిసి పోయే విధంగా ఈ రోజున తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల ప్రగతిలో పురోభివృద్ధి సాధిస్తోందనేది నిర్వివాదాంశము.

ముఖ్యమంత్రి గారు టి.ఎస్.ఐ.పాస్.ను ప్రవేశ పెట్టిన రోజున ఒక మాట అన్నారు. మా చేతల ద్వారానే మేమిటో అందరికీ తెలుస్తుంది. తెలంగాణలో నూతన పారిశ్రామిక విధానం,

అనుమతులు, స్వీయ ధృవీకరణ మార్గదర్శకాలు విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి గారు చేసిన వ్యాఖ్య. ఆరోజున ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఫస్ట్ ర్యాంక్ వస్తుందనో లేదా సి.ఎన్. అండ్ ఐ.బి.ఎమ్.లో వరుసగా రెండోసారి నంబర్ వన్ ముఖ్యమంత్రిగా దేశంలోనే ప్రకటించబడతారోనో ఆశించి ఆయన ఈ మాట అనలేదు. సాధించుకున్న తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి సాధించాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో ఈ పాలసీతో ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలుసు. కొత్త రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ విధానం అమలు తీరుతెన్నులే ప్రభుత్వ తీరుకు దర్పణంగా నిలుస్తున్నాయి.

రాష్ట్రంలో వ్యవసాయం తరువాత పారిశ్రామిక రంగానిదే కీలక పాత్ర. పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడం ద్వారా ఉపాధి కల్పన, ఎగుమతులు, దిగుమతులతో అనుబంధ రంగాల అభివృద్ధి ప్రభుత్వానికి పన్నుల చెల్లింపు వల్లనే రాష్ట్ర ం ప్రగతి పథంలో పురోగమనిస్తుందని ప్రధానంగా నమ్మిన నేత మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు. పరిశ్రమల పేరిట భూముల వ్యాపారం చేయకూడదని పారిశ్రామిక అవసరాల కోసం ఇవ్వాల్సిన భూములను స్థిరాస్థి వ్యాపారులకు కట్టబెట్టకూడదని, స్థానిక పారిశ్రామిక వేత్తలను విస్మరించకూడదని, బినామి సంస్థలకు ఎర్ర తివాచి పరచకూడదని, పైరవీలు చేస్తేనే పరిశ్రమలు అన్న విధంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ టి.ఎస్.ఐ.పాస్. విధానాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చారన్నది నిర్వివాదాంశము.

SRI T. JEEVAN REDDY: Speaker Sir, I am on a Point of Order. కాంగ్రెస్ పార్టీ నుంచి సెకండ్ స్పీకర్‌గా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి పేరు ఇస్తే అజయ్ కుమార్ గారిని ఏ పార్టీ నుంచి మాట్లాడిస్తున్నారు. మా పార్టీ పరంగా ఎవరు మాట్లాడాలనేది మేము నిర్ణయించుకుంటాము. మా పార్టీ నుంచి సెకండ్ స్పీకర్‌గా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మేము నిర్ణయించుకున్నాము.

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీలో ఒకస్పీకరే ఇద్దరి టైమ్ తీసుకున్నారు. అయినా చూద్దాము. మీ పార్టీ తరపున మీరు నిర్ణయించుకున్నారు, వారు మాట్లాడారు. Please listen to me, జీవన్ రెడ్డి గారు మీరు నన్ను మాట్లాడనిస్తారా, మీరే మాట్లాడతారా, Please maintain silence.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "We want justice, we want justice" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్:- హౌజ్‌లో ఉన్న మెంబర్‌కు అవకాశం ఇవ్వాలి కాబట్టి నేను మీ పార్టీ తరపున కాకుండా ఒక మెంబర్‌గా అతనికి అవకాశం ఇస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దే ఉండి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే స్పీకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ కడియం శ్రీహరి:- శాసన సభ అధిపతిగా ఏ సభ్యుడికైనా చర్చలో పాల్గొనే విధంగా అవకాశం కల్పించే అధికారం మీకుంది. దాన్ని ప్రశ్నించే అధికారం సభ్యులకు లేదు. పార్టీ ఫిరాయింపుల గురించి రాజకీయ విలువల గురించి కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడ్డము విడ్డూరంగా ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఈ సభలో ఉన్న సభ్యులు అడిగినప్పుడు వారికి నా డిస్‌క్రిషన్ మీద నేనిస్తున్నాను. మీ పార్టీ తరపున ఆయనకు ఇప్పుడే అవకాశం ఇవ్వడం జరిగింది.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- టి.ఎస్.ఐ.పాస్. విధానం విజవంతం అయినందున..........

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె.తారక రామారావు:- స్పీకర్ సార్, గౌరవనీయులు, సీ.ఎల్.పీ. ఉపనేత టి.జీవన్ రెడ్డి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని బిజినెస్ ఏమిటో అనీ చెప్పలేదు, అయినా పెద్దలని మీరు వారి మీదున్న గౌరవంతో వారికి అవకాశం ఇస్తే ప్రాథమికంగా వారొక విషయాన్ని మర్చిపోతున్నారు. Sir, every Member in this House has equal rights. మీరు అవకాశం ఇచ్చిన తరువాత వారు ఈ రకంగా ప్రవర్తించడం పద్దతి కాదు. వారు ఏ అంశాన్నైతే లేవ నెత్తుతున్నారో ఆ అంశం తమరి పరిధిలో ఆల్‌రెడీ విచారణలో ఉంది. మీ విచారణలో ఉన్న తరువాత Quasi Judicial Authorityని క్వశ్చన్ చేసే విధంగా మాట్లాడ్డం వారికి మంచిది కాదు. 2004 నుంచి 2014 వరకు వారే అధికారంలో ఉన్నారు. 2004 నుంచి 2010 వరకు ఇదే అంశం విచారణలోకి వస్తే అప్పుడు అధికారంలో ఉన్న వీరు నాలుగున్నర సంవత్సరాల పాటు అప్పటి స్పీకర్ గారు నిర్ణయం తీసుకోవడానికి సమయం తీసుకోలేదు. ఈనాడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు.

2.00 మ. గతంలో వీళ్లే మంత్రులుగా ఉన్న నాడు అప్పుడు టీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీలో

చేర్చుకుంటే ఆనాడు ఎన్ని సంవత్సరాలు తీసుకున్నారు? ఈరోజు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. అధ్యక్షా, తమరి అధికారాన్ని క్వశ్చన్ చేసే అధికారం ఎవరికీ లేదు. గౌరవ సభ్యులందరికీ ఇక్కడ ఒకే రకమైన హక్కులు ఉంటాయి తప్ప కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ప్రత్యేకమైన హక్కులు లేవు. గౌరవ సభ్యులు అజయ్‌కుమార్ గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడం వీళ్లకు ఇష్టం లేకపోతే, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ స్థానానికి రావడానికి వీళ్లకి ఇష్టం లేదు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఎన్నో ప్రచారాలు చేసింది వీళ్ల పార్టీనే అధ్యక్షా. తెలంగాణ వస్తే పెట్టుబడులు రావని చెప్పింది వీళ్ల నాయకుడు. ఇక్కడి ముఖ్యమంత్రిగా కూర్చొంది వాళ్ల పార్టీ నాయకుడే. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా పురోగతి సాధిస్తే నచ్చక ఈ రకంగా మాట్లాడు తున్నారు తప్ప ఈ రకంగా కాదు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు వెల్ వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Please resume your seats.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది శాసనసభ్యులు తమ స్థానాల వద్దకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను పదే పదే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభా నాయకుడికి కూడా విజ్ఞప్తి చేశాను. సభకు కూడా చాలాసార్లు విజ్ఞప్తి చేశాను. ఇప్పుడే కడియం శ్రీహరి గారు చెప్పారు. మీకు అధికారం ఉంది. సభ్యుడికి మైక్ ఇవ్వొచ్చు అని కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సభ్యులు ఆవేశంతో ఉన్నప్పుడు మీరు కన్విన్స్ చేసి వారిని వెనక్కి పంపిస్తే ఇబ్బంది లేదు. అదే విధంగా వారికిచ్చిన (శ్రీ అజయ్ కుమార్) సమయాన్ని మాకు కేటాయించిన సమయంలో కలపకపోతే సవ్యంగా ఉంటుందనే విషయాన్ని గమనించాలి. సభ్యులు అభ్యంతరం తెలిపినప్పుడు ఏమిటని స్పష్టంగా తెలుసుకుంటే అర్థం అవుతుంది. మధ్యలో వారు వివరణ ఇస్తూ మీకు గైడ్ చేయడంలో అభ్యంతరం లేదు. కాని కౌంటర్ అటాక్ చేస్తుంటే మీరు వెంటనే దాన్ని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందా లేదా?

(ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన శ్రీ గువ్వల బాలరాజు చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : నువ్వు కూర్చో ముందు.

శ్రీ కె. జానారెడ్డి :– 2004 నుండి ఏమి చేశారు, 1983 నుండి ఏమి చేశారు అని ఈ సభను రెచ్చగొట్టడానికా లేక అధికార, అహంకార ప్రదర్శనను చాటి చెప్పడానికి ఈ వేదిక ఉందా అని అడుగుతున్నాను? సభ్యుల తీరు సరిగ్గా లేదని మీరు చెప్పవచ్చు, దానిని మేము సరిచేస్తాము. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటు చేసుకున్నాము? కొన్ని నీతి నియమాలకు, కొన్ని విలువలకు, కొన్ని పద్ధతులకు స్వస్తి చెప్పి నూతన పద్ధతులకు, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలని తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చాము. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి ముందుకు సాగాలని ప్రజలు ఆశించారు, మేము ఆశించాము. సభానాయకుడు, మీరు ఆ నూతన ఒరవడి వైపు వెళ్లే ప్రయత్నం చేస్తుంటే అందుకు మీకు సహకరించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. సభ్యులు ఎమోషనల్ అయినప్పుడు మీరు వారించిన పనిలో భాగంగా మమ్మల్ని సస్పెండ్ చేసినా బాధ లేదు. మేము ఆత్మవిమర్శ చేసుకుంటాము. అధికారంతో మేము ఏమైనా చేస్తాము, మాట్లాడతాము అంటే ఆ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇలా పదే పదే జరిగితే ఈ అసెంబ్లీలో కూర్చునే అవసరం మాకు ఉండదు. నేను ప్రతిపక్షనాయకుడిగా మాట్లాడాలని నిలబడిన తరువాత, అతనికి మైక్ ఇచ్చి అతను మాట్లడేంతవరకూ ఉండాలని అనుకోవడం ఛైర్‌కి సరైన విధానం కాదు. నా విజ్ఞప్తి ఏమిటంటే, కౌంటర్ అటాక్‌కు అవకాశం ఇవ్వకూడదు. నేను మళ్లీ మళ్లీ మాట్లాడతానంటే, మీకంటే ఎక్కువగా మాట్లాడగలను, ఆ అనుభవం మాకు ఉంది. పదే పదే ఆ ప్రయత్నం చేయకండి. నేను చెప్పిన అంశాన్ని ఛైర్ గమనించి, సభ మెత్తానికి సలహా ఇవ్వాలి.

SRI K. TARAKA RAMA RAO: We have utmost respect for Jana Reddy garu. వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, వారి సభ్యులు పోడియం వద్దకు వచ్చి ఆందోళన చేస్తున్న క్రమంలో ఒక విషయం గుర్తుచేశాను. తమరిది క్వాజీ జుడీషియల్ అథారిటీ. తమరి విచక్షణలో ఉన్న అంశం గురించి ప్రశ్నించడం కరెక్ట్ కాదు. వారు విలువలు గురించి మాట్లాడారు. నేను ఎక్కువ మాట్లాడితే మళ్లీ కాంట్రవర్సీ అవుతుంది. గతంలో జరిగిన ఉదంతాలను ప్రస్తావించాను. వారి పార్టీ అధికారంలోఉన్నప్పుడు జరిగిన ఉదంతాలను ప్రస్తావించాను తప్ప వారిని టార్గెట్ చేయడం, కౌంటర్ అటాక్ చేయడం చేస్తున్నారని వారు అనుకోవడం కరెక్ట్ కాదు. నేను స్పష్టంగా, సంయమనంతో చెప్పాను. గతంలో ఇటువంటి ఉదంతాలు జరిగినప్పుడు, స్పీకర్ గారి పరిధిలో ఉన్న అంశాలపై ఎంత సమయం పట్టింది అనే అంశాలను గుర్తుచేసుకోండి. 2004 14 వరకూ ఎలా ఉందో చెప్పాను. వారు ఇప్పుడు మళ్లీ క్వశ్చన్ చేయడం కరెక్ట్ కాదు.

(INTERRUPTIONS)

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు నన్ను ఇక్కడ కూర్చోపెట్టలేదు. నా మాటలు వినే ఓపిక లేకపోతే దానికి నేను చేయగలిగింది ఏమీ లేదు. నన్ను ఇక్కడ కూర్చోబెట్టింది ప్రజలు. వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారుపడి ఇక్కడికి రాలేదు. నేను వారి మాటను వినదలచుకోలేదు అని అనుకుంటే అది వారి ఇష్టం. నేను చేయగలిగింది ఏమీ లేదు. మమ్మల్ని ఇక్కడి కుర్చోబెట్టింది ప్రజలు. ప్రజలు మమ్మల్ని ఇక్కడికి పంపిస్తే మేము వచ్చాము, ఇక్కడికి వద్దు అని వారనుకుంటే, వారు (ప్రజలు) పంపిస్తే బయటకి వెళ్తాము. మీరు ఏదైతే క్వశ్చన్ చేస్తున్నారో ఆ విషయం వారి పరిధిలో ఉందని నేను అన్నాను. పార్లమెంటరీ సాంప్రదాయాలున్నాయి. గతంలో మీరు పాటించిన సాంప్రదాయాలున్నాయి. అవి మననం చేసుకోండని గుర్తుచేశాను. అవి వారికి రుచించకపోతే నేను ఏమి చెయ్యలేను. కాని, వాళ్ల దయాదాక్షిణ్యాలతో నేను ఇక్కడ కూర్చోలేదని వారు గమనించుకుంటే మంచిది.

**2.10 ప.** శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, మీ దృష్టికి మరియు గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొచ్చేదేమిటంటే జీరో అవర్ తరువాత నేను బ్రేకులో మీ దగ్గరికొచ్చి టి.ఎస్.ఐ.పాస్ మీద నేనొక సభ్యుడిగా సభలో మాట్లాడదల్చుకున్నాను కాబట్టి నాకు అవకాశమివ్వాలని మీ ఛేంబర్‌కొచ్చి నేను రిక్వెస్ట్ చేయగా మీరు దానికి అనుమతించారు. కాబట్టి దయచేసి ఒక సభ్యుడిగా నా హక్కులను కాలరాయొద్దని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఒక సభ్యుడిగా ప్రజలచేత ఎన్నుకోబడిన వాడిగా నా హక్కులను కాలరాచే హక్కులు వారికి లేవని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: స్పీకర్‌గా నా విచక్షణాధికారాలను ఉపయోగించి వారికి అవకాశమిచ్చాను. కాబట్టి గౌరవ సభ్యుడిని మాట్లాడనివ్వండి.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్: అధ్యక్షా, టి.ఎస్ ఐపాస్ సింగిల్ విండో సిస్టం వితవుట్ గ్రిల్స్ అని ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు .............

MR.SPEAKER: When the Member requested me I had allowed him.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, ధన్యవాదాలు. నేను కూడా అదే చెప్పాను. ఈ సభలో నేనొకశాసనసభ్యుడిగా నాకు మాట్లాడే అవకాశమివ్వాలని నేను మీ ఛేంబర్‌కొచ్చి రిక్వెస్ట్ చేసుకున్న తరువాత మీరు నాకు అవకాశమిచ్చారు. అందువల్ల ఈ సింగిల్ విండో వితవుట్ గ్రిల్స్ విధానం అంటే ఏమిటని తెలుసుకొని ప్రత్యేకించి నేను ఈ చర్చలో పాల్గొనడం జరుగుతున్నది.

శ్రీ కె. జానారెడ్డి:– నేను రూల్స్‌ను వెంటనే చదవలేదు గానీ నా యోచన ప్రకారం ప్రధాన ప్రతిపక్షం మాట్లాడేది పూర్తయిన తరువాతనే ఇతర పార్టీల సభ్యులు మాట్లాడాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేం కాదంటే ఆ పక్షానికి అవకాశమివ్వాలి. ఆ తరువాత సభలో ఉండే ఇంకెవరైనా సభ్యుడు మాట్లాడదల్చుకుంటే పార్టీలకు అతీతంగా మాట్లాడటానికి అభ్యంతరం లేదు. మా పక్షం పూర్తయిన తరువాతనే ఇంకొక పక్షానికి అవకాశమివ్వాలా లేదా అనేది చెప్పండి. అసలు ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందంటే మా పార్టీ సభ్యుడు మాట్లాడిన వెంటనే రూలింగ్ పార్టీ నుంచి అజయ్ కుమార్ మాట్లాడుతున్నప్పుడు అతను ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నారనే సమస్య తలెత్తింది. కాబట్టే ఈ వాదోపవాదాలకు అవకాశమొచ్చింది. ఈ విషయంలో ఇతర పక్షాల సలహాలు కూడా తీసుకొని సభను ముందుకు సాగించండి.

మిస్టర్ స్పీకర్:– జానారెడ్డి గారూ, మీ పార్టీ సభ్యుడు మాట్లాడిన అనంతరం ఎం.ఐ.ఎం పార్టీకి చెందిన కౌసర్ మోయినుద్దీన్ గారు మాట్లాడారు. అనంతరం అజయ్ కుమార్ నా ఛేంబర్‌లో నన్ను పర్సనల్‌గా కలిసి టి.ఎస్.ఐపాస్ మీద సభలో మాట్లాడుతానని రిక్వెస్ట్ చేశారు, కాబట్టిస్పీకర్‌గా నాకున్న అధికారంతో వారికి అవకాశమిచ్చాను తప్ప ఏ పక్షానికి కూడా తక్కువ సమయం ఏమీ ఇవ్వడం లేదు. సభలోని ప్రతి సభ్యునికి సమాన అవకాశమిస్తున్నాము. వారు పర్సనల్‌గా నన్ను రిక్వెస్ట్ చేశారు కాబట్టిస్పీకర్‌గా నాకున్న నిర్ణయాధికారంతో వారికి మాట్లాడే అవకాశమివ్వడం జరిగింది. వారు మాట్లాడేది పూర్తయిన తరువాత అందరు సభ్యులకు మాట్లాడే అవకాశమొస్తుంది.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, ధన్యవాదాలు. నేను ప్రజల పక్షాన మాట్లాడుతున్నాను. సింగిల్ విండో వితవుట్ గ్రిల్స్ విత్ మినిమం గవర్నమెంట్ అండ్ మ్యాగ్జిమం గవర్నెన్స్ అని గ్రాఫ్ట్ ఫ్రీ ఇండస్ట్రీ అప్రూవల్ ప్రాసెస్ ద్వారా టి.ఎస్.ఐపాస్ అనే సిస్టంను అమలు చేయాలనే ఉద్దేశంతోనే ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ సిస్టం ద్వారా టి.ఎస్.ఐపాస్‌లో దాదాపు ఇప్పటివరకు రూ. 49 వేల 463 కోట్ల పెట్టుబడులు రావడం జరిగింది. దాదాపు 2,929 ఇండస్ట్రీలు ఈ రాష్ట్రంలో వచ్చాయి. ఈ ప్రాసెస్ ద్వారా గతంలో నిర్దేశించిన 30 ఇన్‌స్పెక్షన్‌లను ఒక ఇన్‌స్పెక్షన్‌కి తగ్గించడం జరిగింది. 5 సంవత్సరాలలో 30 సార్లు ఇన్‌స్పెక్షన్ జరిగేది కేవలం ఒక ఇన్‌స్పెక్షన్‌కే పరిమితం చేయడం జరిగింది. 57 రిజిష్టర్లు మెయింటైన్ చేయాల్సిన వ్యవస్థ నుంచి కేవలం రెండు రిజిష్టర్లు మెయింటైన్ చేసే పరిస్థితికి వచ్చింది.

14 రిటర్న్స్ సబ్మిట్‌చేసే పరిస్థితి నుంచి కేవలం ఒక రిటర్న్ సబ్మిట్ చేసే పరిస్థితికి వచ్చింది. అందువల్ల దయచేసి సభ్యులకు నేను మనవి చేసేదేమిటంటే దాదాపు 1 లక్షా 45 వేల 682 ఎకరాలు రెవెన్యూ డిపార్ట్‌మెంటు నుంచి టి.ఎస్.ఐపాస్‌కు బదలాయించడం జరిగింది. టి.ఎస్.ఐపాస్ విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ...

(ఈ దశలో కొందరు కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరికి చేరుకొని "స్పీకర్ సార్ నైతిక విలువలను కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడండి, న్యాయాన్ని కాపాడండి"అనే నినాదాలు చేయసాగారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ఈ పవిత్రమైన శాసనసభలో రాజ్యాంగంలోని ఫిరాయింపుల చట్టానికి సంబంధించి కొంత అభ్యంతరం ఉన్నది కాబట్టి మీదృష్టికి తీసుకురావాలనే ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ లేచి అభ్యంతరం వ్యక్తపరుస్తున్నది. ఈ సందర్భంలో అధికారపక్షనాయకులు మాట్లాడుతూ ఏ సభ్యుడికైనా మాట్లాడే హక్కు ఉన్నది, అది వాళ్ల రైట్ అని చెప్పారు. మీరు కూడా వారికి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. ఆ హక్కు మీకు ఉన్నది కానీ మేం దాని గురించి మాట్లాడటం లేదు. మేం మాట్లాడేదేమిటంటే ఒక రాజకీయ పార్టీ నుంచి గెలుపొందిన అభ్యర్థి, ఆ అభ్యర్థికి అలాట్‌చేసిన సీటు గురించి.........

MR.PEAKER: Point of order should be related to the subject.

SRI MALLU BATTI VIKRAMARKA: Kindly refer to page 372 of the Practice & Procedure of Parliament, M.N. Kaul and S.L. Shakdher.

"All recognized parties and groups are allotted blocks of seats in proportion to the strength of the party or group and the total number of seats available in the House."

మిస్టర్ స్పీకర్: పాయింట్ ఆఫ్ ఆర్డర్ డిబేట్‌కి సంబంధించి ఉండాలి తప్ప..........

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, మా బ్లాకులో ఆ సభ్యునికి మీరు సీటు అలాట్ చేశారు. సదరు అభ్యర్థి ఈ పార్టీకి అలాట్ చేసిన సీటు నుంచి ట్రెజరీ బెంచిలలో కూర్చుని ఉంటే అక్కడ అతనికి మీరు మైకునిచ్చారు. అంటే సాక్షాత్తూ మీరే మైకిచ్చి రికగ్నైజ్ చేస్తుంటే దాని అర్థం అతను మా పార్టీ నుంచి అధికార పార్టీలో చేరినట్లుగా నిర్ధారణ అయింది. ఇంతకంటే ఉదాహరణ ఏమీ అవసరం లేదు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు గతంలో ఉప సభాపతిగా ఉన్నారు. కాబట్టి వారికి పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి తెలుసు. I am on a point of order.

(Interruptions from Sri Mallu Batti Vikramarka)

Please hear me out. I am referring to Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly Page No.126, Rule.342(2).

"A point of order may be raised in relation to the business before the House at the moment"

ప్రస్తుతం వారు లేవనెత్తిన అంశం బిజినెస్ కాదు. అసలు చెప్పాలంటే సభ్యుడు క్వాజీ జుడీషియల్ పరిధిలోని అంశాన్ని శాసనసభలో లేవనెత్తడమే కాకుండా సభను తప్పుదోవ పట్టిస్తూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెప్పడం కరెక్ట్ కాదు. సభ ముందు ఉన్న బిజినెస్‌కు సంబంధించి ఏమైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటే లేవనెత్తండి తప్ప మీరు క్వాజీ జుడీషియల్ అథారిటీ పరిధిలోని అంశాన్ని శాసనసభలో లేవనెత్తి ఈ రకంగా మాట్లాడటం ఒక ఉప సభాపతిగా పనిచేసిన వ్యక్తికి తగదని చెబుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ఒక సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెలియజేసి ఆ విషయాన్ని మొత్తం మీకు వివరిస్తున్నప్పుడు ఒకవేళ అది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాకపోతే దానిని తిరస్కరించండి. లేదంటే దానిని సరిచేయండి. ఆ తరువాత ఇంకొక సభ్యుని పాయింట్ ఆఫ్ ఆర్డర్ కూడా విని దీనికి దానికి పోలికచేసి సరైనది కాదా అనేది మీరు నిర్ణయించండి. మేం దానిని స్వీకరిస్తాము. కానీ ముందుగా ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్ పూర్తయ్యేవరకు సభ వినాల్సిన అవసరమున్నదని మీకు గుర్తుచేస్తున్నాను.

**2.20 మ.** MR.SPEAKER:- "A point of order may be raised in relation to the business before the House at the moment :

Provided that the Speaker may permit a member to raise a point of order during the interval between ........"

I am not allowing. It is clear. మెంబర్ మాట్లాడే విషయంలో నా విచక్షణాధికారి లోబడి అవకాశం ఇచ్చాననే విషయాన్ని చాలా క్లియర్‌గా క్లారిఫై చేశాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్.రామచంద్రా రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఐటి, కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన టిఎస్-ఐపాస్ లఘు చర్చ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్..........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీకు సమయం కావాలంటే క్లారిఫికేషన్స్‌లో సమయం తీసుకోండి. Please resume your seats.

SRI K.TARAKA RAMARAO: Business Rules are extremely clear. A member may formulate Point of Order and the Speaker shall decide whether the point raised is a Point of Order and if so give his decision thereon, which shall be final.

No debate shall be allowed on a point of order, but the Speaker may, if he thinks fit hear members before giving his decision. స్పీకర్‌గా వారు ఆదేశించిన, నిర్దేశించిన తరువాత, కానిస్టిట్యూషనల్ జ్యూడిషియల్ అథారిటీగా ఉన్న వారిని ప్రశ్నించే అధికారం కానీ, వారి నిర్ణయాన్ని ధిక్కరించే అధికారం సభ్యులకు ఉండదు. గౌరవ సభ్యులు పెద్దలందరు సుధీర్ఘ అనుభవం కలిగిన వారే బిజినెస్ రూల్స్‌ని పాటించకపోతే కొత్త సభ్యులు కన్‌ఫ్యూజ్ అవడానికి అవకాశం ఉంది. తమరు నిర్ణయం తీసుకున్న తరువాత కూడా వారు చర్చను కొనసాగించడం సబబు కాదు.

( కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెప్పిన తరువాత మీరు అలా చేసిన విషయాన్ని సభ్యులు గమనించడం లేదనుకుంటాను.

("స్పీకర్ గారు అలోచేయలేదు" అని ట్రెజరీ బెంచీల నుంచి సమాధానం రావడం జరిగింది )

అలా చేయలేదనే విషయాన్నే చెప్పమనండి. మాకేమి అభ్యంతరం లేదు. ఆ మాటను సభ్యులందరూ విన్నారు. గౌరవసభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్న తరువాత అధ్యకులు అలా చేశారు. ఒకవేళ పాయింట్ ఆఫ్ ఆర్డర్ పూర్తి చేసిన తరువాత డెసిషన్ ఇవ్వమనండి. మాకేమి అభ్యంతరం లేదు. ఒక నిమిషంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ పూర్తవుతుంది. ఆ తరువాత మీ డెసిషన్ ఇవ్వండి.

( కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: I have not allowed.

SRI K.TARAKA RAMARAO: I am quoting M.N. Kaul and S.L. Shakdher, Page 937, Practice & Procedure of Parliament. I want Sri Mallu Bhatti Vikramarka garu to here this.

"no point of order can be raised on contradictory statements alleged to have been made by the Minister or Members or regarding disqualification of a Member" .

ఇంత స్పష్టంగా కౌల్ అండ్ షక్దర్‌లో పేజి నెం.937 ప్రకారం ఉన్న తరువాత, వారి పరిధిలో, విచక్షణలో ఉన్న అంశం విషయంలో ఇంకా రాద్ధాంతం చేయడం మీకు తగదు. మీరు ఉపసభాపతిగా కూడా పని చేశారు. స్పీకర్ గారు నిర్ణయం తీసుకున్న తరువాత దానిని ప్రశ్నించడం తగదు. Let me read this again for you.

"no point of order can be raised on contradictory statements alleged to have been made by the Minister or Members or regarding disqualification of a Member."

మిస్టర్ స్పీకర్: మెంబర్ మాట్లాడే విషయంలో వచ్చిన కాంట్రోవర్సీని నేను క్లారిఫైచేశాను. ఆయన మెంబర్‌గా నా దగ్గరకు వచ్చి రిక్వెస్ట్ చేస్తే స్పీకర్‌గా నాకున్న విచక్షణాధికారాలకు లోబడి ఆయనకు అవకాశం ఇచ్చిన విషయాన్ని ఇంతకు ముందే క్లారిఫై చేశాను, మరల రీఇటరేట్ చేస్తున్నాను.

(అంతరాయం)

మంత్రి గారు కౌల్ అండ్ షక్దర్‌ను కోట్ చేస్తూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ చేశారు.

శ్రీ సిహెచ్.రామచంద్రారెడ్డి: అధ్యక్షా, టిఎస్-ఐపాస్‌కి సంబంధించిన లఘుచర్చపై మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. ఈ దేశ ఆర్థిక వ్యవస్థ.......

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

( అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయడం జరిగింది)

శ్రీ సిహెచ్.రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉండాలంటే వ్యవసాయం మరియు పరిశ్రమలు ముఖ్యమైనవి. ఈ దేశానికి పరిశ్రమలు ఆయువు పట్టని అందరికి తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగాలని కాంక్షించడంలో బిజెపి ముందు ఉన్నదనే విషయాన్ని గమనించాలని మనవి. ఈనాడు ఉదయం జరిగిన చర్చలో ఫార్మా రంగానికి

రూ. 75000 కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయని గౌరవ మంత్రి గారు చెప్పిన విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

**2.30 మ.** శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసి ఆ రూల్ ఏమిటో, ఆర్డర్ ఏమిటో ఏమి చెప్పకుండా సభను అడ్డుకునే ప్రయత్నం చేయడమే కాకుండా సభ జరుగుతుంటే ప్రతిపక్షనాయకులు జానా రెడ్డి గారి చుట్టూ చేరి ఏమి మాట్లాడుకుంటున్నారు. అధ్యక్షా, వారందరినీ కూర్చోమని చెప్పండి. జానా రెడ్డి గారూ ముందు మీ వారందరినీ కూర్చోమని చెప్పండి. సభను నడుపుతున్నారా, అడ్డుకుంటున్నారా లేక ఇక్కడ స్ట్రాటజీ మాట్లాడుకుంటున్నారా? ఇది ఏమి దౌర్భాగ్యం అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ :- నేను క్లారిఫై చేశాను. ఆ సమస్య అంతటితో పరిష్కారమయింది. అర్థం చేసుకుని సహకరించాల్సిందిగా కోరుతున్నాను. రామచంద్రారెడ్డిగారూ please continue your speech. మీరు మాట్లాడినంత సేపు మాట్లాడారు. సభ జరగడానికి సహకరించండి. Please resume your seats.

శ్రీ కె. జానా రెడ్డి :- అధ్యక్షా, నేను ఒక విషయం ఛైర్ దృష్టికి తెస్తున్నాను. వారు చదివిన ఈ పుస్తకములోనే లెజిస్లేటివ్ అసెంబ్లీ బిజినెస్‌కి సంబంధించి పేజ్‌నెం. 4లో the member shall sit in such order as the Speaker may determine అంటే . . .

(అంతరాయం)

ఇదే విషయాన్ని సభకు రిక్వస్ట్ చేసి సభ ఎన్‌లైటెన్ పొందాలి లేకపోతే మేము చేస్తున్నది తప్పా అనే విషయాన్ని, అవతలి వారు చెప్పే విషయానికి గైడ్ చేద్దామని, గైడ్ చేయలేకపోతే వారు చెప్పేది కరెక్ట్ అయితే రిసీవ్ చేసుకుని సభకు హుందాతనం తెద్దామనే ప్రయత్నం చేస్తున్నాము. ఈ విషయంలో మీరే వారికైనా చెప్పండి, మాకైనా చెప్పండి. పదే పదే వారికి చెప్పే విషయం కాదు. సభలో ఐపాస్ విషయం డిబేట్ చేస్తున్నామని అన్నా, ఏ విషయం డిబేట్ చేస్తున్నామన్నా అది బిజినెస్సే ఔతుంది. ఆ బిజినెస్ సందర్భంగా రూల్స్ ఏమిటనేవి ఈ పుస్తకములో ఉన్నాయి. ఆ రూల్స్‌నే మీరు quote చేశారు. ఆ విషయమే నేను చెబుతున్నాను. The member shall sit in such order as the Speaker may determine. స్పీకరు ఆల్‌రెడీ ఏ మెంబర్ ఎక్కడ కూర్చోవాలో ముందే డిటర్‌మైన్ చేశారు. కాబట్టి సమయం ఇచ్చినప్పుడు ఇక్కడ కూర్చుని మాట్లాడాలి. ఒకవేళ సభ్యుడు ఇక్కడే కూర్చుని మాట్లాడినా మీకు ఉన్న విశేష అధికారాన్ని ఉపయోగించి ఆ సభ్యుని రిక్వస్ట్‌ని మీ దృష్టిలో పెట్టుకుని ఆయనకు అవకాశం ఇచ్చి ఉంటే మీ రైట్ క్రింద మీ నిర్ణయాధికారానికి అభ్యంతరం లేదు. కాని సభ్యుడు మీరు నిర్ణయించిన సీట్లో లేకుండా ఆ సీట్లోకి వెళ్ళి మాట్లాడకూడదు కదా. అందుకనే ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఆయన లేవనెత్తాడు. ఈ విషయం గురించి ఆయనను ఆపి, తరువాత కంటిన్యూ చేయడమో లేక మీ విశేష అధికారాన్ని వివరించి సహకరించమని చెప్పడమో చేయాలి. కాని, ఈ విషయాన్ని రిక్వస్ట్ చేయడానికి లేచినప్పుడల్లా అసలు మాట్లాడడానికే వీలు లేదు, మీరంతా ఇటువంటి వారు అటువంటి వారు, అని అధికార సభ్యుల నుండి మాటలు వస్తున్నాయి. అంటే ఎటువంటి వారైతే మాట్లాడాలి అనేది మేము గమనించాల్సి వస్తుంది.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, the Rule is very clear. The Rule says, "Point of Order may be raised in relation to the Business before the House. అధ్యక్షా, సభలో ఎవరు ఎక్కడ కూర్చోవాలనే విషయంపై ఈరోజు చర్చ జరగడం లేదు. ఆ విధమైన చర్చ జరిగితే పెద్దలు జానారెడ్డి గారు అన్న విషయానికి అర్థం ఉంటుంది. చాలా క్లియర్‌గా ఉంది. No Debate shall be allowed on Point of Order, but if the Speaker may think fit to hear Members before giving his decision. అనే స్పష్టమైన రూల్స్ ఉన్నాయి. సభ ముందు ప్రస్తుతం ఏ బిజినెస్ ఉందో తమరికి తెలుసు. టిఎస్ ఐపాస్ మీద ఏమైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటే లేవనెత్తడానికి అవకాశం ఉంది. కాని సభలో ఎవరు ఎక్కడ కూర్చోవాలి, ఎవరు ఎక్కడ మాట్లాడాలి అన్నది కాదు మన ముందు ఉన్న బిజినెస్. మన ముందు ఉన్న బిజినెస్ ప్రకారం నిర్ణయం తీసుకుని ఒక సభ్యునికి అవకాశం ఇచ్చారు. ఆ సభ్యుడు మాట్లాడడం పూర్తైన తర్వాత కూడా ఇంకా ఈ విషయాన్ని పొడిగించి మాట్లాడితే.... అంటే వారు మాట్లాడితే మేము మాట్లాడాల్సి వస్తుంది. ఒకే వైపు వాదన వినిపించడం కరెక్ట్ కాదు.

శ్రీ కె. జానా రెడ్డి :- అధ్యక్షా, ఛైర్‌కు ఉన్న విశేష అధికారాన్ని మీరు ఉపయోగించినప్పుడు మేము ధిక్కరించి ఉంటే మేము హై అండ్ అబౌ ఉన్నట్టు. పదే పదే మీరు వివరిస్తే ఈ సభకు మీరు వివరించండి మళ్లీ సభ్యునికి సమాధానం చెప్పి మేము విని వెళ్ళిపోవాలంటే కుదరదు కాబట్టి, మళ్లీ ఈ గోల కంటిన్యూ అవుతుంది. సభలో ఎటువంటి డిబేట్ జరుగుతున్నా సభ నిబంధనావళికి వ్యతిరేకంగా జరిగితే ఏదైనా సభ్యుడు ఆ విషయాన్ని మీ దృష్టికి తేవచ్చు. ఒకవేళ ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ దృష్టిలో తెచ్చాడేమో. ఈ

సభలో నిబంధనావళిని అధిగమించి ఏ ఒక్కరు వివరించినా ఇది వివరించకూడదని చెప్పడానికే ఈ పుస్తకము ఉన్నది. నేను మీకు గుర్తు చేస్తున్నది the Member shall sit in such order. మీరు సమయం ఇవ్వండి, ఆయన ఏదైనా మాట్లాడనీయండి. కానీ, సభ్యుడు ఎక్కడ కూర్చొని మాట్లాడాలో అక్కడ కూర్చోని మాట్లాడలేదని సభ దృష్టికి తీసుకువచ్చాము. మీ దృష్టికి తీసుకు రావడం సరైనదా కాదా, మమ్మల్ని ఎలా సహకరించమంటారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : మీరు మీ పార్టీ తరఫున మాట్లాడారు. తరువాత ఎంఐఎం తరఫున కూడా మాట్లాడారు. గౌరవ సభ్యుడు నా వద్దకు వచ్చి కోరిన మేరకు స్పీకర్‌గా నాకు ఉండే డిస్‌క్రీషన్‌తో అవకాశం ఇచ్చాను. మీ పార్టీ తరఫున మీకు అవకాశం ఇచ్చిన తరువాతనే ఇది జరిగింది. ఇంతటితో ఆ విషయాన్ని క్లోజ్ చేద్దాము. ఆయన మెంబర్‌గా నన్ను రిక్వెస్ట్ చేశాడు నేను అలో చేశాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ డిబేట్‌కి సంబంధించి ఉండాలి. జానారెడ్డిగారు చెప్పిన తరువాతే నేను చెప్పేది చెప్పాను. దయచేసి అందరూ సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, మీరు సహకరించమని కోరారు కాబట్టి, మా సభ్యుల నుంచి మనసులో వేర్వేరు భావాలు ఉన్నా మేము తప్పనిసరిగా సహకరించడానికి తయారుగా ఉన్నాము. ఈ విధంగా మీరు క్లారిటి ఇచ్చి సహకరించమని చెప్పండి కాని, అక్కడి నుండి వారు ఇచ్చే కౌంటర్ విషయాలకు ఈ సభ రెచ్చిపోయే పరిస్థితి ఉంటుంది. ఈ విధంగా రూల్స్ కోట్ చేస్తుంటే ఎక్కడో ఒక చోట దొరుకుతుంది కదా. కాని, పరస్పరం సహకరించుకుందామనే భావనతో సభను నడుపమని పదే పదే కోరుతున్నాను కదా. అందుకనే ఇక ముందు సభలో ఇటువంటి విషయాలు రైజ్ అయ్యినప్పుడు తప్పనిసరిగా ఆవేశకావేశాలు ఉంటాయి. మేము సంయమనం పాటించడానికి తయారుగా ఉన్నాము. ఇక ముందు ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉండాలని కోరుతూ మేము సహకరిస్తున్నాము.

**2.40 మ.** శ్రీ చింతల రామచంద్రా రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు ఉదయం ఫార్మా సిటీ విషయాల గురించి ప్రస్థావించినప్పుడు, నేటి వరకు 75వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని, డైరెక్ట్‌గా లక్ష మందికి, ఇన్ డైరెక్ట్‌గా 2వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు పరిశ్రమ నిమిత్తం 5,642ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు తెలిపారు. టిఎస్ఐపాస్‌లో ఫార్మా పరిశ్రమ ఉందా, లేదా, ఒక వేళ ఉన్నట్లైతే 2,929 పరిశ్రమలు అప్రూవల్ కోసం ఉన్నాయని చెప్పిన విషయంలో 49,463వేల కోట్ల రూపాయల పెట్టుబడి వస్తుందని తెలిపిన రెండు విషయాలు ఒకటా కాదా, అనే విషయాలను మంత్రి గారు క్లారిఫై చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడి గారు అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేయాలని, పారిశ్రామికంగా ముందుకు సాగేందుకు, మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియాలుగా, విభజించి అందరికీ అన్ని రకాలుగా పని అందాలని, స్కిల్ ఇండియా ద్వారా యువకులకు, ఎస్‌టిలకు, దళితులకు, బిసిలకు, మైనారిటీలకు అందరికీ కూడా స్కిల్స్‌పై అవగాహన కలిగించి, వారందరికీ స్కిల్స్ నేర్పించాలన్న ఉద్దేశంతో, మొదటిసారి ప్రత్యేకమైన మినిస్ట్రీని ఏర్పాటు చేసిన విషయాన్ని మరువకూడదు. తెలంగాణ ప్రభుత్వం స్కిల్ ఇండియా ద్వారా ఎంత మంది యువకులకు శిక్షణను అందించారన్న విషయాలను తెలిపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా అని పెట్టిన స్కీమ్స్‌లో 500కోట్ల రూపాయలు ప్రత్యేకంగా దళితులు ప్రత్యేకంగా పరిశ్రమలు స్థాపించి వారి కాళ్లపై వారు నిలబడి, ఇతరులకు ఉపాధి కలిగించాలనే ఆలోచనతో ప్రవేశ పెట్టిన, ఈ స్కీమ్ ద్వారా మన రాష్ట్రంలో ఎంత మంది దళితులకు బ్యాంకుల ద్వారా లోన్స్ ఇప్పించారు? ఎంత మందికి ఉద్యోగావకాశాలు కల్పించారన్న విషయాలను మంత్రి గారు తెలపాలని కోరుతున్నాను.

మన హైదరాబాద్ చుట్టూ ఉన్న పాత పది జిల్లాల్లో సుమారు 10వేల ఫ్యాక్టరీలు మూతపడిన సంగతి మీ అందరికి తెలుసు. వీటి పునరుద్ధరణ గురించి ప్రభుత్వం ఆలోచించిందా, వారికి కావలసిన విషయాలపై చర్చించారా, ఎందుకు పరిశ్రమలు మూతపడ్డాయి, ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో అడిగారా? ఈ విషయాలను మంత్రి గారు తెలపాలని కోరుతున్నాను. వీటిని మరల ఓపెన్ చేయిస్తే, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలుంటుంది. పెద్ద పెద్ద కంపెనీలు, ఫార్మా పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ గూడ్స్‌లకు సంబంధించిన పరిశ్రమలను పెట్టినంత మాత్రాన, కార్మిక క్షేత్రంలో ఉపాధి కల్పించే అవకాశం ఉండదు. చిన్న చిన్న పరిశ్రమలు వచ్చినప్పుడు ఇవి డెవలప్ అయినప్పుడే ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని మీ ద్వారా నేను కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత చిన్న పరిశ్రమలపై కరెంటు ఛార్జీలు, టిఓడి ద్వారా పెను భారమై ఫ్యాక్టరీలు మూతపడిన వాటి గురించి, ప్రభుత్వం వద్ద ఏమైనా లెక్కలు ఉన్నాయా అని

అడుగుతున్నాను. తెలంగాణ విద్యార్థులకు కేంద్ర పథకానికై 102 విద్యాసంస్థల నుంచి 52 మందికి అవకాశం దక్కించింది. కేంద్ర ప్రభుత్వం రాబోయే రెండు సంవత్సరాల్లో 7లక్షల,10 వేల,మంది విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం తరపు నుంచి భోదన, శిక్షణ అందించాలని, అదే విధంగా చదువు పూర్తైన వెంటనే వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నం విషయంలో ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచనలు చేసిందా? బిసి, మైనారిటీలకు పారిశ్రామిక విధానంలో జీఓ సవరణ ద్వారా బ్యాంకు లోన్స్ కాని, పారిశ్రామిక ఫ్యాక్టరీలను పెట్టుకోడానికి రెండున్నర సంవత్సరాల్లో అవకాశం కల్పించారా, అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణలో పరిశ్రమలను పెట్టుకునే విధానంలో ఆదాయ పన్ను చట్టం ప్రకారం 32, 32 ఏ.డి ద్వారా తొమ్మిది జిల్లాలకు నోటిఫై చేసిందని, FTR ద్వారా ప్రకటించిందని, మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ఈ విధానం ద్వారా ఎవరైనా లబ్ధి పొందుతున్నారా, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేసిందా అని అడుగుతున్నాను. అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా సిటీ ఫ్యాక్టరీలను పెట్టాలని, కెసిఆర్ గారు ఇండస్ట్రియలిస్ట్‌లతో కలిసి హెలీకాప్టర్ ద్వారా హైదరాబాద్ ప్రాంతాన్ని సందర్శించిన విషయం అందరికీ తెలుసు. ఫార్మా యూనివర్సిటీ పెట్టాలని కృషి చేస్తున్న విషయం ఎంత వరకు వచ్చిందని అడుగుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో 5,649 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 2,084 ఎకరాల్లో మొత్తం కలిపి 12,733 ఎకరాల్లో ఈ ఫార్మా సిటీని పెట్టాలని ప్రయత్నం చేస్తున్న విషయం ఎంత వరకు వచ్చిందని అడుగుతున్నాను. జీరో డిస్చార్జ్ విధానం ద్వారా ఫార్మా సిటీని రూపొందించడానికి 1500 కోట్లు రూపాయలు కావాలని, గౌరవ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వంలో గల నిర్మలా సీతారామన్ గారికి అర్జీ పెట్టిన విషయంలో రూ.200కోట్లు వెంటనే వారు విడుదల చేయడానికి సంసిద్ధాన్ని వ్యక్తం చేసిన విషయం అవునా, కాదా తెలియజేయాలని కోరుతున్నాను. ఉన్న పరిశ్రమల్లో Food processing, Information Technology, Pharma, Power, Plastic Engineering, Agro, Electronics, Spare parts, Printing, Textiles, Cement, Aerospace, Solar, Automobile, Jems and Jewellary, Waste Management, Green Technology, Mineral, Wood, Cottage industries, Transport, తోళ్ల పరిశ్రమలు వంటి, 24 నుంచి 26 రకాలు ఉన్న కంపెనీలకు 15 నుంచి నెల రోజుల్లో అప్లై చేసుకుంటే, పర్మిషన్ ఇచ్చేటటువంటి విధానంలో 26 డిపార్ట్‌మెంట్లను తీసివేసి రెండు డిపార్ట్‌మెంట్ల ద్వారా శాంక్షన్ ఇస్తామన్న విషయంలో, ఏ పరిశ్రమలైనా అప్లై చేసుకుని స్యాంక్షన్ తీసుకున్నారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ గారు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ పరిశ్రమల విభాగంలో తెలంగాణ ప్రభుత్వం మొదటగా వచ్చిందని, 98.78శాతంగా ఉందని, అనౌన్స్ చేయడం తెలంగాణ ప్రభుత్వానికి, మనందరికీ గర్వ కారణం. అనుభవమున్న అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం పైన ఉండడం, తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని చెప్పడానికి గర్వ కారణంగా ఉందని చెప్పడానికి వెనుకంజ వేయడం లేదు. ఏడాదిన్నరలోపు 24,698కోట్లతో పెట్టుబడులు వచ్చిన వాటిలో పవర్, ఫార్మా ఫస్ట్ ఫేజ్‌లో వచ్చాయని, సెకెండ్ ఫేజ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్, థర్డ్ ఫేజ్‌లో మరల పవర్ ఉన్నదని, రిపోర్ట్‌లో ఇచ్చిన విషయం అవునా కాదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో 912ఎకరాల్లో మొబైల్ పరిశ్రమలను నెలకొల్పాలన్న విషయంలో, ఎన్ని ఫ్యాక్టరీలను నెలకొల్పారు. మొబైల్ పరిశ్రమలకు మన ప్రభుత్వం లైసెన్స్‌లను మంజూరు చేసిందా, అదే విధంగా ఈ పరిశ్రమలో తెలంగాణ ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు, ఉద్యోగావకాశాలను కల్పించారా, అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఔషధ విశ్వ విద్యాలయంను 100ఎకరాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విషయం ఎంత వరకు పూర్తైంది. పనులు ఎంత వరకు అమలు జరుగుతున్నాయి. 5వేల అంకుర పరిశ్రమలు నెలకొల్పాలన్న విషయంలో నేటి వరకు ఎన్ని పరిశ్రమలను నెలకొల్పారన్న విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**2.50 మ.** మధ్యతరహా, పెద్దతరహా పరిశ్రమలకు ఎన్నో ప్రోత్సహకాలు కల్పిస్తున్నామని మన రాష్ట్రప్రభుత్వం చెప్పింది. ఇందులో ఎంత మంది లబ్దిపొందారో చెప్పవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా 10 లక్షల లోపు ఉన్న వారు లాండ్ పర్చేజ్ చేస్తే 25 శాతం మినహాయింపు ఉందనే మాట వాస్తవమా కాదా? మొదటి 5 సంవత్సరాలకు విద్యుత్ ఛార్జీలు ఒక యూనిట్‌కు ఒక రూపాయి చొప్పున ఇస్తున్న మాట వాస్తవమా కాదా? దీని ద్వారా ఎవరైనా లబ్ది పొందారా అని అడుగుతున్నాను. ఇప్పుడున్నటువంటి పారిశ్రామిక వాడలకు కొత్త యూనిట్లకు 10కిలోమీటర్లు పైగా ఉన్నట్లయితే దానికి రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం కొరకు వారికి అయ్యే ఖర్చులో 50 శాతం మన రాష్ట్రం భరిస్తుందా లేదా అనే విషయాన్ని మీ ద్వారా నేను అడుగుతున్నాను. ముఖ్యంగా నిమ్నజాతులైన బడుగు బలహీనవర్గాల వాళ్లు దళితులు, గిరిజనులు ఎవరైతే ఉన్నారో వారికి ఏ రకంగా

మనము ఈ సమాజంలో ఒక ఉన్నత స్థానాన్ని తీసుకు వచ్చి, వాళ్లే వేరే వాళ్లకు ఉద్యోగాలను కల్పించేటట్లు అవకాశం ఈ ప్రభుత్వం ఏమైన చేస్తుందా? ఇంతవరకు అటువైపు ఏమైన అడుగులు వేశామా ? కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి రూ.500కోట్లు స్టాండ్ అఫ్ ఇండియా అనేటువంటి స్కీమ్‌లో మన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏమైనా లబ్ధి పొందిందా అనే విషయాన్ని మంత్రిగారు తెలియజేయాలి. పరిశ్రమలు అభివృద్ధి జరగాలి. పాతపరిశ్రమలు మూతపడినటు వంటి పరిశ్రమలన్నీ తెరిపించడానికి వెంటనే ఒక హౌస్ కమిటీ వేసి వాటి పైన సమగ్రమైనటువంటి నివేదిక తీసుకొని వచ్చి ఆ పరిశ్రమలను కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న కంపెనీలలో అడిషనల్‌గా మనకు ఎక్స్‌పెండీచర్ కాకుండా ఉన్న పాత ఫ్యాక్టరీలను రీ ఓపెనింగ్ చేసినట్లయితే వెంటనే ఉపాధి దొరకడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయమై ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి:- అధ్యక్షా, టిఎస్ ఐపాస్ మరియు సుల భతరహా సరళీకృత వ్యాపార విధానం మీద సభలో మంత్రిగారు లఘుచర్చను ప్రవేశపెట్టారు. వారు వారికి వచ్చిన భాషలో ప్రవేశపెట్టినా ఎంఐఎం మిత్రులు తెలుగుభాషలో మాట్లాడి తెలంగాణ భాషకు ప్రాధాన్యతను కల్పించినందుకు ఎంఐఎం సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాళ్లకు అనుమతుల కోసం సరళీకృత విధానం ద్వారా పెట్టుబడి పెట్టేవాళ్లను కాపాడటానికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి మంచి విధానాన్ని తీసుకొచ్చామని మంత్రిగారు చెప్పారు. అదే విధంగా మంత్రిగారు మరొక మాట కూడా చెప్పారు. స్వయం పూచీకత్తు మీద రూ. 200 కోట్లుపైన పెట్టుబడులు పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించే వాళ్లకు 15 రోజుల్లో అనుమతులు ఇస్తామని, అంతకంటే తక్కువ పెట్టుబడులు పెట్టేవాళ్లకు 30 రోజుల్లో అనుమతులు ఇస్తామనీ, ఒక వేళ 30 రోజుల లోపల అనుమతులు ఇవ్వకపోతే సంబంధిత అధికారులకు ప్రతిరోజు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని అదే విధంగా ఈ అనుమతులు ఇచ్చే క్రమంలో చాలా సర్టిఫికేట్‌లను కుదించేసి, 100 సర్టిఫికేట్‌లను అడగవలసిన చోట 10 సర్టిఫికేట్‌లకు కుదించేశాము. అనుమతులు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. తద్వార తెలంగాణ రాష్ట్రంలో 2929 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చాము. ప్రత్యక్షంగా లక్షా తొంభైఐదువేల ఉద్యోగాలు, పరోక్షంగా మూడు లక్షల ఉద్యోగాలు ఇస్తున్నామని మంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. అయితే ప్రధానంగా సరైన సమయంలో అనుమతులు ఇవ్వాలి కాబట్టి అధికారులు ఆదరాబాదరాగా అనుమతులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైతే అనుమతులు తీసుకుంటున్నారో వారు ఏమి చెప్పినా కూడా ఈ ప్రభుత్వం నమ్ముతున్నట్లు కనిపిస్తుంది. కనీసం వాస్తవ పరిస్థితులకు పెట్టు బడులు పెట్టేదానికి ఉద్యోగ అవకాశాలు కల్పించే వాటికి సరిపోల్చి చూసి వాస్తవంగా ఆ పెట్టుబడులకు వారు చూపిస్తున్న ఉద్యోగ అవకాశాలకు సరైన విధంగా ఉందా లేదా అని అంచనా వేయవలసిన బాధ్యత అధికారుల మీద, రాష్ట్రప్రభుత్వం మీద ఉన్నది. వాళ్లు ఏవైతే పెట్టు బడులు, ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వానికి చెబుతున్నారో దాన్ని పరిశీలించడానికి మెన్ అండ్ మెకానిజం లేదు. ఈ రాష్ట్రప్రభుత్వంలో మనీ అండ్ మ్యానుప్లేషన్ జరుగుతున్నట్లుగా మా దృష్టికి వస్తుంది. ఈనాడు ప్రభుత్వం చెప్పిన దాంట్లో స్పష్టంగా వాళ్లు ఏవైతే అనుమతులు ఇచ్చారో 1138 సంస్థలకు సంబంధించి రూ. 28618 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్లు వచ్చాయని చెబుతున్నారు. వాళ్లు పెట్టుబడులు పెడుతామంటే గుడ్డిగా ప్రభుత్వం నమ్మితే ఎట్లా? ఇప్పుడు వాళ్లు ఏవైతే భూములు కేటాయించారో, దానికి సంబంధించి "భూమి మేస్తున్న కంచెలని" పూర్తి స్థాయిలో పత్రికల్లో వస్తున్నాయి. 888 సంస్థలు ఎక్కడా లేవు. ప్రభుత్వం అధికారులను అడిగితే కూడా ఎవ్వరికి కనిపించడం లేదు. ఇచ్చిన భూములకు కంచెలు వేసుకొని పోయారని పత్రికలల్లో వస్తోంది. వీటికి సంబంధించి సంపూర్ణమైన సమాచారం మంత్రిగారు సభకు చెప్పి ఉంటే తప్పకుండా మంత్రిగారిని అభినందించే వాళ్లము.

ఈ రోజు వాస్తవ పరిస్థితులను సభముందు తీసుకొని వచ్చే బాధ్యత మా మీద ఉన్నది. నా దగ్గర అన్ని జిల్లాలకు సంబంధించిన సమాచారం ఉంది కానీ, రెండు జిల్లాలను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మన ముఖ్యమంత్రివర్యుల జిల్లా అయిన మెదక్ లోని తూప్రాన్ మండలంలో మిడ్ ప్రొవిజన్ కోసం 45 వేల రూపాయలతో పెట్టుబడి పెడితే వంద మందికి ఉద్యోగాలను కల్పిస్తున్నామని ప్రభుత్వానికి చెప్పింది. ప్రభుత్వం వాటిని ఆమోదించింది. నమ్మింది. రెండవది అదే తూప్రాన్ మండలంలో త్రీ వీలర్స్ ఆటోమొబైల్స్ బిజినెస్ పెట్టారు. అందులో రూ. 2,20,076లు పెడితే, 410 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నామని వాళ్లు ప్రభుత్వానికి చెప్పారు. ప్రభుత్వం నమ్మి వాళ్లకు అనుమతులు ఇచ్చింది. అదే తూప్రాన్ మండలంలో సీడ్‌ప్రాసెసింగ్ అనే బిజినెస్ పెట్టారు. రూ. 6,49,000 పెట్టుబడి

పెడితే 145 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రభుత్వానికి చెప్పారు. ప్రభుత్వం నమ్మింది. అదే తూప్రాన్ మండలంలో మెడికల్ డయాగ్నోస్టిక్ కిట్స్ అనే కంపెనీలో రూ. 3,00,000లు పెట్టుబడి పెడితే 215 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వాళ్లు చెప్పారు. ప్రభుత్వం నమ్మింది. అదే తూప్రాన్ మండలంలో లేక్ ఇండస్ట్రీ మిషన్ రూ. 22 లక్షలు పెట్టుబడి పెడితే 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నమ్మింది.

మంత్రిగారు జిల్లా అయిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చినట్లయితే, సిరిసిల్ల మండలంలో టెక్స్‌టైల్స్ బిజినెస్ రూ. 30వేలతో పెట్టుబడి పెడుతూ, 8మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారని చెప్పారు. అదే సిరిసిల్ల మండలంలో మరో టెక్స్‌టైల్ బిజినెస్ నిమిత్తం రూ. 1,60,000లు పెట్టుబడులు పెట్టి 18 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. వేములవాడ మండలంలో హాట్ మిక్సింగ్ ప్లాంటు రూ. 2,56,000లు పెట్టుబడి పెడితే 61 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని చెప్పారు. అదే విధంగా వేములవాడ మండలంలో క్యాండీ బిజినెస్ నిమిత్తం రూ.4,50,000లతో పెట్టుబడి పెడితే, 50 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెబుతున్నారు. అంటే పెట్టుబడులకు ఉద్యోగాలకు రూ.10,000, రూ.20,000 పెట్టుబడి పెట్టిన వాళ్లు వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటే ప్రభుత్వం ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చేశాము. 1,95,000వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాము, పరోక్షంగా మరో మూడు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని ప్రభుత్వం ఈ సభకు చెబితే ఎట్లా? ఈ రెండు జిల్లాలను ఉదాహరణగా చెబుతున్నాను. ఇందులో ఉన్న వివరాలను దృష్టిలో పెట్టుకొని నేను చెబుతున్నాను. నేను ప్రతిమాటకు కట్టుబడి ఉన్నాను. త్రీ వీలర్ ఆటోమోబైల్స్‌లో 410 మందికి ఉద్యోగాలు ఇచ్చారా? మంత్రిగారి నాయకత్వంలోనే అక్కడకు వెళదాం. ఏ బిజినెస్‌కి అయితే టిఎస్ ఐపాస్ ద్వారా అనుమతి ఇచ్చారో ఆ సంస్థను విజిట్ చేద్దాము. ఒకవేళ 410 మందికి అక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించక పోతే ఈ సభకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. ఒకవేళ మేము చేసిన ఆరోపణలో లోపం ఉంటే ఈ సభ ద్వారా ఖచ్చితంగా మేము ప్రభుత్వానికి క్షమాపణ చెబుతాము. ఎవరిని మభ్యపెడుతున్నారు. మీరు అనుమతులు ఇవ్వండి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వండి. ఆయా ప్రాంతాలల్లో జిల్లాలలో ఇండస్ట్రీస్ వస్తున్నాయని పత్రికల్లో వస్తున్నందుకు అక్కడున్న నిరుద్యోగ యువత స్పెషల్ క్యాటగిరిలో ట్రైనింగ్ తీసుకున్నారు. అక్కడ ఇండస్ట్రీలు రాకపోవడం వలన వాళ్లు బయటకు వెళ్లలేకపోతున్నారు. దీనిమీద మంత్రిగారు ప్రత్యేకమైన దృష్టిపెట్టాలి.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం టి–ప్రైడ్ క్రింద ఎస్‌సి, ఎస్‌టి యువకులను వ్యాపారవేత్తలుగా చేస్తాము, కోటీశ్వరులను చేస్తామని చెప్పింది. అందులో భాగంగా 40 మంది ఇంజనీరింగ్ ఎస్.టి. యువ పట్టభద్రులు బయట ఉద్యోగం చేస్తున్న వారిని, వాళ్ల ఉద్యోగాలను మానిపించి, వాళ్లకు పెట్టుబడులు ఇస్తాము, వాళ్లకు కావలసిన వ్యాపారాలన్నీ పెట్టిస్తామని న్యాక్‌లో ట్రైనింగ్ ఇచ్చింది. సంవత్సర కాలంలో 200 మందిని తయారు చేస్తామని చెప్పారు. ఈ రోజు వాళ్లను రోడ్డు మీద వదిలివేసింది. ఒక్కరూపాయి కూడా వాళ్లకు వ్యాపారం పెట్టడానికి సహకరించలేదు.

**3.00 ము.** స్వచ్ఛ భారత్ క్రింద టాయిలెట్ల కాంట్రాక్ట్ అయినా మాకు ఇవ్వండి మేము చేసుకుంటామని చదువుకున్న ఎస్.టి. యువకులు అడగ్గా, ఇంత వరకు వారికి అనుమతి ఇవ్వలేదు. దురదృష్టం ఏమిటంటే వారు పక్క రాష్ట్రానికి వెళ్లి అదే పనిని కాంట్రాక్ట్ తీసుకొని చేస్తున్నారు. ఇలాంటి విషయాల మీద రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మైనర్ ఇరిగేషన్లో ఉన్న చెరువుల్లో చిన్న చిన్న పనులు చేయడానికి వారు టెండర్లు వేయడానికి వెళితే దానికి ఇ.ఎమ్.డి. 2 శాతం ఉంది. నిరుద్యోగ యువతను వ్యాపారస్తులుగా చేయాలనుకున్నప్పుడు ఎవరినైతే టి–ప్రైడ్ ద్వారా మీరు సెలక్ట్ చేశారో ఆ యువకులకు స్పెషల్ ఎగ్జంప్షన్ ఇచ్చి ఇ.ఎమ్.డి. కట్టాల్సిన అవసరం లేకుండా టెండర్లలో పార్టిసిపేట్ చేసే విధంగా ఇంజనీరింగ్ చదువుకున్న ఎస్.సి., ఎస్.టి. యువకులను ప్రోత్సహించాలి. క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఏదైతే ఉందో, గతంలో ప్రాజెక్టుల టెండర్ విషయానికి సంబంధించి మొబిలైజేషన్ అడ్వాన్సులు ఉండేవి, ఆ విధంగా ఈరోజు ఎస్.సి., ఎస్.టి. యువకులకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల క్రింద డబ్బులు ఇవ్వండి.

తెలంగాణలో చదువుకుని, ఉద్యోగాలు రానటువంటి ఎస్.సి, ఎస్.టి. యువకులు ఎంతో మంది ఉన్నారు. ఏవో అనామక కంపెనీలకు భూములను కేటాయిస్తే వారు భూములను తీసుకొని ఫెన్సింగ్ చేయించుకొని బయటకు వెళ్లి పోతున్నారు తప్ప వ్యాపారాలు చేయడం లేదు. దయచేసి మంత్రి గారిని సమీక్షించమనండి. ట్రైనింగ్ ఇచ్చి రోడ్డు మీద వదిలేసిన ఎస్.సి., ఎస్.టి. యువకులు ఎవరైతే ఉన్నారో వారికి మొబిలైజేషన్ అడ్వాన్సులిచ్చి వారు వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రోత్సహించండి. ఏ కంపెనీలకైతే అనుమతులు ఇచ్చారో ఆ అనుమతులు ఇచ్చిన కంపెనీలకు కేటాయించిన భూమి ఎంత, వారు

పెట్టిన పెట్టుబడులు ఎంత, వారిచ్చే ఉద్యోగాలు ఎన్ని అనే విషయాలు తెలుసుకోవడానికి ఒక స్పెషల్ టాస్క్‌ఫోర్స్ స్కీమ్‌ను కాన్స్‌టిట్యూట్ చేసి దాని ద్వారా మీరు అనుమతులిచ్చిన అన్ని సంస్థలను ఇన్‌స్పెక్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: టి.ఎస్. ఐ.పాస్. మీద మాట్లాడ్డానికి అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. ప్రభుత్వం ఒక పాలసీని ప్రవేశ పెట్టే ముందు రాజకీయ పార్టీలను గాని, కార్మిక సంఘాలను గాని సంప్రదించి పెడితే బాగుంటుంది. పరిశ్రమల స్థాపన విషయంలో సి.పి.ఎమ్. పార్టీ వ్యతిరేకం కాదు. ప్రభుత్వ భూములను పరిశ్రమాధిపతులకు, కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. తెలంగాణాలో పరిశ్రమలకు అవసరమయ్యే ముడి సరుకు, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన భూమి, నీరు మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వ విధానాల వల్ల అనేక పరిశ్రమలు మూత పడ్డాయి. హెచ్.ఇ.సి.ఎల్., ప్రాగా టూల్స్, ఐ.డి.పి.ఎల్., డి.బి.ఆర్. మిల్స్, మూత పడగా అందులో పని చేసిన వారు ఆందోళన చేస్తున్నా ఇప్పటికీ వారికి ఎలాంటి పరిహారం ఇవ్వలేదు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సి.సి.ఐ. అజాంజాహి మిల్స్, ఎ.పి. స్టీల్స్, రామ గుండం మూత పడ్డాయి. ఎ.పి. రేయాన్స్ కూడా మూత పడింది. నిజాం షుగర్స్, హెచ్.ఎమ్.టి., బేరింగ్స్ కంపెనీ, మూత పడ్డాయి. ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీలు ఇతర కార్మికులు ఆధారపడ్డ సిర్‌పూర్ కాగజ్ నగర్ మూత పడడంతో 4 వేల మంది కార్మికులు వీధిన పడ్డారు. ఇప్పటికే సుమారు 23 వేల చిన్న తరహా పరిశ్రమలు మూత పడ్డాయి. అభివృద్ధిని ఏదో ఒక ప్రాంతంలోనే చేయడం కాకుండా ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ ఇతరత్రా ప్రాంతాల్లో కూడా ప్రత్యేక కారిడార్‌ను పరిశ్రమలను ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించిన వారమవుతాము.

ఈ రోజు ఐ.టి. పరిశ్రమ పూర్తిగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉంది. ఖమ్మం జిల్లా బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే ఎంతో మంది గిరిజన యువతీ యువకులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కేవలం మాట ఇవ్వడమే కాదు, వాటి అమలుకు ఏవిధంగా ప్రయత్నిస్తోందో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నిర్మించాల్సిన అవసరం ఉంది. విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో ఉన్న పరిశ్రమలను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను తీసుకు రావాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా ప్రభుత్వం పూనుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో పత్తి గణనీయంగా పండుతోంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో మూతపడ్డ అజాంజాహి మిల్లును, డి.బి.ఆర్. మిల్లును, ఎ.పి. రేయాన్స్‌ను తిరిగి ప్రారంభించి వాటి ద్వారా పత్తి రైతులు పత్తిని మార్కెట్ చేసుకునే విధంగా అవకాశం కల్పించాలి. చేనేత, హస్తకళలకు సంబంధించిన కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. భూములు కోల్పోయిన చిన్న సన్నకారు రైతులకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలి. ఐ.పాస్ విధానం తీసుకు వచ్చారు, దానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ పరిశ్రమలకు, పెద్ద పెద్ద పరిశ్రమాధిపతులకు భూమి, గాలి, నీరు మొత్తం ఆ ప్రాంతంలోని ప్రభుత్వ వనరులను అప్పగించే ముందు చదువుకున్న నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ప్రైవేట్ కంపెనీల్లో కూడా రిజర్వేషన్లను కల్పించాలని సి.పి.ఎమ్. పార్టీ డిమాండ్ చేస్తోంది.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:– అధ్యక్ష, టి.ఎస్., ఐ.పాస్. ఈజ్ ఆఫ్ డూయింగ్ షార్ట్ డిస్కషన్లో మాట్లాడ్డానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ ప్రభుత్వం ఇండస్ట్రియల్ ప్రమోషన్ విషయంలో చెబుతున్న చాలా విషయాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి. ఇండస్ట్రియల్ ప్రమోషన్ విషయంలో టి–ప్రైడ్ అనే ప్రోగ్రామ్‌ని పెట్టి the Government is giving incentives for setting up of new industrial enterprises in Telangana State. The Telangana State Programme for Rapid Incubation of Dalit Entrepreneurs is also giving incentives for scheduled caste and scheduled tribe entrepreneurs. అధ్యక్షా, This is G.O.Ms. No.29, dated 29th November, 2014. పేజ్ నంబరు 6 లో ఈ జి.ఓ.లో ఏమని వ్రాసి ఉందంటే the Government has clearly stated that "The Government will create a fund of Rs.200-00 crores from SCP Funds for direct lending to entrepreneurs and Rs.100-00 crores from TSP funds for direct lending for scheduled tribe entrepreneurs". Modalities will be notified in due course. No operational guidelines were also issued. The Government will create a fund of Rs.100-00 crores from SCP funds and Rs.50-00 crores from TSP funds for State Level CGTSME type sector for the SC and ST entrepreneurs. ఈ జి.ఓ. కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు నవంబర్ 24వ తేదీన మాట్లాడారు. వారి

మాటల్లోనే ఒక లిమిట్ వరకు మార్జిన్ మనీని ప్రభుత్వమే చెల్లించే విధంగా ఎస్.సి. ఎంటర్‌ప్రైజర్స్ కోసం రూ. 200 కోట్లు, ఎస్.టి. ఎంటర్ ప్రైజర్స్ కోసం రూ. 100 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించడం జరిగింది.

**3.10 ఫు.** అది వాస్తవం. మరి ఈ జీ.ఓ. ఇష్యూ చేసి రెండు సంవత్సరాలయ్యింది. ఒక్క రూపాయి కూడా విడుదల చెయ్యలేదు. No operational guidelines were also issued so far. అదే విధంగా పాయింట్ నెం. 9 చూస్తే, Government will create a fund of Rs.100-00 crores from SCP funds and Rs.50-00 crores from TSP funds for a State Level C.G.T.S.M.E., type of scheme for the benefit of SC and ST entrepreneurs. క్రెడిట్ గ్యారెంటీకి సంబంధించి ఆపరేషనల్ గైడ్‌లైన్స్ ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ ఎంట్రప్రెన్యూర్స్ కోసం ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయని విషయాన్ని ఈ సభకు తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ ఎంట్రెప్రెన్యూర్స్ కోసం చాలా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న కొన్ని విషయాలు ఈ సభ దృష్టికి తీసుకొస్తాను.

The Government has also issued G.O.Ms. No.29, dated 29th November. for seed capital assistance, especially the first generation entrepreneurs to set up micro enterprises at 20% of the machinery cost. However, the seed capital assistance was not given to not even a single entrepreneur so far. అదే విధంగా 35% investment subsidy on fixed capital investment for micro and small enterprises by SC and ST entrepreneurs. ఇవి చాలా పెండింగ్‌లో ఉన్నాయి. గత తొమ్మిది నెలల నుండి ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వలేదు.

The reimbursement of 100% net VAT / CST has not become operational. The reimbursement of 50% VAT / CST on State Goods and Services for a period of 5 years has also not become operational. The cases relating to the interest subsidy under paavala vaddi scheme on the term loan taken on the fixed capital investment by micro enterprises, SC and ST entrepreneurs etc., are pending for years together.

The reimbursement of cost involved in skill upgradation and training for local manpower limited to Rs.2000 per person has also not become operational. 100% subsidy on expenses incurred for quality certification / patent registration has also not become operational. 25% subsidy on specific clean and production measures limited to Rs.5-00 lakhs has not become operational. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ఎంట్రప్రెన్యూర్స్ కోసం infrastructure like roads, power and water will be provided at the door step of the industry for stand alone units by contributing 50% cost of the infrastructure from I.I.D.F., with a ceiling limit of Rs.1-00 crore. ఇది కూడా ఒక్క ఎస్సీ, ఎస్టీ ఎంట్రప్రెన్యూర్స్‌కి ఇవ్వలేదని మనవిచేస్తున్నాను.

అదే విధంగా కొంత వెనక్కి పోతే, 2014లో టీ.ఆర్.ఎస్ పార్టీ మేనిఫెస్టోలో స్పెసిఫిక్‌గా ఇండస్ట్రియల్ ప్రమోషన్‌కి సంబంధించి చూస్తే, ఖాజీపేట్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టిస్తామని చెప్పారు. రైయిల్ కోచ్ ఫ్యాక్టరీ విషయంలో గ్రౌండ్ మీద ఒక్క రూపాయి పని కూడా మొదలు కాలేదని మనవిచేస్తున్నాను. My only reminder to this Government is that what was put in Telangana Bill was not able to see the light of the day. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ గురించి ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేదు. It is the failure of the Government to implement it. అదే విధంగా కొత్త పరిశ్రమల గురించి చాలా విషయాలు చెప్పారు. కొత్త పరిశ్రమల శాంక్షన్ పక్కన పెడితే పాత పరిశ్రములు అంటే సిర్‌పూర్ కాగజ్‌నగర్ మిల్స్, వరంగల్‌లోని ములుగు నియోజకవర్గంలోని A.P. Rayansకి సంబంధించి వేలాది మంది నిరుద్యోగులై రోడ్ల మీద పడితే, ప్రభుత్వం వాళ్లను ఆదుకోడానికి ఎటువంటి ఇనీషియేటివ్ తీసుకోలేదనే విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో టీఎస్ జెన్కోలో ఉన్న పెట్టుబడి కూడా ఇండస్ట్రియల్ ప్రమోషన్ క్రింద చూపించారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ క్రింద ఎంత ఇన్వెస్ట్‌మెంట్ రావడం జరిగింది? మీరు ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియల్ అని లక్షల పొటెన్షియల్ చూపించారు. మేము మిమ్మల్ని అడుగుతున్నాము. What is the actual employment generated by this Government in the manufacturing sector? అదే విధంగా 1138 ఇండస్ట్రీస్‌కి సంబంధించి ఈ ప్రభుత్వ హయాంలో కమర్షియల్ ప్రొడక్షన్ మొదలైనట్లు మీ నోట్‌లో ఉంది. గౌరవ మంత్రి గారికి నా ప్రశ్న ఏమిటంటే, మీ ప్రభుత్వం వచ్చిన తరువాత అప్రూవల్ ఇచ్చి మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో కమర్షియల్ ప్రొడక్షన్ యూనిట్స్ మొదలు పెట్టినవి ఎన్ని? ఎంత ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చారు? అది కూడా నామమాత్రంగా ఉంటుందని అనుకుంటున్నాను.

అదే విధంగా పదే పదే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారతదేశంలో కామర్స్‌కి మంచి ర్యాంక్ వచ్చిందని చెబుతున్నారు. తెలంగాణ సమాజానికి నేను తెలియజేసేది ఏమిటంటే, మీరు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి సంబంధించి ఏ విధంగా మార్కెట్ చేసుకున్నారంటే, యాక్చ్యువల్ బిజినెస్ వచ్చినట్లుగా మార్కెట్ చేసుకున్నారు. This ease of doing business is only a procedure but it is not a business that is coming to the State of Telangana. అధ్యక్షా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి సంబంధించి నెంబర్ వన్ ర్యాంక్ వచ్చినందుకు ఆ ప్రొసీజర్‌ని అడాప్ట్ చేసినందుకు మా అభినందనలు తెలియజేస్తున్నాను. బిజినెస్ వచ్చినట్లుగా, నెంబర్ వన్‌గా మార్కెటింగ్ చేసుకోవడం సరైనది కాదని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రియల్ ప్రమోషన్ విషయంలో I wish to convey to the Government that their incentive administration is totally in disarray. మీరు మీ అధికారులను ఒకసారి అడగండి. ఈ ఇనీషియేటివ్ డిస్బర్సల్‌లో ఉంది. అది క్రోనోలాజికల్ ఆర్డర్‌లో ఉంది. ముందు అప్లై చేసిన వాడి కి ముందు వస్తుందా లేక తరువాత అప్లై చేసిన వాడికి ముందు వచ్చి, ముందు అప్లై చేసిన వాడు వెయిట్ చేస్తున్నాడా? ఏ విధంగా చేస్తున్నారు? ఈ విషయంలో అయోమయంగా, గందరగోళ పరిస్థితి ఉంది, అవినీతి చెలరేగి పోతుందని ఈ విషయాలపై దృష్టిపెట్టండని చెబుతున్నాను.

అధ్యక్షా, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అంటే it is not IT Sector. ఇండస్ట్రియల్ ప్రమోషన్ అంటే బేసిక్‌గా మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంట్రప్రెన్యూర్స్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫిగర్స్ మీకు ఇస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఉన్న ఎంట్రప్రెన్యూర్స్‌లో ముప్పై శాతం సిక్ అయిపోయాయి. లేక సిక్ అయ్యే పరిస్థితులలో ఉన్నాయి. వీటికి సంబంధించి ఏ విధమైన చర్య తీసుకుంటారు. ఎంట్రప్రెన్యూర్స్ అందరినీ పిలిచి, బ్యాంకర్స్‌తో కోఆర్డినేట్ చేసి క్రెడిట్ ఫెసిలిటీస్ గురించి మాట్లాడవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలపై పెట్టింది. ఏ జిల్లాలో ఈ డీఐసీ మీటింగ్స్ అవుతున్నట్లుగా ఎవరికీ సమాచారం లేదు. అదే విధంగా భారతప్రభుత్వం ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ క్రింద మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంట్రప్రెన్యూర్స్‌కి ప్రయారిటీ సెక్టార్ లెండింగ్‌లో ఇవ్వాలని దాంట్లో కొంత బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. జిల్లాలలో ఇండస్ట్రియల్ ప్రమోషన్స్ కమిటీ చర్చించడం లేదు. అదే విధంగా రాష్ట్రస్థాయిలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై ప్రస్తావించలేదు. ముద్ర అనే పథకం ఉంది. భారతప్రభుత్వం మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రిసోర్స్ ఫైనాన్షియల్ ఏజెన్సీ గురించి ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎటువంటి ఇనీషియేటివ్స్ తీసుకోలేదు.

**3.20 మ.** ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్స్ కోసం స్టాండ్ అప్ ఇండియా అనే కార్యక్రమం ప్రారంభించి చాలా రోజులైంది. కానీ మన రాష్ట్రంలో ఆ పథకం నడుస్తుందో, లేదో ఎవరికీ తెలియదు. అదే విధంగా మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేజర్ యూనిట్స్ ఏమైనా వచ్చాయా? నాకు తెలిసి మీరు స్వయంగా వెళ్లి శంకుస్థాపన చేసిన మైక్రోమ్యాక్స్ కూడా ఇపుడు ఉత్పత్తి తగ్గించి మూసివేసేందుకు వారు ప్రయత్నిస్తున్నారని మాకున్న సమాచారం. మ్యానుఫాక్చరింగ్ పరిశ్రమలపై ఈ ప్రభుత్వం శ్రద్ధ పెట్టడంలేదని మనవి చేస్తున్నాను. హైదరాబాద్–వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ పెడతామని మీ పార్టీ మేనిఫెస్టోలో ఉంది. కానీ ఆ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లుగా ఎవరికీ కనబడడంలేదు. నిజంగా మన రాష్ట్రంలో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్ పెద్దఎత్తున రావాలంటే డ్రైపోర్టు ఏర్పాటుచేయాలి. డ్రైపోర్టు స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నట్లుగా మాకేమీ కనిపించడంలేదు. అదే విధంగా ఎమ్ఎస్ఎమ్ఈ ఇన్సెంటివ్స్ క్లెయిమ్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా మనవిచేస్తున్నాను.

ఐ.టి. సెక్టార్‌లో మనం ఆయా సంస్థల స్థాపనకు వసతులు కల్పిస్తున్నామో వారు లెక్కలు చెప్పిన స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగడంలేదనేది చేదు నిజం. దయచేసి ఈ విషయంలో తప్పనిసరిగా పరిశీలించాలి. ఆయా ఐటీ సంస్థలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టికేంద్రీకరించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో లక్షలాది మంది రైస్ మిల్లులలో పనిచేస్తున్నారు. వారి ఉద్యోగాలు అంత ఆకర్షణీయమైనవి కాదు. ఎంట్రప్రెన్యూర్స్ కూడా కోట్ల రూపాయలు వెచ్చించి మిల్లులు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వల్ల ప్రస్తుతం తెలంగాణలో రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ చాలా సంక్షోభంలో ఉంది. కొంత మార్కెటింగ్ సంక్షోభం కూడా కారణం కావచ్చు. కానీ ఇండస్ట్రియల్ ప్రమోషనల్ పాలసీలో రైస్ మిల్ ఇండస్ట్రీని కూడా ఆదుకోవడానికి మీరు చర్యలు తీసుకోవాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితే తలెత్తితే విద్యుత్‌తోబాటు ఇతర సబ్సిడీలు అందించి రైస్ మిల్ ఇండస్ట్రీని ఆదుకొన్నామన్న సంగతి గుర్తు చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, టిఎస్ఐపాస్‌పైన జరిగిన లఘుచర్చలో సభ్యులు సంపత్‌గారు, కౌసర్‌గారు, రామచంద్రారెడ్డి

గారు, రేవంత్ రెడ్డిగారు, అజయ్ గారు, సున్నం రాజయ్య గారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు తదితరులు మాట్లాడారు. వారు చేసిన విమర్శలను కూడా సద్విమర్శలుగా తీసుకుంటూ వారి అమూల్యమైన సలహాలను కూడా పరిగణనలోకి తీసుకుంటాం. టిఎస్ఐపాస్ గురించి గానీ, తెలంగాణలో జరుగుతున్న పరిశ్రమల పురోగతి గురించి కానీ మాట్లాడే ముందు ముందుగా మనం ఎక్కడనుంచి ప్రారంభమయ్యామో కూడా ఒకసారి గుర్తుంచుకోవాలి. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం సమైక్య రాష్ట్రంలో ఒక బలమైన ప్రచారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదు చుట్టుపక్కల పెట్టుబడిదారులకు రక్షణ ఉండదని, కొత్తగా పెట్టుబడులు రాకపోవడంతో ఇక్కడ పెట్టిన పెట్టుబడులు కూడా వెనక్కిపోతాయని రకరకాల ప్రచారం జరిగిన విషయం గుర్తుచేస్తున్నాను. చాలామంది పెద్దలు ఇపుడు స్మాల్ అండ్ మైక్రో మీడియం ఎంట్రపెన్యూర్స్ గురించి మాట్లాడారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌లో వివిధ వర్గాల ప్రజలు తమ బాధలను వ్యక్తం చేయడానికి ధర్నాలు చేస్తుంటారు. అదే విధంగా పారిశ్రామికవేత్తలు కూడా ధర్నా చౌక్‌కు వెళ్లి మహాప్రభో, మాకు కరెంటు ఇవ్వండి, మీరు నాణ్యమైన కరెంటు ఇస్తే ఎక్కువ ధర చెల్లించి అయినా కొనుక్కుంటామనే దుస్థితి ఆనాడు ఉంది. ఇక్కడ జరిగింది కేవలం అధికార మార్పిడి కాదు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వేరుపడిన తరవాత కొత్త రాష్ట్రంగా ఎన్నో బాలారిష్టాలు దాటుకుని, అవరోధాలను అధిగమించి శరవేగంగా పారిశ్రామిక రంగంలో ముందుకు పోతున్నాం. మనకు రెండు రకాల దృక్కోణాలుంటాయి. పున్నమినాటి చంద్రుని చూస్తే కొంతమందికి చందమామ ఎంత తెల్లగా ఉంది, ఎంత ప్రశాంతంగా ఉందని అనుకుంటారు. కొంతమంది మాత్రం ఆ చందమామలో మచ్చలు వెతకడానికి ప్రయిత్నిస్తుంటారు. మా సోదరులు చాలా మంది ఈ విషయంలో మాట్లాడారు. ఈ విషయమై నేను శాసనపరిషత్తులో కూడా మాట్లాడాను. ఆ సభలో చాలా మంది సభ్యులు మాట్లాడుతూ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు, విమర్శలు కూడా చేశారు కానీ ఒక మంచి పాలసీ తీసుకొచ్చినందుకు ప్రభుత్వానికి అభినందనలు కూడా తెలిపారు. కానీ ఈ సభలో దురదృష్టవశాత్తు ఆ పరిస్థితి లేదు. దాని జోలికి నేను పోను కానీ ఒకటి మాత్రం వాస్తవం. ఎవరు ఏమనుకున్నా భారతదేశంలోని ప్రతి పారిశ్రామికవేత్త, పారిశ్రామిక గ్రూపులు తెలంగాణను భారతదేశంలో ఒక ఆదర్శ రాష్ట్రంగా పేర్కొంటున్న మాట వాస్తవం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు, వారి నేతృత్వంలో టీఎస్ఐపాస్ అనే చట్టం తీసుకొచ్చింది. పారిశ్రామిక అనుమతులివ్వడంలో ఒకనాటి లైసెన్స్ రాజ్, పర్మిట్ రాజ్‌ను పోల్చి చూసినట్లయితే దీనిని ఒక విప్లవాత్మకమైన మార్పు అని చెప్పక తప్పదు. టీఎస్ఐపాస్ ద్వారా పారిశ్రామికవేత్తల పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ we are conferring a right on them. స్వీయ ధ్రువీకరణ ఈ దేశంలో ఎక్కడా లేదు. ఒక పారిశ్రామికవేత్త మన రాష్ట్రానికి వచ్చి పెట్టుబడి పెడతానుంటే, as long as you believe that you were in compliance of law of the land. మీకు ఏ అనుమతి కూడా అవసరం లేకుండా నేరుగా మొదటిరోజే మీ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు అని మన దేశంలోని అన్ని రాష్ట్రాలలో మన రాష్ట్రం సంస్కరణలలో గొప్ప ముందడుగు వేసింది. గౌరవ సహచర సభ్యులెవరైనా ఈ విషయాన్ని ప్రస్తావిస్తారని అనుకున్నాను. వారు చెప్పలేదు కానీ భారత ప్రధాని నరేంద్ర మోదీగారు స్వయంగా ఈ–ప్రగతి సమీక్షలో ఇతర రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు అందరి సమక్షంలో మన రాష్ట్రాన్ని ప్రస్తుతించి అన్ని రాష్ట్రాలూ ఈ విధానాన్ని చూసి నేర్చుకోవాలని సూచించారు. గతంలో లైసెన్స్‌రాజ్, పర్మిట్ రాజ్‌లు ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వాలు రెడ్ టేపిజంతో వేధించాయి. గతంలో బ్యూరోక్రసీ ఎంత తీవ్రమైన ఆంక్షలు విధిస్తుందో మనకు తెలుసు. ఆనాటి ప్రభుత్వాలు రెడ్ టేపిజంతో వేధిస్తే తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలోనే ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా ఎర్ర తివాచి పరచి మరీ స్వాగతం పలుకుతుంది. తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. చైనాలో ఒక సామెత ఉంది. ప్రతి మనిషికి అవసరమైన చేపను ప్రభుత్వమే అందిస్తే మనిషి ఆరోజు వరకే ఆకలి తీర్చుకోగలుగుతాడు. కానీ చేపలు పట్టడం నేర్పిస్తే వారికి స్వయం ఉపాధి లభిస్తుంది, వారితోబాటు వారి మీద ఆధారపడిన వారికి కూడా ఆకలి తీర్చగలుగుతారనే విధానానికి అనుగుణంగా మా పాలసీలకు రూపకల్పన చేసుకుంటున్నాం. అందుకే నైపుణ్య శిక్షణకు సంబంధించి పెద్ద పీటవేస్తున్నాం. కొత్త రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే సహజంగా కొన్ని ప్రశ్నలు అడుగుతారు. మీ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయి? పెట్టుబడులు పెడితే తరవాత రిటర్న్స్ వస్తాయా, లేదా అని చూస్తారు. భారతదేశంలోనే చెప్పుకోదగిన పద్ధతులలో గౌరవ హోంమంత్రి నరసింహారెడ్డిగారు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో పెట్టిన పెట్టుబడులు రావు, నష్టపోతారని చేసిన విషప్రచారం జరిగిందో, అదే తెలంగాణలో, అదే హైదరాబాదులో అదే తెలంగాణలో పెద్దఎత్తున పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయంటే

ఇక్కడ శాంతిభద్రతలు అద్భుతంగా ఉండటమే దానికి కారణమని తెలియజేస్తున్నాను.

**3.30 మ.** దానితోబాటు సహజంగా అడిగే కొన్ని ప్రశ్నలుంటాయి. దానిలో పవర్‌సప్లై ఒకటి. గతంలో పవర్ సప్లై ఏవిధంగా ఉన్నదనే విషయాన్ని ఇంతకు ముందే నివేదించాను. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి గారి నేతృత్వంలో పరిశ్రమలే కాకుండా ఏ పారిశ్రామికవేత్తలైతే ఇందిరాపార్కు దగ్గర ధర్నాలు చేశారో వారందరిని విద్యుత్ కోతల నుంచి బయటకు తీసుకొచ్చి, వారి పరిశ్రమలను మూడు షిఫ్ట్‌ల్లో పనిచేస్తామంటే, నాణ్యమైన విద్యుత్‌ని 24 గంటల పాటు ఇస్తున్నాము. ప్రోత్సహకాల విషయంలో మాకు ఏ రకమైన ప్రోత్సహకాలు ఇస్తారు, ఇతర రాష్ట్రాలతో, ఇతర దేశాలతో మీరు పోటీపడాలని అడుగుతారు. యాపిల్ కంపెనీ తమ కార్యాలయాన్ని క్యాలిఫోర్నియా బయట ప్రారంభించాలనుకున్నప్పుడు కేవలం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నైని మాత్రమే పోల్చి చూడలేదు. ప్రపంచంలోని 28 దేశాల్లోని వివిధ సెంటర్లలోని హంగులను, అక్కడి ప్రోత్సహకాలను పరిస్థితులన్నింటిని బేరీజు వేసుకొని చివరకు హైదరాబాద్‌కు వచ్చారనే మాటనెందుకు చెబుతున్నానంటే ఈ రోజు మన పోటీ కేవలం పక్క రాష్ట్రాలతో కాదు. మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ సెక్టార్లలో మనం ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి ఉంది. The competition between Chennai and Shanghai is not any more or Hyderabad and Hong Kong any more. ప్రపంచంలోని ఇతర కేంద్రాలేవైతే ఈ పెట్టుబడులను ఆకర్షించడానికి పోటీ పడుతున్నాయో వాటన్నింటిని అధ్యయనం చేసి అందరికి నచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది. No individual or institution is a repository of wisdom. మాకన్ని తెలుసుకునేవారికి కొత్త ఆలోచనలు రావని ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతారు. టిఎస్ఐపాస్ చట్టాన్ని రూపొందించే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆనాటి పరిశ్రమల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, ప్రస్తుతం ఏ పరిస్థితులున్నాయని, రేపు తెలంగాణలో పెద్ద ఎత్తున ఉపాధి రావాలంటే ఏ రకమైన పరిశ్రమలు రావాలని, ఏ రకమైన మెసలుబాట్లు కల్పించాలనే ఉద్దేశంతో మహిళ పారిశ్రామికవేత్తలతో, డిక్కి, ఫిక్కి, సిఐఐ, ఫ్యాప్సి మొదలైన సంస్థలతో కొలాబరేటివ్ పద్ధతిలో 7 గంటలపాటు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భాగస్వామ్య పద్ధతిలోనే పరిపాలన సాగాలని ఈ ప్రభుత్వం విశ్వసిస్తున్నది. మాకే అన్ని తెలుసనే అహంకారం లేనందునే అందరి సలహాలు, సూచనల సమాహారంగానే ఈ చట్టాన్ని రూపొందించామని తెలియజేసున్నాను. సీనియర్ రాజకీయ వేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఒక యాజిటేషన్ నుంచి అడ్మినిస్ట్రేషన్ వైపుకు ఇంత ఈజీగా రావడం అసాధరణం. ఆందోళనకారుడిగా, ఉద్యమకారుడిగా, ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి గారు గుర్తింపు పొందారు. రెండున్నర సంవత్సరాల అతిస్వల్ప వ్యవధిలో మనం ఈ రోజు ఉద్యమ పంథ నుంచి పరిపాలన పంథాకు వచ్చి ఎన్నో ప్రశంసలు పొందాము. మూడు సంవత్సరాల కింద చాలా మంది ఈ విషయాన్ని నమ్మలేదు. ప్రధానమంత్రి గారి నుంచి, సిఎన్‌బిసి టివి వారు మోస్ట్ ప్రామిసింగ్ స్టేట్‌గా తెలంగాణను గుర్తించిన విషయం కాని, మెర్సర్ క్వాలిటి ఆఫ్ లివింగ్ ప్రతి సంవత్సరం సర్వే చేస్తుంది. 2014-16 వరకు బెస్ట్ క్వాలిటి లివింగ్ ఉండే సిటీగా హైదరాబాద్‌ను ఎంపిక చేసింది, ఇండియా టుడే చేత స్టేట్ ఆఫ్ స్టేట్, స్టేట్ విత్ బెస్ట్ సోషల్ ఇన్‌క్లూజన్‌లో భాగంగా బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లో భాగంగా, స్టార్టప్ ఇండియా రంగంలో స్కోచ్ ఛాలెంజర్ అవార్డ్‌లు, ఇలా చెప్పుకుంటే చాలా ఉన్నాయి. గౌరవ ప్రతిపక్షసభ్యులు గుర్తించడానికి ఇష్టపడకపోయినా మాకొచ్చిన అతిపెద్ద అవార్డ్- ప్రజలు. ఈ రెండున్నరసంవత్సరాల్లో ఏ సమయంలో ప్రజల తీర్పు కోరాల్సినవచ్చినా అడుగడుగునా ఘంటాపథాన గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వాన్ని సమర్థిస్తూ ప్రజలిచ్చిన తీర్పును అతిపెద్ద సర్టిఫికేట్‌గా తీసుకుంటాము.

(అంతరాయం)

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కూడా కొంతమంది మాట్లాడుతూ, ఇందులో ఏం గొప్పగా చేశారనే విధంగా మాట్లాడారు. ఈ రోజు డిఐపిపి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్‌వారు అన్ని రాష్ట్రాల మధ్యన పోటీపెట్టారు. భారతదేశం అంటేనే it is very difficult country to do business అనే అభిప్రాయం ఉంటుంది. ఇక్కడ ఉన్నటువంటి రెడ్‌టేపిజమ్, బ్యూరోక్రసి, బిజినెస్ పెట్టుబడులకు ప్రతిబంధంకంగా ఉంటుందనే అభిప్రాయం, సర్వత్రా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నదనేది వాస్తవమే. ఆ పరిస్థితి నుంచి బయటపడాలంటే, భారతదేశం గణనీయమైన పురోగతి సాధించాలంటే, పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరగాలంటే రాష్ట్రాల మధ్యన ఆరోగ్యకరమైన పోటీ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో డిఐపిపి ఈ కార్యక్రమాలు తీసుకుంది.

2014-15వ సంవత్సరంలో మీకు 13వ ర్యాంకు వచ్చిందని ఒక సోదరులు మాట్లాడారు. ఆనాడు మనకు భారతదేశంలో 13వ ర్యాంకు వచ్చింది. ఆ ర్యాంకు వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి

నుంచి మొదలుపెట్టి ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో ప్రతిఒక్కరు ముదనపడ్డాము. ఇంత చక్కటి, పారదర్శకంగా, అవినీతి రహితంగా పాలన జరుగుతుంటే మనకెందుకు ఈ ర్యాంకు వచ్చిందని బాధపడి అందరం కలిసి ఆలోచించుకున్నాము. గడిచిన 9నెలల్లో ఎన్ని రకాల కార్యక్రమాలు చేపడితే ఈ ఫలితం వచ్చిందనే విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారి స్థాయి నుంచి ముఖ్యకార్యదర్శి, ప్రధాన కార్యదర్శి స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 66 సమావేశాలు జరిగాయి. ఇందులో దాదాపు 22 గవర్నమెంట్ డిపార్టుమెంట్ ఇంక్లూడ్ అయ్యాయి. 26 లెజిస్లేషన్స్‌ను సవరించుకున్నాము. 58 కొత్త జి.ఒ లను, 128 సర్క్యులర్‌లు ఇచ్చాము. అల్టిమేట్‌గా 19 ప్రభుత్వశాఖలకి పోర్టల్స్‌ని అభివృద్ధి చేయడమే కాకుండా ఆన్‌లైన్ సర్వీసెస్‌ను లాంచ్ చేశాము. ఇన్ని కార్యక్రమాలను పేపర్ల మీదనే కాకుండా పారదర్శకంగా జరిగేలా చేశాము. ఉదాహరణకు బిపిఎమ్ఎస్‌ను తీసుకురావడమే కాకుండా ఆచరణలో కూడా చేపట్టిన తరువాతనే, కేంద్ర బృందం ఇక్కడకు వచ్చి అధ్యయనం చేసి నిర్ధారించుకున్న తరువాతనే చివరికి ఆ ర్యాంకు మనకు వచ్చింది.

భారతదేశం మొత్తంలోనే ప్రధానమంత్రి స్వరాష్ట్రమైన గుజరాత్‌ని కూడా తోసిరాజని 97.85 శాతం మార్కులతో నెం.1 స్థానానికి తెలంగాణ ఎదిగితే దానిని కూడా ప్రచారానికి వాడుకుంటున్నారని అంటున్నారు. ఆవిధంగా ప్రచారానికి వాడుకోకపోతే తప్పు. ఇంతకష్టపడి మొదటి ర్యాంకు సాధించుకున్న తరువాత, ఇండస్ట్రియల్ పొటెన్షియల్ బ్రహ్మాండంగా ఉన్నదని చెప్పుకోకపోతే తప్పౌతుంది. Ultimately, the industrial promotion is the bounden duty of the Government and employment creation is also the bounden duty of any Government. కాబట్టి తప్పకుండా ఆ దిశగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇండస్ట్రియల్ పాలసీలో విప్లవాత్మక మార్పులు తీసుకున్నాము. చరిత్రలో ఎక్కడా లేవు.

ఈ సంవత్సరంన్నర కాలంలో నేను మూడు సార్లు అమెరికాకు వెళ్లాను. ఈ సందర్భాలో మన టిఎస్ఐపాస్ గురించి చెప్పినప్పుడు వారందరూ అబ్బురపడుతున్నారు. కెపిఎమ్ఎస్‌జి గ్లోబల్ కన్సల్టెన్సీ సర్వీస్ సంస్థ, టాప్ 5 మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ ఫామ్స్‌లో ఒకటి. దాని గ్లోబల్‌ఛైర్మన్ జాన్‌వైవేయర్ గారిని న్యూయార్క్‌లో కలిసిన సందర్భంలో మూడు విషయాలను చెప్పాను. మా రాష్ట్రంలో సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రాసెస్ ఉన్నదని, గవర్నమెంట్‌ని అనుమతులు అడిగే అవసరం లేకుండా నేరుగా మొదటి రోజునాడే దేశ చట్టాలను, రాష్ట్ర చట్టాలను గౌరవిస్తూన్నామని మీరనుకుంటే నేరుగా ప్రారంభించుకోవచ్చని చెప్పాను. మా రాష్ట్రంలో మెగా ప్రాజెక్టులు, రూ. 200 కోట్లకు పైచిలుకు పెట్టుబడి లేదా వెయ్యి మందికి ఉపాధిని ఇచ్చే సంస్థలు మనం అనుమతులిచ్చే క్రమంలో ఒక వేళ 15 రోజుల్లో ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే 16వ రోజు అనుమతి ఇచ్చినట్లే లెక్క అని చెప్పాను. మా రాష్ట్రంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏ అధికారి వల్ల జాప్యమైదైనా అయితే ఆయనకు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెబితే వారు నవ్వి భారతదేశంలో ఏకైక రాష్ట్రం కాదు అమెరికాలో కూడా ఇట్లాంటి రాష్ట్రం లేదని, మాదగ్గర కూడా ఇంత గొప్ప పాలసీని చూడలేదని ఆయన చెప్పారు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది పెద్దలు మాలాంటి మంత్రులను, ప్రతినిధులను చూసినవారే ఈ విధంగా చెబుతున్నారు.

టిఎస్ఐపాస్‌లో భాగంగా ఒక మంచి చట్టం రూపొందించడంతో సరిపోదు. అన్ని హంగులు, భూ, నీటి లభ్యత ఉండాలి. భూలభ్యత విషయంలో ముఖ్యమంత్రి గారు వివిధ విభాగాలతో ఒకసమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యంగా లేని, పరిశ్రమలకు యోగ్యంగా ఉన్న 1.5 లక్షల ఎకరాలను గుర్తించి టిఎస్ఐఐసి లో ఉంచాము. ఏ పెట్టుబడిదారుడు వచ్చినా వాటిని చూపించి అందులో పరిశ్రమలు పెట్టడానికి స్వాగతిస్తున్నాము. నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి గారు పాదర్శకతతో, దార్శనికతతో ఆలోచించి త్రాగునీళ్లిచ్చే మిషన్ భగీరథ ద్వారా 10 శాతం నీటిని పారిశ్రామిక అవసరాల కోసం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వాటర్, ల్యాండ్, పవర్, చట్టాలు రూపొందించి ప్రోత్సాహకాలందించే విషయంలో, ప్రొగ్రెస్సివ్ పాలసీస్ విషయంలో భారతదేశంలోనే కొత్త స్టాండర్డ్స్‌ని, బెంచ్ మార్క్‌లను రూపొందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం అని చెబుతున్నాను.

**3.40 ము.** ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని సెక్టార్లలో పెట్టుబడులు ఆహ్వానించలేదు. ఒక 14 స్పెసిఫిక్ సెక్టార్లలో ఇన్వెస్టిమెంట్స్ ఆహ్వానిస్తున్నాము. అందులో బయో టెక్నాలజి, లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ ఇండస్ట్రీస్, బల్క్ డ్రగ్స్, ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజి, బయోమెడికల్ సెక్టార్లు, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, అగ్రికల్చర్ అండ్ అలైడ్ సెక్టార్లు, ఫుడ్ ప్రాసెసింగ్, డైరీ ఇండస్ట్రీ, పౌల్ట్రీ, ఆటోమొబైల్ సెక్టారు, టెక్స్‌టైల్స్, ప్లాస్టిక్స్, ట్రాన్స్‌పోర్టేషన్, లొజిస్టిక్స్, ఫౌండరీస్, జెమ్స్ అండ్ జువెలరీ, రెన్యూవబుల్ ఎనర్జీస్, వేస్ట్ మేనేజ్‌మెంట్, డ్రైపోర్ట్స్, మినరల్ ఇండస్ట్రీస్,

గుడ్ బేస్డ్ ఇండస్ట్రీస్ ఈవిధంగా మొత్తంగా 14 రకాల సెక్టార్లలో మన పాలసీని, ప్రోగ్రెసివ్ నేచర్‌ని చూపించి పెట్టుబడులను ఆహ్వానిస్తుంటే, టిఎస్‌ఐపాస్ ద్వారా ఈ పెట్టుబడులు వస్తున్నాయి.

భూములు విచ్చల విడిగా ఇస్తున్నారు, ఇచ్చిన భూములు ఎన్ని వినియోగంలోకి వస్తున్నాయి అనే విషయం గమనిస్తున్నారా, మానిటర్ చేస్తున్నారా అని గౌరవ సభ్యులు అడిగారు. మొత్తం రివ్యూ చేసి గత ప్రభుత్వాల భూ కేటాయింపులు ఎన్ని, వాటిలో ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయి, ఎన్ని ఆపరేషనలైజ్ అయ్యాయనే విషయాన్ని గమనించి తెలంగాణ శరవేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మేము అధికార బాధ్యతలు చేపట్టిన తరువాత వెనువెంటనే ఎక్కడైతే విలువైన భూములు ఉన్నాయో, వాటిని ఆపరేషనలైజ్ చేయలేదో, రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రింద వాడుకుందామనే దృక్పథంతో ఉన్నారో అటువంటి 205 పరిశ్రమలకు 724ఎకరాలకు గాను నోటీసులు ఇచ్చాము. ఆ 724 ఎకరాలకు రెండు నోటీసులు ఇచ్చి, ఆపరేషనలైజ్ చేయమని అవకాశం ఇచ్చాము. లేకపోతే వెనుకకు తీసుకుంటామని అని పలుమార్లు నోటీసులు ఇచ్చిన తరువాత అందులో కొంత మంది ముందుకు వచ్చారు. కొంత మంది ముందుకు రాలేదు. మొత్తంగా 698 ఎకరాలు వెనుకకు తీసుకున్నాము. అందులో బ్రాహ్మణి ఎస్ఇజెడ్‌లో 250 ఎకరాలు, ఇందుటెక్‌లో 250 ఎకరాలు, హిందుజ ఫౌండరీలో 60ఎకరాలు, విజువల్ సాఫ్ట్ అనే ఐటి కంపెనీ నుండి 7 1/2 ఎకరాలు, సైబరాబాద్ బయోటెక్ సంస్థ నుండి 25 ఎకరాలు, లోన్‌జా అనే కంపెనీ నుండి 10 ఎకరాలు వాపస్ తీసుకున్నాము. సెక్టార్‌వైజ్ పెట్టుబడులను ఆహ్వానించడమే కాకుండా తెలంగాణలో గతంలో ఉన్న 10 జిల్లాల్లో, ఏ జిల్లాలో ఏ రకమైన వనరులు ఉన్నాయి, వాటిని ఏ రకంగా వాడుకునే అవకాశం ఉంటుందో ఆ విధంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నాము. అదిలాబాద్‌లో సిమెంట్, సిరామిక్, పేపర్, కలప, అటవీ ఆధారిత పరిశ్రమలు, కరీంనగర్‌లో ఫెర్టిలైజర్స్, గ్రానైట్, జౌళి, విత్తన శుద్ధి, ఐటి వంటి సంస్థలు, నిజామాబాదులో ఫుడ్ ప్రాసెసింగ్, స్పైస్ పార్క్- ఈ రకంగా ప్రతి జిల్లాల్లో రిసోర్స్ మ్యాపింగ్ చేశాము. తద్వారా పారిశ్రామికీకరణకు ఎవరు ముందుకు వచ్చినా కేవలం హైదరాబాదు కేంద్రంగా మాత్రమే పెట్టుబడులు పెట్టే విధంగా కాకుండా మొత్తం తెలంగాణ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎక్కడికక్కడ ఉపాధి అవకాశాలు లభించే విధంగా కార్యక్రమాలు చేపట్టాము. జిల్లాలు, సెక్టార్స్ మాత్రమే కాకుండా ఒక ఫోకస్డ్ ఎఫర్ట్ ఉండాలనే ఉద్దేశంతో కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టాము. అందులో అతి ముఖ్యమైనది హైదరాబాదు ఫార్మాసిటి. హైదరాబాద్ ఫార్మాసిటి గురించి ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో కూడా సవివరంగా చెప్పాను. మొత్తంగా 12వేల పైచిలుకు ఎకరాలు ఉండాలి. కనీసం 12వేల పైచిలుకు ఎకరాలు ఉంటే, నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యానిఫ్యాక్చరింగ్ జోన్‌గా(ఎన్ఐఎమ్‌జెడ్)కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుంది తద్వారా ఎగుమతుల విషయంలో కొన్ని ప్రోత్సాహకాలు అధనంగా వస్తాయి. కుదిరితే కొంచెం ఎక్కువైనా సేకరించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ ఫార్మాసిటీని ఒక కాంప్రెహెన్సివ్ ఎండ్ టు ఎండ్ క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తున్నాము. ఇది భారత దేశంలో ఎక్కడా జరగని ప్రయత్నం. గౌరవ ముఖ్యమంత్రి గారు, ఎనర్జీ మంత్రి గారు చైనాలోని సుచావ్ ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించి, అధికారుల బృందాన్ని పంపి తదనంతరం సింగపూర్‌లో టువాస్ ఇండస్ట్రియల్‌సిటీకి వెళ్లి పరిశీలించి ఫార్మాసిటి అనేది అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నాము. టువాస్ ఇండస్ట్రియల్ సిటీకి పోతే అక్కడ ఔషధ పరిశ్రమ ఉన్నట్టు కనిపించదు. అక్కడ గాలిలో వాసన ఉండదు, వాతావరణంలో కూడా మార్పు ఉండదు. మన వద్ద యూనిట్స్ ఉన్న చోటకి అంటే పటాన్‌చెరు, పాశమైలారం వంటి ప్రాంతాలకు వెళినప్పుడు అక్కడి నీళ్లు చెడిపోవడం వివిధ రకాల కంప్లెయింట్స్ చూస్తుంటాము. అలాంటి పరిస్థితి లేకుండా జీరో లిక్విడ్ డిస్చార్జ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయాలనే ఒక బృహత్తరమైన కార్యక్రమం పెట్టుకున్నాము. చుట్టు ప్రక్కల వారికి వాసన లేకుండా మరొక ఆలోచన కూడా చేస్తున్నాము. కొత్తగా హైదరాబాద్ చుట్టూ వచ్చే పరిశ్రమల్లో లివ్ వర్క్ లెర్న్ అండ్ ప్లే అనే కాన్సెప్ట్‌తో టౌన్‌షిప్స్ డిజైన్ చేయండని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్తున్నారు. తద్వారా హైదరాబాదు సిటీని డికంజెస్ట్ చేయడం, ఎక్కడికక్కడ కౌంటర్ మ్యాగ్నెట్స్ డెవలప్ చేయడం, ఆయా ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులు అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే విధంగా 12వేల ఎకరాల పైచిలుకు ఫార్మాలో కేవలం అక్కడ పని చేసే ఉద్యోగులు మాత్రమే ఉండే విధంగా కాకుండా పూర్తి స్థాయి కాంప్రెహెన్సివ్ టౌన్‌షిప్‌గా అంటే అక్కడే పిల్లలు చదువుకునే విధంగా ఫార్మా యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేయలని ఎందుకంటే మానవ వనరులు ముఖ్యం, పిల్లలకు ఉద్యోగాలు రావడం ముఖ్యం అనే ఉద్దేశంతో మంచి ఫార్మా యూనివర్శిటీని నెలకొల్పాలన్న ఉద్దేశంతో పనులు చేపడుతున్నాము.

మేడమ్ గీతా రెడ్డి గారు ఇండస్ట్రీస్ మినిస్టరుగా పని చేశారు. జహీరాబాదు నిమ్స్‌కి కూడా ఇన్ ప్రిన్సిపల్ అప్రూవల్ వచ్చింది. ఆ విషయంలో ఇప్పటికే 2800 ఎకరాల భూమిని సేకరించాము. మిగతా భూమిని కూడా సేకరించే ప్రయత్నంలో ఉన్నాము. అక్కడ కూడా పారిశ్రామికీకరణను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాము.

ఏ నేత కార్మికులైతే గతంలో వరంగల్ నుంచి వలస పోయి సూరత్, షోలాపూర్, బివాండి, ఇంకో చోట పని చేస్తున్నారో వారందరి అభ్యర్థన మేరకు గతంలో ఆజంజాహి మిల్లు మూత పడిన స్థానంలో వరంగల్ జిల్లాకు అతి సమీపంలో వారికి సాంత్వన చేకూర్చే విధంగా 2000 ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్కును కూడా ఏర్పాటు చేయబోతున్నాము. ఇప్పటికే 1200 పైచిలుకు ఎకరాల భూమిని సేకరించాము. తొందరలోనే శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నాము. ఫైబర్ టు ఫ్యాబ్రిక్ ఎండ్ టు ఎండ్ యాక్టివిటీస్ జరగాలి అనే ఉద్దేశంతో మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయబోతున్నాము. తెలంగాణలో 60 లక్షల బేళ్ల ప్రత్తి ఉత్పత్తి జరుగుతుంటే కేవలం 10 లక్షల బేళ్లను మాత్రమే మనం ఉపయోగిస్తున్నాము. మిగతా 50 లక్షల బేళ్లను తమిళనాడు, గుజరాత్ వంటి వేరొక రాష్ట్రాలకు తరలిస్తున్నాము. ఈ మధ్య కాలంలో స్పిన్నింగ్ మిల్ అసోసియేషన్ వారితో ఒక సమావేశం ఏర్పాటు చేస్తే, తెలంగాణ కాటన్‌ను ఒకప్పుడు గుజరాత్ కాటన్‌తో సమానంగా చూసేవారని అన్నారు. తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రత్తిని భారత దేశంలోనే అతి నాణ్యమైన ప్రత్తిగా స్పిన్నింగ్ మిల్స్, జిన్నింగ్ మిల్స్ వారు భావిస్తున్నారు. అందుకే ఫైబర్ టు ఫ్యాబ్రిక్ అనే కాన్సెప్ట్‌తో జిన్నింగ్, స్పిన్నింగ్, అపారల్ పార్క్, టెక్స్‌టైల్, విశ్వవిద్యాలయంతో సహా అన్నింటినీ ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నాము. అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నాము. దానికి "ఐ అండ్ ఎల్‌ఎఫ్ఎస్"తో భాగస్వామ్య పద్ధతిలో ఒక కార్యక్రమాన్ని చేయబోతున్నాము. మేక్ ఇన్ ఇండియా పేరిట కేంద్ర ప్రభుత్వం లాంచ్ చేసిన దానిలో ముఖ్యంగా మ్యానిఫ్యాక్చరింగ్ సెక్టార్ గురించి గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఇతర పెద్దలు అడిగారు. టెక్స్‌టైల్ మ్యానిఫ్యాక్చరింగ్, మెడికల్ డివైజెస్ మ్యానిఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ మ్యానిఫ్యాక్చరింగ్ ఈ విధంగా ఏ మ్యానిఫ్యాక్చరింగ్ అయినా స్థానికంగా బ్లూకాలర్ స్కాలర్‌షిప్ వస్తుంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు 95 శాతం వరకు వచ్చే అవకాశం ఉంది. ఆ ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున మెడికల్ డివైజెస్ పార్కును అత్యంత సమీపంలో హైదరాబాదు రింగ్ రోడ్డును ఆనుకుని 200 ఎకరాల్లో ప్రస్తుత సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ వద్ద ఏర్పాటు చేయబోతున్నాము. ఇప్పటికే అడ్వోమెట్ అనే సదస్సులో అమెరికాలో 500 మెడికల్ డివైజెస్ కంపెనీలు వస్తే తెలంగాణకు సంబంధించి ఒక ప్రజెంటేషన్ ఇచ్చాము. భారత దేశం వైపు దృష్టి సారించే ఏ ఒక్క పెట్టుబడి దారి అయినా మొదటి ప్రయారిటి తెలంగాణకు ఇవ్వాలనే లక్ష్యంతో విస్తృతమైన ప్రచారాన్ని చేస్తున్నాము. దానికి కూడా సానుకూలమైన ఫలితాలు వస్తున్నాయి. త్వరలోనే మెడికల్ డివైజెస్ పార్కును కూడా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. మనకు రెండు ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయి. మ్యానిఫ్యాక్చరింగ్ రంగంలో రావిలాలలో గాని, కృష్ణారెడ్డిగారి నియోజక వర్గం మహేశ్వరంలో గాని, కిషన్ రెడ్డి గారి నియోజక వర్గంలో గాని ఈ రెండు ఇఎంసిలు ఏర్పాటు చేశాము. గతంలో ఇఎంసిలు వచ్చి ఉన్నాయి కాని వాటిలో ఏ ఒక్క కంపెనీ కూడా రాలేదు.

**3.50 ము.** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు సెల్‌కాన్, మైక్రోమ్యాక్స్, కెనడియన్ కంపెనీ డాటావిండ్, యూరోపియన్ కంపెనీ థామ్సన్ అనేది కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. మైక్రోమ్యాక్స్ కంపెనీ మూసేయడానికి సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులు మాట్లాడారు. మొదటి దశలో మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోసం వచ్చారు, రెండవ దశలో చైనాలో గల ఆర్‌అండ్‌డి సెంటర్‌ని ఇక్కడికి షిఫ్ట్ చేయబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాల వల్ల మిగిలిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్‌ను కూడా ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. ఉన్న ఉత్పత్తిని మూడు రెట్లు పెంచుతూ, పెద్ద ఎత్తున ఉపాది అవకాశాలను కల్పించబోతున్నారని తెలియజేస్తున్నాను. మహిళా పరిశ్రామికవేత్తలకి ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో సుల్తాన్‌పూర్ వద్ద 50 ఎకరాల్లో, దాదాపు 30 శాతం కన్నా విలువతో ప్రత్యేకమైన పార్కును ఏర్పాటు చేయదలచుకుందని తెలియజేస్తున్నాను.

మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో లెదర్ పార్కుల విషయాలను తెలిపాను. జనగాము జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతంలో ఇతర మినీ లెదర్ పార్కులకు అనుసంధానం చేసి మెగా లెదర్‌పార్కును ఏర్పాటు చేయబోతున్నాము. ప్రభుత్వం ఒక ఫర్నీచర్ పార్కును ఏర్పాటు చేసే దిశలో కార్యక్రమాన్ని ప్రారభించింది. ఇది ప్రాథమిక దశలో ఉంది. చిన్న, మధ్య తరహా ఐటి పరిశ్రమల కోసం ఐటి పార్కులను కూడా ప్రారంభించబోతున్నాము. అభివృద్ధి కేవలం హైదరాబాద్, హైదరాబాద్ కేంద్రంగా మాత్రమే జరగకుండా ఆటోమొబైల్ రంగంలో ముఖ్యంగా మైక్రో, స్మాల్ ఇండస్ట్రీస్ ఉన్న వాటిని దాదాపుగా 7 చోట్ల ప్రారంభిస్తున్నాము. కరీంనగర్, ఖమ్మం, రామగుండం, మిర్యాలగూడ, మంచిర్యాల, కామారెడ్డి, వికారాబాద్ వద్ద గల కొకటియాలలో 25 నుంచి 30 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నాము. దీని వల్ల ఐటిఐ, డిప్లొమా చదివిన వారికి ఉపాధి అవకాశాలు లభించే విధంగా వారిని ప్రోత్సహించే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు

చేసేందుకు కొన్ని ప్రాంతాలను గుర్తించాము. వీటిలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ని ఒక ముఖ్యమైన సెక్టార్‌గా గుర్తించాము. దీని నిమిత్తమై ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిలోని బుగ్గపాడు అనే గ్రామంలో శంకుస్థాపన చేసిన మొట్టమొదటి రోజు మూడు యాంకర్ యూనిట్‌లను పెట్టి మూడు, నాలుగు నెలల్లో ఉపాధి అవకాశాలు కల్పించ బోతున్నామని తెలియజేస్తున్నాను. అదే విధంగా నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లోని అలంపూర్‌లో నిర్మాణంలో గల ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ కొత్తగా రాబోతోంది. కొత్తగా జనగామ, రంగారెడ్డి, సిరిసిల్ల, మెదక్‌లో కూడా ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నాము.

ముఖ్య మంత్రి గారు తరచూ సీడ్ ప్రాసెసింగ్ పద్ధతిని సీడ్ బౌల్ పద్ధతిలో మలచుకునే అవకాశం ఉంది, కనుక ఇక్రిశాట్ వంటి సంస్థలు తమ అంతర్జాతీయ కేంద్రకార్యాలయాన్ని ఏర్పాటు చేశాయని ఆయన చెబుతుంటారు. ఈ ప్రాంతం విత్తన ఉత్పత్తికి అనువైన ప్రాంతం. ఇక్రిశాట్ అంటే, The International Crop Research Institute for the Semi-Arid Tropics, also does seed testing. కనుక ఇక్కడ గల రక రకాల సాయిల్స్ విత్తన ఉత్పత్తికి అనువైన కేంద్రం. కనుక మెదక్‌లో ఒకటి, సిరిసిల్లలో ఒకటి, కరీంనగర్ ప్రాంతంల్లో ఒక సీడ్ ప్రాసెసింగ్ సెంటర్లను 80 నుంచి 250ఎకరాల్లో ఏర్పాటు చేసుకోబోతున్నాము. నిజామాబాద్‌లో టర్మరిక్, మరియు ఇతర పంటలు ఉన్న వద్ద స్పైస్ పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నాము. ఈ పార్క్ విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము, కాని వారు సానుకూలంగా ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రభుత్వమే ఈ పార్క్‌ను ఏర్పాటు చేయబోతుంది. కొత్త రాష్ట్రమైనప్పటికీ సమగ్రమైన పారిశ్రామిక విధానం ఉండాలన్న ఆలోచనతో ఇండస్ట్రియల్ కారిడార్స్ నిమిత్తం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి ప్రతిపాదనలు పంపి వారితో చర్చిస్తున్నాము. అందులో ఆరు కొత్త ఇండస్ట్రియల్ కారిడార్స్‌ను ప్రతిపాదిస్తున్నాము. హైదరాబాద్–వరంగల్, హైదరాబాద్–నాగ్‌పూర్, హైదరాబాద్–బెంగుళూర్, హైదరాబాద్ – మంచిర్యాల, హైదరాబాద్–నల్గొండ, హైదరాబాద్–ఖమ్మం, వీటిలో మొదటి దశలో హైదరాబాద్–వరంగల్‌ను తీసుకుంటున్నాము. ఇందులో 5 క్లస్టర్స్‌ను గుర్తించాము. భువనగిరి ప్రాంతంలో ప్లాస్టిక్ కాని, ప్యాకేజింగ్ కాని, గ్లాస్ ఇండస్ట్రీస్ కాని, వీటిని ప్రమోట్ చేయబోతున్నాము. ఆలేరు, జనగామ ప్రాంతాల మధ్యలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ మరియు ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రమోట్ చేస్తున్నాము. రామ్‌పూర్, మణికొండ ప్రాంతాల్లో కొత్తగా ఐటి పార్క్‌ను స్థాపించాము. గతంలో హైదరాబాద్‌కి మాత్రమే పరిమితమైన ఐటి కంపెనీలను, వరంగల్ ప్రాంతంలో సెయింట్ అనే సంస్థ 1800మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ఆర్అండ్‌టి ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేసింది. కరీంనగర్‌లో ఎక్లాక్ట్ అనే సంస్థ 400 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఐటి కార్యాలయాన్ని ప్రారంభించింది. నిజామాబాద్, ఖమ్మం ఐటి పార్క్‌లను ప్రారంభించబోతున్నాము. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన రూరల్ టెక్నాలజీ పాలసీ వల్ల కొత్త కంపెనీలను హుజూరాబాద్, జనగామలో కూడా వస్తున్నాయి. హైదరాబాద్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన అభివృద్ధి జిల్లాలకు కూడా వెళుతోందని తెలియజేస్తున్నాను. స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతంలో లెదర్, స్పిన్నింగ్ పార్క్‌లకు అనుసంధానంగా లెదర్ మరియు స్పిన్నింగ్ ఇండస్ట్రీలు. సాయంపేట ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్క్‌లను ఏర్పాటు చేయబోతున్నాము. మొత్తంగా హైదరాబాద్ కారిడార్‌లో ఈ ఐదు సెక్టార్లను గుర్తించి ముందుకు పోతున్నాము. ఆలోచనలు చేస్తూ, పూర్తి స్థాయి అవగాహనతో మంచి విధానాలను రూపొందించి supported by a good policy తో ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను. ఇండస్ట్రియల్ పొల్యూషన్ ఉండకూడదని, ఢిల్లీ పరిస్థితి మన ప్రాంతానికి రాకూడదని, కొంతమంది గౌరవసభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలను రీలొకేట్ చేయాలనే ఉద్దేశంతో రెడ్ మరియు ఆరెంజ్ ఇండస్ట్రీస్, కాలుష్య కారక పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో వాటిని తరలించాలని, గత ప్రభుత్వం 2013లో జీ.ఓ. ఎమ్ఎస్.20ని ఇచ్చారు. ఆ జీఓ అమలుకు మా ప్రభుత్వం కట్టుబడి ముందుకు వెళుతున్నాము. ఔటర్ రింగ్ రోడ్డు బయటకు 1,545 పరిశ్రమలను తీసుకువస్తే ఇక్కడి సమస్య, అక్కడికి వస్తుంది, ఏమి లాభమని అంజయ్య గారు ప్రశ్నించారు. సమస్యను ఒకచోట నుండి మరొక చోటికి తరలించాలనేది మా విధానం కాదు. ఏ సమస్య రాకుండా, సమస్యలను పరిష్కరిస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల కొత్తగా 19 ల్యాండ్ బ్యాంక్‌లను గుర్తించాము. ఈ 19 ప్రదేశాల్లో comprehensive effluent treatment plants ను ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసి, టిఎస్ఐఐసి ద్వారా ఈ రకమైన కార్యక్రమాలు చేసిన తరువాతనే సంతృప్తికర స్థాయిలో ఆ చుట్టు పక్కల గల జనావాసాలకు ఇబ్బంది కలగదని మేము ఆలోచించిన తరువాత, థర్డ్ పార్టీతో వెరిఫికేషన్ చేసిన తరువాతనే ఆ కంపెనీలను తరలిస్తాము. ఒక ఫేజ్డ్ మ్యానర్‌లో

వెళతామని తెలియజేస్తున్నాను. దీనిలో భాగంగా ఇపిటిఆర్ఐ వారి కన్సల్‌టెన్సీ సర్వీసెస్‌లను కూడా తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

కొంతమంది సభ్యులు స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తున్నాయా అని అడిగారు. ఒక మనిషికి రోజు చేప కూర వండిపెడితే, ఆ పూట ఆకలి మాత్రమే తీరుతుంది. కాని ఆ విధంగా కాకుండా చేపలు పట్టుకోవడం నేర్పిస్తే తప్పకుండా, వారు ఇతరుల ఆకలిని కూడా తీర్చగలరనే ఉద్ధేశంతో, నాక్, టాస్క్ వంటి సంస్థలతో ఈ రోజు వేలాది మంది స్థానిక యువకులకు ఉపాదిని కల్పిస్తున్నాము. పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చే క్రమంలో మన పిల్లలకే ఉద్యోగాలు రావాలనే సదుద్ధేశంతో, ఒకవైపు నైపుణ్యా శిక్షణను పెంచుతూ, ఉద్యోగానికి సిద్ధంగా ఉండే విధంగా పిల్లలను తీర్చిదిద్దుతున్నాము. జీవితంలో రెండు ఛాయిస్‌లుంటాయి. అవి మనం సంకుచితంగా ఆలోచించి, మన వారికే ఉద్యోగాలు ఇవ్వాలంటే, మనం అట్రాక్ట్ చేయాలనుకున్న Precision Engineering, Aerospace, Defence, I.T, Life Sciences వంటి పరిశ్రమలు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కనుక జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకుంటూ we can ensure jobs to our children. లేని పక్షంలో పరిశ్రమల అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నాను. ఒకవైపు మన పిల్లలకి నైపుణ్యా శిక్షణను ఇస్తూ, మరోవైపు పెద్ద మొత్తంలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాము.

టి–ప్రైడ్ గురించి చాలామంది సభ్యులు ప్రస్థావించారు. టి–ప్రైడ్ విషయంలో దాదాపు 35 శాతం సబ్సిడీని ఇస్తున్నాము. వాటి యూనిట్‌సంఖ్యను తెలియజేస్తాను. గిరిజన ప్రాంతాల్లో అయితే మరో 5 శాతం ఎక్కువగా, అంటే 40 శాతం అదనంగా ఇస్తున్నాము.

**4.00 సా.** అధ్యక్షా, ఖాయిలా పరిశ్రమల గురించి మాట్లాడారు. ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ కేవలం కొత్తపరిశ్రమల మీదనే కాదు. మూతపడుతున్న పరిశ్రమలు ఖాయిలా పడుతున్న పరిశ్రమలు సిక్ అవుతున్న పరిశ్రమలు గురించి చెప్పాలని సభ్యులు అడిగారు. మొట్టమొదటిసారిగా ఒక రాష్ట్రం నుంచి ఆర్‌బిఐ గవర్నర్‌ను నేరుగా కలసి అయ్యా, స్టేట్‌లెవల్ బ్యాంకర్ల మీటింగ్ పెట్టి అందులో మేము తీసుకున్న వివరాల ప్రకారం మీరు లోన్లు ఇచ్చిన కంపెనీలను మీరు చాలా త్వరగా మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రెనర్స్ అయితే 30రోజుల్లో ఇతర ఎంటర్‌ప్రైనర్స్ అయితే 90 రోజుల్లో మీరు ఎంపిఏ క్రింద డిక్లేర్ చేస్తున్నారు. అది కరెక్ట్ కాదు. మీరు ఈ నిబంధనలను సవరించండి. సర్‌ఫేసీ యాక్ట్ ఏదైతే ఉందో దాన్ని వెంటనే మీరు ఇన్‌టేక్ చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. కొత్తపరిశ్రమలను తీసుకొని రావడానికి దేశవ్యాప్తంగా అంతటా తిరుగుతూ మేము ప్రయత్నాలు చేసే క్రమంలో ఉన్న పరిశ్రమలను మీరు దెబ్బకొట్టవద్దు, కొంత వ్యవధిని ఇవ్వాలని ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ్ రాజన్ గారిని నేరుగా కలసి విజ్ఞప్తి చేశాము. కొత్త గవర్నర్‌గారిని కలిసే ప్రయత్నం చేశాము. కానీ, డీమానిటైజేషన్ ద్వారా ఆయన బాగా బిజీగా ఉన్నారు. త్వరలోనే కలుద్దామని చెప్పారు. వారిని కలసి ఈ విషయాన్ని వారి గమనంలోకి కూడా తీసుకొని వెళుతాము. ఒకసారి పెట్టుబడుల వివరాలు కూడా చెప్పవలసి ఉన్నది. ఎవరు ఏమి చేశారు, ఎవరు ఏమి చేయలేదనే విషయాన్ని చెబుతాను. 2005 నుంచి 2014 వరకు మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా 13,702 పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. ఇవి నా లెక్కలు కావు. ఇవి కూడా చెబుతాను. మళ్లీ గౌరవ సభ్యులకు అనుమానాలు వస్తాయి. These are Reports of Development Commissioner, MSME, Government of India. There is also a Report of Industrial Policy and Promotion by DIPP, Government of India. These are all Reports from Public Domain. 2005 నుంచి 2014 వరకు మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా 13,702 పరిశ్రమలకు గాను పెట్టిన పెట్టుబడులు రూ.29,153కోట్లు. పదేళ్లలో ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు 2,94,311 మందికి ఉపాధి కల్పిస్తాము. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అభివృద్ధితో పోల్చాలి.

తెలంగాణ ఆవిర్భావం తరువాత నేను టిఎస్ ఐ పాస్ ద్వారా 2929 పరిశ్రమలు ఉన్నాయని చెప్పాను. కానీ టిఎస్ ఐపాస్ రాకముందు టిఎస్ఐపాస్ వెలుపల కూడా మొత్తం కలిపి మనం ఇచ్చిన పర్మిషన్లు చూస్తే తెలంగాణ ఆవిర్భావం తరువాత కేవలం రెండున్నర ఏళ్లలో 7379పరిశ్రమలు వచ్చాయి. అందులో పెట్టుబడి మొత్తంగా చూసినట్లయితే ఇందాక నేను చెప్పిన లెక్కకు అదనంగా రూ.34కోట్లు వచ్చాయి. పదేళ్లల్లో అక్కడరాని పెట్టుబడులు రెండున్నర ఏళ్లలోనే తెలంగాణ సాధించిందని నేను చెబుతున్నాను. 2005 నుంచి 2014వరకు 25705 రాయితీలు ప్రతిపాదన కోసం వస్తే రూ.2983 కోట్లు అంటే దాదాపుగా రూ.3వేల కోట్లు మంజూరు చేశారు. అందులో విడుదల చేసింది రూ.1351కోట్లు. గత పాలకులు పోతూ, పోతూ తెలంగాణలో మళ్లీ రూ.750కోట్లు బకాయిలు కూడా వదిలిపెట్టిపోయారు. వాటిని కూడా ప్రభుత్వం క్లియర్ చేస్తున్నది. తెలంగాణ ఏర్పాటు తర్వాత మొత్తంగా ఇన్‌సెన్‌టీవ్స్ గురించి గౌరవ

పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అడిగారు. ఇన్‌సెన్‌టీవ్స్ ఏమి ఇవ్వలేదు. అసలు ప్రోగ్రెస్ లేదని వారు అన్నారు. 11679 ఇన్‌సెన్‌టీవ్స్‌కు ప్రతిపాదనలు వస్తే మొత్తం 1230 కోట్ల సబ్సిడీని మంజూరు చేశాము. 1230 కోట్లతో 1175 కోట్లను ఇప్పటికే విడుదల చేశామని వారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. గత బకాయిలు ఇవి కలుపుకుంటే రూ. 807 కోట్లు గత ప్రభుత్వంలో మాకు వారసత్వంగా వచ్చినవి రూ. 753 కోట్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత దగ్గర దగ్గర మిగతా మొత్తం కలిపితే రూ. 807 కోట్లు ఇవ్వవలసి ఉంది. అది కూడ తప్పకుండా చెల్లిస్తామని గౌరవ పెద్దలకు నేను తెలియజేస్తున్నాను.

చాలా మంది మిత్రులు ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తల గురించి మాట్లాడారు. ఈ రెండున్నర సంవత్సరాలల్లో 342 యూనిట్ల కేటాయింపులో ఎస్‌సిలకు 62 యూనిట్లు, ఎస్‌టిలకు 25 యూనిట్లు, మహిళలకు 31యూనిట్లు కేటాయించారు. ఏవైతే ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ శాంక్షన్ చేసిందో ఆ ఇన్‌సెన్‌టీవ్స్‌లో 35 శాతం ఎస్‌సి, ఎస్‌టి,మహిళా ఎంటర్‌ప్రైనర్స్‌కు ఇస్తున్నాము. గత ప్రభుత్వం పదేళ్లలో 7,928 యూనిట్లకు ఎస్‌సి, ఎస్‌టి ఎంటర్‌ప్రైనర్స్‌కు రూ. 318 కోట్లు మంజూరు చేశారు. అందులో కేవలం రూ.210 కోట్లు విడుదల చేశారు. ఆ విషయాన్ని కూడా డీటైల్‌గా చెప్పమంటే చెబుతాను. ఎస్‌సిలకు 5067యూనిట్లకు గానూ రూ.144 కోట్లు ఇచ్చారు. ఎస్‌టిలకు 2761 యూనిట్లకుగానూ, రూ. 66 కోట్లు ఇచ్చారు. కానీ, కేవలం ఈ రెండున్నర సంవత్సరాలల్లోనే మొదటి సంవత్సరం కుదుటపడుతూనే తెలంగాణ ప్రభుత్వం ఎస్‌సి,ఎస్‌టిలకు 6050 యూనిట్లకు గానూ, రూ. 269 కోట్లు మంజూరు చేసి అందులో రూ.230 కోట్లు విడుదల చేయబడిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అంటే సంవత్సరానికి రూ. 20 కోట్లు దళితులకు రూ. 6.6 కోట్లు గిరిజనులకు కేటాయించిన ప్రభుత్వం వారిదైతే రెండేళ్లలోనే రూ. 230 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని నేను వారికి గుర్తు చేస్తున్నాను.

ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు కొన్ని విలువైన సూచనలు చేశారు. కొన్ని విషయాలల్లో ఇంకా ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇష్యూ చేయలేదు. చేయండని చెప్పారు. క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ గురించి చెప్పారు. ఈ స్కీమ్ కోసం సిడ్‌బీ తో ప్రయత్నం చేశాము. దురదృష్టం ఏమంటే సిడ్‌బి వాళ్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా పోయే క్రమంలో వారు పెట్టిన రూల్స్‌కానీ, ఇంకొకటి కానీ కొంత ప్రతిబంధకంగా ఉన్నాయి. అందుకే రాష్ట్రప్రభుత్వమే నేరుగా సిజిటిఎమ్ఎస్ స్కీమ్‌ను తీసుకొని రావాలన్న ఆలోచన చేస్తున్నది. ఆ విషయంలో గతంలో అనుకున్న దానికి వేరే దృక్పథంతో, వేరే ఆలోచనతో ముందుకు పోతున్నాము. సంపత్‌గారు మాట్లాడుతూ, ఎన్ని ఇండస్ట్రీలు సిక్ అయ్యాయి అని అడిగారు. వారి హయాంలో జరిగిన సిక్ ఇండస్ట్రీల గురించి చెప్పాల్సివస్తే చాలా చెప్పాల్సి ఉంటుంది. వందల పరిశ్రమలు ఉన్నాయి. వాటి జోలికి నేను పోను. కొత్తగా తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇక్కడ పరిశ్రమలు సిక్ అవడానికి వీలు లేదనే ఉద్దేశంతో ఈ రోజు ఇండస్ట్రీయల్ హెల్త్ క్లినిక్ పేరిట దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రప్రభుత్వం చేయని ప్రయత్నాన్ని కేంద్రమంత్రి కల్‌రాజ్ మిశ్రాగారు సెంట్రల్ ఎమ్ఎస్ఎమ్ఇ మంత్రిగారిని కలిసి వారి ఆశీర్వాదం కూడా తీసుకొని, వారి భాగస్వామ్యాన్ని కోరుతూ, మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ ఇండస్ట్రీయల్ హెల్త్ క్లినిక్‌ను ప్రవేశపెట్టబోతున్నాము. తద్వారా సిక్ఇండస్ట్రీలు ఏవైతే ఉన్నాయో వాటిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ సభ్యులు ఐకియా గురించి చెప్పారు. ఐకియా వచ్చింది వెనక్కి పోయిందని అన్నారు. ఎక్కడా వెనక్కి పోలేదు. 2017జూలై మాసంలో భారతదేశంలోనే మొట్టమొదటి ఐకియా స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించబోతుంది. ఆ ప్రారంభోత్సవానికి తమరిని కూడా ఆహ్వానిస్తామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అలాగే ఐ.టి.ఐ.ఆర్. గురించి ఇప్పటికే కొంత మంది సభ్యులు అడిగారు. ఇదివరకే శాసనమండలిలో చెప్పాను. శాసనసభలో కూడా చెప్పాను. ఐటిఐఆర్ మన పథకం కాదు. కేంద్రప్రభుత్వ పథకం. గతంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ పథకాన్ని తీసుకువచ్చారు. ఆ పథకం Information Technology Investment Region గా హైదరాబాదును గుర్తిస్తూ, రెండులక్షల ముప్పై ఐదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. కేంద్రప్రభుత్వం మౌళిక వసతుల విషయంలో సహాయం చేస్తుందని చెప్పారు. ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు పునరాలోచిస్తున్నారు. కేంద్ర ఐటి మంత్రిగారిని పరిశ్రమల మంత్రిగారిని, ఆర్థిక మంత్రి గారిని కలిసిన ప్రతి సందర్భంలో అడిగాను. త్వరలో క్యాబినేట్‌కు దీన్ని తీసుకెళుతున్నాము. దీన్ని రీ డిజైనింగ్ చేస్తున్నాము. తప్పకుండా మీకు ఐటిఐఆర్‌లో సహాయం చేస్తామని చెప్పారు. గౌరవ సభ్యులు ఇంకా చాలా చెప్పారు. ఫలితాలు రాలేదన్నారు. ఇమేజ్ సిటీగా లేదన్నారు. ఐటి రంగంలో నేను గుర్తు చేస్తున్నాను. ఏ ఐటి రంగంలో పెట్టుబడులు రావన్నారో, ఏ పరిశ్రమలనైతే ఉన్నవి కూడా పోతాయన్నారో కేవలం రెండేళ్ల లోనే తెలంగాణ ప్రపంచ వ్యాప్తంగా

పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పొందడంతోబాటుగా it has grown as one of the World's largest and top five Technological Companies. అందులో నాలుగింటిని ఈ రోజు హైదరాబాదుకు రప్పించగలిగాము. ఆకర్షించగలిగాము. ప్రపంచంలోనే వాళ్ల హెడ్‌క్వాటర్ అవతల అంతపెద్ద కార్యాలయాన్ని ఇక్కడ పెట్టించగలిగే విధంగా వారిని ఒప్పించగలిగాము.

ఐటి ఎగుమతులు విషయంలో ఆనాడు 2014-2015 సంవత్సరం మేము బాధ్యతలు తీసుకున్న నాడు రూ. 56 కోట్లు ఉంటే ఈ రోజు రూ. 75 కోట్లు అయ్యాయి. రాబోయో రెండున్నర సంవత్సరాలల్లోనే దాన్ని రెట్టింపు చేస్తామని ఒక చాలెంజ్‌గా పెట్టుకున్నాము. తప్పకుండా చేస్తామని నేను తెలియజేస్తున్నాను. ఐటి రంగంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెద్దగా రావు అని మాట్లాడారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే ఐటి రంగంలో కూడా ప్రస్తుతం తెలంగాణలోని హైదరాబాద్‌లో నాలుగు లక్షల మంది పని చేస్తున్నారు. అందులో తప్పకుండా చాలా పెద్దఎత్తున తెలంగాణ వారు ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత టాస్క్ ద్వారా అద్భుతమైన శిక్షణ ఇచ్చి వేలాదిమంది పిల్లలను ఈ రోజు శక్తివంతులను చేయడం ద్వారా పెద్దఎత్తున్న స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తున్నాయని నేను తెలియజేస్తున్నాను. ఫారెన్ టూర్ల వల్ల వచ్చిన రిజల్ట్ ఏమని అడిగారు, ఫారెన్ టూర్‌కి పోయి వారందరిని ఒప్పించి మెప్పించి ఈ రోజు వాటిని తీసుకొని వస్తేనే ఈ కంపెనీలు గూగుల్‌కానీ, అమెజాన్, యాపిల్, ఫేస్‌బుక్ వీళ్లందరూ పూరికే రావడం లేదు. అసెంబ్లీలో కూర్చొని ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటే ఎవరూ రారు. ఒక కొత్త రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు వారు కూడా తిరిగారు. అప్పుడు మేము ఈ పర్యటన వల్ల ఆ పర్యటన వల్ల ఏమి వచ్చిందని ఆ రకంగా మాట్లాడలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో కానీ కొత్త పారిశ్రామిక విధానాల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఏదైతే ప్రాచుర్యాన్ని కల్పించే ప్రయత్నాలు చేస్తున్నామో వాటన్నింటి వలన మంచి ఫలితాలు వస్తున్నాయని వారికి నేను తెలియజేస్తున్నాను.

**4.10 సా.** 2,929 పరిశ్రమల్లో 800 మంది వెనక్కు వెళ్లినట్లుగా ఏదో పేపర్లో వ్రాశారని మీరన్నారు. ఆ పేపర్ పేరు నేను చెప్పను. పత్రికల వారిని మీరు ఏ బేసిస్‌లో వ్రాశారని అడిగితే మీ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్స్ సమాచారమే తీసుకుని వ్రాసామన్నారు. ఈ 800 సంస్థలకు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్లలో, రెండు మూడు నెలల క్రితం అనుమతులు ఇచ్చాము. ఈ 800 సంస్థలు మూడు నెలల్లోనే పరిశ్రమలు పెట్టి వాటి పని అయిపోయిందన్నట్టుగా ఆ పేపర్లలో వ్రాసారు. ఇదేం పద్ధతని నేను పత్రికల వారిని అడిగాను. రెండు నెలల క్రితం ఇచ్చిన యూనిట్లకు ఆపరేషన్ చేయడానికి రెండేళ్ల సమయం ఉంటుంది. మంచీ చెడూ చూడకుండా ఎవరో ఏదో వ్రాస్తే దాన్నే మంచిదని, దాన్నే ప్రామాణికంగా తీసుకొని గౌరవ సభ్యులు ఆలోచించకుండా మాట్లాడ్డం బాగోలేదు. 2,929 యూనిట్లకు గాను సంవత్సరం క్రితం పర్మిషన్ ఇస్తే ఇప్పటికే 1,100 పై చిలుకు యూనిట్లు ఆపరేషనలైజ్ అయ్యాయంటే అదొక ఘనమైన విజయం. మరొక 400 యూనిట్లు ఆపరేషనలైజ్ చివరి దశలో ఉన్నాయి. ఆదరాబాదరాగా అనుమతులిస్తున్నామని కొందరంటే మరి కొంతమంది **money and manipulation** అంటున్నారు. **money and manipulation** పారిశ్రామిక వర్గాల నుంచి వినబడిందా, ఇంకా ఎవరినుంచైనా వినపడిందా, విమర్శలు చేసే ముందు కొంచెం ఆలోచించాలి. మాట్లాడాలంటే రాజకీయంగా నేను కూడా మాట్లాడొచ్చు. విమర్శల జోలికి పోకుండా పారదర్శకంగా అవినీతి రహితంగా ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా ఇది స్టేట్ ఇమేజ్‌కు సంబంధించిన విషయం, మనలో మనం ఎంతైనా వాదులాడుకోవచ్చు, ఎన్ని విమర్శలైనా చేసుకోవచ్చు కానీ, స్టేట్ ఇమేజ్‌ను దేశానికి ప్రొజెక్ట్ చేసే సమయంలో ఆ రకంగా అసంబద్ధంగా మాట్లాడ్డం మంచిది కాదని గౌరవ శాసన సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మైక్రో అండ్ స్మాల్ ఇండస్ట్రీల విషయంలో ఒక దగ్గర రూ.5 లక్షల పెట్టుబడి, మరొక దగ్గర రూ.10 లక్షల పెట్టుబడులు పెడితే ఎన్ని ఉద్యోగాలు వచ్చాయని మాట్లాడారు. రైస్ మిల్స్ నాన్‌గ్లామర్స్ కావొచ్చు, కానీ వాటితో ఉపాధి అవకాశాలు వస్తాయి, కాబట్టి వాటి మీద దృష్టి పెట్టి వాటిని కాపాడుకోవల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వం **Kongara Kalan** రైస్ మిల్‌కు సంబంధించి ఒక ప్రయత్నం చేసింది. దాన్ని కొనసాగించాలనే ఆలోచనలోనే మేమున్నాము. రైస్ హబ్‌గా తయారు చేసే ప్రయత్నం మీరు చేశారు. **Kongara Kalan** చాలా ఎక్స్‌పెన్సివ్ అయిపోయింది. అందుకే మేము ఆల్టర్‌నేట్ వెతుకుతున్నాము. రైస్ మిల్స్‌ను ప్రోత్సహించాలని గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు పౌర సరఫరాల శాఖ మంత్రి గారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఆ దిశగా మేము ప్రయత్నం చేస్తున్నాము.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు బయ్యారం గురించి ప్రస్తావించారు. బయ్యారం గురించి చెప్పాలంటే ఆనాడు ఎ.పి. రీఆర్గనైజేషన్ చట్టంలో చెప్పింది వాస్తవం. బయ్యారం గురించి 13వ షెడ్యూల్లో ఏమని

చెప్పారంటే – the Steel Authority of India Limited (SAIL) shall explore the possibility of setting up of Steel Industry in Bayyaram area. మేము ఉక్కు శాఖా మంత్రిని కలిస్తే వారు చెప్పింది ఒక్కటే జిల్లా ఆర్టికల్ సర్వే ఆఫ్ ఇండియా జి.ఎస్.ఐ. అధ్యయనం చేస్తోంది. డిపాజిట్ కనీసం 300 మెట్రిక్ టన్నులుంటే మేము పెట్టే వాళ్లము. కాని లోగ్రేడ్ ఐరన్ 200 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని వారంటే, మేము విజ్ఞప్తి చేశాము. సెయిల్ (ఎస్.ఎ.ఐ.ఎల్.) కాకపోతే ఎన్.ఎమ్.డి.సి., అదీ కాకపోతే ఇంకొకటి, కాబట్టి మనం తప్పకుండా ప్లాంట్ పెట్టాలి, కనీసం బెనిఫికేషన్ ప్లాంట్ అన్నా పెట్టాలి. అలా పెడితే బయ్యారంలో కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పాము. స్టీల్ మినిస్టర్ చౌదరి బీరేందర్ సింగ్ గారు తప్పకుండా పర్యటనకు వస్తానన్నారు. మన విజ్ఞప్తి మేరకు దానికి ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని కూడా వేశారు. వారు వచ్చి చూసిన తరువాత అవసరమైతే చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మైన్‌కు అనుసంధానం చేసి, ఉదాహరణకు వైజాగ్‌లో ఉక్కు లేకపోయినా అక్కడ ఒక స్టీల్ ప్లాంట్‌ని ఎలా పెట్టారో, అదే పద్ధతిలో బయ్యారంలో ఉండే ఐరన్ లోగ్రేడ్ అయినా కూడా, ప్రక్కనే ఐరన్ ఉన్న ఊరికి దాన్ని లింక్ చేసే అవకాశం ఉందని వారు చెప్పారు. ఆ దిశగా కూడా ముందుకు వెళుతున్నాము. సిర్‌పూర్ పేపర్ మిల్, బిల్ట్ గురించి కూడా ప్రస్తావించారు. ఆ బిల్ట్‌కు సంబంధించి చాలా ప్రయత్నాలు చేస్తున్నాము. సిర్‌పూర్ విషయంలో మా శాసనసభ్యులు కోనేరు కోనప్ప గారైతే కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆయన ఎప్పుడు కనిపించినా ఒకటే అడుగుతారు, మా పేపర్ మిల్లు మూత పడింది, అందులో పని చేసే వేలాది కార్మికులు రోడ్డున పడ్డారు, దయచేసి దాన్ని వెంటనే రివైవ్ చేయించండని అడుగుతారు. ఈ విషయమై ఐ.డి.బి.ఐ. బ్యాంకుతో అలాగే ఎవరైతే పెద్ద పాజిబుల్ పొటెన్షియల్ ఇన్వెస్టర్లు ఉన్నారో వారితో ఒకసారి కాదు పలు మార్లు సమావేశం అయ్యాము. ఫైనల్ రిపోర్ట్ రావాల్సి ఉంది. "తాప్సలో" అనే చెక్ రిపబ్లిక్‌కు సంబంధించిన కంపెనీ వారు ముందుకు వచ్చారు. ఐ.టి.సి. వారు మహారాష్ట్రలో, భద్రాచలంలో పేపర్ మిల్లు నడుపుతున్నారు. కాబట్టి అవకాశముంటే దీన్ని టేకోవర్ చేయమని వారికి కూడా చెప్పాము. I think Final Report is awaited. గౌరవ ముఖ్యమంత్రి గారు, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఏ రకంగా వారు సానుకూలంగా ముందుకు వచ్చారో అదే విధంగా సిర్‌పూర్ విషయంలో గాని, బిల్ట్ విషయంలో గాని వాటిని రివైవ్ చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు ప్రొఫెసర్ సీతారాం నాయక్ గారు, మా ఎమ్.పి. మెహబూబ్ గారు ఈ బిల్ట్‌ను తెరిపించే విషయంలో చొరవ తీసుకొని నేరుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి వారిని కూడా ఒప్పించి కొంత మద్దతు కూడగట్టుకునే విషయంలో ఉన్నారు.

డ్రైపోర్ట్‌ను "Ernst & Young Company" వారికి మొన్ననే అప్పగించాము. వారిచ్చిన తుది నివేదికలో ఆరు స్థలాలను ప్రతిపాదించారు. వాటిల్లో ఒక స్థలాన్ని ఎంపిక చేసి మనము కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తున్నాము. డ్రైపోర్ట్ విషయంలో నితిన్ గడ్కరీ గారు కూడా పూర్తి సపోర్ట్‌ను ఇస్తున్నారు. వీటి కోసం ఐడియల్ లొకేషన్ వెతకడంలోనే కొంత జాప్యం జరుగుతోంది. భువనగిరి, జడ్చర్ల, జహీరాబాద్ జకరాన్ పల్లి ఈ నాలుగైదు ప్రాంతాల్లో ఎక్కడ నెలకొల్పాలనే విషయం మీద తుది రిపోర్ట్ రావాల్సి ఉంది.

ఐ.టి. సెక్టార్‌కు సంబంధించి ఎంప్లాయ్‌మెంట్ ఫిగర్స్ కొన్ని తప్పు ఉంటాయన్నారు. ఐ.టి. సెక్టార్ ఎంప్లాయ్‌మెంట్ ఫిగర్స్ నేను చెబుతున్నవి కాదు, (ఎస్.టి.పి.ఐ.) సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా వారు చేస్తున్న కార్యక్రమం తప్ప వేరేది కాదు. కొన్ని సూచనలు కూడా చేశారు, చాలా సంతోషం. మీరు కొన్ని స్కీమ్‌లను విడుదల చేశారు, కానీ ఇంకా వాటిని ఆపరేషనలైజ్ చేయలేదని కూడా చెప్పారు. వాటిని తప్పకుండా గైడ్‌లైన్స్ ఇష్యూ చేయాల్సినవి ఎక్కడైతే ఉన్నాయో, ఎక్కడైతే ఇంకా ఇన్‌కంప్లీట్ ఉన్నాయో వాటిని కూడా తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను. మేము గత ప్రభుత్వాల గురించి మాట్లాడితే కొంత మందికి కోపం వస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారికి నం.1 ర్యాంకులు వస్తున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో కొంత మంది రాజకీయ నాయకులకు అధికారులకు క్రిమినల్ కేసుల్లో పడి ఎ1 ఎ2 ట్యాగులు వారికొస్తే ఇక్కడేమో నం.1 ర్యాంకులు వస్తున్నాయి. నేనొక్కటే చెప్పాలనుకుంటున్నాను, పారదర్శకతకు పెద్ద పీట వేసి ముందుకు వెళ్లే ప్రయత్నంలో, రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి విధానాన్ని తీసుకు వచ్చి ముందుకు వెళ్లే ప్రయత్నంలో అన్ని రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలని కోరుకుంటున్నాము. గౌరవ సభ్యుల సూచన మేరకు ఫార్మాసిటీ విషయంలో తప్పకుండా వారితో మీటింగ్ పెడతాను, భూసేకరణ సమస్య లేమైనా ఉంటే సానుకూలంగా పరిష్కరిస్తాము. సానుకూల దృక్పథంతో అందరి సహకారంతో ముందుకు వెళ్లాలనుకుంటున్నాము. ఆ ఉద్దేశంతో అందరి సహకారాన్ని అర్థిస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ కె.జానా రెడ్డి:- మంత్రి గారి ఆలోచన ఆచరణ అభివృద్ధి దిశలో వెళ్లడానికి వారు చేస్తున్న కృషి మొదలైన అంశాలను వారి సుదీర్ఘ

చర్చలో తెలిపారు. అన్ని విషయాలను ప్రశ్నించడం గాని, లేక వాటిని విమర్శించడం గాని మా ఉద్దేశం కాదు. బ్రీఫ్‌గా ఒకటి రెండు విషయాలు నేను చెప్పాలనుకుంటున్నాను. మంత్రి గారు చెప్పిన అనేక విషయాలు, ఇన్ని ప్రభుత్వం చేస్తున్నది అని మాత్రమే పత్రికల్లో వస్తోంది. పత్రికలకు అన్ని వివరాలు చెప్పలేరు కాబట్టి నేను అడిగే మూడు నాలుగు మాటల్లోనే పత్రికలు విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరము, ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరము ఉంది. మంత్రి గారు పున్నమి రాత్రి విషయము గురించి ఇప్పుడే ఒక మాటలో తెలియజేశారు. వెలుగునిచ్చే పున్నమి రాత్రి సహజమైనది, నిజమైనది. కానీ అందులో ఉన్న మచ్చలను విమర్శించడం సరైనది కాదు. మచ్చలను గురించి మేము విమర్శించాలనుకోవడం లేదు. ఆ వెలుగు యొక్క సారాంశమే మాకు కావాల్సిన విషయం. ఆ వెలుగు ఉందా లేదా అనేదే మేము మాట్లాడుతున్నాము తప్ప మచ్చలను గురించి కాదని ప్రభుత్వం గమనించాలి. ఒకట్రెండు లేదా కొన్ని మచ్చలున్నా ఎవరు కూడా వెలుగు నిస్తున్న పున్నమి చంద్రుడి విషయాన్ని మర్చిపోకూడదు. మీరు చేసే కృషి వల్ల వెలుగు వస్తుంటే అది తప్పనిసరిగా అభినందించాల్సిన విషయమే. మేము మచ్చల గురించి మాట్లాడ్డం లేదు. ఆ వచ్చే వెలుగే సరిగ్గా వెలుగుతుందా లేదా అనేదే మా తాపత్రయం అధ్యక్ష.

**4.20 ము.** ముఖ్యంగా ఈ చట్టం బాగుందని చాలా మంది అభినందించారు. మా వాళ్లు కూడా అభినందించారు. నేను కూడా అభినందిస్తున్నాను. దేనికి ఈ చట్టాన్ని అభినందిస్తున్నారనే అంశం దీర్ఘంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా అనేది ముఖ్యం. ఈ చట్టం ద్వారా అనేక పరిశ్రమలు వస్తాయి, అనేక మందికి ఉద్యోగాలు వస్తాయి, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెబుతున్నారు. అలా జరుగుతుందని ఆశించిన వాళ్లు, విశ్వసించి వాళ్లు దీన్ని ప్రశంసిస్తారు. కాని ఆ విధంగా జరగకపోతే ప్రజలు ప్రశంసించరనే విషయాన్ని గమనించాలి. పరిశ్రమలు వస్తాయా రావా, రావడానికి మీరు ఏం చేస్తున్నారు? మా సూచనలు కూడా ఏమిటో తెలుసుకోవాలి. మీకు ఒక విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మన ఊరు మన ప్రణాళిక కార్యక్రమం గురించి పత్రికలలో వచ్చాయి. దాని గురించి ప్రజలు ఆశించారు, విశ్వసించారు. పది సంవత్సరాల నుండి సుమారు రెండు కోట్లు వరకూ ఒకొక్క గ్రామ పంచాయతీకి వస్తాయన్నారు. ప్రాక్టికల్‌గా క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లయితే ఆ డబ్బు వచ్చిందా లేదా అనేది తెలుస్తుంది. ఆ కార్యక్రమం ఎలా ఉందో తెలుస్తుంది. ఆచరణ స్థాయిలో ఆ కార్యక్రమం ఉండవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని మీరు గమనించాలి. కార్యక్రమం గురించి ఆలోచన చేయడం కాదు ఆచరణ అనేది చాలా ఇంపార్టెంట్. ప్రణాళిక చేయడం కాదు, ప్రణాళికా బద్ధంగా కార్యక్రమం జరుగుతున్నటువంటి విషయం చాలా ముఖ్యం. ప్రజలకు ఫలాలు చేరాలి. ఈ కార్యక్రమం నిజంగా అమలవుతుందని వారు నిజంగా అనుకునే విధంగా ఉండాలి. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. మీ ప్రణాళిక ఏదైతే ఉందో, ఈ ప్రణాళిక ఆచరణ సాధ్యంలోకి రావాలంటే అయిదు సంవత్సరాలు పడుతుందా, పది సంవత్సరాలు పడుతుందా? మీ అభివృద్ధికి సంకేతం ఏమిటి? మీరు వంద విషయాలు చెప్పారు. అన్నీ సాధ్యం అవుతాయని నేను అనుకోను. ఆందులో అరపై శాతం చేసినా అవి అభివృద్ధికి సంకేతం కాదు. వంద విషయాల గురించి చెప్పి మూడు, నాలుగు కార్యక్రమాలు చేస్తామంటే అది కరెక్ట్ కాదు. గందరగోళంగా ఉంది. మీరు చెప్పినవి మేము వింటుంటే అలా అనిపిస్తోంది. ఇక మేము ఏమి మాట్లాడవలసిన అవసరం లేదు అన్నట్లు ఉంది. చెప్పడం మా ధర్మం. ఇది గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. దీని సారంశం ఏమిటంటే, ఇప్పుడు కొంతమంది నేరుగా వచ్చి పరిశ్రములు పెట్టొచ్చు. రెండున్నర సంవత్సరాలలోనే పది కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చేవని ఏదో అన్నారు. నేను సరిగ్గా వినలేదు. చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు కొన్ని లక్షల కోట్ల రూపాయలు వస్తున్నాయని చెప్పినట్లుగా ఈ సభలో విన్నాను. కిరణ్‌కుమార్ రెడ్డి గారి హయాంలో ఇండస్ట్రియల్ పాలసీ పెడితే, పది లక్షల కోట్ల రూపాయలు వస్తాయని అన్నారు. ఆ రోజు ఇంటర్నల్‌గా చర్చించాము. మీరు వస్తాయన్న కోట్ల రూపాయల గురించి నేను వినలేదు. ఈ విషయమై మీరు ఒకసారి మళ్లీ క్లారిఫై చేస్తే బాగుంటుంది. వాణిజ్య పరంగా 1135 యూనిట్ల పెట్టుబడులు ప్రారంభమయ్యాయి. దీనికి సంబంధించి డైరెక్ట్‌గా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావు, ఎన్ని ఉద్యోగాలు కల్పించబోతున్నాము. 405 యూనిట్ల నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయని చెబుతున్నారు. ఈ 1135 యూనిట్స్ ఒకటిన్నర రెండు సంవత్సరాలలో పూర్తవుతాయి. ఇండస్ట్రియల్ పాలసీ వచ్చి ఒకటిన్నర సంవత్సరం అవుతోంది. అప్లికేషన్ పెట్టడానికి పదిహేను రోజుల నుండి ముప్పై రోజులు టైం ఉంటుంది. ఇండస్ట్రీ పెట్టడానికి రూ. 200 కోట్ల లోపు అయితే 15 రోజులు, రూ. 200 కోట్ల కంటే ఎక్కువైతే ముప్పై రోజులు అని చెప్పారు. వారు నెల రోజులు ఆలోచించుకోవాలి. బ్యాంకులకు వెళ్లాలి. గత మూడు, నాలుగు సంవత్సరాల క్రింద ఉన్న అప్లికేషన్స్‌ని కన్సిడర్ చేశారా? ఒకటిన్నర సంవత్సరంలోనే ఇండస్ట్రీస్ మొదలై పెట్టుబడులు వచ్చాయా? నిర్మాణాలు పూర్తయాయ్యి?

అయితే భేష్. లేదంటే ఇబ్బంది అధ్యక్షా. మేము అన్నీ వింటాం తప్ప మేము విమర్శ చేయము. ఈ 405 యూనిట్స్‌కి సంబంధించి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా ఉద్యోగాలు ఎన్ని వచ్చాయి? లక్షా తొంభై అయిదు వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, మూడు లక్షల ఉద్యోగాలు ఇన్‌డైరెక్ట్‌గా వస్తాయని చెప్పారు. అన్నీ ఇండస్ట్రీస్ పూర్తయితే అవి వస్తాయి. చేతులు ప్రణాళికాబద్ధంగా ఉండాలి. యూనిట్స్ ఎట్లా వస్తున్నాయి? ఏమి వస్తున్నాయి? వచ్చిన యూనిట్స్ ద్వారా డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి. ఉద్యోగాలు వచ్చాయంటే సంతోషం. అందరికీ కొంత సంతృప్తికరంగా ఉంటుంది. ఈ రెండు విషయాలు క్లారిఫై చెయ్యాలి. ఆ తరువాత మన ఊరు, మన ప్రణాళిక మాదిరిగా ఈ కార్యక్రమం కాకుండా చూడాలని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : మీరు అడిగిన ప్రశ్నలకు కొన్ని సమాధానాలు చెబితే, మిగతా వారు ఆ ప్రశ్నలు రిపీట్ చెయ్యకుండా ఉంటారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ఇక్కడ లేరు. ఈరోజు వారు నన్ను ఆవహించారని అనుకుంటున్నాను.

**4.30 సా.** శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను గొప్పల గురించి అడగను గానీ కొన్ని సూచనలు చేస్తూ వివరణలు అడుగుతాను. దేశంలో సుమారు 50 మిలియన్ల డాలర్ల విలువైన దిగుమతులు మనం రక్షణ రంగంలో చేసుకుంటున్నాం. ఈ సంవత్సరం దానిలో 25శాతం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే సంవత్సరాలలో దిగుమతులు 70శాతం తగ్గించుకొని రక్షణ రంగానికి అవసరమైన ఉత్పత్తి దేశంలోనే చేసుకోవాలని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, బహుళ జాతి కంపెనీలు మనదేశంలో రక్షణ రంగానికి కావలసిన ఉత్పత్తులను చేపట్టేందుకు ఏయే పరిశ్రమలు స్థాపించబోతున్నాయో వాటిని మన రాష్ట్రంలో కూడా స్థాపించేలా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే డిఫెన్స్ రంగానికి సంబంధించి హైదరాబాదు కేంద్రంగా ఉంది. రక్షణ రంగంలో బహుళ జాతి సంస్థలు స్థాపించబోయే కంపెనీలు మన రాష్ట్రంలో స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వంతో, ఆయా బహుళజాతి కంపెనీలతో సంప్రదించి హైదరాబాద్‌లో స్థాపించేలా చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక సెల్ టిఎస్‌ఐపాస్‌లో ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా మిత్రులు ప్రస్తుతం విదేశాలలో స్థిరపడినా మేం తెలంగాణలో పరిశ్రమలు స్థాపించాలనుకుంటున్నాం, పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెబుతున్నారు. కానీ సాఫ్ట్‌వేర్ మినహా క్లారిటీగా మనం ఇతర రంగాల గురించి చెప్పలేకపోతున్నాం. కానీ ఇప్పటికీ తెలంగాణ యువత పరిశ్రమల స్థాపనలో చాలా వెనుకబడి ఉన్నారు. పెద్ద పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు స్థాపించిన తెలంగాణ యువతను మనం వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. స్థానిక యువతకు ఉపాధి కల్పించడంకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వారికి కావలసిన భూమి, టెక్నాలజీ, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాలపై దృష్టి కేంద్రీకరించినచో స్థానిక యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తారు కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన ఆలోచన చేయాలి.

గతంలో మన రాష్ట్రంలో పది జిల్లాలుండగా వాటిలో కేవలం ఏడు జిల్లాలలో మాత్రమే చిన్న చిన్న పరిశ్రమలున్నాయి. ప్రస్తుతం కొత్త జిల్లాలు వచ్చాయి. వీటిలో కూడా వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటినుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆయా జిల్లాలలో ఏయే పరిశ్రమలు స్థాపించాలో నిర్ణయించి ఆ సమాచారాన్ని ప్రజలకు, సమాజానికి అందించాల్సిందిగా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన స్టార్ట్ అప్ పథకం కింద ప్రతి బ్యాంక్ బ్రాంచ్‌లో ఒక్కో ఎస్సీకి, ఒక్కో మహిళకు రూ.10 లక్షల నుంచి కోటి రూపాయలవరకు రుణంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంకు కూడా సూత్రప్రాయంగా అందుకు అంగీకరించింది. ఇటీవల దాని గురించి కొంతమంది కలెక్టర్లను అడిగినా కూడా వారి వద్ద ఎలాంటి సమాచారం లేదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు చెప్పి అన్ని బ్యాంకులు ఈ సంవత్సరం ఆ పథకం కింద ఎస్సీలలో ఎవరికి ఎంత రుణం ఇచ్చింది, మహిళలలో ఎవరికి ఎంత రుణం ఇచ్చినదీ విచారించి మన రాష్ట్రంలోని దళితులకు, మహిళలకు అందించేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఐటి కేపిటల్‌గా, సాఫ్ట్‌వేర్ డెస్టినేషన్‌గా హైదరాబాదుకు పేరు వచ్చింది. కాబట్టి దానిని పూర్తి స్థాయిలో వినియోగించుకొనేలా ప్రయత్నం చేయాలి. ఐటీని కేవలం హైదరాబాదు నగరానికే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని ద్వితీయశ్రేణి నగరాలకు ఐటీని విస్తరించాలని కోరుతున్నాను. మన రాష్ట్రానికి మచిలీపట్నం పోర్టు దగ్గరగా ఉంటుంది. కాబట్టి సూర్యాపేట, కోదాడ ప్రాంతాలలో ఇండస్ట్రియల్ జోన్స్ ఏర్పాటుచేసినచో ప్రయోజనం ఉంటుంది కాబట్టి ఆ దిశలో ప్రభుత్వం ఆలోచించాలి. అదే విధంగా ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఇండస్ట్రీలను ప్రోత్సహించాలి. వరంగల్‌లోని బల్లార్‌పూర్ ఇండస్ట్రీ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రూ.30 కోట్ల చొప్పున ఆ కంపెనీకి

సంబంధించి ఏడు సంవత్సరాలకు రాయితీ ప్రకటించింది. ముందుగా ఆ కంపెనీ యాజమాన్యం ఒప్పుకుని కూడా పరిశ్రమను నడిపించడానికి ముందుకు రావడంలేదు. గత 18 నెలలుగా ఆ పరిశ్రమలోని కార్మికులు వేతనాలు అందకపోవడంతో కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. కార్మికుల పిల్లలకు స్కూలు, కాలేజీ ఫీజులు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ పరిశ్రమను తిరిగి నడిపించేందుకు చర్యలు తీసుకోబోతున్నారు కాబట్టి కార్మికులకు కొంతైనా వేతనం చెల్లించేందుకు అవకాశం ఉందేమో చూడాలి, లేదంటే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆయా యాజమాన్యానికి సంబంధించి ఇతర రాష్ట్రాలలో పరిశ్రమలు కూడా ఉన్నాయి కాబట్టి వారిపై వత్తిడి చేసి యాజమాన్యం మెడలు వచ్చి కార్మికులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఖమ్మం, వరంగల్లు, కరీంనగర్ మూడు జిల్లాలలో గ్రానైట్ విరివిగా లభ్యం కావడంతో పరిశ్రమలు కూడా పెద్దఎత్తున ఉన్నాయి. వాటికి సంబంధించి ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ, పవర్ రిబేట్ సబ్సిడీ, పావలా వడ్డీకి సంబంధించి కానీ సుమారు రూ.800 కోట్లు చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇవ్వవలసి ఉంది. ఖమ్మం జిల్లాలో 500 శ్లాబ్‌పైన 200 పెద్ద గ్రానైట్ పరిశ్రమలున్నాయి. తద్వారా లక్ష మందికి ప్రత్యక్షంగా, లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే ఈ రంగంలోని పరిశ్రమలకు సబ్సిడీలు రాక, నగదు రద్దువలన కూడా పరిశ్రమల యాజమాన్యాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రానైట్ పరిశ్రమను కాపాడేందుకు మూడు జిల్లాలను కలుపుతూ ఖమ్మంను గ్రానైట్ హబ్‌గా తయారుచేసి ఈ పరిశ్రమను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రూ.800 కోట్ల రూపాయల సబ్సిడీ చిన్న పరిశ్రమలకు పరిశ్రమల శాఖ ద్వారా చెల్లించాల్సిందిగా కోరుతున్నాను. గౌరవ ఆర్థికమంత్రిగారిని కూడా గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు కూడా కలిశారు. కొత్త పరిశ్రమలు రావాల్సిన అవసరం ఎంత ఉందో, అదే విధంగా ఇపుడు ఉన్న పరిశ్రమలను కూడా కాపాడాల్సిన అవసరముంది. తెలంగాణలోని మూడు జిల్లాలనుంచి ఖమ్మం జిల్లా ద్వారానే కాకినాడ పోర్టుకు గ్రానైట్ తరలుతుంది కాబట్టి ఖమ్మంను గ్రానైట్ హబ్‌గా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాబట్టి ఆ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. రెండోది గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు కోరినట్లుగా డ్రై పోర్టు ఏర్పాటు గురించి నాలుగు ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. మచిలీపట్నం పోర్టు నుంచి సత్తుపల్లి వరకు రహదారి జాతీయ రహదారిగా ప్రకటించడంతోబాటు గ్రానైట్‌కు ఖమ్మం జిల్లాను హబ్‌గా ప్రకటించారు కాబట్టి డ్రై పోర్టు ఏర్పాటుచేసేందుకు సత్తుపల్లి ప్రాంతాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని పరిశీలించాలి. కాంట్రాక్టు పనులకు సంబంధించి కొన్ని సొసైటీలకు కొంత విలువైన పనులు ఇవ్వాలని గతంలోనే నిర్ణయించారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదువుకున్న గ్రాడ్యుయేట్లు చాలామంది ఉన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కాంట్రాక్టు పనుల విషయంలో ఆయా సొసైటీలకు కొంత విలువైన పనులు కేటాయించేట్లుగా నిరుద్యోగ ఇంజనీరింగ్ యువతకు కూడా కొన్ని పనులు కేటాయించాలని కోరుతున్నాను. మొత్తం 1138లో 405 ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. 1,95,000 ఉద్యోగాలు ప్రత్యక్షంగా, 3 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా వస్తాయంటున్నారు. ఇపుడు ప్రారంభించిన వాటిలో ప్రత్యక్షంగా ఎన్ని ఉద్యోగాలు, పరోక్షంగా ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి, వారెంత పెట్టుబడి పెట్టారో నిశితంగా చూడాలి. దళితులు పరిశ్రమలు స్థాపించేందుకు ప్రోత్సాహకం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రాయితీని వెంటనే విడుదల చేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:- అధ్యక్షా, నేను ఇంతకు ముందు మాట్లాడినపుడు కొన్ని సలహాలు, సూచనలు చేశాను. కానీ వివరణలు మాత్రం రాలేదు. డిఫెన్స్ అండ్ మైక్రో ఇండస్ట్రీస్ గురించి నేనందుకు ప్రస్తావించానంటే, There is something fishy in the allotment of land to Micromax. Why you have allotted the land to someone who quoted lesser price than defense institution? అది నా ప్రశ్న. మైక్రోమ్యాక్స్ విస్తరిస్తే తప్పకుండా మేం కూడా అప్రిషియేట్ చేస్తాం. ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు విదేశాలలో పర్యటించినందుకు అయిన ఖర్చుతో రాష్ట్రంలో పెట్టిన పెట్టుబడులను పోల్చి చూస్తారు. ఎందుకంటే ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ కాబట్టి. మీరు కప్పలు చేపలతో పోలుస్తూ గప్పాలు కొడతారా అంటిరి. మన అసెంబ్లీలో మీరు, మేమూ గప్పాలు కొడుతున్నామా మంత్రిగారూ? ఇదేనా పద్ధతి? మేం ఏమి అడుగుతున్నాం. మీరు చైనా, సింగపూర్, మలేసియా వెళ్లారు, చైనా, సింగపూర్, మలేసియా నుంచి ఏయే కంపెనీలు వచ్చాయి? పారిశ్రామిక విధానం గురించి సభలో చర్చ జరుగుతుంటే రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఈ చర్చ మనకేమైనా మార్గం చూపుతుందేమో

అని ఎదురుచూస్తున్నారు. వారి బాధకు కాస్తో, కూస్తో సాంత్వన చేకూరుస్తుందేమోనని లక్షలాది మంది వేచిచూస్తున్నారు. దానికేమైనా మంత్రిగారు సమాధానం చెబుతారని అనుకున్నాను.

**4.40 సా.** టి. ఎస్. ఐ. పాస్ కొరకు మనం రూపొందించుకున్న గైడ్‌లెన్స్‌లో లోకల్ ఎంప్లాయిమెంట్ కొరకు ఎంతోకొంత పర్సేంటేజీ ఉండాలని, లోకల్‌వాళ్లను తీసుకోమని మీరు ఇక్కడినుంచి హామి ఇచ్చినట్లైతే బయట ఉన్న వేలాదిమంది యువకులు ఆనందపడుతారనేది ఆలోచన. యువకులకు చేపలు పెట్టడం కాదు చేపలు పట్టడం నేర్పిస్తామని అన్నారు. చేపలు, కప్పలు అనేది కాదు. ఎస్సీ,ఎస్టీ........

(మైక్ కట్ చేయడం జరిగింది)

మేడమ్ డిప్యూటి స్పీకర్:– సూటిగా క్లారిఫికేషన్స్‌ని అడగమని చెప్పాను. సబ్జెక్ట్ రిపీట్ ఔతోంది. లాస్ట్ వన్ మినట్.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:– చిన్నగా, మెల్లగా, నీట్‌గా, కూల్‌గా, టూస్మార్ట్ యాక్టింగ్ చేస్తూ, వాళ్లలాగ వచ్చి అబద్ధాలు చెప్పడం రాదు.

SRI AKBARUDDIN OWAISI:- Madam Deputy Speaker, I just need three clarifications. The first clarification which I would like to ask the Hon’ble Minister through you is, the Government has supported the move of demonetization by the Government of India and in particular the Prime Minister of India. I would like to know, will the demonetization have any effect on the industrial growth, if yes, what will be the effect of demonetization on the industrial growth? What are the measures the Government is proposing to take? How far will this impact be there on ground?

The 2nd clarification is, my party Member had spoken and he had requested the Government to give all the incentives and benefits, which were being given to SCs and STs for industrial growth, to the minorities. The reason is that the share of minorities in industrial growth is very minimal. So, if all those benefits are being given to minorities, the minorities can also come up in the industrial growth.

The 3rd clarification, which I would like to know from the Hon’be Minister is, can you give me the number of small scale and large scale industries which were existing in 2014 and also the number of small scale industries as on today? Has it risen or has it gone down? As per my knowledge, many industries have been shut down. What are the reasons for the industries to shutdown?

Lastly, I appreciate the Hon’ble Minister saab for giving an elaborate reply but, at the same time, I would like to remind again by concluding that lot of hopes and aspirations have been built with this new state of Telangana. The people of Telangana are thinking that they will get lot of jobs and opportunities and, this is the reason why the people of Telangana had supporting the demand of separate State of Telangana. So, we should come up to the expectations of the people of Telangana. I am sure that if we all work together, we can make all those dreams come true.

I request the Hon’ble Minister to kindly give reply to the specific three questions which I have raised.

శ్రీ కె. తారకరామారావు: అధ్యక్షా, మీరు చెప్పినవన్నీ వింటుంటే అన్నీ అయిపోతున్నట్లుగా అనిపిస్తున్నాయని ప్రతిపక్ష నాయకులు పెద్దలు జానారెడ్డి గారనడం చాలా సంతోషం. తెలంగాణ రాష్ట్రాన్ని మార్కెటింగ్ చేయడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడి దారులను ఇంప్రెస్ చేయడం, వారిని ఇక్కడకు వచ్చే విధంగా చేయడమే ఇండస్ట్రీస్ అండ్ ఐటి మినిస్టర్‌గా నా జాబ్. వారు మా ప్రత్యర్థిపార్టీకి సంబంధించిన నాయకుడై ఉండి వారికే ఇలా అనిపిస్తే బయట ఉండే పెట్టుబడుదారులకు మంచిగానే అనిపిస్తుందని అనుకుంటాను.

(అంతరాయం)

ఈరోజు తమరు సంయమనంతో మాట్లాడిన పద్ధతిని మేమందరం నేర్చుకోవాలి. చర్చ అంత విన్న తరువాత ఆవేశానికి లోను కాకుండా సావధానంగా, సున్నితంగా మీరడిగిన విధానాన్ని తప్పకుండా అందరం నేర్చుకోవాలి. మీరడిగిన విషయాన్ని నేను తప్పు పట్టడం లేదు. మీరు చెప్పిన దాంట్లో 60 శాతం పూర్తైన ఫస్ట్‌క్లాస్‌లో పాసైనట్టే అని చెప్పారు. ఈ ప్రభుత్వం తప్పకుండా ఫస్ట్ క్లాస్‌లో పాసైందని మరల జానారెడ్డి గారే చెబుతారనేది నా విశ్వాసం. పున్నమి చంద్రుడి గురించి కూడా వారు మాట్లాడారు. మా ముఖ్యమంత్రి గారు పేరు చంద్రశేఖరుడు, ఆయన స్వయం ప్రకాశం ఉన్న చంద్రుడు, పున్నమి చంద్రుడిగా ఆయన, ఈ ప్రభుత్వం అనుకొన్న దిశగా అన్ని కార్యక్రమాలను చేస్తాము. అది కూడా మీతో చెప్పించుకుంటాము.

(అంతరాయం)

ఈ పాలసీ ద్వారా ఎన్ని ఇండస్ట్రీస్ ఈ మధ్యన వచ్చాయని, ఎన్ని ఇండస్ట్రీస్ గతం నుంచి వచ్చి క్యాస్కేడ్ అయ్యాయని పెద్దలు జానారెడ్డి గారు. ఈరోజు ఈ స్టేట్‌మెంట్ ద్వారా సభకు సమర్పించిన నివేదిక ద్వారా జనవరి 1, 2015 నుంచి, డిసెంబర్ 15, 2016వరకు సుమారు ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ 24 నెలల వ్యవధిలోనే టిఎస్ఐపాస్ ద్వారా 7,308 యూనిట్లు వచ్చాయి. అందులో 2,929 దాదాపు 3000 టిఎస్ఐపాస్ ద్వారా వచ్చాయి. అందులో ఉత్పత్తులు మొదలుపెట్టినవి 1138. 45,033 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. ఇది సాధికారికంగా ప్రభుత్వ పరంగా చెబుతున్న లెక్క. మరో 405 పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయి. రాబోయో మూడు నాలుగు నెలల్లోనే అవి ప్రారంభమౌతాయి. వీటి ద్వార మరో 25,453 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయి. 502 యూనిట్లు ప్రారంభ దశలో ఉన్నవి. వీటి ద్వారా రూ. 7,714 కోట్ల పెట్టుబడి, 52, 164 మందికి ప్రత్యక ఉపాధి అవకాశాలను కల్పించబోతున్నారు. ఇంతకుముందు సోదరులు మాట్లాడుతూ, 884 యూనిట్లు వెనక్కు వెళ్లాయన్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లోనే వారికి అనుమతులు వచ్చాయి. ఆ 884 యూనిట్లు పని ప్రారంభించాల్సి ఉంది. రెండు సంవత్సరాల సమయం వారికి ఉంటుంది. ఈ 884 యూనిట్లు పని పూర్తయితే 72,740 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయి. మొత్తంగా చూసినట్లైతే ఈరెండు సంవత్సరాల కాలంలోనే 1,95,390 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు వస్తాయి. టిఎస్ఐపాస్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్. స్వీయ ధృవీకరణలో భాగంగా వారు మనకు సమర్పించిన లెక్కలివి. ఇండస్ట్రీలను పెట్టేవారు అనుమతులు, అప్రూవల్ కోరుతూ వారిచ్చిన లెక్క ఇది.

కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ రంగం దిశగా చాలా కార్యక్రమాలు తీసుకొంటున్నందున ఈ రంగంపై కూడా దృష్టిసారించాలని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మట్లాడారు. ఐటి రంగంలోనే కాకుండా డిఫెన్స్ సెక్టర్‌లో కూడా బెంగుళూరుతో కూడా పోటి పడుతున్నాము. డిఫెన్స్ సెక్టర్‌లో కూడా మనం ప్రధానమైన కేంద్రంగా మారాము. మనకు హైదరాబాద్ మహానగరంలో గతం నుంచి ఉన్న డిఫెన్స్ ల్యాబ్స్ కానివ్వండి, ఈ మధ్యకాలంలో డిఫెన్స్ ఇకో సిస్టమ్ బాగా డెవలప్ అవుతున్న దానికి అనుగుణంగా ముందుకు పోతున్నాము. అమెరికా అధ్యక్షుడి హెలిక్యాప్టర్ క్యాబిన్ కూడా హైదరాబాద్‌లోని సికార్స్కి అనే కంపెనీలో తయారౌతుంది. ఇది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వచ్చిందని చెప్పడం లేదు, we give credit where it is due. నన్నెవరూ అడగలేదు, సుమోటోగా నేనే చెబుతున్నాను. సికార్స్కి అనే కంపెనీ గతంలో వచ్చిందని నేనే చెబుతున్నాను. సికార్స్కి, రువా, డానియర్, లాకిన్ మాంటిన్ పరిశ్రమలతో, ఈ మధ్యనే బోయింగ్ కూడా వచ్చింది. అపాచి హెలిక్యాప్టర్ల ఫ్యూజిలాజికల్ స్ట్రక్చర్స్‌ని కూడా ఏర్పాటు చేసింది. దానికి డిఫెన్స్ మినిస్టర్ గారిని కూడా ఆహ్వానించాము. ఏరోస్పేస్, డిఫెన్స్ విభాగంలో చాలా కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాము. ఇప్పుడు ఒక ఏరోస్పేస్ పార్క్ ఆదిభట్లలో, ఇంకోటి శంషాబాద్‌లో ఉంది. ఇంకో పార్కుని ఇబ్రహీంపట్నంలో కూడా పెట్టబోతున్నాము. దానిలో మీరు చెప్పిన సూచనలను తప్పకుండా తీసుకుంటామని మనవి. కొత్త జిల్లాల్లో రిసోర్స్ మ్యాపింగ్ చేయమని చెప్పారు. అక్కడ కూడా ఏమి చేస్తే బాగుంటుందో సూచించమని చెప్పారు. 14 సెక్టార్లల్లో మనం పెట్టబడులు ఆహ్వానిస్తున్నాము. కిషన్‌రెడ్డి గారికి ఆ పూర్తి వివరాలను అందిస్తాను. ఆ 14 సెక్టార్లల్లో పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహకాలున్నాయి, వాటిని తమరు తమ మిత్రులకు కూడా సర్క్యులేట్ చేయవచ్చు, టైర్ 2 సిటీలు డెవలప్ కావాలని అన్నారు. వరంగల్ కానీ, నిజామాబాద్ కానీ, కరీంనగర్ కానీ, ఖమ్మం గానీ, హుజూరాబాద్ గానీ, జనగాం ప్రాంతాల్లో ఇప్పటికే కొత్త ఐటి కంపెనీలు వచ్చాయి.

**4.50 సా.** ఇంకా దానిని విస్తరించే క్రమంలో బాగంగానే రూరల్ టెక్నాలజీ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తే ఏ రిటర్న్స్ అయితే వస్తాయో, రూరల్ ఏరియాస్‌లో పెడితే అంత రిటర్న్స్ రావు కాబట్టి, ఆ గ్యాప్‌ని ప్రభుత్వ పరంగా సపోర్ట్ చేస్తున్నాము. తదనుగుణంగా జిల్లాలకే ఐటిని తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ఇండస్ట్రియలైజేషన్‌ను ఇంకా క్యాంపెయిన్ చేయాలని అన్నారు. మేక్ ఇన్ ఇండియా నడుస్తోంది. ప్రధాన మంత్రి గారు ఇప్పటికే చాలా దేశాలు తిరిగారు. ఆయన కూడా ప్రమోట్ చేస్తున్నారు. మనం కూడా ఆహ్వానించాలి. ఎవరైనా దేశం వైపు చూస్తే తెలంగాణ మొట్టమొదటి సారి వారి దృష్టిని ఆకర్షించే విధంగా ఇన్వెస్ట్ తెలంగాణ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేయబోతున్నాము. ప్రపంచ వ్యాప్తంగా 6 చోట్ల మనం డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నదే ఇన్వెస్ట్ తెలంగాణ ఉద్దేశం. ఈ డెస్క్‌లను చైనాలో 1, అమెరికాలో 2, యూరప్‌లో 1, సౌత్ ఈస్ట్ ఏషియాలో 1 ఈరకంగా ఎక్కడెక్కడి నుండి 14 సెక్టార్లలో పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామో, ఎక్కడెక్కడి నుండి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందో, ఇన్వెస్ట్ తెలంగాణ పేరిట ఒక ఏజెన్సీని ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా ఈ కేంద్రం ద్వారా అటువంటి గ్యాప్‌ను పూర్తి చేసి ముందుకు పోయే ప్రయత్నం చేస్తున్నాము.

బిల్ట్ విషయంలో we are very serious. అలాగే సిర్‌పూర్ పేపర్ మిల్ విషయంలో కార్మికులు రోడ్డు మీద పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. కాని బిల్ట్‌లో ఏ ప్రొడక్ట్ ఉత్పత్తి అయ్యేదో దానికి ఈ రోజు మార్కెట్ లేకుండా పోయింది. దానిని ఆల్టర్నేట్ దిశగా మళ్లించే ప్రయత్నం చేస్తున్నాము. ఐటిసి మరియు ఇతర సంస్థలతో కూడా మాట్లాడుతున్నాము. తప్పకుండా చేస్తున్న ప్రయత్నానికి ఫలితాలు ఇవ్వాలని మనమందరం కోరుకుందాము. పెట్టుబడుల విషయంలో గాని, సిక్ యూనిట్ రివైవల్ విషయంలో ఎన్ని రకాల ప్రోత్సాహకాలు కొత్త యూనిట్‌లకు ఇస్తున్నామో అన్ని రకాలుగా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, ఖమ్మంలో గ్రైనైట్ పరిశ్రమ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోందని చెప్పారు. గ్రైనైట్ పరిశ్రమకి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాయితీలు కూడా ఇచ్చాము. నేను ఖమ్మం జిల్లా పాలేరు ఎన్నికల్లో ఉన్నప్పుడు వారు కూడా అక్కడికి వచ్చినప్పుడు నన్ను కలిసినప్పుడు గతంలో ఇచ్చిన 40 శాతం రాయితీ మినహాయింపును అలాగే కొనసాగిస్తున్నాము. వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. కాని, ఇంకా ఏమైనా చేయాల్సి వస్తే కూడా ప్రభుత్వం ముందుంటుందని తెలియజేస్తున్నాను.

డ్రైపోర్ట్ అంటే పోర్ట్‌కు సమీపంలో ఉండాలనే ఒక అభిప్రాయం ఉన్నట్టుంది. అది కరెక్ట్ కాదు. డ్రైపోర్ట్ అనేది మనది ఇన్‌ల్యాండ్ స్టేట్ కాబట్టి, డ్రైపోర్ట్‌ని ఎగుమతులకు ఎంత దగ్గరగా పెడితే అంత మంచిది. Ernst & Young Companyకి అప్పచెబితే వారు మనకు నాలుగైదు స్థలాలు ప్రతిపాదించారు. నేషనల్ హైవేకి, రైల్వేకి విమానాశ్రయానికి అన్నింటికి అనుసంధానం చేస్తూ, అన్నింటికీ అనువుగా ఉండే ప్రాంతం నుండి ఏర్పాటు చేయాలనే ఆలోచనతో వారు భువనగిరి దగ్గర చిట్యాల, జడ్చర్ల, జహీరాబాదు, ఆర్మూరు, జక్రాన్‌పల్లి వైపు ఒకటి ఈ రకంగా ఐదారు స్థలాలు ప్రతిపాదించారు. అందులో ఏదో ఒకటి తొందరలో ఫైనలైజ్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తాము.

దళితులకి, గిరిజన పారిశ్రామికవేత్తలకు టీ-ప్రైడ్ విషయంలో సవివరంగా చెప్తానని అనుకున్నాను. ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే వారికి విడమర్చి చెబుతాను. గడిచిన 10 సంవత్సరాల కంటే ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎక్కువగా రాయితీలు ఇచ్చాము. లోకల్ కాంట్రాక్టింగ్ వ్యవస్థలో నాక్ నుండి ప్రత్యేకంగా ఆహ్వానించి ఎస్‌సి ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు శిక్షణను ఇచ్చి, వారికి మార్జిన్ మనీ కూడా ప్రభుత్వమే కట్టే దిశగా ప్రయత్నం చేస్తున్నాము. దళితులు మరియు గిరిజనుల్లో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేస్తోందని తెలియజేస్తున్నాను.

మైక్రోమ్యాక్స్ సంస్థకు ఎందుకు తక్కువ రేటుకు ఇచ్చారని సభ్యులు సంపత్‌గారు అడిగారు. మైక్రోమ్యాక్స్ విషయానికి వచ్చే ముందు నేను రెండు విషయాలు చెప్పాల్సిన అవసరం ఉంది. వారు మైక్రోమ్యాక్స్‌ను డిఫెన్స్‌తో పోల్చారు. కాబట్టి, డిఫెన్స్ ఇండస్ట్రీకి ఏ విధంగా ఇచ్చారో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. గతంలో ఇబ్రహీం పట్టణంలో బిడిఎల్ అనే కంపెనీకి ఒక ఎకరానికి రూ.9,18,700 చొప్పున 590 ఎకరాలు, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి ఎకరానికి రూ.11,70,000 చొప్పున 96 ఎకరాలు ఇచ్చారు. గతంలో మనమే బోయింగ్ కంపెనీకి ఎకరానికి రూ. 40 లక్షల చొప్పున 40 ఎకరాలు ఇచ్చాము. అదే విధంగా మైక్రోమ్యాక్స్, సెల్‌కాన్, డేటావిండ్, తాంసన్ విషయానికి వస్తే గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ గారు ఒక మాట అన్నారు. జి.ఎస్.టి అంశం చర్చకు వచ్చినప్పుడు కూడా మ్యానిఫ్యాక్చరింగ్ స్టేట్స్ అపోజ్ చేశాయి. మ్యానుఫ్యాక్చరింగ్ స్టేట్‌గా గుర్తింపు పొందాయో అపోజ్ చేశాయి. మ్యానిఫ్యాక్చరింగ్ స్టేట్స్‌లో మనం కూడా చేరాలి, మ్యానుఫ్యాక్చరింగ్ ఎంప్లాయ్‌మెంట్ వలన మన బ్లూ కాలర్ ఎంప్లాయ్‌మెంట్ రావాలి. ముఖ్యంగా ఇంజనీరింగ్ చదువుకునే పిల్లలకే కాకుండా ఐటిఐ, డిప్లమా, ఇంటర్మీడియట్, డిగ్రీలు చేసిన పిల్లలకు కూడా ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌ని మేక్ ఇన్ తెలంగాణ పేరిట ప్రమోట్ చేస్తున్నాము. ఆ క్రమంలో మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఈ దేశంలో 139 కోట్ల మొబైల్ ఫోన్స్ ఉన్నాయి. వాటిని దేశంలోనే ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో ఆ ప్రయత్న పరంపరలో బాగంగా మనం కూడా మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేశాము. అందులో మొదటి పది యాంకర్ యూనిట్స్‌కి ఎకరానికి రూ. 30 లక్షలకు ఇచ్చాము. అందులో పెద్దగా ఏమి తగ్గించింది కూడా ఏమీ లేదు. ఇది క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత రూ. 30 లక్షలు ఎకరం చొప్పున 18 ఎకరాలు ఇచ్చాము. ఎకరం రూ. 30 లక్షలకు ఇస్తే మీకు ఏమొచ్చిందని మీరు అడగొచ్చు. ఏమొచ్చింది అంటే ఇప్పటికే అందులో 3 ఎకరాల స్థలంలో 800 మందికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతోంది. వారు కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్ యూనిట్‌ను కూడా అక్కడే పెడుతున్నారు. దాని వల్ల వందలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. వీటిని ఆధారంగా చేసుకుని మొబైల్ ఇండస్ట్రీలో ఉండే ఇతర యాన్సిలరీ యూనిట్స్ కూడా చార్జర్లు, బ్యాటరీస్ వంటి వాటిని ఆ క్లస్టర్‌లో తీసుకురావాలన్నదే మన ప్రయత్నం. యాంకర్ యూనిట్‌కి ఇచ్చే సబ్సిడీలో బాగంగా అక్కడ

ఉన్న మార్కెట్ రేటు కంటే కొద్దిగా తగ్గించి మాత్రమే రూ. 30 లక్షలకు ఇచ్చామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Demonetization effect గురించి సభ్యులు అక్బరుద్దీన్ గారు అడిగారు. Demonetization has certainly impacted our State like any other state in the Country. The MSME has taken a big hit. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో వాటికీ చాలా ఇబ్బంది కలిగింది. ఇంకా కొంత ఉంది. కాని, లార్జ్ అండ్ మీడియమ్ స్కేల్ ఇండస్ట్రీస్‌కి మాత్రం అంత పెద్ద ఎత్తున నష్టం జరగలేదు. కాని ఇండస్ట్రియలైజేషన్ విషయంలో demonetization has impacted us negatively. ఎందుకంటే నాకు ప్రత్యక్ష అనుభవం ఒక టెక్స్‌టైల్ కంపెనీ ఇక్కడ యూనిట్ పెట్టడానికి వస్తానన్నారు. కాని ఎప్పుడైతే demonetization జరిగిందో రాబోయే 9 నెలలు ఏమి జరుగుతుందో మాకే అర్థం కావడంలేదు. మాకు ముడి సరుకు ఇచ్చేవారు ఇంకొకరు వారిని ఇంకొకరు ఇబ్బంది పెడుతున్నారని వాళ్లు కూడా చెబుతున్నారు. నా స్వానుభవం సిరిసిల్ల నియోజక వర్గానికి నేను ఎమ్ఎల్ఏగా ఉన్నాను. సిరిసిల్లలో ఉన్న యూనిట్‌లో కూడా demonetization ఎఫెక్ట్ తరువాత దాదాపు ఒక 20 చిన్న యూనిట్ల వారు కొంత ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుకు సంబంధించిన నోటీసులు వస్తుంటే కింద మీద పడుతున్నారు. అందుకే వాటిని దృష్టిలో పెట్టుకునే what has the Government done అన్నారు. Government of Telangana has reached out to Government of India. సాధారణంగా చిన్న మైక్రో యూనిట్లకు సంబంధించి 30 రోజుల సమయం ఇస్తారు. లోను ఇన్‌స్టాల్‌మెంట్ కట్టకపోతే నోటీసులు ఇచ్చేస్తారు. ఈ దెబ్బ నుండి తేరుకోడానికి కొంత సమయం పడుతుంది. కొంత సమయం ఇవ్వండి అని ఆర్‌బిఐకి, కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ తీర్మానం చేసి పంపించాము. తప్పకుండా వారు సానుకూలంగా చూస్తారనే ఆశాభావంతో ఉన్నాము. Demonetization has certainly impacted us. మైనారిటీలకు కూడా ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చే రాయితీలు కల్పించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి గారితో సంప్రదించిన తరువాత if we can bring out a programe specifically for minorities, most certainly we will do it Sir. We have to confabulate internally. We have to discuss with the Hon'ble Chief Minister and then come back. Owaisi saab also wanted figures of MSME sector in 2014 and now.

**5.00 సా.** One important thing which I would like to point out is, the numbers which are given typically by SLBC normally regarding how many units have turned NPA? How many are incipient? etc, they have been invoking SARFESI Act very recklessly.

بہت ہی جلد بازی میں، تیس دن کے اندر کوئی بھی اپنا instalment نہیں pay کرتا ---

immediately banks have started resorting to invoking SARFESI Act. I have raised the issue with RBI previous Governor Sri Raghuram Rajan. I am also going to raise it with new Governor Sri Urjit Patel. We are the only State in the country which is talking about this kind of situation that prevails with the banking system in the State. Most certainly we are seized of the matter. I don't have the exact numbers.

کہ 2014 میں کیا تھا، اس میں کیا کمی ہوئی میرے پاس ابھی فی الحال نہیں ہے۔ لیکن ضرور میں آپ کو پہنچا دوں گا، اور آخری میں میں یہی کہنا چاہتا ہوں demonetization ہو یا باقی issues جو آپ نے اٹھائے ہیں، آج تلنگانہ دنیا کی نظروں میں ایک اچھی پالیسی لے کر، ایک Government progressive ہونے کے ناطے ease of business ہو یا cost of doing business ہو یا quality of doing business ہو، بہت ترقی کر رہی ہے، اور آپ سبھی کی مدد سے ---

తప్పకుండా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో కాని, కాస్ట్ ఆఫ్ బిజినెస్‌లతో చేస్తున్న ప్రయత్నాలు కాని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్టు ease of doing business is just a procedural thing. దానిలో ర్యాంక్ వచ్చింది. కాని ఇన్వెస్ట్‌మెంట్‌లో కూడా తెలంగాణ నెంబర్ వన్ కావాలంటే, ఏకోన్ముఖంగా, ముక్త కంఠంతో మనమందరం కలసి రాజకీయాలకు అతీతంగా వీటిని ప్రమోట్ చేద్దామని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10.00 AM tomorrow.

(The House then adjourned at 5.02 pm to meet again at 10.00 AM on Tuesday, the 27th day of December, 2016)

*****

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press,
Public Gardens, Hyderabad.”